


తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

epaper.vaartha.com



WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-2-2018 శనివారం సంపుటి : 24 సంచిక : 10 పేజీలు :16 వెల : 5.00



ప్రజారోగ్యంలో మనం బెస్ట్

బోదకాలు బాధితులకు రూ.1000 పెన్షన్

ఆశా వర్కర్లకు మరోసారి జీతాలు పెంచుతాం

కిట్స్ పథకం ప్రైవేటుకులేదు: సిఎం కెసిఆర్ స్పష్టీకరణ



శుక్రవారం ప్రగతి భవన్‌లో వైద్య ఆరోగ్యశాఖపై సమీక్ష జరిపిన సిఎం కెసిఆర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి9: బోదకాలు(లింఫటిక్ ఫైలేరియాస్) బాధితులకు ప్రతినెలా వెయ్యి రూపాయల పెన్షన్ఇవ్వాలని సిఎం నిర్ణయించారు. రాష్ట్రం లోని దాదాపు 47వేల మంది బోదకాలు బాధి తులకు వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి పెన్షన్ అందించేందుకు వీలుగా వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయించనున్నట్లు సిఎం వెల్లడించారు. వైద్య,ఆరోగ్యశాఖపై ముఖ్యమంత్రి కెసిఆర్ శుక్ర వారం ప్రగతి భవన్‌లో సమీక్ష నిర్వహించారు. ప్రివెంటీవ్ ఈజ్ బెటర్ దాన్ క్యూర్ అనేమాటను తెలంగాణ ప్రభుత్వం ఆచరణలో పెట్టదలుచు కున్నదని, దీని కోసం గ్రామం యూనిట్‌గా ప్రజలందరికీ ప్రభుత్వ ఖర్చుతోనే రోగ నిర్ధారక పరీక్షలు చేయించాలని కూడా సిఎం నిర్ణయిం చారు. గ్రామస్థాయిలో పనిచేసే వైద్య అధికా రులు, సిబ్బంది సేవలను మరింత ప్రభావితంగా వినియోగించుకునేందుకు అవసరమైన కార్యాచ రణ ప్రణాళిక రూపొందించాలని సిఎం అధికా రులను ఆదేశించారు.ఆశ వర్కర్లకు మరోసారి జీతాలు పెంచాలని నిర్ణయించిన సిఎం కెసిఆర్, సెకండ్ ఎఎన్ఎంలకు కూడా జీతాలు పెంచను న్నట్లు ప్రకటించారు. ప్రజారోగ్యం విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలని సిఎం సూచించారు.

తుమ్మల, కవిత చొరవతో కదలిక

తాము ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతాల్లో బోదకాలు పెద్ద సంఖ్యలో ఉన్నారని, వారు కాలు తీసి కాలువేయలేని పరిస్థితుల్లో ఉన్నారని, వారిని ఆదుకోవాలని ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నిజామాబాద్ ఎంపీ కవిత సిఎంకు విన్నవించారు. ప్రభుత్వం వారికిఅండగానిలవాలని, సరైన వైద్యం ≫2



జోర్డాన్ రాజధాని అమ్మాన్‌లో శుక్రవారం సాయంత్రం రాజు అబ్దుల్లా బిన్ హుస్సేన్‌తో మోడీ ఆత్మీయ ఆలింగన దృశ్యం 10లో

పశ్చిమాసియా పర్యటనలో ప్రధాని మోడీ

పాస్ పుస్తకంపై నా ఫోటో వద్దు

కేవలం రైతు ఫోటో, ప్రభుత్వ ముద్ర 2లో

పంటలకు గుర్తుగా ఆకుపచ్చ రంగు ముద్దు : కెసిఆర్

ఇదేం బురద రాజకీయం!

పార్లమెంట్‌లో టిడిపి-వైఎస్సార్సీ దొబూచులాటలు

హస్తిన సాక్షిగా డ్రామాలు ఎవరివి, ఏ లబ్ది లభించింది?

తెలంగాణలో లోఫర్, లఫంగా, బ్రోకర్, దద్దమ్మలు ఎవరు?

తెలుగు రాష్ట్రాలలోని ప్రధాన పార్టీల దూషణ-భాషణలలో వెల్లువెత్తుతున్న అసభ్య పదాలు

కోనేటి రంగయ్య / హైదరాబాద్

తెలుగు రాష్ట్రాల్లో బురద రాజకీయాలతో పరిస్థితి అధ్వాన్నంగా మారింది.రెండు చోట్ల కూడా నేతల దూషణ-భాషణలు.వారి ప్రవర్తన కూడా జుగుప్సాకరంగా ఉన్నట్లుగా విమర్శలు వస్తు న్నాయి. ముందుగానే ఎన్నికల వాతావరణం సృష్టించుకుని ఇరు ప్రాంతాల నాయకులు కూడా దిగజారుడు ఆరోపణలతో రాజకీయాన్ని మరింత కలుషితం చేస్తున్నారనే ఆరోపణలు పెరుగుతు న్నాయి. విభజన తర్వాత కేంద్రం నుంచి ఆశిం చిన మేరకు ప్యాకేజీ లేదని,నిధులు రాలేదనే ఆందోళన కంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధాన పార్టీలు అయిన తెలుగుదేశం, వైఎస్సార్సీ నేతలు పరస్పర విమర్శలతో రాజకీయ లబ్ధికు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయి. దీంతో అయిదు రోజులుగా పార్లమెంట్ సమావేశాల సందర్భంగా హస్తినలో రాజకీయ పార్టీల నడిపిన హైడ్రామా వల్ల ఎపికి అదనంగా జరిగిన ప్రయోజనం శూన్యం. ఇక తెలంగాణలో అచ్చతెలుగు బూతు రాజకీయం నడుస్తున్నది. రోజూ ఇదే భాషను తెలంగాణ ప్రజలు వినకతప్పని పరిస్థితి ఏర్ప డింది. ఎవరికిఎవరూ తక్కువకాదన్నట్లుగా అధి కార టిఆర్ఎస్ పార్టీ నేతలు, కాంగ్రెస్ నేతలు లోఫర్, లఫంగా, బ్రోకర్, దద్దమ్మలంటూ పర స్పరం దుమ్మెత్తి పోసుకుంటూ, ప్రజల్లో చులకనఅవుతున్నాయి.

సాధారణ ఎన్నికలకు మరో సంవత్సర సమయం ఉన్నప్పటికీ తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన రాజకీయ వేడితో ప్రధాన పార్టీల నేతల్లో పెరిగిన అసహ నంతో వారి భాషలో పరుషపదజాలం మురికి కూపంగా పారుతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా అధికార తెలుగుదేశం, ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్సార్సీ పార్లమెంట్‌లో పోటీపోటీగా వ్యవహ రిస్తూ పైచేయి కోసం చేసిన ప్రయత్నాలే తప్ప కలిసి కట్టుగా ఎపికి దక్కాల్సిన హోదా, ప్యాకేజీ నిధులపై ఆశించిన స్థాయిలో కేంద్రంపై ఒత్తిడి పెంచలేకపోయాయి.

పార్లమెంట్‌లో ప్రతిపాదించిన కేంద్ర బడ్జెట్ తర్వాత తెలంగాణకు చెందిన నేతల పెద్దగా స్పందించకపోయినా, తమకు పూర్తిగా అన్యాయం జరిగిందని ఎపికి చెందిన అన్ని పార్టీల వారు ఆందోళనలు చేస్తూనే ఎవరికివారు రాజకీయ ప్రయోజనమే పరమావిధిగా వ్యవహరించడం గమనార్హం.

తెలంగాణలో వింత రాజకీయాలు

రాష్ట్ర ప్రయోజనాలు, నిధులు, కార్యక్రమాల కంటే వ్యక్తిగత రాజకీయాలతో తెలంగాణ నేతలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. పార్లమెంటరీ సంప్రదాయల ప్రకారమే నాయకుల విమర్శలుండాలని, దూషణ-భాషణ లకు ఫుల్‌స్టాఫ్ పెట్టాలనే తలంపుతో ప్రభుత్వ పరంగా ఒక చట్టంలేదా జిఒ తేవడానికి ప్రయ త్నాలు జరుగుతున్నాయని పాలనాయంత్రాంగం ఒకవైపు హెచ్చరికలు చేస్తున్నప్పటికీ ఇందుకు వ్యతిరేకండా బురద రాజకీయాలు తెలంగాణలో ప్రారంభమయ్యాయి. దీనికి ఆద్యులు ఎవరు? తర్వాత ఎవరు? అంతం ఎక్కడా? అనే ప్రశ్న లకు సమాధానాల కంటే ఎవరూ తక్కువ కాదని మాత్రం ప్రజల అవగాహనలోకి వచ్చింది.మరీ ఇంత దిగజారి మాట్లాడుకోవాల్సిన అవసరం ఉందా? ఎక్కువగా తిడితే తమదే పైచేయి అనే దిగజారుడు అభిప్రాయం కొందరి నేతల్లో ప్రస్ఫు టంగా ఉండటం వల్ల ఈదుస్థితి ఏర్పడుతున్నది. తెలంగాణ సాధన కోసం జరిగిన ఉద్యమ సమయంలో ఆందోళన కారులు వాడిన భాషను ఎవరైనా ప్రశ్నిస్తే ఇది అంతే ≫2



కెటిఆర్ వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనం

కాంగ్రెస్‌ను లోఫర్ అంటే.. టిఆర్ఎస్‌ను బ్రోకర్ పార్టీ అనాలా..!

కాలిగోరుకు సరిపోరనే వారు..కాళ్లు పట్టుకున్నవారిని ఏమనాలి

మంత్రి కెటిఆర్‌పై మండిపడ్డ సిఎల్పీనేత జానారెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీని లోఫర్ పార్టీ అంటే..టిఆర్ఎస్ పార్టీని ఓ బ్రోకర్ పార్టీ అంటే ఎలా ఉంటుంది..ఇది తమ సంస్కారం కాదని కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత జానారెడ్డి అన్నారు. మంత్రి కెటిఆర్ మాటలు, భాష తీరు జుగుప్సాకరంగా ఉందని, రాహుల్‌పై వాడిన పదజాలాన్ని జానారెడ్డి తీవ్రంగా ఖండిం చారు. శుక్రవారం అసెంబ్లీ ప్రెస్‌హాల్‌లో ఉపనేత జీవన్‌రెడ్డి, పిఎసి చైర్మన్ గీతారెడ్డి, కాంగ్రెస్ పార్టీ విప్ ఎస్ఎ సంపత్‌కుమార్, రాంమోహన్ రెడ్డిలతో కలిసి ఆయన మీడియాతో మాట్లా డుతూ కెటిఆర్ వ్యాఖ్యలు రాజకీయ అహం, దిగజారుడు తనానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఎదుటి వారిని చులకనగా చేస్తే వారు ఉన్నతం అనుకోవడం మంచిది కాదన్నారు. ఏహ్యమైన మాటాలు మాట్లాడడం టిఆర్ఎస్ వారికి అల వాటుగా మారిందన్నారు.

రాజకీయాల్లో సంస్కారం, వ్యవహార తీరును ప్రతి సారి గుర్తు చేస్తానని చెప్పారు. కెసిఆర్ మాట్లాడినా, టిఆర్ఎస్ వారు మాట్లాడినా, తమ పార్టీ వారు మాట్లాడిన వద్దని సలహా ఇచ్చానని చెప్పారు.హుందాగా, సంయ ≫2

విశాఖ రైల్వే జోన్‌కు గ్రీన్ సిగ్నల్!

ఫలించిన సుజనాచౌదరి చర్చలు

14వ ఆర్థికసంఘం సిఫారసుల మేరకు రెవెన్యూలోటు భర్తీ

ప్రభాతవార్త, న్యూస్‌నెట్‌వర్క్

తెలుగుదేశం పార్టీ ఎంపిల ఆందోళనలపై కేంద్రం ఎట్టకేలకు దిగివచ్చింది. విభజనలో తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు వరాలజల్లుకురిపిం చింది. విభజన చట్టంలో ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన హామీల అమలులో కేంద్రం అలస త్వంపై అన్ని పార్టీల నుంచి, ప్రధాననేతలనుంచి మద్దతు రావడంతో కేంద్రం తలవంచక తప్పలేదు. లోక్‌సభలో రాజ్యసభలో పాడిందేపాటగా ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ఎలాంటి స్పష్టతలేకుండా ప్రక టనలు చేయడంతో తెలుగు దేశం పార్టీసహా ఎపిలోని అన్ని పార్టీలు భగ్గు మన్నాయి. బంద్‌తోపాటు క్రమంగా ఆందోళనలు తీవ్రస్థా యికి చేరడం మరోవైపు ఎంపిల తరపున కేంద్రంతో పోరాటంచేస్తున్న కేంద్రమంత్రి సుజనాచౌదరి శుక్రవారం పార్లమెంటులో ఆర్థిక మంత్రి జైట్లీ,పార్టీ అధినేత అమిత్‌షా మరో మంత్రి పియూష్‌గోయల్‌తో పలుమార్లు ఎపి కిచ్చిన హామీల అమలుపై ప్రకటనకోసం చర్చలుజరిపారు. సాయంత్రంవరకూ ఎలాంటి



హామీలివ్వని కేంద్రం ఇక పరిస్థితి అదుపుతప్పే ప్రమాదం ఉండటంతో విభజనచట్టం హామీల మేరకు కొన్ని కీలక ప్రకటనలుచేసింది. ఇందులో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌ప్రజలు డిమాండ్‌చేస్తున్న విశాఖ రైల్వేజోన్‌ను ఏర్పాటుచేయడా నికి కేంద్రం అంగీకరించింది. దీనిపై రేపోమాపో ప్రకటన రాబోతున్నది. ప్రత్యేకహోదాకు ప్రత్యామ్నాయంగాకేంద్రం ప్రతిపాదించిన ప్యాకే జికి అవసరమైననిధులను వెంటనే విడుదల చేయడానికికూడా కేంద్రం శుక్రవారం పొద్దుపో యిన తర్వాత అంగీకరించినట్లుగా తెలిసింది. ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడిగా ≫2

వచ్చే జనవరిలో గజ్వేల్‌కు రైలు

మంత్రి హరీష్‌తో దక్షిణ మధ్య రైల్వే జిఎం భేటీ



శుక్రవారం మంత్రి హరీశ్‌రావుతో భేటీ అయిన రైల్వే జిఎం వినోద్ కుమార్ యాదవ్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి9: మనోహరాబాద్ కొత్తపల్లి రైల్వే లైను పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అసెంబ్లీ వ్యవహారాలు, నీటిపారుదల మంత్రి కోరారు. వచ్చే ఏడాది గజ్వేల్‌కు రైలునడపాలని అన్నారు. రైల్వే లైన్, రైల్వే స్టేషన్ల నిర్మాణం ఇతర పనుల పురోగతని హరీష్‌రావు శుక్రవారంనాడు మినిస్టర్ క్వార్టర్స్‌లోని తన బంగాళాలో సమీక్షిం చారు. వచ్చే సంవత్సరం జనవరిలోగా గజ్వేల్‌కు రైలు నడిచే విధంగా పనులు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే జిఎం వినోద్ కుమార్ యాదవ్ తెలిపారు. రైల్వే పనులు మరింత వేగవంతం చేయాలని రైల్వే అధికారులను ఆయన ఆదేశించారు. మనోహరాబాద్-కొత్తపల్లి మార్గంలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. తూప్రాన్ మండలం పరికి బండ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉన్న భూముల సేకరణకు అడ్డంకులు తొలగిపోయాయని చెప్పారు.

మెదక్-అక్కన్నపేట మార్గంలో భూసేకరణను పూర్తి చేయాలని ఆదేశించారు. రైల్వే పనులు ముఖ్యమంత్రి కెసిఆర్ అంచనా కన్నా నెమ్మదిగా సాగుతున్నట్లు హరీష్‌రావు అభిప్రాయపడ్డారు. రామాయంపల్లి దగ్గర రోడ్డు ఓవర్ బ్రిడ్జి,గజ్వేల్ సమీపంలో ఆర్ఓబి,ఆర్‌యుబి నిర్మిస్తున్నట్టు రైల్వే అధికారులు తెలిపారు. ≫2

ఎపికి ప్రత్యేకహోదాకోసం అన్నిపార్టీలు ఏకమవ్వాలి

కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇవ్వాలన్న డిమాండ్‌పై అన్ని రాజకీయ పార్టీలు ఒకేవేదికపైకి రావాలని, సమైక్యంగా ప్రత్యేక హోదా డిమాండ్‌పై పనిచేయా లని ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. అలాగే పోలవరంప్రాజెక్టును సత్వరమేపూర్తిచేసేందుకు కేంద్రం ముందు కురావాలని డిమాండ్‌చేసారు. ప్రత్యేక హోదాకు తమ పార్టీ సంపూర్ణ మద్దతునిస్తున్నట్లు ఎఐసిసి అధ్యక్షుడు స్పష్టంచేసారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా ఇందుకు ఒకే తాటిపైకి రావాలని ఆంధ్రకు న్యాయంజరగాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్‌ప్రజల డిమాండ్‌కు మద్దతు ఇస్తుందని, పోలవరం ప్రాజెక్టును సత్వరమే పూర్తిచేయాలన్న ఆకాంక్షతో ఉన్నదన్నారు. అన్ని పార్టీలుసైతం ఇందుకు ఏకం కావాల్సిన తరుణం ≫2



https://play.google.com/store/apps/details?id=com.newseveryday&hl=en

https://play.google.com/store/apps/details?id=com.newseveryday&hl=en

బిటెక్ విద్యార్థిని ఆత్మహత్య

హైదరాబాద్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త : నాలుగు రోజుల క్రితం జీడిమెట్ల చింతల్ చెరుకుపల్లి కాలనీలో ఎంటెక్ విద్యార్థిని ఆత్మహత్య ఘటన మరువకముందే అదే కాలనీలో మరో బిటెక్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. గుంటూరుకు చెందిన అపర్ణ నగరంలో ఓ కళాశాలలో ఇంజినీరింగ్ చదువుతోంది. గురువారం కళాశాలకు వెళ్లిన ఆమె రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. స్థానికుల సమాచారం ప్రకారం సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. అపర్ణ మృతికి కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

వారం - వర్జ్యం

10-2-2018 శనివారం

హేవళంబి నామ సంవత్సరం ఉత్తరాయణం

మాఘమాసం కృష్ణపక్షం

దశమి మ. 2.44

జ్యేష్ఠ రా. 7.53

రా. ఉ. 9.00-10.30

యమ. మ. 1.30-3.00

వర్జ్యం లేదు

వార్తాఫలం

మేషం: కొన్ని ప్రమాదాలకు అవకాశం. కావున వాహనాన్ని జాగ్రత్తగా నడపడం మంచిది. ఆరోగ్యం తగ్గను.

వృషభం: గృహసౌఖ్యాన్ని పొందుతారు. శారీరక మానసిక ఒత్తిడిలకు అవకాశం. ధననష్టాలకు అవకాశం.

మిథునం: వృత్తివ్యాపారంలో సామాన్య ధనలాభాలను పొందుతారు. ఉద్యోగంలో ప్రమోషన్స్‌కు అవకాశం.

కర్కాటకం: స్త్రీలకు మానసిక అనారోగ్యానికి అవకాశం. వృత్తిలో ధనలాభాలను పొందుతారు.

సింహం: వ్యాపారంలో లాభాలను పొందుతారు. కీర్తిప్రతిష్ఠలు పెరుగుతాయి. సౌఖ్యంతో రోజంతా గడుపుతారు. గౌరవాన్ని పొందుతారు.

కన్య: వ్యాపారంలో లాభాలను పొందుతారు. ఉన్నత పదవులను పొందుతారు. కీర్తిప్రతిష్ఠలు పెరుగుతాయి.

తుల: మీ వ్యవహారంలో విజయాన్ని పొందుతారు. వస్తుసముదాయంతో ఆనందంగా వుంటారు.

వృశ్చికం: సామాన్య జీవన గమనాన్ని కలిగి వుంటారు. భార్యాపుత్రులతో విరోధాలకు అవకాశం.

ధనుస్సు: దూరప్రయాణాలు చేస్తారు. కొత్త సామాగ్రిని పొందుతారు. యత్నకార్యసిద్ధి. శత్రువుపై విజయాన్ని పొందుతారు.

మకరం: శత్రువులపై ధర్మవిజయాన్ని పొందుతారు. ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. అధికార సందర్శనం చేస్తారు.

కుంభం: మీశక్తి సామర్థ్యాలు గుర్తింపు పొందుతారు. అధికార ప్రాప్తి. శత్రువుల వల్ల కొన్ని నష్టాలకు అవకాశం.

మీనం: యాత్రా సందర్శనం చేస్తారు. ధనవృద్ధి, గౌరవ భంగానికి అవకాశం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

మనం బెస్ట్

>> అందించాలని, బోదకాలు వ్యాధి ప్రబలకుండా ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. తన సొంత జిల్లాలో కూడా బోదకాలు బాధితులు ఎక్కువగానే ఉన్నారని, వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని భావించిన ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రగతి భవన్‌లో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. బోదకాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. బోదకాలుతో బాధపడుతున్న వారిని ఆదుకునే విషయంపై నిర్ణయం తీసుకున్నారు. బోదకాలు బాధితులకు నెలకు వెయ్యి రూపాయల పెన్షన్ ఇవ్వాలని నిర్ణయించారు. బోదకాలు వ్యాధిగ్రస్తులకు అవసరమైన మందులు, ఇతర వైద్య సహకారం అందించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ వ్యాప్తంగా బోదకాలు బాధితుల సమగ్ర సర్వే నిర్వహించాలని గ్రామాల్లో వారి వివరాలను తీసుకోవాలని సిఎం కోరారు.

ప్రతీ గ్రామంలో ప్రతీ ఒక్కరికి క్రమం తప్పకుండా రోగ నిర్ధారక పరీక్షలు

అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రతీ ఒక్కరు ఎప్పటికప్పుడు రోగ నిర్ధారక పరీక్షలు చేయించు కుంటారని, తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రతీ ఒక్కరికి అలాంటి ఆరోగ్య అవగాహన అలవాటు చేయించాలని ముఖ్యమంత్రి చెప్పారు. వ్యాధి మొదటి దశలోనే గుర్తిస్తే నయం చేయడం తేలిక అవుతుంది. ముదిరిన తర్వాత నయం చేయడం చాలా కష్టం. బోదకాలు కూడా అలాంటిదే, ప్రారంభ దశలో గుర్తిస్తే నయం చేయవచ్చు. కానీ ముదిరే దాక గుర్తించరు. చాలా రోగాల విషయాల్లో ఇలాగే జరుగుతుంది. ఇకపై అలా జరగడానికి వీలులేదు. ప్రతీ గ్రామంలో ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వమే క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయిస్తుంది. రక్త నమూనాలు సేకరించి, అన్ని రకాల రోగ నిర్ధారక పరీక్షలు చేయించాలి. రోగం గుర్తించిన వెంటనే ప్రభుత్వ పరంగానే చికిత్స చేయాలి. మందులు అందించాలి. దీనికోసం ఎంత ఖర్చయినా వెనుకాడేది లేదు. పేద ప్రజల ఆరోగ్యం కాపాడటం కన్నా మించిన ప్రాధాన్యత ప్రభుత్వానికి ఏదీ లేదు. ముందస్తు పరీక్షలు చేయడంతో పాటు వివిధ రకాల రోగాలు ప్రబలకుండా ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన అన్ని చర్యలు చేపట్టాలి' అని ముఖ్యమంత్రి చెప్పారు.

'తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ కిట్స్ పథకం అద్భుతంగా అమలవుతున్నది. కేంద్ర ప్రభుత్వం కూడా తెలంగాణ రాష్ట్రం తీసుకున్న చర్యలను ప్రశంసించింది. వైద్య అధికారులు, సిబ్బంది పనితీరుపై సర్వత్రా సంతృప్తి, సంతోషం వ్యక్తమవుతున్నది. గ్రామీణ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాల్లోని నిరుపేదల ముంగిట్లోకే వైద్యం చేరాలి. స్థానికంగానే వారికి వైద్య సేవలు అందించాలి. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో పలు విధాలైన వైద్య అధికారులు, సిబ్బంది పనిచేస్తున్నారు. వారందరినీ సమన్వయం చేసుకుంటూ గ్రామాల్లో ఆరోగ్య పరిరక్షణ చర్యలు తీసుకోవాలి, దీనికోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి. ఆశ వర్కర్లకు ఒకసారి జీతాలు పెంచాం. మరోసారి కూడా జీతాలు పెంచడానికి సిద్ధంగా ఉన్నాం. వర్కర్లను విలేజ్ హెల్త్ అసిస్టెంటుగా గుర్తిస్తాం. సెకండ్ ఎఎన్ఎం జీతాలు కూడాపెంచుతాం. వారి సేవలను మరింత సమర్థవంతంగా వినియోగించుకుంటాం. పిహెచ్‌సిలలో కూడా సౌకర్యాలు పెంచుతాం. మొత్తంగా తెలంగాణ రాష్ట్రం ప్రజారోగ్యం విషయంలో దేశానికే దారి చూపే విధంగా తయారు కావాలన్నది లక్ష్యం' అని సిఎం ప్రకటించారు.

కెసిఆర్ కిట్స్ పథకం ప్రైవేటుకు లేదు : కెసిఆర్ స్పష్టీకరణ

కెసిఆర్ కిట్స్ పథకం అద్భుతంగా అమలవుతున్నది. పేదలకు ఎంతో మేలు కలుగుతున్నది. అనవసర ఆపరేషన్లు బాగా తగ్గాయి. అదనపు భారం పడినా సరే వైద్యులు, సిబ్బంది ఓపికగా విధులు నిర్వహిస్తున్నారు. వారికి ఇన్సెంటీవ్ ఇస్తాం. ప్రైవేటు ఆసుపత్రులకు కూడా కెసిఆర్ కిట్స్ పథకం వర్తింప చేయాలనే వినతులు వస్తున్నాయి. కానీ ప్రభుత్వం అందుకు సిద్ధంగా లేదు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అవసరమైన సౌకర్యాలు పెంచుతాం. సిబ్బందిని పెంచుతాం. ప్రభుత్వ ఆసుపత్రులను బాగు చేసుకుంటాం తప్ప, ప్రైవేటు ఆసుపత్రులకు కెసిఆర్ కిట్స్ పథకం వర్తింప చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదు' అని సిఎం స్పష్టం చేశారు.

జిల్లాల వారీగా బోదకాల వ్యాధి బాధితులు

జగిత్యాల-6463, సిద్దిపేట-5199, సూర్యాపేట- 4587, కామారెడ్డి-3342, ఖమ్మం-2886, సిరిసిల్ల-2350, జనగాం-2189, కరీంనగర్-1892, నిజామాబాద్-1847, వికారాబాద్-1823, వరంగల్ (రూరల్)-1777, మహబూబాబాద్-1682, నల్లగొండ-1567, సంగారెడ్డి-1464, యాదాద్రి-1410, వరంగల్ అర్బన్-1051, మెదక్-1047, పెద్దపల్లి-913, ఆదిలాబాద్-673, మహబూబ్‌నగర్-644, అసిఫాబాద్-479, నిర్మల్-292, మంచిర్యాల-274, జయశంకర్-174, కొత్తగూడెం-142, నాగర్‌కర్నూల్-112, మేడ్చల్-71, రంగారెడ్డి-55, గద్వాల్-39, వనపర్తి-32, హైదరాబాద్-0, మొత్తం-46,476



తెలంగాణ రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ ఖమరుద్దీన్ శుక్రవారం గవర్నర్ నరసింహన్‌ను కలిసిన దృశ్యం

గ్రీన్ సిగ్నల్!

>> ఉన్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి తాము పూర్తి బాధ్యత వహిస్తామని అవసరమైననిధులు వెంటవెంటనే విడుదల చేస్తామని కేంద్రం సుజనాచౌదరికి తెలియజేసింది. నెల్లూరుజిల్లా దుగ్గరాజపట్నంలో ప్రతిపాదించిన దుగ్గరాజపట్నం పోర్టుకు ఇస్రో అభ్యంతరాలు చెపుతున్నదృష్ట్యా మరో చోట పోర్టునిర్మాణానికి కూడా కేంద్రం అంగీకరించింది. అయితే ఎక్కడ పోర్టు ఏర్పాటుచేయాలో వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన పంపాలని సుజనాచౌదరిని కోరింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉన్నందున రెవెన్యూలోటును 14 ఆర్థికసంఘం సిఫారసుల మేరకు భర్తీచేయడానికి కూడా కేంద్రం అంగీకారంతెలిపింది. కడపలో ప్రభుత్వప్రైవేటురంగంలో ఉక్కుఫ్యాక్టరీని ఏర్పాటుచేస్తామని కూడా కేంద్రం సుజనాచౌదరి తదితరులతో జరిపిన చర్చల్లో అంగీకరించినట్లు తెలిసింది.

శుక్రవారం ఎపి విభజనచట్టం హామీల పైజరిగిన అన్యాయంపై బిజెపి సీనియర్‌నేత అద్వాని అసంతృప్తి వ్యక్తంచేయడం కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీ ప్యాకేజికి మద్దతు ప్రకటించడంలాంటి పరిణామాలన్నీ బిజెపిని ఇరుకున పెట్టాయి.

మరోవైపు టిడిపి అధినేత చంద్రబాబునాయుడు విభజనహామీల అమలుకు పోరును కొనసాగించమని ఎంపిలకు ఎమ్మె ల్యేలకు మంత్రులకు ప్రజలకు పిలుపు ఇవ్వడంతోపాటు అవసరమైతే బిజెపితో తెగతెంపులు చేసుకోడానికి కూడా సిద్ధం కావడంతో కేంద్రం అనివార్యపరిస్థితుల్లో కొన్ని కీలక హామీలపై ప్రకటనచేసినట్లుగా ఎంపిలు చెపుతున్నారు.

నిదర్శనం

>> మనంతో ఉండాలని, వాస్తవానికి తగ్గట్టు మర్యాదగా, పద్దతిగా ఉండాలని వచ్చే తరానికి మార్గనిర్దేశ్యం చేసేలా ఉండాలని చెప్పానని తెలిపారు. ఇలాంటి వ్యాఖ్యల వల్ల సభ్యత, సంస్కారం నాశనమవడంతో పాటు రాజకీయ విలువలు దిగజారుతాయన్నారు.

సిఎం కెసిఆర్, టిఆర్ఎస్ వారు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నా కాంగ్రెస్ వాళ్లకు మాత్రం తాను ఇదే రీతిలో స్పందించవద్దని సూచించానని కానీ అది అలుసుగా తీసుకుని ఇలాంటి పదజాలం వాడడం సంస్కారం అనిపించుకోదని హితవు పలికారు. ఇలాంటి మాటల వాల్ల రాజకీయ విలువులు దిగజారుతాయన్నారు. మాట్లాడాలంటే తాము మాట్లాడగలమని.. కాంగ్రెస్‌ను లోఫర్ అన్నప్పుడు..ప్రతిగా టిఆర్ఎస్ ఓ బ్రోకర్ పార్టీ అని ఎవరైనా విమర్శిస్తే తాను ఏం సమాధానం చెప్పాలో తెలియడం లేదని ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ వారు మాట్లాడినట్లే తాము మాట్లాడగలమని తమకు సభ్యత సంస్కారం అడ్డొస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీని కాలిగోరుతో పోల్చారు.. కాళ్ల పట్టుకున్న వారే కాలి గోరుతో పోల్చితే ఏమనాలనిప్రశ్నించారు. కాళ్ల పట్టుకున్న సంగతిమరిచిపోయారా అని ప్రశ్నించారు. రాహుల్‌గాంధీ అధికారంలో లేకపోవచ్చు కానీ దేశ వ్యాప్తంగా ఉన్న 130కోట్ల మంది ప్రజల పార్టీకి రాహుల్‌గాంధీ నాయకుడన్నారు. ప్రధాని కావడానికి అవకాశం ఉన్నా త్యాగం చేసిన గొప్పనాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. గుజరాత్ ఎన్నికల సందర్భంగా మోడీకి మూడు చెరువుల నీళ్ల తాగించారని, రాహుల్ పప్పు కాదు మోడీని సొంత రాష్ట్రంలో పిప్పి పిప్పి చేసి వదిలేశాడని అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు జానా సమాధానం ఇస్తూ సర్వేలు కాదని, 2019లో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

జీవన్‌రెడ్డి మాట్లాడుతూ తమకు తాముగా ఉద్యమ పార్టీగా భావించే టిఆర్ఎస్ పార్టీ మోడీ ప్లామెంట్‌లో తెలంగాణను కించపరిచే విధంగా ప్రజలను మనోభావాలకు విరుద్ధంగా మాట్లాడుతుంటే, ఎపికి అన్యాయం చేశారని పేర్కొంటుంటే టిఆర్ఎస్ పార్టీ ఎంపిలు ఎందుకు నోరు మెదపడం లేదనివిమర్శించారు. ఇతరుల గురించి మాట్లాడే ముందు తమగురించి తెలుసుకుంటే మంచిందని హితబోధ చేశారు. విభజన హామీలుఅమలు చేయించుకోలేని టిఆర్ ఎస్‌కు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. గీతారెడ్డి మాట్లాడుతూ విద్యావంతుడైన కెటిఆర్ ఇలాంటి పదజాలంవాడడంభావ్యమేనా అని ప్రశ్నించారు.

వారికి చెప్పుకుంటే గోడకు చెప్పుకున్నట్లే: జానా

విభజన హామీలను కేంద్రం నెరవేర్చాలని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని సిఎల్పీనేత జానారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మీడియాతో ఇష్టాగోష్టిలో మాట్లాడుతూ విభజన హామీల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటే తమ సహకారం ఉంటుందన్నారు. అయితే ప్రభుత్వం ఎందుకు చొరవ చూపించడం లేదో వాళ్లకే తెలియాలన్నారు.

ఏకమవ్వాలి

>> ఆసన్నం అయిందని, న్యాయంకోసం అందరూ ఒకేవేదికపైకి రావాలని అన్నారు. రాహుల్‌గాంధీ తన ట్విట్టర్ హ్యాండిల్‌పై ఈ వ్యాఖ్యలుచేసారు. కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేసారని, ఎంతో నిర్లక్ష్యంచూపించారని రాహుల్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టులకు కేంద్రంనుంచి అధిక నిధులు ప్రత్యేకగ్రాంట్లు కావాలని కోరుతూనే ఉందని, ఇందుకు సంబంధించి ఎపి పునర్‌వ్యవస్థీకరణ చట్టంలో పొందుపరిచిన హామీలను వాగ్దానాలను గౌరవించి అమలు చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేసారు. పార్లమెంటులో బిజెపి మిత్రపక్షంగా కొనసాగుతున్న తెలుగుదేశం పార్టీ, ప్రతిపక్ష కాంగ్రెస్ కూడా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలన్న డిమాండ్‌పై లోపలా బయటా కూడా నిరసన వ్యక్తంచేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ పునర్‌వ్యవస్థీకరణ చట్టంలో పొందుపరిచిన అన్ని హామీలను సత్వరమే నెరవేర్చాలని ఈరెండుపార్టీలు డిమాండ్‌చేస్తున్నాయి. ఎపిప్రజలనుంచి వస్తున్న ప్రత్యేకహోదా డిమాండ్‌పై అన్ని రాజకీయ పక్షాలు సమిష్టిగా పనిచేయాలని ఇందుకు అన్ని పార్టీలు సంఘటితం కావాలని కోరారు.

పాస్ పుస్తకంపై నా ఫోటో వద్దు

కేవలం రైతు ఫోటో, ప్రభుత్వ ముద్ర : సిఎం కెసిఆర్



ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి9: రైతులకు ఇచ్చే కొత్త పాస్ పుస్తకాలపై తన ఫోటో ముద్రించవద్దని సిఎం కెసిఆర్ అధికారు లకు సూచించారు. కొత్తగా ఇచ్చే పాస్ పుస్తకాల నమూనాలను శుక్రవారం ప్రగతి భవన్‌లో అధికారులు సిఎంవద్ద ప్రదర్శించారు. పంటలకు గుర్తుఆ ముదురు ఆకుపచ్చ రంగులో ఉన్న పాస్ పుస్తకాన్ని ముఖ్యమంత్రి ఎంపిక చేశారు. పాస్ బుక్‌లో ముఖ్యమంత్రి ఫోటో ఉన్న నమూనాలను కూడా ముఖ్యమంత్రికి చూపించారు. దీనిపై స్పందించిన సిఎం కెసిఆర్... 'పాస్ పుస్తకంపై రైతు ఫోటో తప్ప మరెవ్వరి ఫోటో వద్దు, రాజకీయ నాయకుల ఫోటోలు అవసరం లేదు. కేవలం రైతు ఫోటో తెలంగాణ ప్రభుత్వం ముద్ర మాత్రమే పాస్ పుస్తకంపై ఉండాలి' అని స్పష్టంగా చెప్పారు.

గజ్వేల్‌కు రైలు

>> మనోహరాబాద్-కొత్తపల్లి రైలు మార్గానికి సంబంధించి భూసేకరణ దాదాపు పూర్తికావొచ్చినట్లు రైల్వే జనరల్ మేనేజర్ యాదవ్ తెలిపారు. కుకునూరుపల్లి, దుద్దేడ తదితర చోట్ల భూసేకరణ పెండింగ్‌లో ఉందన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంతో పాటు గజ్వేల్ పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతున్నందున రైల్వే లైను పనులు పుంజుకోవాలని రైల్వే అధికారులను మంత్రి కోరారు.

రాజకీయం!

>> మా ప్రాంతంలో ఉన్న భాషను మేం మాట్లాడుతున్నాం. ప్రత్యేక రాష్ట్రం కోసం తాము చేస్తున్న ఈ పోరాటంలో ఇలాంటి సమాధానాలు వ్యక్తం కాగా రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా నాలుగేళ్ల కాలం ముగుస్తున్న సమయంలోనే ఇదే తతంగం కొనసాగుతున్నది. ఆ సమయంలో ఆంధ్ర పాలకులకు ఇలాంట తమ భాష ద్వారానే సమాధానం అని చెప్పిన వారు నేడు అంతా తెలంగాణ వారే అయినా జుగుప్సాకరంగా విమర్శలతో పత్రికలకు ఎక్కడం విమర్శలకు తావిస్తున్నది. లోఫర్స్, బ్రోకర్స్, దద్దమ్మలు, లఫంగాలు ఎవరనేది ఎలా తేలుతుంది? దీనిపై ఎన్నికల సమయంలో ఓటర్లు తీర్పు ఇవ్వాల్సి ఉంటుందా? ముందుముందు మరింతగారెచ్చిపోయి పార్టీల నేతలు ఎన్నికల ప్రచారంలో విమర్శలతో ఒక పార్టీపై మరో పార్టీ ధ్వజమెత్తే అవకాశాలున్నాయి. ఏపార్టీ ఎన్ని సీట్లు గెలుచుకుంటుంది? అధికారంలోకిఏ పార్టీ వస్తుంది? వంటి విషయాలపై రాజకీయాల్లో సవాళ్ల పర్వం సమంజసమే కానీ ఇతరత్రాదూషణలే అభ్యంతరకరంగా ఉంటున్నాయి.

ఇటీవలి కాలంలో అధికార టిఆర్ఎస్ పార్టీ నుంచి మంత్రులు కె.తారకరామారావు, తలసాని శ్రీనివాస యాదవ్ వంటి వారు అధిక విమర్శలే చేస్తున్నారు. దీనికి జవాబుగా కాంగ్రెస్ పార్టీ నుంచి ఉత్తం కుమార్‌రెడ్డి, రేవంత్ రెడ్డి, షబ్బీర్ అలీ, భటి విక్రమార్క, జీవన్ రెడ్డి, తదితరులు కూడా ముందుండి టిఆర్ఎస్‌నేతలు సైరా అంటే సైసైరా అంటున్నారు. సైసై భాషను ఎవరూ తప్పుపట్టే అవకాశాలు లేవు కాని కీలకమైన ఈ రెండుపార్టీలనేతలు ఇంకాముందుకువెళ్లి చేస్తున్న వ్యాఖ్యలే జుగుప్సాకరంగా ఉంటున్నాయి. ప్రతిపక్ష నేత జానారెడ్డి కూడా ఈ ఉపఖ్యానంలో పాలుపంచుకోకతప్పని పరిస్థితి ఏర్పడి, అందరూ సంయమనం పాటించాలని కూడా సూచించారు.

ఎపిలో అంతా పోటాపోటీ

ఆంధ్రప్రదేశ్‌లో అంతా పోటాపోటీయే. 2014 సాధారణ ఎన్నికల్లో కూడా కేవలం రెండు శాతం ఓట్ల తేడాదో టిడిపి అధికారంలోకి రావడంతో అంతా ఒకరినిమించి మరొకరు అన్నట్లుగా టిడిపి, వైఎస్ఆర్‌సిలు పోటీపడుతున్నాయి. విభజన చట్టంలోని హామీలన్నీ అమలు చేయాలని గట్టిగా నిలదీయాల్సిన సమయంలోనూ ఈ రెండు పార్టీలు పార్లమెంట్ లోపల-బయటా ప్రత్యేక రాజకీయాలు నడిపాయి. ఎవరు ఎక్కువగా పోరాడారనే విషయంలోనూడా ఎవరికివారే కితాబిచ్చుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామి అయిన తెలుగు దేశం పార్టీ బడ్జెట్ సందర్భంగా వ్యవహరించిన తీరును అంతా డ్రామాగా వైఎస్సార్సీ కొట్టివేసింది. కాదూ వైఎస్సార్సీయే రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయాలకే ప్రాధాన్యత ఇచ్చిందని, కేంద్రాన్ని నిలదీయకుండా సుతిమొత్తగానే ఉందని టిడిపి దుయ్యబడుతున్నది. ఈ రెండు పార్టీలు బిజెపి జేబులో ఉండి ఉత్తిత్తి నాటకాలు ఆడుతున్నాయని కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను ఎవరూ పట్టించుకున్నట్లుగా లేదు. బడ్జెట్ పార్లమెంట్ సమావేశాలు వాయిదా పడి తిరిగి మార్చి 5 న ప్రారంభమవుతాయి. ఆలోగా ఏప పార్టీ భవిష్యత్తు కార్యాచరణ ఎలా ఉంటుందో వేచి చూడాలి. లేదు మరోసారి కేంద్ర ప్రభుత్వానికి అవకాశం ఇచ్చి మార్చిలో జరగనున్న పార్లమెంట్ సమావేశాల్లో నిలదీయడం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవచ్చనే వేచి చూసే ధోరణితో ఉంటాయా? లేక ఆందోళన కారులు చెబుతున్నట్లుగా రాజీనామాలు చేయకపోయినా రాష్ట్రానికి చెందిన ఇరు పార్టీ ఎంపీలు ప్రధాని మోడి ఇంటి ముందు ధర్నా చేయాలనే డిమాండ్‌కు ఏ పార్టీ ముందుకు వస్తుందో తేలాల్సి ఉంది. ప్రభుత్వంలో ఉండి కేంద్ర బడ్జెట్‌లో ఎపికి అన్యాయం జరిగిందని టిడిపికి చెందిన మంత్రి చౌదరి చేస్తున్న ప్రసంగాలన్నీ నాటకాలేనని వైఎస్ఆర్‌సి గట్టిగా వాదిస్తున్నది. క్యాబినెట్‌లో ఉండి గణాంకాలు తెలుసుకోకుండా మంత్రివర్గ సమావేశంలోనే ప్రస్తావించకుండా అన్యాయం అంటూ నేడు మాట్లాడితే అర్థం ఉండదని వైఎస్ఆర్‌సి నేతలు ధ్వజమెత్తుతున్నారు. అయితే కేంద్ర మంత్రివర్గంలో సభ్యుడుగా ఉన్నప్పటికీ తన పదవిని పట్టించుకోకుండా ప్రభుత్వాన్ని నిలదీస్తున్న చౌదరి ప్రయత్నాన్ని అభినందించకుండా వైఎస్ఆర్‌సి విమర్శలు చేయడంలో ఔచిత్యం లేదని టిడిపి వాదిస్తున్నది. ఈ రెండు ప్రధాన పార్టీల వాదనలు పరస్పర విమర్శలు ఎలా ఉన్నప్పటికీ కేంద్రం విభజన హామీల విషయంలో కొత్తగా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మరో మాటలో చెప్పాలంటే ఎపికి సంబంధించి జరిగిన ఆందోళనలన్నింటిని చాలా లైట్ తీసుకంది. అందుకే కొత్తగా ఏ హామీ ఇవ్వలేదు.

ఇప్పటికే అన్నిహామీలు అమలు చేస్తున్నాం. నిధుల ఇస్తున్నాం. మిగిలిన రెండింటిని పరిశీలిస్తున్నాం. రైల్వేశాఖ చురుకుగా పరిశీలిస్తున్నదంటూ కాలయాపనకే ప్రయత్నాలు జరిగాయి. ఎంపీలు ఈ అయిదురోజుల పాటు సభలోనూ మహాత్మాగాంధీ విగ్రహంముందు చేసిన నినాదాలు దాదాపు వృథా అయ్యాయి. అయితే కేంద్రం నుంచి ఏమీ సాధించలేక పోవడం ఎలా ఉన్నా ఏ పార్టీది పై చేయికాలేదనే విషయం వారికి రాజకీయంగా ఊరట కలిగించే ఉంటుందనే విమర్శలు వస్తున్నాయి. ఎపి రాష్ట్ర ప్రజలకు ఎలాంటి కొత్త మేలు జరగకపోయినా మళ్లీ పోరాడుతామని చెప్పుకునేందుకు రెండు పార్టీల నేతలకు అవకాశం లభించిందని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ మేరకు రెండు పార్టీల నేతలు మరోసారి మీదే తప్పంటే మీది అనే ఆరోపణల పర్వం కొనసాగనుంది.

SINGAM KUIL ORANGE FRIDAY
Draw No:139 DrawDate on:09/02/18

SINGAM SERIES

1st Prize Rs.50,000/- 632977
2nd Prize Rs.7,000/- 90270
3rd Prize Rs.3,500/-
10184 12168 31494 64053 68683
69137 85800 89462 90362 98458
4th Prize Rs.200/-
4527 4713 5004 5076 7728 8184 8626
9262 9460 9652
5th Prize Rs.100/-
1582 2009 2556 3043 4606 5038 5274
6712 8166 8223
6th Prize Rs.50/-
0008 1162 2811 4347 6232 7936 9322
0181 1588 3156 4696 6447 7986 9437
0308 1735 3281 4697 6532 8443 9467
0448 1855 3418 4706 6537 8693 9485
0471 1886 3450 4794 6576 8745 9519
0478 2119 3477 5099 6764 8777 9526
0501 2144 3504 5194 6998 8888 9606
0536 2203 3525 5321 7032 8921 9659
0625 2218 3885 5417 7051 8938 9718
0655 2292 3915 5442 7068 9017 9982
0769 2296 4123 5458 7266 9020
0778 2418 4135 5717 7284 9029
1053 2534 4162 5899 7346 9075
1118 2689 4264 5934 7363 9241
1138 2808 4266 6021 7775 9296

KUIL SERIES

1st Prize Rs.50,000/- 574519
2nd Prize Rs.7,000/- 80531
3rd Prize Rs.3,500/-
02976 12294 17162 19301 40198
44544 56629 58329 62943 83615
4th Prize Rs.200/-
0135 0514 2211 4212 6250 6429 6908
7352 7826 9287
5th Prize Rs.100/-
0660 0686 0805 1935 2365 2584 7242
7857 8536 9480
6th Prize Rs.50/-
0006 1016 2600 4522 6042 7482 9133
0093 1226 2890 4618 6193 7510 9171
0145 1367 2896 4707 6310 7724 9276
0205 1383 3042 4937 6512 7947 9529
0266 1537 3055 4945 6547 7995 9762
0281 1594 3210 5007 6551 8123 9774
0482 1840 3300 5047 6578 8234 9811
0561 1859 3304 5095 6627 8302 9822
0638 1976 3478 5151 6648 8374 9869
0732 2051 3557 5348 6677 8460 9931
0747 2084 3611 5404 6765 8555
0885 2286 3703 5527 7013 8737
0905 2301 3737 5547 7260 8832
0923 2369 3843 5560 7261 8907
0984 2499 4483 5580 7295 9036

ROSA DEER GOLD FRIDAY
Draw No:139 DrawDate on:09/02/18

ROSA SERIES

1st Prize Rs.50,000/- 888120
2nd Prize Rs.7,000/- 32367
3rd Prize Rs.3,500/-
12511 25794 33132 38945 52096
53003 72243 75007 93834 95453
4th Prize Rs.200/-
0136 1153 1158 1204 3621 5821 7049
7146 9748 9750
5th Prize Rs.100/-
0621 1085 3171 3697 4099 5037 5234
6481 8624 9772
6th Prize Rs.50/-
0048 1668 3112 4566 5696 6791 8710
0102 1681 3303 4568 5731 6989 8721
0234 1953 3315 4654 5825 7057 9291
0336 2105 3493 4656 5863 7255 9539
0389 2128 3683 4862 5878 7387 9571
0405 2223 3846 4982 5949 7453 9574
0635 2261 3895 5010 6012 7623 9624
0676 2289 3933 5050 6133 7650 9627
0818 2318 3949 5100 6259 7704 9746
0842 2377 4030 5102 6372 7794 9965
0965 2410 4106 5185 6539 7849
1083 2776 4225 5276 6650 7870
1192 2791 4234 5391 6669 8156
1406 2820 4235 5400 6757 8444
1526 3082 4382 5502 6782 8629

DEER SERIES

1st Prize Rs.50,000/- 486594
2nd Prize Rs.7,000/- 15281
3rd Prize Rs.3,500/-
00377 05121 24147 38539 49135
51949 74133 93598 95368 97872
4th Prize Rs.200/-
0570 0821 1797 2197 4536 4732 5752
6080 6542 8768
5th Prize Rs.100/-
1557 2054 2384 2699 3497 4031 4886
7801 8242 8421
6th Prize Rs.50/-
0095 1318 3259 4913 6364 7735 9077
0124 1349 3261 4924 6402 7832 9097
0138 1401 3377 4962 6469 7840 9123
0245 1445 3565 5070 6640 7916 9227
0273 1468 3566 5183 6886 7928 9245
0366 1659 3664 5250 6988 7965 9326
0369 1835 3725 5308 7043 8014 9497
0545 1981 3910 5835 7164 8159 9644
0577 2058 3969 5854 7175 8210 9941
0649 2587 4277 6010 7292 8227 9981
0691 2630 4315 6071 7317 8252
0963 2792 4316 6108 7373 8609
0979 2798 4353 6109 7403 8725
1165 3187 4548 6175 7707 8968
1317 3236 4718 6197 7726 8992

THANGAM NALLANERAM CHARM FRIDAY
Draw No:139 DrawDate on:09/02/18

THANGAM SERIES

1st Prize Rs.50,000/- 858232
2nd Prize Rs.7,000/- 48418
3rd Prize Rs.3,500/-
06502 24097 30323 44979 45222
65643 80160 85480 90595 96895
4th Prize Rs.200/-
0043 0295 3738 4837 5158 5212 5237
8004 8103 8265
5th Prize Rs.100/-
1648 2660 2719 2889 3708 4882 5407
5573 6044 7603
6th Prize Rs.50/-
0087 1488 3378 5145 6652 7609 8805
0159 1622 3610 5266 6656 7611 8858
0264 1635 3674 5323 6716 7634 8944
0299 1781 3942 5365 6821 7646 9091
0454 1948 4126 5554 6867 7863 9179
0549 2109 4151 5876 6921 7888 9212
0600 2124 4173 6118 6964 8012 9417
0636 2142 4251 6167 7012 8033 9518
0840 2586 4317 6254 7165 8117 9677
0868 2643 4674 6273 7195 8295 9712
0887 2715 4803 6296 7326 8356
1041 2760 4933 6340 7411 8395
1050 2814 5000 6362 7464 8453
1224 3127 5036 6632 7532 8620
1459 3189 5115 6638 7547 8705

NALLANERAM SERIES

1st Prize Rs.50,000/- 414112
2nd Prize Rs.7,000/- 36918
3rd Prize Rs.3,500/-
01220 12471 14181 16775 40013
54498 63453 79257 89526 98393
4th Prize Rs.200/-
1136 1258 2213 2313 4247 4766 8694
8733 9128 9919
5th Prize Rs.100/-
0566 0673 1368 1605 4282 5471 6000
6256 6479 6696
6th Prize Rs.50/-
0126 2174 3549 4414 6713 7701 9138
0376 2295 3576 4492 6817 7809 9339
0463 2412 3595 4495 6900 7883 9379
0583 2504 3772 4500 6923 7962 9381
0596 2605 3800 4644 6940 8011 9383
1017 2625 3855 4659 6948 8167 9420
1082 2652 3925 4710 7062 8216 9516
1263 2833 3926 4907 7082 8486 9557
1324 2926 4055 5113 7122 8597 9721
1436 2968 4131 5159 7396 8608 9783
1495 3181 4199 5779 7397 8801
1502 3223 4226 5879 7502 8897
1620 3229 4275 5993 7521 8942
1708 3370 4331 6059 7563 8995
1714 3474 4364 6435 7687 9039

KUMARAN VISHNU STORM FRIDAY
Draw No:139 DrawDate on:09/02/18

KUMARAN SERIES

1st Prize Rs.50,000/- 659591
2nd Prize Rs.7,000/- 06031
3rd Prize Rs.3,500/-
07579 15983 23270 51472 61029
66206 72562 73741 77107 87049
4th Prize Rs.200/-
0149 1301 2013 3442 3479 3526 5380
6263 9174 9956
5th Prize Rs.100/-
2103 2429 3272 4840 5728 5963 6413
7232 8140 9465
6th Prize Rs.50/-
0117 1789 3146 5341 6468 7636 9057
0257 1791 3196 5623 6486 7670 9195
0367 1954 3333 5661 6586 7746 9298
0372 1979 3410 5708 6679 7805 9318
0604 2077 3740 5720 6774 7848 9350
0973 2164 4044 5762 6786 8246 9409
1049 2252 4383 5772 6838 8272 9603
1111 2285 4408 5790 6854 8397 9836
1223 2311 4457 5833 6894 8405 9843
1270 2344 4685 5837 6985 8407 9906
1286 2492 4695 5947 7056 8422
1492 2515 4783 6039 7227 8528
1527 2787 4923 6090 7296 8529
1686 2958 5128 6123 7533 8568
1703 3134 5209 6394 7621 8651

VISHNU SERIES

1st Prize Rs.50,000/- 533775
2nd Prize Rs.7,000/- 13344
3rd Prize Rs.3,500/-
12433 22152 23579 37583 46327
52396 53232 64296 77347 82792
4th Prize Rs.200/-
0441 0733 2186 3107 4388 4687 5214
7076 8217 9393
5th Prize Rs.100/-
0878 2307 3414 3732 4450 5510 8220
9236 9806 9838
6th Prize Rs.50/-
0029 1485 2707 4356 5682 6759 8719
0078 1593 2932 4612 5781 6866 8758
0125 1906 3026 4624 5826 7059 8866
0175 1972 3027 4647 5851 7263 8904
0214 1985 3215 4691 5948 7299 9249
0267 2003 3365 4705 6079 7372 9541
0347 2085 3405 4817 6120 7474 9613
0371 2108 3644 4870 6170 7612 9620
0455 2139 3715 5261 6410 7654 9819
0530 2259 3880 5370 6431 8046 9901
0617 2510 4000 5398 6507 8305
0652 2644 4221 5401 6580 8505
0659 2661 4241 5421 6585 8565
0697 2685 4270 5431 6588 8567
1276 2690 4295 5504 6748 8715

కందులకు మద్దతు ధరకు కేంద్రం ఒప్పుకోలు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి9: రాష్ట్రంలో మద్దతు ధరకే కందులు కొనుగోలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఈ నేపథ్యంలో 75వేల 300 మెట్రిక్ టన్నుల కందులను కొనుగోలు చేసేందుకు కేంద్రం సహాయం అందించనుంది. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ నుంచి రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి పార్థసారధికి లేఖ అందింది.



శుక్రవారం హైదరాబాద్‌లో క్రెడాయ్ రియల్ ఎస్టేట్ ప్రదర్శనను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న మంత్రి కెటిఆర్

https://play.google.com/store/apps/details?id=com.newseveryday&hl=en

బిజెపి వైపు ప్రజల చూపు

టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనపై ప్రజలు విసిగిపోయారు!

పదేళ్ల కాంగ్రెస్ అవినీతి పాలనను అసహ్యించుకుంటున్నారు!!

పార్టీ అధ్యక్షుడు డా. కె.లక్ష్మణ్ సమక్షంలో పలుపార్టీల నేతలు, జెడ్పీటిసి, సర్పంచ్‌లు చేరిక



శుక్రవారం హైదరాబాద్‌లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా. కె.లక్ష్మణ్‌ను కలిసి బిజెపిలో చేరుతున్న పలు పార్టీల నేతలు

హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: తెలంగాణ పేరుచెప్పి అధికారంలోకొచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు విసిగిపోయారని..పదేళ్ల కాంగ్రెస్ అవినీతి పాలనను ప్రజలు అసహ్యించుకుంటున్నారని.. టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజలను వంచిస్తుండటంతో దొందూ దొందేనని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా. కె. లక్ష్మణ్ విమర్శించారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆదిలాబాద్, సిర్పూర్ కాగజ్‌నగర్, తాండూరు నుంచి పలువురు నేతలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు భారీ ఎత్తున లక్ష్మణ్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులవుతున్న ప్రజలు బిజెపిలో చేరుతున్నారని ధ్వజమెత్తారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలో భారీ భూకుంభకోణం జరిగిందని, పత్రికల్లో వస్తున్న కథనాలపై ప్రభుత్వానికి కూడా తెలియదని నాలుగేళ్ల నుంచి టిఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేస్తుందని లక్ష్మణ్ ప్రశ్నించారు. అవినీతిలో కూరుకు పోయి దేశాన్ని దోచుకున్న పార్టీ కాంగ్రెస్ అని, అలాగే కుటుంబ పాలనలో కూరుకుపోయిన పార్టీ టిఆర్ఎస్ అని ఆయన దుయ్యబట్టారు. టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అయినా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేదన్నారు. దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడెకరాల భూమి, కేజీటుపీజీ ఉచిత విద్య, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, లక్షకు పైగా ఉద్యోగాల హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన ప్రతిపక్ష నేతలు, ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన అధికార పార్టీనేతలు అసలు సమస్యలు పక్కదారి పట్టించేందుకు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారని, ప్రజా సమస్యలను గాలికొదిలి తిట్ల దండకం ఎత్తుకుంటున్నారని విమర్శించారు. విలువలేని రాజకీయాలతో ప్రజలు విసిగిపోయారన్నారు. ప్రజా సమస్యలపై బిజెపి అలుపెరగని పోరు చేస్తుందని, ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టినట్లు లక్ష్మణ్ తెలిపారు. నిరుద్యోగ సమస్యపై, నిరుద్యోగ సమరభేరి, మహిళా మోర్చా ఆధ్వర్యంలో మద్యం యుద్ధం, బిసి సంగ్రామసభ, దళిత ఆదాలత్ వంటి కార్యక్రమాల్లో ప్రజల్లోకి వెళుతున్నామని తెలిపారు. ప్రజలను బానిసలుగా చేసి, వారిని వివస్త్రలుగా చేసి బతుకమ్మ ఆడించిన నిజాం నవాబును సిఎం కీర్తిస్తూ ఉంటే తెలంగాణ సమాజం రగిలిపోతుందన్నారు. కాశ్మీర్‌ను బలవంతంగా భారత్‌లో కలిపారని టిఆర్ఎస్ నేతలు మాట్లాడటం చూస్తే ఈదేశం పట్ల వారికి ఎంత నిబద్ధత, జాతీయస్ఫూర్తి ఉందో తేటతెల్లం అవుతుందన్నారు. మోదీ ప్రభుత్వం అభివృద్ధి, సంస్కరణలతో ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేస్తూ వస్తుందని లక్ష్మణ్ పేర్కొన్నారు. సుకన్య సమృద్ధి, ఆరోగ్య సురక్ష బీమా ఇలా పలు పథకాల ప్రయోజనాలు నేరుగా పేదలకు అందుతున్నాయని తెలిపారు. రైతుల కోసం, పేదల ఆరోగ్యం కోసం ప్రవేశపెడుతున్న పథకాలు మంచి ఫలితాలనిస్తున్నాయన్నారు. ప్రతి వ్యక్తికి 5 లక్షల ఆరోగ్యబీమాతో పేదలు ఎంతపెద్ద జబ్బు వచ్చిన కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకునే సదుపాయం ఉందన్నారు. మహిళలు వంటిల్లో పడుతున్న ఇబ్బందులను తొలగించి ఉజ్వల పథకం ద్వారా 8కోట్ల మందికి ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇస్తున్నట్లు తెలిపారు. మోడీ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేస్తుందని, జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాధాన్యతనిస్తుందన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశమంతా ప్రాతినిధ్యం వహిస్తున్న ఏకైక పార్టీ బిజెపి అని, తెలంగాణలో సామాజిక న్యాయం కేవలం బిజెపితోనే సాధ్యమని లక్ష్మణ్ స్పష్టం చేశారు. 2019 ఎన్నికల్లో బిజెపి ఖచ్చితంగా అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారిలో ఆదిలాబాద్ జిల్లా నుంచి ఆసిఫాబాద్‌కు చెందిన టిఆర్ఎస్ నాయకుడు జెడ్పీటీసీ రాము నాయక్, కాంతాపూర్ సర్పంచ్ విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్‌లు పుండలిక్, అమర్‌సింగ్, వెంకట్‌రావు తోపాటు దాదాపు 400 మంది ఉన్నారు. వీరితోపాటు తాండూరుకు చెందిన టిడిపి నేత మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, యాలాల మండల మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నేత చందర్‌నాయక్, అలాగే సిర్పూర్ కాగజ్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ నేత, మున్సిపల్ కౌన్సిలర్ కిరణ్‌కుమార్ తదితరులు బిజెపిలో చేరారు.

భారత్‌లో మైనర్ బాలికలపై పెరుగుతున్న లైంగిక దాడులు

15 ఏళ్లలోపు బాలికల్లో ప్రతి ముగ్గురిలో ఒకరు బాధితురాలుగా నిర్ధారణ

83 శాతం మంది వివాహితులు భర్తల నుంచి హింసను చవిచూస్తున్న వైనం

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేలో వెల్లడైన దారుణనిజాలు

ఢిల్లీ: దేశంలో మహిళలకు భద్రత కరువవుతుందని ఓవైపు రాజకీయ పార్టీలు, మరో వైపు మహిళా సంఘాలు ఘోషిస్తూనే వున్నా అంతకంటే భయంకరమైన నిజాలు తాజాగా వెలుగు చూశాయి. 15 ఏళ్లలోపు మైనర్ బాలికలపై లైంగిక దాడులు అమానుషంగా వున్నాయని జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎచ్ఎఫ్ఎస్-4)లో తేలింది. ఓవైపు మహిళలపై పెరిగిపోతున్న లైంగిక దాడులు ఆందోళనకరంగా వుంటే అభం శుభం తెలియని 15 ఏళ్లలోపు మైనర్ బాలికలకు కూడా రక్షణ లేకుండా పోయిందని ఆ సర్వేలో తేటతెల్లమైంది. 15 ఏళ్లలోపు బాలికల్లో ప్రతి ముగ్గురిలో ఒకరు లైంగిక దాడి కేసుల్లో బాధితురాలుగా వుంటున్నారని ఆ సర్వేలో తేలింది. లైంగిక దాడి బాధిత మహిళలు భౌతికంగా కూడా దాడులను ఎదుర్కొంటున్నారని ఆ సర్వే తేల్చింది. 15 ఏళ్లలోపు పెళ్లయిన బాలికల పరిస్థితి నరక ప్రాయంగా వుంటోందని సర్వే నిర్వహించిన ప్రతినిధులు తేల్చారు. ఈ తరహా ఘటనల్లో 83 శాతం మంది బాలికలు తమ భర్తల చేతిలో ఓవైపు బలవంతపు లైంగిక దాడులు మరోవైపు భౌతిక దాడులకు గురవుతూ నిత్యం నరకం అనుభవిస్తున్నారని ఆ సర్వే తేల్చింది. ఇక వివాహం కాని 15 ఏళ్లలోపు బాలికలు, 18 ఏళ్ల ఆపై వయస్సు వున్న యువతు ల పరిస్థితి కూడా దాదాపు ఇదే విధంగా వుందని ఆ సర్వేలో తేలింది. చాలా మంది బాలికలు, యువతులు కన్న తల్లులు, సవతి తల్లులు(56 శాతం), కన్న తండ్రి, సవతి తండ్రి (33 శాతం), సోదరులు (27 శాతం), ఉపాధ్యాయులు (15 శాతం) రూపాలలో లైంగిక హింసతో పాటు భౌతిక హింసలకు బలవుతున్నారు. ఇక ఈ తర హా ఘటనల్లో బాధితులకు చాలా సందర్భాలలో న్యాయం అందడం లేదని ఎన్ఎచ్ఎఫ్ఎస్ తేల్చింది. అనేక ఘటనల్లో బాధితులు పదే పదే దాడులకు గురవుతున్నార ని ఆ సర్వే తేల్చింది. పట్టణ ప్రాంతాలకంటే గ్రామీణ ప్రాంతాలలో బాలికలపై దాడులు అధికంగా వున్నాయని సర్వే నిర్వహించిన ప్రతినిధులు తేల్చారు. ఇక వివాహి తల విషయానికి వచ్చే సరికి చాలా మంది గృహ హింసతో నానా అగచాట్లు పడుతున్నారని ఎన్ఎచ్ఎఫ్ఎస్ ప్రతినిధులు వెలికి తీశారు. గృహ హింస గ్రామీణ ప్రాం తాలలో 29 శాతం వుంటే పట్టణ ప్రాంతాలలో 23 శాతం వుందని తేలింది. గృహ హింస వరకు వస్తే కట్టుకున్నవాడే యముడుగా మారుతూ భార్యలను రాచిరంపాన పెడుతున్నారని తేలింది. 31 శాతం కేసుల్లో పైళ్లైన మహిళలు తమకు ఇష్టం లేకున్నా భర్తల చేత దౌర్జన్యంగా లైంగిక దాడులకు గురవుతున్నారని, ఇదే సమయంలో భౌతిక దాడులకు గురవుతూ అత్తవారింటి అగచాట్లకు బలవుతున్న వివాహితుల సంఖ్య చాలా వుందని తేలింది. జీవిత భాగస్వాముల నుంచి మహిళలకు చాలా తక్కువ సందర్భాలలోనే ప్రేమా అప్యాయతలు లభిస్తుండడం విశేషం.

లైంగిక దాడులు దారుణం

ఇక మహిళలపై లైంగిక దాడుల విషయానికి వస్తే ఇవి మరింత దారుణంగా వున్నాయి. ఆరు శాతం మంది మహిళలు జీవితాంతం లైంగిక దాడులకు గురవుతున్న ట్లు తేలింది. ఇందులో 83 శాతం మంది మహిళలు తమ భర్తల నుంచి, తొమ్మిది శాతం మంది మాజీ భర్తల నుంచి దాడులకు గురవుతున్నారు. ఇక శారీరక కలయి కల గురించి చాలా మంది భర్తలు తమ భార్యలను నిత్యం వేధిస్తూనే వున్నారు. ఇక పెళ్లికాని యువతుల విషయంలో లైంగిక దాడులు మరింతగావున్నాయి. ఇందులో 27 శాతం కేసుల్లో బంధువులు, 18 శాతం బాయ్ ఫ్రెండ్స్, 17 శాతం స్నేహితులు, 11 శాతం కుటుంబ స్నేహితుల రూపంలో మహిళలు లైంగిక దాడులను ఎదుర్కొంటున్నారని ఆ సర్వేలో తేలింది. ఈ తరహా ఘటనల్లో చాలా వరకు పోలీసు స్టేషన్ల వరకు వెళ్లడం లేదని తేలింది. ఇక మహిళలపై జరుగుతున్న లైంగిక దాడుల కేసుల్లో చట్టాలు వునా్న అవేవి బాధితులకు ఉపయోగపడడం లేదని ఎన్ఎచ్ఎఫ్ఎస్ సర్వేలో వెల్లడైంది. జీవిత భాగస్వామి అనుమతి లేకుండా ఆమెతో లైంగిక చర్యలో పాల్గొంటే భారతదేశంలో ఇది నేరం కాదు. ఇదే సమయంలో భార్య వయస్సు 15 ఏళ్లలోపు వుంటే అది నేరంగా పరిగణిస్తారు. 18 ఏళ్లు దాటిన యువతులు భార్య లుగా వున్న ఘటనల్లో బాధితులకు న్యాయం జరగగ పోవడం ఒక ఎత్తయితే 15 ఏళ్లలోపు బాలికలు భార్యలుగా వున్న సందర్భాలలో భర్తల నుంచి వరుసగా ఎదుర్కొంటున్న లైంగిక దాడులు, అత్తింటి ఆరళ్ల విషయంలో బాధితులకు మరింత న్యాయం అందాల్సిన అవసరం ఎంతైనా వుందని ఎన్ఎచ్ఎఫ్ఎస్ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.

కన్నుల పండుగగా పోలేపల్లి ఎల్లమ్మ సిడె

భారీగా తరలి వచ్చిన భక్తులు



జాతరలో ప్రధాన ఘట్టమైన సిడె కార్యక్రమాన్ని తిలకిస్తున్న భక్తులు

కోస్గి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: పోలేపల్లి ఎల్లమ్మ జాతరలో ప్రధాన ఘట్టమైన సిడె కార్యక్రమం శుక్రవారం సాయంత్రం అత్యంత వైభవంగా కన్నులపండువగా జరిగింది. దేవాలయం ఎటుచూసిన జనసంద్రం ఇసరేస్తే రాలనంత జనం, అమ్మ ఎల్లమ్మ తల్లి మామల్ని దీవించు తల్లి అంటూ..ఓ వైపు భక్తులు వేడుకొలు తాము అనుకున్నవన్నీ అనుకున్నట్లు జరిగాయంటూ సంకన కోడిపుంజు, నెత్తిన భోనపుకుండలతో భక్తులు పోలేపల్లి ఎల్లమ్మ తలిని దర్శించుకున్నారు. అలయప్రాంగణ మంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. నలుదిక్కులా కిలో మీటర్ల మేరదూరం వరకు నిలుచుని సిఎ కార్యక్రమాన్ని తిలకించి భక్తులు ఆనందపరశంలో మునిగితులారు. గత సంవత్సరంకంటే ఈసారి భక్తులు ఆధికసంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. సిడె కార్యక్రమానికి ముందు ఆనవాయితీ ప్రకారం పోలేపల్లి గ్రామం నుంచి బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మ వారికి వైవేద్యం సమర్పించారు.సిడె రథం ముందు కుంభం పోసిన తర్వాత ప్రత్యేక పూజలు చేశారు.దేవాలయం ముందు అలంకరించిన సిడె రథానికి తొట్టిలో అమ్మవారి విగ్రహాన్ని ఉంచి దేవస్థానం కమిటీ చైర్మన్ ముచ్చటి వెంకటష్ పూజలు నిర్వహించారు.అనంతరం గుడి చుట్టూ సిడెను ప్రదక్షణాలు చేయించారు.ఈ సమయంలో వందలాది ంది భక్తులు సిడెను లాగడానికి పోటి పడ్డారు.చాలామంది భక్తులు స్త్రీలు,పురుష వయోభేతం లేకుండా సిడె ముందు పూనకాలతో హడావుడి చేశారు.దప్పువాయిద్యాలతో భక్తుల జయజయ ధానాల వద్ద సిడె కార్యక్రమం కన్నులపండువగా జరిగింది.తమ కష్టాలు తొలగిపోవాలంటూ సిడెపైకి పసుపు, వేపాకు,గవ్వులు కలిసిన బండారును భక్తులు అమ్మ వారిపైకి విసిరారు.మేకపోతులు,కోడిపూంజులతో భోనపుకుండలతో భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు.ఎమ్మెల్సీ పట్నం నరేందర్‌రెడ్డి ఎల్లమ్మ అమ్మ వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జాతరలో భారీ బందోబస్తు

జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండ పోలీసులు భారీ బందోబస్తు చేసినట్లు నారాయణపేట్ సిఐ రామకృష్ణ,కోస్గి ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు. ఈ జాతరలో ప్రధాన ఘట్టమైన సిడె కార్యక్రమానికి భారీగా భక్తులు తరలివస్తున్న క్రమంలో 5గురు సిఐలు,9మంది ఎస్ఐలతో పాటు వివిధ పోలీసు స్టేషన్ ఏఎస్ఐలతోపాటు 255 మందిపైగా పోలీసుల తోపాటు ప్రత్యేక పోలీసులతో బందోబస్తు నిర్వహించినట్లు వారు తెలిపారు.

హెచ్ఎండిఎ అక్రమార్కుడు పురుషోత్తంరెడ్డి బినామీల అరెస్టు

అరెస్టయిన ఇద్దరి ఆస్తుల వివరాలు సేకరిస్తున్న ఎసిబి

హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో నిందితుడుగా వున్న హెచ్ఎండిఎ ప్లానింగ్ విభాగం డైరక్టర్ (ప్రస్తుతం సస్పెండ్‌లో వున్నాడు) కట్టా పురుషోత్తం రెడ్డి బినామిలు ఇద్దరిని ఎసిబి అధికారులు శుక్రవారం అరెస్టు చేశారు. వీరిద్దరి వద్ద వున్న అక్రమాస్తుల వివరాలను సేకరిస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలను ఎసిబి డిజి డాక్టర్ జె.పూర్ణచంద్రరావు మీడియాకు వెల్లడించారు. హెచ్ఎండిఎ ప్లానింగ్ విభాగం డైరక్టర్‌గా వున్న కట్టా పురుషోత్తంరెడ్డిపై ఎసిబి అధికారులు ఇటీవలే ఆదాయానికి మించిన ఆస్తులున్న అభియోగంపై కేసు నమోదు చేయడం తెలిసిందే. అయితే ఈ విషయాన్ని ముందుగానే పసిగట్టిన పురుషోత్తంరెడ్డి ఇంటికి తాళంవేసి కుటుంబ సభ్యులతో పారిపో వడం విదితమే. పది రోజులుగా పురుషోత్తం రెడ్డి కోసం ఎసిబి అధికారులు దేశ వ్యాప్తంగా గాలించడంతో పాటు విదేశాలకు పారిపోకుండా వుండేందుకు లుకవుట్ నోటీసులు జారీ చేయాలని ఇమిగ్రేషన్ శాఖను కోరారు. అయితే ఇమిగ్రేషన్ శాఖ నుంచి ఇంత వరకు ఎలాంటి సమాధానం రాలేదు. మరోవైపు పురుషోత్తం రెడ్డిని పరారీలో వున్న నిందితుడుగా పేర్కొన్న ఎసిబి ఆయనకు బినామీలుగా వున్న వారి కోసం ఆరాతీయగా హబ్సిగూడలోని శ్రీసాయి హరిహరా ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండిగా వున్న ఎ.యాదవరెడ్డితో పాటు నగర శివార్లలోని మణికొండకు చెందిన రియల్టర్ జి.నిషాంత్ రెడ్డిల విషయం తెలిసింది. వీరిద్దరు పురుషోత్తం రెడ్డి అక్రమాస్తులకు, అడ్డగోలు సంపాదనలను తమ వద్ద పెట్టుబడులుగా పెట్టేవారని ఎసిబి విచారణలో తేలింది. ఇందుకుగానూ పురుషోత్తం రెడ్డి బావమరిది శ్రీనివాస్ రెడ్డి మధ్యవర్తిగా వుండేవాడని ఎసిబి తేల్చింది. ఈ క్రమంలోనే పురుషోత్తం రెడ్డికి చెందిన 30 కోట్ల రూపాయను వీరి ద్దరి వద్ద పెట్టుబడులుగా పెట్టినట్లు తేలింది. రియల్ ఎస్టేట్ రంగంలో రాణించేందుకు, విల్లాలు నిర్మించి భారీగా ఆర్జించేందుకు పురుషోత్తం తన అడ్డగోలు సంపాదనను వీరికి ధారదత్తం చేసినట్లు తేలింది. వీరిద్దరి వద్ద వున్న ఆస్తులపై ఎసిబి అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. పురుషోత్తం రెడ్డికి బినామీలుగా వున్న యాదవ రెడ్డి, నిషాంత్ రెడ్డిలను అరెస్టు చేసిన ఎసిబి అధికారులు వారిని కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించారు.

ఖరీఫ్, రబీలకు 12 లక్షల క్వింటాళ్ల విత్తనాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: రానున్న వానాకాలం, యాసంగి సీజన్లకు గాను సాగు నిమిత్తం 12 లక్షల క్వింటాళ్ల విత్తనం అవసరం ఉంటుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇందులో వానాకాలానికి 7 లక్షల 5 వేల క్వింటాళ్లు, యాసంగి సీజనుకు 4 లక్షల 5 వేల క్వింటాళ్ల విత్తనాలను సరఫరా చేయాలని నిర్ణయించింది. వచ్చే వానాకాలం సీజను నుండి వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం చేయనున్న నేపథ్యంలో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం పెరుగుతుందని వ్యవసాయ శాఖ అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి. గత వ్యవసాయ సీజనులో అంటే 2017-18లో 10 లక్షల క్వింటాళ్ల విత్తనాలను సరఫరా చేయగా, ప్రస్తుత 2018-19 సీజనులో దానికి అదనంగా మరో రెండు లక్షల క్వింటాళ్లు మొత్తం 12 లక్షల క్వింటాళ్ల విత్తనాలను రైతులకు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోనుంది. ఈ విత్తనాలను 33 నుండి 50 శాతం వరకూ సబ్సిడీపై రైతులకు సరఫరా చేయనున్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేసే విత్తనాల్లో వరికి సంబంధించి వానాకాలానికి 2 లక్షల 5 వేల క్వింటాళ్లు, యాసంగి సీజనుకు 2 లక్షల క్వింటాళ్లను రైతులకు పంపిణీ చేయనుంది. అలాగే సోయాబీన్ రెండు లక్షల క్వింటాళ్లు, వేరుశనగ 1 లక్ష 20 వేల క్వింటాళ్లు, శనగ 1 లక్ష 3 వేల క్వింటాళ్లు, మొక్కజొన్న 90 వేల క్వింటాళ్లు, కంది 20 వేల క్వింటాళ్లు, పెసర 14 వేల క్వింటాళ్లు, మినుములు 11 వేల క్వింటాళ్ల చొప్పున రైతాంగానికి సరఫరా చేయాలని వ్యవసాయ శాఖ ప్రణాళికను రూపొందించింది.

అపర్ణ నిర్మాణ సంస్థపై హైకోర్టు కొరడా

చెరువులో నిర్మాణాలపై 'వార్త' వరుస కథనాలకు స్పందన

జనంకోసం సంస్థ ప్రజాప్రయోజన వ్యాజ్యానికి సమ్మతి

చర్యలకోసం జిహెచ్ఎంసి, రెవెన్యూ ఉన్నతాధికారులకు ఆదేశాలు

సైబరాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: అమాయక రైతుల నుంచి చెరువు శిఖం భూములను కొనుగోలుచేసి రియలెస్టేట్ వ్యాపారమే పరమావధిగా ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపట్టిన బడా నిర్మాణ సంస్థ అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌పై రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం కొరడా ఝుళిపించింది. నల్లగండ్ల పెద్ద చెరువును బలిచేస్తూ శిఖం స్థలంలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలతో పాటు స్వచ్ఛమైన నీటితో కళకళలాడే చెరువులోకి మురుగునీటి విడుదలను వెంటనే అడ్డుకోవాలని ఆదేశిస్తూ జిహెచ్ఎంసి, రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులకు నోటీసులు జారీచేసింది. శేరిలింగంపల్లి మండల పరిధిలో 89 ఎకరాల్లో విస్తరించివున్న నల్లగండ్ల పెద్దచెరువు శిఖం స్థలంలో అపర్ణ నిర్మాణ సంస్థ చేపడుతున్న అక్రమ నిర్మాణాలతోపాటు నిబంధనలకు విరుద్ధంగా చెరువులోకే నేరుగా మురుగునీటి విడుదల, చెత్తడంపింగ్ వంటి వ్యవహారాలతో చెరువు ఉనికినే దెబ్బతీస్తున్న బడా నిర్మాణ సంస్థ అపర్ణ ఆగడాలపై 'ప్రభాతవార్త' దినపత్రిలో ప్రచురితమైన వరుస కథనాలకు సంబంధిత శాఖల అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడాన్ని గుర్తించిన 'జనంకోసం' స్వచ్ఛంద సంస్థ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేసింది. దీనిని హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, న్యాయమూర్తి జస్టిక్ కె.విజయలక్ష్మితో కూడిన ధర్మాసనం విచారణకు స్వీకరించింది. ఈ విషయమై సంబంధిత శాఖల అధికారులు సరైన వివరణ ఇవ్వకపోవడంతో అపర్ణ సంస్థ చెరువు శిఖం స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా సంస్థపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్‌శాఖ ముఖ్య కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, జిహెచ్ఎంసి కమిషనర్‌తోపాటు శేరిలింగంపల్లి

వార్త ప్రభావం

సర్కిల్ డిప్యుటీ కమిషనర్, మండల తహసిల్దార్‌కు ధర్మాసనం నోటీసులు జారీచేసింది. ప్రపంచ ఖ్యాతి గడించిన ఐటి సంస్థలు, విశ్వవిద్యాలయాలు, పర్యాటక ప్రదేశాలకు పేరుగాంచిన శేరిలింగంపల్లిలో ఏడాది పొడవునా స్వచ్ఛమైన జలాలలతో కళకళలాడే నల్లగండ్ల పెద్ద చెరువు ఉనికిని ప్రశ్నార్థకం చేస్తూ బడా నిర్మాణ సంస్థ అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ పాల్పడుతున్న ఆగడాలపై ఇటీవల 'ప్రభాతవార్త' దినపత్రిక 'బరి తెగించిన బడా నిర్మాణ సంస్థ, శేరిలింగంపల్లిలో మరో చెరువుకు ఉరి, స్వచ్ఛమైన నీటితో కళకళలాడే చెరువుకు నిలువుపాతర,

పేరుకే నిబంధనలు.. పెత్తనమంతా రాబందులదే, చెరువు పక్కనే ఇళ్లవటూ.. చెరువుకే శఠగోపం,

నాడు స్వచ్ఛమైన జలం..నేడు కాలుష్య కాసారం' అంటూ వరుస కథనాలను ప్రధాన శీర్శికలుగా ప్రచురించింది. ఈ నిర్మాణ సంస్థకున్న పలుకుబడిని చూసి సంస్థ అక్రమాలపై సంబంధిత మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు స్పందించేందుకు వెనుకాడడంతో జనంకోసం స్వచ్ఛంద సంస్థ ప్రభాతవార్త కథనాలను ఆధారంగా చేసుకొని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంలో ప్రజాప్రయోజనాల వ్యాజ్యాన్ని దాఖలు చేసింది. సంస్థ వ్యవస్థాపకుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి తరపున న్యాయవాది ఎన్.హరినాథ్ ధర్మాసనం ముందు తమ వాదనలు వినిపించారు. ఈవిషయమై సంబంధిత శాఖల నుంచి సరైన వివరణ రాకపోవడంతో హైకోర్టు సంస్థ అక్రమాలను గుర్తించి వెంటనే తగు చర్యలు తీసుకొని మూడు వారాల్లోగా నివేదిక సమర్పించాలని ఆయా శాఖల ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

'వార్త' కథనాల ఆధారంగానే పిల్: భాస్కరరెడ్డి

నల్లగండ్ల పెద్దచెరువు పరిరక్షణ కోసం తాను చేస్తున్న పోరాటానికి 'వార్త' దినపత్రిక అండగా నిలిచి అపర్ణ నిర్మాణ సంస్థ ఆగడాలను వరుస కథనాలద్వారా బయటపెట్టిందని, ఈ కథనాల ఆధారంగానే తాను హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశానని జనంకోసం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి పేర్కొన్నారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని మిగతా చెరువులన్నింటికీ భిన్నంగా పరిశుభ్రమైన నీటితో కళకళలాడే నల్లగండ్ల పెద్ద చెరువునుసైతం దుర్గంధపూరితం చేస్తూ చెరువు శిఖం స్థలం, బఫర్ జోన్‌లలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న అపర్ణ నిర్మాణ సంస్థకు హైకోర్టు ఆదేశాలు చెంపపెట్టులాంటివని పేర్కొన్నారు. బడా సంస్థలకు కొమ్ముకాయకుండా అధికారులు ఇప్పటికైనా సదరు నిర్మాణ సంస్థ ఆగడాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వాల వైఫల్యాలను ఇంటింటికీ ప్రచారం చేస్తాం: పొన్నం

హుజూరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఇంటింటికీ ప్రచారం చేస్తామని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలోని మహాలక్ష్మి కళ్యాణ మండపంలో శుక్రవారం పలు పార్టిలకు చెందిన సుమారు 500 మందికి పైగా నాయకులు కాంగ్రెస్‌లో చేరగా పొన్నం ప్రభాకర్ కండువాలు కప్పి పార్టిలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం చెందాయని పేర్కొన్నారు. 2019 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టి అధికారంలోకి వస్తుందని, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించి భృతిని అందజేస్తామని తెలిపారు. నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తామని, ఇప్పటి వరకు ఏ ఒక్క నిరుపేదకు ఇల్లు కట్టించకుండా కేసిఆర్, కేటిఆర్‌లకు మాత్రం తొమ్మిది ఎకరాలలో ప్రగతి భవన్‌ను నిర్మించుకొని జల్సాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కేసిఆర్ ప్రభుత్వం ఏర్పడిన ఐదు రోజులకే ప్రభుత్వం రైతులు తాకట్టు పెట్టిన నగల రుణమాఫీ చేయమంటే ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా టిఆర్ఎస్ గద్దెలను కూల్చిన విషయాన్ని గుర్తు చేశారు. ముజువాణి ఓటుతో తెలంగాణ ఇచ్చి సోనియాగాంధీ పాపం చేసిందని పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడితే తెలంగాణ టిఆర్ఎస్ ఎంపిలు నోరు ఎందుకు మెదపడం లేదని ప్రశ్నించారు. నోరు మెదిపితే మోడి కేసులు పెట్టి జైలుకు పంపుతారనే భయంతో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడలేదన్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టి నూతన అధ్యక్షునిగా రాహుల్‌గాంధీని ఎన్నుకున్న తరువాత జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టికి ఓట్ల శాతం ఎక్కువ రావడంతో గుజరాత్‌లో కూడా కాంగ్రెస్ గాలి వీస్తుండటంతో ప్రధానమంత్రి నరేంద్రమోడీ అసహానికి గురై కాంగ్రెస్ పార్టిపై విమర్శలు చేస్తురన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు కౌశిక్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ స్వామిరెడ్డి, హుజూరాబాద్, జమ్మికుంట, కమలాపూర్ మండల అధ్యక్షులు మహేందర్‌గౌడ్, చెరిపెల్లి రాంచంద్రం పాల్గొన్నారు.

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II
AT 1st FlOOR, TRIVENI, COMPLEX,
ABIDS, HYDERABAD-500001.
O.A.NO.7 OF 2018

Between
Andhra Bank,
Balanagar Branch,
Hyderabad. ...Applicant

AND

Dynamic Industries,
Prop. K.S.N. Basaveswara Rao & another
... Defendants

NOTICE

To,
1) Dynamic Industries,
Prop. K.S.N. Basaveswara Rao,
Shed No.48, Sy.No.2,
TIE BalaNagar, R.R.Dist-37.
2) K.S.N. Basaveswara Rao,
R/o. H.No.7-51/A,
Opp: Ideal Cheruvu,
Kukatpally, R.R.Dist-72.

Whereas the Applicant has instituted an applicant under section 19 of the Recovery of Debts due to Banks and Financial Institution Act 1993 against you for Recovery of Rs.12,11,221-50 together with current and future interest and other reliefs. You are here by directed to appear on **20-03-2018** at **10:30 A.M.** before the Registrar, Debts Recovery Tribunal-II at 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001 in person or by a Advocate duly instructed as to why the relief prayed for should not be granted. Take Notice that in case of default the application will be heard and determined in your absence.

"By Order Of The D.R.T"
Sd/- (K.Vijaya Kumar Reddy)
Advocate
401, IV/ F, KCP Paradise,
Moosarambagh, Hyderabad,
Ph: 040- 24147978

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II
AT 1st FlOOR, TRIVENI COMPLEX
ABIDS, HYDERABAD-500001.
O.A.NO.8 OF 2018

Between
Andhra Bank,
Balanagar Branch,
Hyderabad. ...Applicant

AND

M/s Priyanka Alloy Castings,
Prop. K.Veeraiah & another
... Defendants

NOTICE

To,
1) M/s Priyanka Alloy Castings,
Prop. K.Veeraiah
Plot No.16-1-,
IDA Balanagar, R.R.Dist-37.
2) K.Veeraiah
R/o.Villa No.365,
Indus Fortune Fields,
13th Phase, KPHB, R.R.Dist-72.

Whereas the Applicant has instituted an applicant under section 19 of the Recovery of Debts due to Banks and Financial Institution Act 1993 against you for Recovery of Rs.81,14,546-03 together with current and future interest and other reliefs. You are here by directed to appear on **20-03-2018** at **10:30 A.M.** before the Registrar, Debts Recovery Tribunal-II at 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001 in person or by a Advocate duly instructed as to why the relief prayed for should not be granted. Take Notice that in case of default the application will be heard and determined in your absence.

"By Order Of The D.R.T"
Sd/- (K.Vijaya Kumar Reddy)
Advocate
401, IV/ F, KCP Paradise,
Moosarambagh, Hyderabad,
Ph: 040- 24147978

Southern Power Distribution Company of Telangana Limited

డిపార్ట్‌మెంటల్ ఉత్తీర్ణత కమిటీ 2018 కన్సల్టెన్సీ, స్టాఫ్ కొరకు

https://play.google.com/store/apps/details?id=com.newseveryday&hl=en

వార్త

ఒక రాజ్యంలో నివసించే ప్రజల భాషను తెలుసుకోకుండా, ప్రజాభిప్రాయం తెలుసుకోవడం సాధ్యంకాదు.

-బార్కర్

కబళిస్తున్న కాలుష్యం

అం

తకంతకు పెరుగుతున్న కాలుష్యం బారినపడి మృతిచెందుతున్నవారి సంఖ్య ఎప్పటికప్పుడు పెరుగుతుండడం కలవరపరుస్తున్నది. ప్రధానంగా గాలిలో ప్రమాదకరమైన ధుమ్ముకణాల సంఖ్య పెరిగిపోతుండడం ప్రజారోగ్యంపాలిట పెనుశాపంగా పరిణమిస్తున్నది. స్వచ్ఛమైన గాలి పీల్చినప్పుడే మనిషి మనుగడ సాగుతుంది. దీర్ఘాయుష్షు అవుతాడు. ప్రపంచంలో తొంభై శాతానికి పైగా ప్రజలు పీలుస్తున్న గాలి నిర్దేశిత నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేదని ప్రపంచ ఆరోగ్యసంస్థ వాయుకాలుష్య నివేదిక వెల్లడించింది. ఈ విషయంలో పర్యావరణ శాస్త్రవేత్తలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గాలిలోని ధూళికణాల కారణంగా మనిషి శరీరంలో కీలక అవయవాలు, ఊపిరితిత్తులు, గుండె, మెదడు తదితర విభాగాలపై ఈ ప్రభావం చూపుతున్నట్లు డాక్టర్లు చెప్తున్నారు. ఈ వ్యాధుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఏటా ముప్ఫైఐదులక్షలకుపైగా మరణాలు సంభవిస్తున్నట్లు అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. మొత్తం అన్ని రకాల వాయుకాలుష్యకారణాల వల్ల జరిగే మరణాలను నివారించడంలో విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ఇందుకోసం కాలుష్యం ద్వారా ఏర్పడే పరిణామాలు అది మానవ జీవనంపై చూపుతున్న దుష్ప్రభావాల గురించి పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నా ఏడాదికేడాదికి ఇది పెరుగుతున్నదే తప్ప తగ్గడం లేదు. ముఖ్యంగా నగరాల పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. ప్రస్తుతం ప్రపంచజనాభాలో దాదాపు సగం నగరాల్లోనే నివసిస్తున్నారు. 2050 నాటికి నగర జనాభాకు మరో మూడువందల కోట్లకుపైగా జమ అవుతుందని అంచనా వేస్తున్నారు. మొత్తం భూభాగంపై నగరాల వైశాల్యం దాదాపు రెండు శాతం అయినప్పటికీ ఆర్థిక రథానికి కావలసిన చోదకశక్తి అక్కడి నుంచే అందుతున్నది. ప్రపంచవ్యాప్తంగా స్థూల దేశీయోత్పత్తిలో దాదాపు అరవై శాతం ఆరువందల పట్టణ కేంద్రాల నుంచే జరుగుతుందంటే నగరాల, పట్టణాల ప్రాధాన్యత ఎంతగా పెరుగుతున్నదో అర్థం చేసుకోవచ్చు. భారతదేశంలో కూడా పట్టణీకరణ అత్యంత వేగంగా విస్తరిస్తున్నది. ముఖ్యంగా గ్రామాల్లోనెలకొన్న పరిస్థితులు జీవనోపాధి దొరక్క ఇప్పటికీ కనీస వసతులు లేక గ్రామాలు వదిలి నగరాల బాటపడుతున్నారు. పట్టణాల్లో 2001లోపట్టణప్రాంత జనాభా ముప్ఫైకోట్లలోపే ఉండగా ఇప్పుడది రెట్టింపు అయిందని అనధికార అంచనాలు చెబుతున్నాయి. ఇంకా ఊహించని విధంగా పట్టణాలకు,నగరాలకు పెద్దఎత్తున తరలివస్తుండడంతో వాటిపై ఒత్తిడి పెరుగుతున్నది. గృహ నిర్మాణం, పారిశ్రామిక, వాహనాల విషయంలో ఒక పద్ధతి ప్రణాళిక లేకుండాపోతున్నది. వాతావరణం విషకలుషితమై స్వచ్ఛమైన నీరు,గాలిఅందకుండా పోతున్నది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కాలుష్య నివారణకు చేపడుతున్న పథకాలు ఏమాత్రం ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి. 2005లో ప్రారంభించిన జవహర్‌లాల్‌నెహ్రూ జాతీయ పట్టణ నవీకరణ కార్యక్రమం కింద పట్టణ ప్రాంతాలకు జవసత్వం కల్పించేందుకు అన్ని ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ పెరుగుతున్న అవసరాలకు ఏమాత్రం సరిపోవడం లేదు. భారతదేశంలో ఉన్న ఆరు మెట్రో నగరాల్లో ఢిల్లీ, చెన్నై,బెంగళూరు,హైదరాబాద్, కోల్‌కతా, ముంబాయిలలో గతంలో జరిపిన సర్వేలో అనేక విస్తుపోయే విషయాలు వెలుగుచూశాయి. పర్యావరణం, గాలి, నీటి నాణ్యత, అటవీ విస్తీర్ణం, పచ్చదనం, వాతావరణం మార్పు, చెత్తా, తదితర అంశాలను ప్రాతిపదికగా తీసుకొని జరిపిన ఈ సర్వేలో దట్టంగా అలుముకున్న వాయుకాలుష్యం నగర జీవి ఊపిరితిత్తులకు తూట్లుపొడుస్తుందనిహెచ్చరించింది. బెంగళూరులో పరిశ్రమల కారణంగా వాయుకాలుష్యం తీవ్రస్థాయికి చేరితే హైదరాబాద్‌లో నిర్మాణరంగం వల్ల గాలి, ధూళికలు అధికంగా చేరుతున్నట్లు ఆ సర్వేలో బయటపడింది. దీనికంటే వాహన కాలుష్యం తీవ్రంగా ఉన్నట్లు హైదరాబాద్ మహానగరంలో కలుషిత నీటికి విపరీత వాయుకాలుష్యం తోడై ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తున్నది. ఇప్పటికీ నగర రోడ్లపై నడిచే వాహనాలు ముఖ్యంగా లారీలు, ఆటోలు, హరిత నిబంధనలను తుంగలో తొక్కుతూ పెద్దఎత్తున పొగవదులుతూ కళ్లు,ఒళ్లు మండిస్తున్నా అధికార యంత్రాంగం అటువైపు చూసే ఓపిక, తీరికా లేకుండాపోవడం దురదృష్టకరం. నేల,రహదారుల నుంచి లేచే ధూళి, పరిశ్రమల పొగ, గృహోపకరణాల కణాలు, పుప్పొడి రేణువులు, వివిధ రకాల బూడిద, ద్రవ బిందువులు, లోహపదార్థాలు, అమోనియం, కార్బన్‌మోనాక్సైడై వంటి రసాయనాలు తదితరాలు గాలిలో తేలుతుంటాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల ప్రకారం ఈ కణాలు 2.5 మైక్రోమీటర్ల వ్యాసం తక్కువగా ఉంటే అవి ఆరోగ్యానికి తీవ్ర హానికరం. ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇటీవల దాదాపు వంద దేశాల్లోని మూడువేల నగర ప్రాంతాల్లో నిర్వహించిన అధ్యయనం ప్రకారం ఊపిరితిత్తులు, హృదయనాళ వ్యవస్థల్లోకి సులభంగాచొచ్చుకుపోయే అతిప్రమాదకరమైన సల్ఫేట్,నైట్రేట్, కార్బన్, తదితర రసాయనిక ధూళికణాలు 2.5 మైక్రోమీటర్లస్థాయిలోఉన్నట్లు గుర్తించారు. వాయుకాలుష్యం మనిషికేకాదు. దేశ సుసంపన్న చరిత్ర సంస్కృతులకు ప్రతీకలుగా భాసిల్లుతున్న వారసత్వకట్టడాలను కూడా కబళించే ప్రయత్నం చేస్తున్నది. దేశంలో ముప్ఫై తొమ్మిది నగరాల్లో నూటనలభై వారసత్వ కట్టడాల పరిసరాల్లో వాయుకాలుష్యం స్థాయిలను పరిశీలిస్తే ఆందోళనకరంగా ఉన్నట్లు బయటపడింది. వాయుకాలుష్యం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సమస్య. దీన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే పాలకులపైనే బాధ్యత అంతా వదిలిపెట్టకుండా స్వచ్ఛందసంస్థలు, ప్రజాసంఘాలు భాగస్వామ్యం కావాల్సిన తరుణమిది. గాలిలో ధూళికణాలను వెదజల్లే చర్యలకు అడ్డుకట్టవేయాలి. అలాగే కాలం చెల్లిన మోటార్ వాహనాల వాడకాన్ని నిరోధించాలి. అవసరం అయితే చట్టానికి మరింత పదునుపెట్టాలి.

> ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించి, లౌకికత్వాన్ని, సహనశీలతను పెంపొందించేందుకు, దేశాన్ని ఆర్థిక పురోగతి బాటలో పయనించేలా చేసేందుకు వచ్చే ఎన్నికల్లో బిజెపిని ఓడించాల్సిన అవసరం ఉంది.



సోనియా గాంధీ

సీపీపీ చైర్‌పర్సన్

> రాజకీయ నేతలంతా తమ ప్రజలతో అనుసంధానం కావాలి. అలాంటి బంధంతోనే వారు గౌరవాభిమానాలను సాధించగలరు.



ప్రణబ్‌ముఖర్జీ

మాజీ రాష్ట్రపతి

ప్రజావాక్కు

ఆలయాలపై పర్యవేక్షణ లోపం

తెలంగాణ రాష్ట్రంలో దేవాలయాల నిర్వహణ అస్తవ్యస్తంగా సాగుతోంది. 'ధూపదీప నైవేద్యం పథకం' అమలవుతున్నా దేవాదాయ ధర్మాదాయ శాఖ అజమాయిషీ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. చాలాఆలయాలకు కమిటీల్లేవు. కార్యనిర్వహణాధికారి పర్యవేక్షణ అసలే లేదు. అక్కడ ఇష్టమొచ్చినట్లుగా ధరలు రాజ్యమేలుతున్నాయి. కొన్ని మందిరాలు కొందరి ప్రైవేటు ఆస్తిగా చెలామణి అవుతున్నాయి. దేవాలయాల్లో పూజాదికారాలు క్రమపద్ధతిలో సాగడంలేదు. భక్తిప్రపత్తులు పొంగిపొర్లే వాతావరణం లేదు. ప్రత్యేక కార్యక్రమాల సందర్భంగా భక్తిపాటలు, పాతసినిమా పాటలు, ఆధునిక సంగీతం కలగాపుల గంగా హోరెత్తించి కంపరమెత్తిస్తున్నారు. ఇలా భక్తిభావనను మంట గలుపుతున్న తీరు జుగుప్స కలిగిస్తోంది.

-జి.అశోక్,గోదూర్,జగిత్యాలజిల్లా

కల్తీ రాజ్యం

ఉభయ తెలుగు రాష్ట్రాలలో విశృంఖలంగా సాగుతున్న కల్తీ రాజ్యాన్ని అరికట్టేందుకు తక్షణం కఠిన చర్యలు తీసుకోవాలని హైకోర్టు మార్గదర్శకాలు జారీ చేయడం శుభపరిణామం. కాగ్ నివేదిక ప్రకారం 2006నాటి ఆహారభద్రత ప్రమాణాల చట్టానికి రెండు తెలుగురాష్ట్రాలలో దారుణంగా తూట్లు పొడుస్తున్నారన్న విషయం క్షేత్రస్థాయిలో కల్తీనివారణా చర్యలు ఎలా విఫలమయ్యాయో అర్థమవుతోంది. కల్తీ నివారణలో అధికారులకు చిత్తశుద్ధి కొరవడడం,వ్యాపారులు, అధికారుల అలసత్వాన్ని ఆసరాగా తీసుకొని లాభాపేక్షతో విశృంఖలంగా కల్తీకి పాల్పడడం బాధాకరం.ప్రభుత్వాలు చేపడుతున్న కల్తీ నివారణ చర్యలు ఏమాత్రం సత్ఫలితాలను ఇవ్వడం లేదు. అన్నీ కల్తీమయం. సాక్షాత్తు ప్రభుత్వ ఆస్పత్రులలో కల్తీ ఆహారం, కల్తీ మందులు రాజ్యమేలుతున్నా పట్టించుకునే నాథుడే లేదు.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

తెలుగు రాష్ట్రాలకు మొండిచెయ్యి

మనదేశ పాలకులు దేశానికి పాలకులా లేక వారి ప్రాంతాలకే పాలకులా అర్థంకావడం లేదు. రైల్వే బడ్జెట్‌లో ప్రతిసారీ వారి రాష్ట్రాలనే అభివృద్ధి చేసుకుంటూ, వేరే రాష్ట్రాలపై వివక్ష చూపించడం మామూలైంది. ఈసారీ అదే జరిగింది. కొత్త రైల్వేలైన్లు వేయడం కానీ, కొత్త రైళ్లను ప్రవేశపెట్టడంలో కానీ,రైల్వేలైన్ల డబ్లీకరణ, త్రిబులీకరణ విద్యుద్దీకరణలలో తెలుగు రాష్ట్రాలకు అన్యాయమే జరిగింది.

-ఎస్.శ్రీనివాస్, హైదరాబాద్

చట్టసభల్లో నేరస్తులు

దేశంలో చట్టసభలలో పదిహేను వందల మంది దాకా నేరారోపితులు ఉన్నారని జాతీయ నేర గణాంకాల బ్యూరో వార్షిక నివేదిక తెలియ చేస్తోంది. ఇందులో సైబర్, ఆర్థిక నేరాలు, హత్యలు,మానభంగాలు, కిడ్నాప్‌లు, మహిళల అక్రమ రవాణా వంటి దారుణమైన నేరాలు ఎన్నో ఉన్నాయి. అన్ని కోర్టులలో కలిపి ప్రజాప్రతినిధులపై పదిహేనువేల వాజ్యాలు నడుస్తున్నాయి. ఈ నేర విచారణ వేగవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పన్నెండు ప్రత్యేకకోర్టులను ఏర్పాటుకైప్రక్రియ ప్రారంభించింది.

-ఎం.కనకదుర్గ,తెనాలి, గుంటూరుజిల్లా

తగ్గని పుస్తకాల బరువు

ప్రతి పాఠశాలలోనూ విద్యార్థులు వారి సామర్థ్యానికి మించి ఎక్కువ బరువున పుస్తకాల సంచీ మోస్తున్నారు. దీంతో వారి ఆరోగ్యం దారుణంగా దెబ్బతింటుంది. ఈ నేపథ్యంలో తెలంగాణా ప్రభుత్వం కె.జి నుండి 10వ తరగతి వరకు తరగతి వారీగా ఉండాల్సిన పుస్తకాల బరువును నిర్దేశించింది. అది అతిక్రమించిన పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అమలులో వైఫల్యం కనిపిస్తుంది. దీనిపై ఉపాధ్యాయులకు, యాజమాన్యానికి ట్రైనింగ్ అవసరం.

-సరికొండ శ్రీనివాసరాజు, వనస్థలిపురం

ఆనాటి సంగీతం ఏమైంది?

సంగీతం భారతదేశంలో అతిప్రాచీనమైంది.నిజానికి సంగీతం వేదాలలోనుండి ఉద్భవించింది.సాహిత్యంతో జతకట్టి దుఃఖంలో సుఖంలో మన వెంట ఉండేది. కాని సంగీతం నేడు ధ్వని కాలుష్యంతో విలవిలలాడుతోంది. ఆనాడు సాహిత్యానికి అనుగుణంగా సంగీతం అంటూ వినడానికి వినసొంపుగా ఉండేది.నేడు సంగీత సాహిత్యాలు వికలాంగులయ్యాయి. దీనికి కారణం మన సినిమా మ్యూజిక్ డైరెక్టర్లే.

-విజ్జురాజ్, హైదరాబాద్

ఇదీ నేటి తరం నాయకుల తీరు

అధికారం పదవులు వద్దనుకున్న నిస్వార్థపరులు నాటితరం నాయకులు. ఎప్పటికీ తామె అధికారంలో ఉండాలని పదవులు అనుభవించాలని అధికార పదవులు వేరే వారికి దక్కకూడదని అనుకుంటున్న స్వార్థపరులు నేటి తరం నాయకులు. నాటి తరం నాయకులు ఆశయంతో పనిచేస్తే నేటి తరం నాయకులు ఆశపోతులై పనిచేస్తున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

తేల్చుకుంటారా? తెంచుకుంటారా?

దామెర్ల సాయిబాబ

కుమారుని గుణం పెళ్లి తర్వాత, కుమార్తె గుణం వయసులో, భర్త గుణం భార్య అనారోగ్యంలో, భార్యగుణం భర్త పేదరికంలో, స్నేహితుని గుణం కష్టాల్లో, పిల్లల గుణం వృద్ధాప్యంలో, అలాగే రాజకీయ నాయకుల గుణం అధికారపీఠం అధిష్టించినప్పుడు తెలుస్తుందంటారు పెద్దలు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పే మాటలు అధికారంలోకి వచ్చేసరికి మారిపోతుంటాయి.ఏ సమస్యలకోసమైతే రోడ్లమీదకు వచ్చి పోరాడుతారో అధికారంలోకి రాగానే స్వరం మార్చి ఆ సమస్యలను మరిచిపోయినట్లే నటిస్తుంటారు. ఇదేదో ఇప్పటికిప్పుడు మొదలైంది కాదు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా, ఎవరు కీలక పీఠాలను అధిష్టించినా దాదాపు ఇదేపరిస్థితి. వ్యక్తులకంటే ఆ అధికారపు కుర్చీల్లో ఏమైనా ప్రభావం ఉందేమోననిపిస్తున్నది. పూర్వకాలంలో భోజరాజు పరిపాలనలో ఒక మంచెపై ఎక్కి తన తోటను కాపాడుకుంటున్న ఒక రైతు ఆ దారిన వెళ్లే బాటసారులను పిలిచి పండ్లు తినండి, బావివద్ద చల్లటి మంచినీరుతో దాహం తీర్చుకొని విశ్రమించండి అంటూ పదేపదే అభ్యర్థించేవారట. ఆయన కోరిక మేరకే కొందరు బాటసారులు తోటలోకి వచ్చి పండ్లు కోసుకొని, చెట్టుకింద కూర్చొని తింటుంటే మంచె దిగి వచ్చిన రైతు తన తోటలోకి ఎందుకు వచ్చారు? ఎందుకు పండ్లు కోసుకున్నారు? అంటూ రకరకాలుగా దుర్భాషలాడేవారట. మంచెమీద కూర్చున్నప్పుడు ఒకమాట దిగి వచ్చిన తర్వాత అందుకు పూర్తిగా విరుద్ధంగా మాట్లాడటం ఆ రైతుకు నిత్యకృత్యమైపోయింది. ఈ విషయం ఆనోటా ఆనోటా పడి భోజరాజుకు తెలిసిందట. ఎందుకు అలా వ్యవహరిస్తున్నాడోనని సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారట. దీంతో ఆ మంచెకింద ఏదైనా మహిమ ఉండొచ్చునేమోనని త్రవ్వించారు. అక్కడ రత్నఖచితమైన సింహాసనం బయటకు వచ్చిందట. ఆ సింహాసనం ప్రభావంతో మంచెపై ఉన్నప్పుడు అలా మాట్లాడేవాడని, కిందికి దిగిరాగానే మామూలు మనిషి అయ్యేవాడని, అది విక్రమాదిత్య సింహాసనమని చెప్పుకునేవారు. అది నిజంగా జరిగిందో లేదా కట్టుకథ కావచ్చే కానీ మారినపరిస్థితుల్లో మన నేతలు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. రోడ్ల మీద ఉన్నప్పుడు ఒకమాట. కుర్చీలో కూర్చున్నప్పుడు ఒకమాట సాధారణమైపోయింది. ఈ సోదంతా ఎందుకు ప్రస్తావించాల్సి వస్తుందంటే ఆంధ్ర ప్రదేశ్ విభజన సమయంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కేంద్ర పెద్దలు ఇచ్చిన హామీలు ఏమిటి? ఇప్పుడు చేస్తున్నది ఏమిటి? ఆనాడు తిరుపతి వెంకటేశ్వరస్వామి సాక్షిగా ఏమేమి వాగ్దానాలు చేశారు? అందులో ఇప్పటికీ ఎన్ని నెరవేర్చారు? ఒక్కసారి పరిశీలిస్తే వాస్తవాలు ఏమిటో వారికి కూడా తెలియకపోదు. ఈ పార్టీ ఆ పార్టీ అనికాదు.ఎవరినో నిందించడం కోసమో, తప్పుపట్టడం కోసమో ఈ ప్రయత్నం చేయడం లేదు. ఇచ్చిన హామీలు నెరవేర్చాల్సిన బాధ్యత అధికారంలో ఉన్నవారిపై ఉంటుంది. అందుకే ముందుగా బిజెపి పార్టీని తీసుకుందాం. విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగిందని ఆరాటపడింది. ఆవేదన చెందింది. అంతో ఇంతో గళం విప్పింది. ఆనాటి బిజెపినేత ప్రస్తుత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు. ప్రత్యేక హోదా ఐదేళ్లు అంటే ఇతర రాష్ట్రాలతో సమానంగా అభివృద్ధిచెందాలంటే ఆసమయం సరిపోదని పదేళ్లు కావాలని పట్టుబట్టింది అయన్నే.ఏమైతేనేం చేసిన వాగ్దానాలు అన్నీ బిల్లు రూపందాల్చే అవకాశం లేకపోవడంతో ఆనాటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పార్లమెంటు వేదిక నుంచి హామీ ఇచ్చారు. మొత్తం మీద విభజన జరిగిపోయింది. ఏపి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలు, ఆర్థికలోటుతోపాటు ప్రత్యేకహోదా ఇచ్చి పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడతామని ప్రకటించారు. అలాగే రైల్వేశాఖకు సంబంధించి సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న విశాఖజోన్ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. అంతో ఇంతో పోలవరం విషయంలో కొంత మేరకు చేస్తున్నారని చెప్పొచ్చు.ఇక విశాఖజోన్ విషయంలో స్వరం మారిపోయింది. కానీ ఆ విషయం బయటకు చెప్పకుండా పొరుగురాష్ట్రాలతో సంప్రదింపులు చేస్తున్నామని చెప్తున్నారు. ఎంత కాలం చర్చలు జరుపుతారు? ఇప్పటికీ నాలుగేళ్లు కావస్తున్నది. ఈ చివరి బడ్జెట్‌లో కూడా దాని ప్రస్తావనే లేకుండాపోయింది. దాదాపు నాలుగేళ్లుగా పొరుగు రాష్ట్రాలతో చర్చలు జరుపుతున్నామంటే ప్రజలు ఎలా నమ్ముతారు? ఎలా నమ్మిస్తారు? కొన్ని అవాస్తవాలు చెప్పినా అవి అతికేటట్టు ఉండాలి. గోడ కట్టినట్లు ఉండాలి. అంతే తప్ప తాత్కాలిక అవసరాల కోసం ఏదో దాటించే మాటలతో తడికల్లినట్టు అబద్ధాలు చెప్పితే డొల్లతనం బయటపడుతుంది.

> రైల్వేశాఖకు సంబంధించి సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న విశాఖజోన్ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. అంతో ఇంతో పోలవరం విషయంలో కొంత మేరకు చేస్తున్నారని చెప్పొచ్చు.ఇక విశాఖజోన్ విషయంలో స్వరం మారిపోయింది. కానీ ఆ విషయం బయటకు చెప్పకుండా పొరుగురాష్ట్రాలతో సంప్రదిం పులు చేస్తున్నామని చెప్తున్నారు. ఎంతకాలం చర్చలు జరుపుతారు? ఇప్పటికీ నాలుగేళ్లు కావస్తున్నది. ఈ చివరి బడ్జెట్‌లో కూడా దాని ప్రస్తావనే లేకుండాపోయింది. దాదాపు నాలుగేళ్లగా పొరుగు రాష్ట్రా లతో చర్చలు జరుపుతున్నామంటే ప్రజలు ఎలా నమ్ముతారు? ఎలా నమ్మిస్తారు? కొన్ని అవాస్తవాలు చెప్పినా అవి అతికేటట్టు ఉండాలి. గోడ కట్టినట్లు ఉండాలి. అంతేతప్ప తాత్కాలిక అవసరాల కోసం ఏదో దాటించే మాటలతో తడికల్లినట్టు అబద్ధాలు చెప్పితే డొల్లతనం బయటపడుతుంది.

ఇవన్నీ ఒక ఎత్తు అయితే ఆనాడు విభజన సమయంలో పార్లమెంటు తలుపులు మూసేశారనే విషయం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పార్లమెంటులో తన ప్రసంగంలో ప్రస్తావించారు. ఆనాటి సభలో నరేంద్రమోడీ లేకపోవచ్చు. కానీ బిజెపి పార్లమెంటు సభ్యులందరూ ఉన్నారు.వారు కూడా ఆమోద ముద్రవేశారు కదా? ప్రధాని ఆ విషయం ఎందుకు ఇంతకాలం తర్వాత ప్రస్తావించారో అమాయకులకు సైతం అర్థమవుతుంది. రాజకీయ నాయకులు రాబోయే ఎన్నికలగూర్చి ఆలోచిస్తే రాజనీతిజ్ఞులు భావితరాల గురించి మదనపడతారంటారు.ప్రస్తుతం ప్రధానికి రాబోయే ఎన్నికలే కన్పిస్తున్నాయి.అందుకు కాంగ్రెస్ లక్ష్యంగా చేసుకొని ఆయన పార్లమెంటు వేదిక ద్వారా ప్రసంగించారు. కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. పాత చరిత్ర అంతా ఏకరువు పెట్టారు. రాజీవ్‌గాంధీ ఆనాటి సిఎం అంజయ్యను అవమానపరిచాడనే విషయం కూడా గుర్తుచేశారు. కాంగ్రెస్‌ను విమర్శించడానికి పార్లమెంటును వేదికగా చేసుకోవడం పట్ల అభ్యంతరాలు వ్యక్తమవడంలో కొంత సహేతుకత ఉంది.కాంగ్రెస్‌ను విమర్శించే హక్కు ఆయనకు లేదని కాదు. కానీ అది రాజకీయ సభ కాదు కదా! అంతేకాదు సభలో లేనివారిని అందులో చనిపోయిన వారి గురించి దేశంలోని అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంటులో విమర్శనాస్త్రాలు గుప్పించడం ఎంతవరకు సమంజసమో పెద్దలు విజ్ఞతతో ఆలోచించాలి. అలా ఎందుకు చేశారో? వారు వచ్చి సభలో వివరణ ఇవ్వలేరు కదా! సభలో లేని వారి గురించి ప్రస్తావించడం సమంజసం కాదని శాసనసభల్లో స్పీకర్లు ఎన్నోసందర్భాల్లో రూలింగ్ఇచ్చిన సంఘటనలున్నాయి. మోడీ ప్రసంగంపై ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కనీసం ఆయన అయినా తమ గోడును అర్థం చేసుకొని కష్టాల నుంచి గట్టెక్కించేందుకు నాలుగు మాటలు అయినా చెప్తారని ఆశించారు. కానీ నిరాశే మిగిలింది. గురువారం చేసిన రాష్ట్రబంద్ విజయవంతం అయింది.ఇక తెలుగుదేశం అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి మంచి వ్యూహకర్తగా పేరుంది. పరిపాలనాదక్షుడిగా గుర్తింపు ఉంది. అపార అనుభవం ఉంది. వ్యూహాత్మకంగా ఎన్నికల ముందే బిజెపితో జతకట్టారు. ఆనాడు మోడీ గాలి, పవన్ కళ్యాణ్‌తోపాటు అన్నిటికంటే ఎక్కువగా రాష్ట్రంలో నెలకొన్న అప్పటి క్లిష్టపరిస్థితుల్లో చంద్రబాబునాయుడయితేనే రాష్ట్రాన్ని కష్టాల నుంచి గట్టెక్కించగలడని నమ్మకం, విశ్వాసంతో అధికారం అప్పగించారు. కేంద్ర మంత్రివర్గంలో రెండు మంత్రిత్వాలు సంపాదించడంతోపాటు రాష్ట్రంలో తన మంత్రివర్గంలో బిజెపి పెద్దలకు స్థానం కల్పించారు. ఇద్దరు కలిసి కేంద్రం నుండి నిధులు తెచ్చి రాష్ట్రాన్ని పురోగాభివృద్ధివైపు పరుగులు పెట్టిస్తారని ఆయనను వ్యతిరేకించే వారు సైతం ఆశపడ్డారు. ఏ ఏడాది కాఏడాది ఎదురు చూడడంలోనే నాలుగేళ్ల కాలం పూర్తికావస్తుంది. ముఖ్యమంత్రి ఇప్పటికీ ఇరవై తొమ్మిది సార్లు ఢిల్లీకి వెళ్లివచ్చారు. పోనుపోయారు రానువచ్చారన్నట్టే ఉంది. సాధించింది ఏమీ లేదని తెలిసిపోయింది. ఇచ్చిన హామీల మేరకు సహాయసహకారాలు అందించడం లేదని హస్తిన పెద్దలు నిరాదరణ వైఖరి అవలంబిస్తున్నారనే వాస్తవాన్ని తెలుసుకోవడానికి నాలుగేళ్లు పట్టిందంటే అందులోనూ చంద్రబాబులాంటి మేధావికి ఇంతకాలం పట్టడం ఆలోచించదగ్గ విషయమే. ఇప్పటికీ ఇద్దరుమంత్రులు కేంద్రంలో కొనసాగుతున్నారు. క్యాబినెట్ నిర్ణయం లేకుండా నిధుల కేటాయింపులు, పథకాల మంజూరు అయ్యే అవకాశాలులేవు. ఇంతకాలం ఈ మంత్రులు ఏమి చేస్తున్నట్టు? తమ చిన్నిపొట్టకు శ్రీరామరక్షగా అన్నట్లుగా ఉన్నారా? కేంద్ర వైఖరిని ఎందుకు పసి గట్టలేకపోయారు? ఇప్పుడు కూడా క్యాబినెట్ నిర్ణయాల్లో వీరి భాగస్వామ్యం లేదా అక్కడ నోరు మెదపకుండా బయటకు వచ్చి నినాదాలు ప్లేకార్డులు చేస్తుంటే ఎలాంటి సంకేతాలు వెళ్తాయో మనసు పెట్టి ఆలోచించండి. 'నేను కొట్టనే కొడతాను, నువ్వు ఏడ్చినట్లే ఏడువు మనం కొట్లాడుకుంటున్నామని వచ్చిన చుట్టం వెళ్లిపోతారని వెనకటికి ఓ భర్త తన సతీమణికి సలహా ఇచ్చాడట.అలాఉంది ఈ వ్యవహారం. మిత్రపక్షంగా ఉండి మంత్రివర్గంలో ఉండి ధైర్యంగా అధికారపక్షానికి ఎదురొడ్డి పోరాడుతున్నామని తెలుగుదేశం నేతలు చెప్పుకుంటున్నారు. రాష్ట్ర విభజన సమయంలో అటు తెలంగాణకు చెందిన కాంగ్రెస్ ఎంపిలు కానీ, ఇటు ఆంధ్రప్రదేశ్ చెందిన కాంగ్రెస్ ఎంపిలు పెద్ద పోరాటమే చేశారు. అప్పట్లో కాంగ్రెస్ అధిష్టానానికి వ్యతిరేకంగా పోరాటం చేయడం అంటే మామూలు విషయం కాదు. అయినా రెండు రాష్ట్రాల్లో ప్రజలు వారిని విశ్వసించలేదు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే కాంగ్రెస్ పార్టీకి చెందిన కొమ్ములు తిరిగిన నాయకులను కూడా డిపాజిట్లు దక్కకుండా చేసి ఇంట్లో మూలన కూర్చోబెట్టారు. ఈ విషయం టిడిపి పెద్దలు మరిచిపోకూడదు. ఇక వైస్సార్‌సిపి అధినేత జగన్ పాద యాత్రలో నిమగ్నమై అప్పుడప్పుడు ప్రత్యేకహోదా డిమాండ్‌ను తెరపైకి తెస్తున్నారు. ఏపికి విభజన చట్టంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ముఖ్యంగా ప్రత్యేక హోదాకోసం కేంద్రంపై పోరాటానికి సిద్ధమేనని ప్రకటిస్తున్నారు. కానీ బిజెపికి అవసరమైనప్పుడు అడిగినా, అడగకపోయినా తమ షరతులు లేకుండా తన సహాయ సహకారాలు, మద్దతును అందిస్తూనే ఉన్నారు. ఆయనకున్న ఇబ్బందులు కారణాలు అయనకున్నాయి. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఒక విలక్షణమైన రాజకీయ వాది. ఇప్పటికీ అయోమయధోరణిలో ఉన్నారు. మేధోపరమైన అయోమయం పవన్‌ను వేధిస్తున్నదేమోననిపిస్తున్నది. అందుకే తన పంథా ఏమిటో స్పష్టంగా ప్రకటించలేకపోతున్నారు. ఒక్కొక్క సందర్భంలో ఒక్కొక్కరకంగా మాట్లాడుతున్నారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కావలసింది తమకు న్యాయం కోసం పోరాడే నాయకుడు కావాలి. అందుకోసం అన్ని దిక్కులు చూస్తున్నారు. తెలంగాణకు కెసిఆర్ ఎలా ఉన్నారో అలాంటి నాయకుడు ఆంధ్రప్రదేశ్ పురోగాభివృద్ధే ఏకైకలక్ష్యంగా, ధ్యేయంగా త్రికరణశుద్ధిగా రాష్ట్రాన్ని విజయవంతంగా నడిపించే నాయకత్వం కోసం చూస్తున్నారు. ఏదిఏమైనా ఒక్కటి మాత్రం నిజం. కొందరిని కొంత కాలం మోసం చేయవచ్చు. మరికొందరిని ఎల్లకాలం మోసం చేయవచ్చు. అందరిని ఎల్లకాలం మోసం చేయాలనుకుంటే అదే భ్రమే.

ఒక్క మాట

ఉపాధి పథకం నిధుల దుర్వినియోగం

రవిప్రకాశ్

ఉపాధి హామీ పథకంలో భారీ అవినీతి చోటుచేసుకుంటోంది. నిధులు దుర్వినియోగమవుతున్నాయి. వేతనాల చెల్లింపులో అవతవకలు చోటు చేసుకొంటున్నాయి. నిబంధనలు నీళ్లకారుతున్నాయి. ఫలితంగా కొన్ని కోట్ల రూపాయల ప్రజాధనం పక్కదారి పడుతోంది. నిధుల్లో 75 శాతానికిపైగా కార్మికుల వేతనాలకే ఖర్చయిందని అధికార యంత్రాంగం లెక్కలు చూపిస్తున్నా అవన్నీ కాగితాలపైనే తప్ప వాస్తవంగా క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే డొల్ల అని తెలుతుంది.ఉదాహరణకు తెలంగాణ రాష్ట్రాన్ని పరిశీలిస్తే రెండేళ్లక్రితం ఉపాధి కార్డులు పొందిన మొత్తం 55.6 లక్షల కుటుంబాలకు చెందిన 1.3 కోట్ల మంది సభ్యుల్లో సగం కన్నా ఎక్కువ మందే ఈ పనులపై ఆసక్తి చూపలేదు.కేవలం 22లక్షల కుటుంబాలకు చెందిన 38.2 లక్షల వేతన కార్మికులు మాత్రమే పనులు చేపట్టినట్టు బయటకు వెల్లడించారు. కేవలం 96,548కుటుంబాలు మాత్రమే 100 రోజుల పనిదినాలను పొంద గలిగారు. 2015-16లో కరవుకు గురైన 231 మండలాల్లో 66 లక్షల మందికి 28.7 లక్షల ఉపాధి కార్డులను జారీ చేసినట్టు ఆనాడు ప్రభుత్వం వెల్లడించింది. అయితే 11లక్షల కుటుంబాలకు చెందిన 19లక్షల మంది మాత్రమే ఉపాధి పొందినట్టు ప్రభుత్వ నివేదికలు పేర్కొన్నాయి. సరాసరివేతనంగా రూ.125 ఇస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించగా బయట వేరే కూలి పనులకు ఇచ్చే మొత్తం దీనికన్నా ఎక్కువేనని దర్యాప్తులో తేలింది. అంతేకాకుండా ఈ పథకం కింద వేతనాలు ఎప్పటికప్పుడు గడువులోగా చెల్లించకుండా తీవ్ర జాప్యం చేయడంపై సుప్రీంకోర్టు కూడా గట్టిగా కేంద్రాన్ని నిల దీయవలసివచ్చింది.అదే సమయంలోఖమ్మంజిల్లాలో 2015-16లో కార్మికులకు వేతనంగా ప్రభుత్వం 115.80 కోట్లు అందచేసింది. మెటీరియల్ ఖర్చుల కింద 26.03 కోట్లు, రోజువారీ సరాసరి రూ. 127 వేతనం వంతున మొత్తం 155.52 కోట్లు ఖర్చుచేసినట్టు అధికార యంత్రాంగం లెక్కలుచూపించింది. అదే సమయంలో ఫిబ్రవరి నుంచి మార్చి వరకు వేతన బకాయిలు రూ.25కోట్ల వరకు చెల్లింపు కాక ఎందుకు అట్టే పెట్టవలసి వచ్చిందో ఇందులో గల చిదంబర రహస్యమేమిటో తేలలేదు. అడవులను ఖాళీ చేసే పనులు ఎందుకు చేయించారో అర్థంకావడం లేదు. ఆ పనులకు చెల్లించవల సిన మొత్తాలు మూడేళ్లుగా పెండింగ్‌లో ఉంచారు. అడవులను ఖాళీ చేయించే కన్నాచెరువుల్లో పూడికలు తీయించడం, చెక్‌డామ్‌ల నిర్మాణం,రోడ్ల పనులు తదితర ప్రజోపయోగకర నిర్మాణాలు చేపడితే బాగుండేది. దీన్నిబట్టి ఏదో పేరుకేతప్ప అసలు సిసలైన నాణ్యమైన పనులు ఉపాధి పథకంలో జరగడం లేదని పిస్తోంది. ఆనాడు ఈ నిధుల ఖర్చుపై ఆడిట్ జరపగా దాదాపు మూడు కోట్ల వరకు దుర్వినియోగం అయినట్టు బయటపడింది. ఇలాఎక్కడ పరిశీలించినా అవకతవకలే. కేంద్ర ప్రభుత్వం ఇటీవలనే 93లక్షల నకిలీ కార్డులను ఏరివేసింది. ఇక మీదటడొల్లపనులు కాకుండా శాశ్వతంగా పనికి వచ్చేపనులకే చోటుకల్పించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. పనుల పర్యవేక్షణ కంటి తుడుపులా కాకుండా రాష్ట్ర ప్రభుత్వాలనే పర్యవేక్షించే బాధ్యతలు అప్పగించాలన్న ఆలోచనలో ఉంది.

రైల్వే బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలపై చిన్నచూపు

పెట్ల వెంకటేశం

దక్షిణాది రాష్ట్రాలపై రైల్వేశాఖ పక్షపాతం గత కొన్నేళ్లుగా కొనసాగుతోంది.ముఖ్యంగా పెండింగ్ ప్రాజెక్టులు ఎక్కడ వేసిన గొంగళిలా అక్కడే ఉంటున్నాయి. అంగుళమైనా కదలడం లేదు.తెలంగాణ సహా దక్షిణాది రాష్ట్రాల నుంచి రైల్వే శాఖకు భారీగా రాబడివస్తుంది. అయినా కేటాయింపుల్లో ప్రాధాన్యం ఉండడం లేదు.పైగా దక్షిణాది రాష్ట్రాల డిమాండ్లపై రైల్వేశాఖకు అవగాహేళన కనిపిస్తోంది. ఉదాహరణకు వాల్తేరు జోన్ కావాలన్న డిమాండ్ గత 40 ఏళ్లుగా నలుగుతున్నా దాని గురించి ఆలోచనే లేదు సరికదా 'జోన్' అంత అవసరమా అని అవహేళన చేసే స్థితికి రైల్వేశాఖ చేరుకుంది. ఇకమిగతా డిమాండ్లను పరిశీలిస్తే నల్గొండ-మాచర్ల రైల్వేలైన్ 20 ఏళ్లుగా కాగితాలకే పరిమితమైంది. ప్రాజెక్టు వ్యయం 500కోట్లకు పెరిగిపోయింది.పైగా సగంఖర్చు, భూసేకరణ వ్యయం రాష్ట్ర ప్రభుత్వం భరించాలని కొత్తగా అడ్డంకి కల్పిస్తోంది. సికింద్రాబాద్, రైల్వేస్టేషన్‌పై ఒత్తిడి తగ్గించడానికి మౌలాలీ స్టేషన్ నుంచి ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్‌రైళ్లు రాకపోకలు సాగించాల్సిఉంది. కాజీపేట డివిజన్, కోచ్ ఫ్యాక్టరీ కాగితాలపైనే ఉంది. రైల్వే అండర్, అండర్ బ్రిడ్జిల నిర్మాణాలు, కొత్త రైల్వేలైన్లు, కోచ్ వ్యాగన్ ఫ్యాక్టరీలు ఇవన్నీ పెండింగ్ ఖాతాలోనే మూలుగు తుండడం శోచనీయం. దక్షిణ మధ్యరైల్వే జనరల్ వినోద్‌కుమార్ యాదవ్ ఇటీవలనే హైదరాబాద్ వచ్చినప్పుడు తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ఎంపిలంతా ఈ డిమాండ్లపై నిలదీశారు. ఏది అడిగినా అది మా పరిధిలో లేదని సమాధానం రావడం ఏం సబబు? కన్నీళ్లు తుడవడానికి అన్నట్టు రైల్వేస్టేషన్లకు ర్యాంకులు ఇచ్చిఓదార్చితే వచ్చే ప్రయోజనం ఏమిటి? దేనికోసం ఈ ర్యాంకులు? దేశవ్యాప్తంగా స్వచ్ఛతా ప్రమాణాలు పాటిస్తున్న స్టేషన్లలో విశాఖపట్నం, సికింద్రాబాద్ స్టేషన్లు మొదటి, రెండు ర్యాంకుల్లో నిలిచాయని ప్రకటించారు. కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల గురించి వేగంగా పనులు జరపకుండా ఈ మెరమెచ్చు ప్రకటనలు ఎవరికీ ఉపయోగపడవన్న సంగతి కేంద్ర ప్రభుత్వం తెలుసుకోవడం విజ్ఞత అనిపించుకుంటుంది.

దక్షిణాది రైల్వేల విషయంలో మళ్లీ బడ్జెట్‌లో చోటులేకుండా పోయింది. ఎప్పటి నుంచో కలలు కంటున్న వాల్తేర్‌రైల్వే జోన్ తీరనికలగానే మిగిలింది.ఎన్నికలను దృష్టిలోపెట్టుకుని కొన్ని రాష్ట్రాలకు ఊహించని విధంగా రైల్వేల అభివృద్ధికి కొన్నివేల కోట్లు కేటాయించడం చర్చనీయాంశం అయింది. కర్ణాటకలో ఎన్నికలు జరగనున్నందున బెంగళూరు మెట్రోకు పదిహేడువేల కోట్లు, ముంబాయి సబర్‌బన్ రైల్వేనెట్‌వర్క్‌కు యాభైఒకవేల కోట్లు ప్రకటించారు. కానీ విశాఖ, విజయవాడ మెట్రోల సంగతే విస్మరించారు. రాజ్యసభలో రైల్వే మంత్రి పీయూష్ గోయల్ విశాఖ, విజయవాడ రైల్వేజోన్ గురించి ప్రస్తావిస్తూ జోన్ మార్పులు చేర్పులు ఇప్పటికిప్పుడే జరగవలసింది కాదని, వివిధ రాష్ట్రాలతో సంప్రదింపులు జరిపిన తర్వాతే ఆలోచిస్తామని ప్రకటించడం దక్షిణాదిలో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు అన్యాయం చేసినట్టే.ఇప్పుడు ఎక్కడ చూసినా ప్రజల్లో కేంద్ర వైఖరిపైనే తీవ్ర నిరసన వ్యక్తమవుతుంది.

వాల్తేరు రైల్వేజోన్ స్వప్నంగా మారేనా?

నాటి వాల్తేరు,నేటి విశాఖ-పేర్లు ఏదైనా వాల్తేరు రైల్వేజోన్ కావాలన్న డిమాండ్ ఈనాటిది కాదు. దాదాపు 40 ఏళ్ల నుంచి ఇది పరిష్కారం కాని ప్రగాఢ కాంక్షగా నలుగుతోంది. ఆదాయంలోనూ, డివిజన్ పరిధిలోనూ ఎక్కువ వాటా ఉన్నా ఈ డివిజన్ ఏర్పాటుకు మొదటి నుంచీ రాజకీయ అరిష్టాలే అడ్డుతగులుతున్నాయి. రైల్వే మంత్రులుగా ఎక్కువ మంది ఇతర రాష్ట్రాల వారు ప్రాతినిధ్యం వహించడంతో తెలుగోడి ఘోష రైలుకూతలో కలిసిపోతోంది తప్ప ఎవరూ వినడంలేదు.వాల్తేరు జోన్ ఏర్పాటయితే ఉత్తరాంధ్ర నుంచే కాదు ఒడిశా నుంచి ఎంతో అభివృద్ధి జరిగేది. అసలు వాల్తేరు రైల్వే స్టేషన్ రూపురేఖలు మారడానికే కొన్నేళ్లు జాప్యం జరిగింది. ఇంకా ఇప్పటికీ ప్రయాణికుల సంఖ్యకు తగినట్టు రైళ్లసంఖ్య పెరగడంకానీ, స్టేషన్ల ఆధునికీకరణ కానీ కనీస వసతి సౌకర్యాలు కానీ అరకొరగానే ఉంటున్నాయి తప్ప ముందుకు వెళ్లడం లేదు. కొన్నేళ్ల క్రితం విశాఖపట్టణం టౌన్‌స్టేషన్ ఉండేది. వాల్తేరు చివరి స్టేషన్ కాకుండా విశాఖ టౌన్ స్టేషన్ వరకు రైళ్లు వెళ్లేవి. అక్కడ ప్రయాణికులు దిగితే వన్‌టౌన్ ప్రాంతం నుంచి పోర్టు, హార్బర్, ఇటువైపు జడ్జికోర్టు వరకు ప్రయాణికులకు ఎంతో సౌకర్యం ఉండేది.ఎందుకనో ఆ స్టేషన్‌ను మూసివేశారు. ఇప్పుడు రైళ్లన్నీ వాల్తేరు వరకే నడుస్తున్నాయి. కొత్తగా దువ్వాడ స్టేషన్ విశాఖ-అనకాపల్లి మధ్య ఏర్పాటు చేశారు. దువ్వాడ వరకే ఎక్స్‌ప్రెస్ రైళ్లు వెళ్తాయని, వాల్తేరు వరకు రైళ్లు వెళ్లబోవని కొన్నాళ్లు ప్రచారం జరిగింది. అదే అమలయితే విశాఖ స్టేషన్ ఉనికి చరిత్రలో చెరిగిపోక తప్పదు. అంతేకాదు విశాఖనగర ప్రజలకు ఎన్నో వ్యయప్రయాసలు ఎదురవుతాయి. ఇదంతా ఎవరు చేస్తున్నారో మన ఎంపిలుకానీ,ఎమ్మెల్యేలు కానీ ఎందుకు ఈ సమస్యలపై పోరాటం సాగించడం లేదో తెలియడం లేదు. ప్రస్తుతం కొనసాగుతున్న ఈస్ట్‌కోస్ట్ జోన్‌లో ఖుర్దారోడ్డు, శంబల్ పూర్, వాల్తేరు మూడు డివిజన్లు అంతర్భాగంగా ఉన్నాయి. వీటిలో వాల్తేరు డివిజన్ నుంచే ఎక్కువ ఆదాయం వస్తోంది. గత ఏడాది ఈ ఒక్క డివిజన్ నుంచే రూ. 6650 కోట్లువచ్చాయి. అలాగే ఈస్ట్ కోస్ట్ జోన్ ట్రాక్ మొత్తం నిడివి5214 కి.మీ కాగా, అందులో వాల్తే రు డివిజన్ నిడివి 2111 కి.మీ వరకుఉంది. విశాఖ కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రైల్వేజోన్ ఏర్పాటైతే ఈస్ట్‌కోస్ట్ జోన్ ఉనికి దెబ్బతింటుందని, నష్టం భారీగా వస్తుందని ఒడిశా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుతగులుతున్నట్టు భోగట్టా. రాజకీయ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఒడిశాలోని బిజెడి ప్రభుత్వ అభ్యంతరాలను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొంటోంది. ఈస్ట్‌కోస్ట్ జోన్ లోని శంబల్‌పూర్ రైల్వే డివిజన్ కూడా ఒడిశా రాష్ట్రానికి చెందిందే. చత్తీస్‌గఢ్‌లోని మల్కన్‌గిరి,బస్తర్‌జిల్లాలు ఈస్ట్‌కోస్ట్ పరిధిలోకి వస్తాయి. చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో బిజెపి అధికారంలో ఉంది. అందు వల్ల అక్కడి నుంచి కేంద్రంపై ఒత్తిడి పెరుగుతోంది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పునర్ వ్యవస్థీకరణ చట్టంలో ఆంధ్ర ప్రదేశ్‌లో కొత్త రైల్వే జోన్ ఏర్పాటు విషయంలో సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తామని, జోన్ ఏర్పాటు కచ్చితంగా అవుతుందని తెలుగు దేశం, బిజెపిఎన్నికల్లో ప్రజలకు హామీ ఇచ్చి నమ్మించారు. అధికారంలోకి వచ్చాక విశాఖ పట్టణం కేంద్రంగా రైల్వేజోన్ ఏర్పాటు తప్పదని హామీలు గుప్పించారు. కానీ అవన్నీ నీటి మూటలయ్యాయి. మోడీ ప్రభుత్వం కేంద్రంలో అడుగుపెట్టిన తరువాత నాలుగు రైల్వే బడ్జెట్‌లువచ్చాయి. ఈబడ్జెట్‌ల్లో అసలు జోన్ ప్రస్తావనే లేకుండాపోయింది. ఇప్పుడు ఇక వాల్తేరు (విశాఖ) రైల్వేజోన్‌పైనే ప్రజల ఆకాంక్ష కేంద్రీకృతమై ఉంది. ఈజోన్ కూడా రాదని తేలిందంటే ఆంధ్ర ప్రజలు ఊరుకోరు.

https://play.google.com/store/apps/details?id=com.newseveryday&hl=en

లాభాల బాటలో తిరిగి విశాఖ ఉక్కు

- నష్టాలను అధిగమించాం - వచ్చే ఏడాది నికర లాభాలు: సిఎండి మధుసూదన్



శుక్రవారం విశాఖలో మీడియాతో మాట్లాడుతున్న సంస్థ సిఎండి మధుసూదన్

విశాఖపట్నం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: విశాఖ ఉక్కు కర్మాగారం మరోసారి లాభాల బాటపట్టింది. వరుసగా రెండు సంవత్సరాలపాటు నష్టాలను చవిచూసిన విశాఖ ఉక్కు కర్మాగారం 2016-17 ఆర్థిక సంవత్సరంలో లాభాలను ఆర్జించింది. 2015-16 ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొన్న తాము ఉత్పత్తిని అధికంచేసి ఆధునీకీకరణతో నష్టాలను అధిగమించి మరోసారి లాభాల బాట పట్టామని కర్మాగారం సీఎండీ పి.మధుసూదన్ తెలిపారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో తమ వ్యాపార లావాదేవీలు గణనీయంగా పెరిగాయని ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహ కరంగా ఉందని ఆయన అన్నారు. శుక్రవారం ఇక్కడ ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మట్లాడిన మధుసూదన్ నికర నష్టాన్ని 900 కోట్ల రూపాయలకు తగ్గించి నిర్వహణాపరమైన లాభాలను కర్మాగారం ఆర్జించిందన్నారు. ఈఏడాది జనవరి నాటికి 200 కోట్ల రూపాయల లాభాల్లో ఉన్నామని ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేసరికి మరిన్ని లాభాలను ఆర్జించగలమన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంస్థ నికర లాభాలార్జనలో పడుతుందని సిఎండీ వివరించారు. ముడి సరుకుల ధరలు విపరీతంగా పెరగడంతో ఉత్పత్తి వ్యయం కూడా ఎక్కువైందన్నారు. విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్న బొగ్గుతోపాటు ఇనుప ఖనిజం ధరలు ఎక్కువగా పెరిగాయని దీంతో ఉత్పత్తి వ్యయం పెరిగిందన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడంతోపాటు రవాణఖర్చులను తగ్గించుకోవడానికి తాము తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయని ఆయన చెప్పారు. రోడ్డు, రైలు మార్గాలద్వారా మాత్రమే కాకుండా ముడిసరుకులను, తయారైన తుది ఉత్పత్తులను జలమార్గాలద్వారా తరలిస్తూ రవాణా ఖర్చులను తగ్గించామన్నారు. జల రవాణా తక్కువ ఖర్చుతో కూడుకున్నది కావడంతో ఈ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించామన్నారు. కర్మాగారంలో చేపట్టిన ఆధునీకీకరణ పనులు దాదాపు పూర్తయ్యాయని అన్నారు. బ్లాస్ట్ ఫర్నిస్, ఎస్ఎంఎస్ యూనిట్లలో ఆధునీకీకరణ పనులు పూర్తయ్యాయన్నారు. కర్మాగారం స్థాపితశక్తిని ఏడాదికి 6.3 మిలియన్ టన్నులకు పెంచడానికి దీనివల్ల సాధ్యమవుతోందన్నారు. ఉక్కు విక్రయాలకు గల అన్ని అవకాశాలను కర్మాగారం అందిపుచ్చుకుంటోందని ఆయన చెప్పారు. విస్తరణ కార్యక్రమాల్లో భాగంగా కర్మాగారంలో ఫ్లైయాష్‌ను ఉపయోగించి సిమ్మెంట్‌ను ఉత్పత్తిచేసే కర్మాగారాన్ని నెలకొల్పడానికి సిమ్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో ఒప్పందాన్ని కుదుర్చుకున్నామన్నారు. ఉక్కు రంగం పుంజుకుంటుందన్న నేపథ్యంలో తాము నూతన కొత్త అవకాశాలను అన్వేషిస్తున్నామని దీంతో ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో జనవరి నాటికి ఉక్కు అమ్మకాలు 13వేల కోట్ల రూపాయలకు చేరుకున్నాయని మధుసూదన్ వివరించారు. రాష్ట్ర రాజధాని అమరావతి ప్రాంతంలో ఉక్కు వాడకం ఎక్కువైందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి విజయవాడలో స్టాక్ యార్డును నెలకొల్పామన్నారు. దీంతోపాటు ఈశాన్య రాష్ట్రాల్లో ఉక్కుకు మార్కెట్ ఎక్కువగా ఉందని దీనిలో సింహభాగాన్ని కైవసం చేసుకోవడానికి ప్రణాళికలను రూపొందించామన్నారు. దేశీయ మార్కెట్‌తోపాటు అంతర్జాతీయ మార్కెట్లో విశాఖ ఉక్కు అమ్మకాలను ఎక్కువ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అమెరికా తదితర దేశాలకు ఉక్కు ఉత్పత్తుల ఎగుమతులను ప్రారంభించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందుతున్న సహకారంతో ఏపీ మార్కెట్లో సుస్థిర స్థానాన్ని తాము సాధించగలిగామన్నారు. అమరావతి నిర్మాణంతోపాటు పోలవరం ప్రాజెక్టుకు అవసరమైన ఉక్కు ఉత్పత్తులను సరఫరా చేస్తున్నామన్నారు. అయితే పోలవరంలో వినియోగిస్తున్న ఉక్కుకు విశాఖ ఉక్కు కర్మాగారం ఉత్పత్తి చేస్తున్న ఉత్పత్తులకు వ్యత్యాసం ఉండడంతో ఎక్కువ శాతం మార్కెట్‌ను హస్తగతం చేసుకోలేకపోయామని ఆయన చెప్పారు. సొంతగనులు లేకపోవడంతో కొన్ని సమస్యలు ఎదురవుతున్న మాట వాస్తవమేనని మధుసూదన్ అంగీకరించారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి సొంత గనులు కేటాయించాలని ప్రతిపాదనలు పంపామన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశ్చిమ గోదావరి జిల్లాలో విశాఖ ఉక్కు కర్మాగారానికి గణులను కేటాయించడానికి సూత్ర ప్రాయంగా అంగీకరించిందన్నారు. దీనికోసం ప్రత్యేకంగా జాయింట్ వెంచర్ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చితే ఉక్కు కర్మాగారం ముడిసరుకు సమస్యనుంచి కొంతవరకూ గట్టెక్కుతుందని ఆయన చెప్పారు. రానున్న వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చూడడానికి ఇప్పటినుంచి చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉక్కు కర్మాగారం నీటి అవసరాలను తీరుస్తున్న కణితి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు అదనంగా మరో రిజర్వాయర్‌ను నిర్మించాలని నిర్ణయించామన్నారు. ఈ రిజర్వాయర్ నిర్మాణం పూర్తయితే 90 రోజులకు సరిపడా నీటిని నిల్వ చేసుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు. విశాఖనగరపాలక సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందంవల్ల త్వరలో ఉక్కు కర్మాగారానికి రోజుకు అయిదు మిలియన్ గ్యాలెన్ల శుద్ధిచేసిన వ్యర్థజలాలు సరఫరా అవుతాయన్నారు. ఈ పథకం పూర్తిస్థాయిలో పూర్తయితే రోజుకు 20 మిలియన్ గ్యాలెన్ల శుద్ధిచేసిన వ్యర్థ జలాలు కర్మాగారానికి అందుబాటులోకి వస్తాయన్నారు. సమావేశంలో కర్మాగారం డైరెక్టర్లు మహాపాత్రో, ప్రణయ్‌రాయ్‌చౌదరి పాల్గొన్నారు.

ఉక్కులో పెట్టుబడుల ఉపసంహారణ, ప్రభుత్వ పరిశీలనలో ప్రతిపాదనలు

విశాఖ ఉక్కు కర్మాగారంలో కేంద్రం తన పెట్టుబడులను ఉపసంహారించుకోవాలని నిర్ణయించింది. పెట్టుబడుల ఉప సంహరణ ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందని మధుసూదన్ తెలిపారు. ఉక్కు కర్మాగారంలో కేంద్రం 4890 కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టింది. దీనిలో పది శాతం పెట్టుబడులను ఉపసంహారించుకోవాలన్న ప్రతిపాదన తెరపైకి వచ్చింది. అయితే దీనిపై కేంద్రం ఇంత వరకూ ఎలాంటి తుది నిర్ణయాన్ని తీసుకోలేదని మధు సూదన్ చెప్పారు.

పెట్టుబడుల ఉప సంహారణవల్ల కర్మాగారానికి ప్రయోజనం కలుగు తుందని ఆయన అన్నారు. పెట్టుబడులను కొను గోలు చేసినవారు కర్మాగారం పనితీరుపై ఎప్పటి కప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ఉంటారని దీనివల్ల పనితీరు మరింత మెరుగుపడటానికి అవకాశం ఉంటుందన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తంచేశారు. కేంద్రం తన పెట్టుబడులను ఉప సంహరిస్తే కర్మా గారానికి ఆర్థికపరమైన ప్రయోజనం ఏమీ కలగద న్నారు. ఉపసంహారించుకునే పెట్టుబడికి వచ్చే మొత్తం కేంద్ర ప్రభుత్వానికి చెందుతుందన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తులు



హైకోర్టు న్యాయమూర్తులకు అమ్మవారి మెమొంటో అందజేస్తున్న ఆలయ ఇఓ మొవ్వ పద్మ

ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: దుర్గమ్మను శుక్రవారం హైకోర్టు న్యాయమూర్తులు వి రామ సుబ్రహ్మణ్యం, సి ప్రవీణ్ కుమార్, ఏవి శేష శాయి, టి సునీల్ చౌదరి, ఎం సత్యనారాయణమూర్తి దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో ఆలయ పాలకమండలి, ఇఓ ఎం పద్మలు స్వాగతం పలికి అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి అమ్మవారి మెమొంటో, ప్రసాదం, శేషవస్త్రం అందజేయగా, వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

రాయలసీమ ప్రాజెక్టులకు నికర జలాలు కేటాయించండి

కేంద్ర మంత్రులను కలిసిన సీమనేతలు



కేంద్ర మంత్రితో చర్చిస్తున్న ఒపిడిఆర్ శ్రీనివాసులు తదితరులు

హిందూపురం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులకు నికర జలాలు కేటాయించాలని ఢిల్లీలో కేంద్ర మంత్రులను, సీమ ఎంపిలు, రాజ్యసభ సభ్యులను అఖిల భారత రైతు సంఘాల సమాఖ్య, రాయలసీమ సాగునీటి సాధన సమితి, జలసాధన సమితి నాయకులు, ఒపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు కలిసి వినతి పత్రం ఇచ్చారు. ముఖ్యంగా కేంద్ర హోంశాఖ మంత్రి రాజనాథ్‌సింగ్, కేంద్ర జలవనరుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని వారు కలిసి సీమ సంబంధించిన ప్రాజెక్టు రిపోర్టును అందించారు. ఈనెల 5 నుంచి 9వ తేదీలో నాయకులు ప్రజాప్రతినిధులను కలిసి చర్చించారు. రాష్ట్ర విభజన చట్టం 2014లో సీమకు తీరని అన్యాయం జరిగిందని, ప్రధానంగా నీటి పంపకాల అంశం సెక్షన్ 89లో రాయలసీమ ప్రాజెక్టులను విస్మరించారన్నారు. షెడ్యూలు 11లో హంద్రీనీవా, గాలేరి నగరి, వెలుగొండ, కల్వకుర్తి, నెట్టంపాడు, తెలుగు గంగ ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు జరిగేలా సెక్షన్ 89లో చేర్చి కరవు ప్రాంతాలను ఆదుకోవాలని వారు కోరారు. అదేవిధంగా జిల్లా ఎంపిలు జెసి దివాకర్‌రెడ్డి, నిమ్మల క్రిష్టప్ప, మిగిలిన సీమ ప్రాంత ఎంపిలు బుట్టా రేణుక, టి.జి.వెంకటేష్, అవినాష్‌రెడ్డి, మిథున్‌రెడ్డి, శివప్రసాద్, విజయసాయిరెడ్డి, మొదలగువారిని కలిసి ఈ అంశాలను కేంద్రంతో మాట్లాడి పార్లమెంటులో కూడా సీమ నీటి ప్రాజెక్టుల సమస్య వినిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సాగునీటి సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి, జలసాధన సమితి మదన్, కర్నూలు నుంచి వైఎన్ రెడ్డి, మోక్షేశ్వర, మనోజ్, శకుంతల, సత్యం, శ్రీనివాస్, కడప సాయిప్రసాద్ శాస్త్రి, చిత్తూరు జిల్లా నుంచి వెంకటరెడ్డి, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

గుండ్లకమ్మ నదిలో ఈతకు వెళ్లి ముగ్గురు విద్యార్థులు మృతి



మృతదేహాలకోసం గాలిస్తున్న దృశ్యం

నూజండ్ల (గుంటూరుజిల్లా),ఫిబ్రవరి 9 ప్రభాత వార్త: గుండ్లకమ్మ నదిలో ఈతకు దిగి ముగ్గురు విద్యార్థులు మృతిచెందారు. వినుకొండ మండలం చాట్రగడ్డపాడుకు చెందిన తమ్మిశెట్టి కోటయ్య(17), ఏనుగుపాలెంకు చెందిన సయ్యద్‌నాగూర్ మీరా వలి(17), శావల్యాపురం మండలం కనమర్లపూడికి చెందిన కొక్కెర నాగేశ్వరరావు(17) మృతిచెందగా నూజండ్ల మండలం ఉప్పలపాడుకు చెందిన ముక్కమళ్ల హనీశ్వరరెడ్డి ప్రాణాలతో బయట పడ్డాడు. వీరందరూ వినుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యను అభ్యసిస్తున్నారు. హనీశ్వరరెడ్డి సాయిడిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు. నలుగురు విద్యార్థులు ఉప్పలపాడులో అల్పాహారం తీసుకొని ఈతకు వెళ్లారు. బ్రిడ్జికి పడమర వైపున గుండ్లకమ్మ నదిలో దిగి ఈత కొడుతుండగా సుడిగుండంలో ఇరుక్కుపోయారు. కోటయ్యకు ఈత వచ్చినా నాగూర్‌మీరా వలి, నాగేశ్వరరావులు ప్రాణభయంతో కోటయ్యను పట్టుకోవడంతో ముగ్గురు మునిగిపోయారు. మునిగిపోయిన ప్రాంతంలో సుమారు 30అడుగుల లోతు ఉంది. హనీశ్వరరెడ్డి ఎలాగోలా నీటిమీద కొట్టుకుంటూ వచ్చి సుమారు 50అడుగుల దూరం వెళ్లగా అక్కడే బట్టలు ఉతుక్కుంటున్న చాట్రగడ్డపాడుకు చెందిన నక్కా నాగిరెడ్డిని చూసి రక్షించమని కేకలు వేశాడు. నాగిరెడ్డి తనకున్న పంచను తీసి విసరగా పంచను పట్టుకొని ఒడ్డుకు వచ్చాడు. తనతోపాటు మరో ముగ్గురు మునిగి పోయినట్లు తెలిపి ఇంటికి వెళ్లకుండా పొలానికి వెళ్లాడు. విషయం తెలిసిన నాగిరెడ్డి ఉప్పలపాడు వెళ్లి హనీశ్వరరెడ్డిని కాపాడానని, మిగతా ముగ్గురు మునిగిపోయారని హనీశ్వరరెడ్డి తనకు చెప్పాడని నాగిరెడ్డి గ్రామస్థులకు తెలిపాడు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు సంఘటనా స్థలానికి వెళ్లారు. విషయం గ్రామస్థులతోపాటు చాటగ్రడ్డపాడు వాసులకు, పోలీసులకు తెలియడంతో అందరూ వెళ్లి వెతకడం ప్రారంభించారు. సాయంత్రం 6.30 గంటల సమయంలో రెండు మృతదేహాలు లభ్యం కాగా, మరో దాని కోసం తీవ్రంగా గాలించారు. లోతు ఎక్కువగా ఉండి చీకటి పడటంతో మృతదేహం దొరకడానికి ఆలస్యమైంది. అగ్నిమాపక సిబ్బంది వచ్చి సహాయం చేయడంతో వెతకడం ముమ్మరం చేశారు. దీంతో 7 గంటలకు మూడో మృతదేహం లభ్యమైంది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పట్టణ సీఐ శ్రీనివాసరావు, ఐనవోలు ఎస్పై వెంకటప్రసాదు, ట్రాఫిక్ ఎస్పై శివాంజనేయులు దగ్గరుండి మృతదేహాలను బయటకు తీయించారు.

హత్య కేసులో నిందితులకు జీవిత ఖైదు

సత్తెనపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: పట్టణానికి చెందిన రియల్ ఎస్టేట్‌వ్యాపారి తమ్మాల కోటేశ్వరరావు హత్య కేసులో నిందితులైన గండ్లూరి శ్రీను, బత్తుల శ్రీనివాసరావు, ఎస్‌కె రఫీ, పసుపులేటి శ్రీనివాసరావు, బొంతా రామకృష్ణలకు జిల్లా 4వ అదనపు కోర్టు న్యాయమూర్తి నిందితులకు జీవితఖైదు, ఒక్కొక్కరికి రూ.1000ల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారని పట్టణ సిఐ సురేష్‌బాబు తెలిపారు. సిఐ కథనం ప్రకారం 2010లో తమ్మాల కోటేశ్వరరావు సత్తెనపల్లిలోని బాలాజీ స్వీట్స్‌లో ఉండగా నిందితులు అతనిపై మారణాయుధాలతో దాడిచేసి హత్య చేశారని చెప్పారు. ఈ మేరకు పోలీస్‌లు అప్పట్లో కేసు నమోదుచేసి విచారణ నిర్వహించిన అనంతరం న్యాయమూర్తి నిందితులందరికీ జీవితఖైదు, ఒక్కొక్కరికి రూ.1000ల జరిమానా విధించారని సిఐ తెలిపారు.

పారిశ్రామికవేత్తలకు సబ్సిడీలు, రైతులకు షరతులా?

- ఇదేమి విధానమని మంత్రిని ప్రశ్నించిన రొయ్యల సాగు రైతులు

- రొయ్యల సాగుకు అడ్డంకుల్ని తొలగిస్తాం: మంత్రి ఆది



శుక్రవారం సచివాలయంలో సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఆది

అమరావతి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: తూర్పు గోదావరి జిల్లాలో రొయ్యల చెరువుల అనుమతులు విషయంలో ఏవైనా అడ్డంకులు ఉంటే నిబంధనలకు లోబడి అనుమతులు మంజూరు చేసేలా తగు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలో తూర్పుగోదావరి జిల్లా రొయ్యలసాగు రైతులు మంత్రిని రొయ్యల సాగుపై ఎదురవుతున్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిబంధనలకు లోబడి వ్యవహారించాలని స్పష్టం చేశారు. తూర్పుగోదావరి జిల్లాలో 30వేల ఎకరాల్లో రొయ్యల సాగు జరుగుతున్నా తొమ్మిదివేల ఎకరాల సాగుకే అనుమతులున్నాయని, మిగిలిన వాటి రెగ్యులరైజేషన్‌కు నిబంధనలకు లోబడి దరఖాస్తు చేసినా అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయని మంత్రికి రైతులు వివరించారు. తనిఖీలుచేసి నిబంధనలు అతిక్రమించిన వారిని పక్కన పెట్టి నిబంధనలకు అనుగుణంగా ఉన్నవారికి అనుమతులు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో మిగిలిన జిల్లాల్లో ఈ సమస్యలేదని మంత్రికి వివరించారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. జీవలో 7ప్రకారం మంచినీటి చేపల చెరువులకు అనుమతులు తీసుకుని రొయ్యలసాగు చేయాలనుకుంటే జీవో 15 ననుసరించి దరఖాస్తులు చేయాలని సూచించారు. జిల్లాస్థాయి కమిటీలో విద్యుత్ అధికారి కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రొయ్యల సాగు రైతులకు సబ్సిడీకి పరిమితులు విధించడం వల్ల సబ్సిడీని ఎవరూ వినియోగించుకోలేక పోతున్నారని సాగు రైతులు మంత్రికి వివరించారు. పారి శ్రామికవేత్తలకు కోట్లాది రూపాయిలు సబ్సిడీలు ఇస్తారని, రొయ్యల సాగుచేసే రైంతాంగానికి మాత్రం పరిమితి విధించడం సరికాదని మంత్రిని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ ముఖ్యకార్యదర్శి గోపాలకృష్ణ దివేది, ఎమ్మెల్సీ బీద మస్తాన్‌రావు, అఖిలభారత రొయ్యల సాగు రైతు సమాఖ్య అధ్యక్షుడు రాజు, తూరు ్పగోదావరి జిల్లా అక్వా రైతుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రుద్రరాజు వెంకటరాజు, కార్యవర్గం, మత్స్యశాఖ అదనపు కమిషనర్ సీతారామరాజు పాల్గొన్నారు.

భీములవారిపాలెం వద్ద సరిహద్దుల గొడవ

- కాలనీ కూల్చివేతతో రోడ్డునపడిన ఆంధ్రా కుటుంబాలు

- ఉన్నతాధికారులకు ఫిర్యాదు


తడ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: తడ మండలం భీములవారిపాలెంలో ఆంధ్రా, తమిళనాడు రాష్ట్రాల సరిహద్దు గొడవలు కాలనీ కూల్చివేతకు దారితీసింది. తడ మండలం భీములవారిపాళెం పంచాయతీ పరిధిలోని ఎన్‌టిఆర్ కాలనీ వద్ద శుక్రవారం ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇక్కడ తమిళనాడు పరిధిలోని ఆరంబాకం బాటకుప్పం హద్దులు ఉన్నాయి. రెండు రాష్ట్రాలకు మధ్యన భీములవారిపాళెం పడవల రేవు రోడ్డు కూడా ఉంది. జాతీయ రహదారి నుంచి రైల్వేలైన్ దాటుకొని భీములవారిపాళెం మీదుగా పడవల రేవుకు పర్యాటకులు వెళ్తున్నారు. ఇటువంటి ప్రాధాన్యమైన గ్రామంలో తమిళనాడు ప్రభుత్వం అక్కడ తమ పరిధి ఎక్కువగా ఉందంటూ కొంతకాలంగా చెప్తున్నారు. అయితే తడ మండలం భీములవారిపాళెంకు చెందిన కొంతమంది కాలనీ ఏర్పాటు చేసుకోవడంతో రెండు రాష్ట్రాల సరిహద్దుల వివాదంగా ముదిరింది. నెలరోజుల క్రితం రెండు రాష్ట్రాల అధికారులు అక్కడ సర్వే జరిపించారు. ఆంధ్రా ప్రాంతానికి చెందిన నాయుడుపేట ఆర్డీఓ శీనానాయక్ తదితరులు ఆ ప్రదేశాన్ని తడ మండల పరిధిగా పేర్కొన్నారు. అయితే తమిళనాడు వారు మాత్రం శుక్రవారం అధికారికంగా వచ్చి ఇళ్లు కూల్చివేయడంతో వివాదం చెలరేగింది. గుమ్మిడిపూండి తహశీల్దార్‌తో పాటు పలువురు తమిళనాడు రెవెన్యూ సిబ్బంది జెసిబి యంత్రాలతో భీములవారిపాళెం వద్ద ఎన్‌టిఆర్ నగర్‌లోని పలు ఇళ్లను కూల్చివేశారు. ఇవి తమిళనాడు పరిధిలో అక్రమ కట్టడాలంటూ అక్కడి అధికారులు పేర్కొంటున్నారు. అయితే ఈ సరిహద్దులు తమవేనంటూ ఆంధ్రా బాధితులు శుక్రవారం తడ తహశీల్దార్ ఏడుకొండలుకు ఫిర్యాదు చేశారు. ఆయన నాయుడుపేట ఆర్డీఓ, జిల్లా కలెక్టర్‌కు ఈ సమస్యపై వివరణ పంపించారు. సరిహద్దు సమస్యగా ఇది ముదరకముందే శనివారం అధికారులు, ఆయా గ్రామాల పెద్దలు కలిసి చర్చించడానికి ప్రయత్నిస్తున్నారు.

సచివాలయంలో ఉద్యోగుల నిరసన

అమరావతి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: విభజన హామీలను తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వెలగపూడి సచివాలయంలో ఉద్యోగులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్రంపట్ల కేంద్రం తీరును నిరసిస్తూ శుక్రవారం భోజన విరామ సమయంలో సచివాలయంలో ఆవరణలో అన్నిశాఖల ఉద్యోగులు ర్యాలీ చేస్తూ నిరసన తెలిపారు. విభజన హామీల విషయంలో రాష్ట్రానికి అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోబోమని ఉద్యోగులు హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 29సార్లు ఢిల్లీవెళ్లి విజ్ఞాపనచేసినా కేంద్రం పట్టించుకోకపోవడం సరికాదని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరిని ఇక సహించేదిలదని ఆక్షేపించారు.విభజన సమయంలో చేపట్టిన సమైక్య ఆంధ్రప్రదేశ్ ఉద్యమం తరహాలోనే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కేంద్ర బడ్జెట్‌లో ఉద్యోగులకు ఎలాంటి ప్రయోజనాలనూ కల్పించలేదని, అత్యధికంగా పన్ను చెల్లింపుదారులైన ఉద్యోగులవిషయంలోనూ కనికరించలేదని పేర్కొన్నారు. ఏపీకి దకా ్కల్సిన న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు ప్లకార్డులను ప్రదర్శించారు. కేంద్రం స్పందించని పక్షంలో తమ ఆందోళనను తీవ్రతంరం చేస్తామని ఈ సందర్భంగా ఉద్యోగులు హెచ్చరించారు.

నూజివీడు త్రిపుల్ ఐటిలో హాజరు చాలక

పరీక్షలకు హాజరుకాలేకపోయిన విద్యార్థులు



నూజివీడు త్రిపుల్ ఐటి

నూజివీడు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: నూజివీడు త్రిపుల్ ఐటిలో 1280మంది విద్యార్థులను పరీక్షలకు హాజరుకాకుండా అనర్హులుగా చేసేందుకు జివో జారీ అయ్యింది. రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక విశ్వవిద్యాలయం పరిధిలోని నూజివీడు త్రిపుల్ ఐటి సెమిస్టర్ పరీక్షలకు హాజరుకావటానికి, ఉపకారవేతనాలు పొందటానికి 75 శాతం హాజరు ఉండాల్సి ఉంది. ఈనేపథ్యంలో శుక్రవారం నుండి రెండురోజులపాటు నిర్వహించే సెమిస్టర్ 2లోని మొదటి మాస పరీక్షకు సుమారు 20 శాతం మంది అనర్హులు కానున్నారు. వీరిని పరీక్షలకు అనుమతించరు. నూజివీడు త్రిపుల్ ఐటిలో మొత్తం సుమారు 6,400మంది విద్యార్థులుండగా, వీరిలో 20 శాతం అంటే 1280 మంది విద్యార్థులు అనర్హులుయ్యారు. క్రిస్మస్, దసరా, సెలవులు, స్నాతకోత్సవం వాయిదా కారణంగా ఇళ్లకు వెళ్లిన విద్యార్థులు సకాలంలో రాకపోవటంతో హాజరు తక్కువకావటంతో ఈ సమస్య ఉత్పన్నమైంది. దీనిలో కొంత తల్లిదండ్రులు, మరి కొంత యాజమాన్యం తప్పు ఉంది. సెలవులు, స్నాతకోత్సవం వాయిదా కారణంగా కొన్నిరోజులు తరగతులు నిర్వహించలేదు. దీంతో విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ఫోన్‌లు చేసి ఇళ్ళకు వెళ్లిపోయారు. వీరంతా సకాలంలో తిరిగి రాలేదు. త్రిపుల్ ఐటిలో 75శాతం హాజరును ఖచ్చితంగా అమలు చేస్తున్నారు. కాని అకడమిక్ క్యాలండర్‌లో లేని విధంగా తల్లిదండ్రులు వస్తే యాజమాన్యం విద్యార్థులను ఇళ్ళకు పంపటానికి ఎలా అనుమతించిందన్న ప్రశ్న ఉత్పన్నమైంది. విద్యాసంస్థకు సకాలంలో పంపకపోవటం తల్లిదండ్రులు తప్పు కాగా దీని మూల్యం విద్యార్థులు చెల్లించాల్సి వస్తుంది. సెమిస్టర్ పరీక్షలకు ముందుగా మూడు మాసపరీక్షలు ఉంటాయి. ఈమూడింటిలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభకనపరచిన పరిక్షను పరిగణనలోకి తీసుకుంటారు. యాజమాన్యం త్రిపుల్‌ఐటి సెలవుల విషయంలో నెలకొన్న గందరగోళాన్నినివారించి విద్యార్థులను పరిక్షలకు అనుమతించాలని పలువురు కోరుతున్నారు. కళాశాల డైరెక్టర్ వీరంకి వెంకటదాసు దృష్టికి సమస్యను తీసుకువెళ్ళగా విద్యార్థులకు నష్టం లేకుండా చూస్తామని హామి ఇచ్చారు.

రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టుపెడుతున్న వైఎస్సార్సీ ఎంపీలు

కేసుల నుండి బయటపడేందుకే విజయసాయిరెడ్డి వ్యాఖ్యలు: ఎంపి రామకృష్ణ



విజయవాడ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలు అమచేయాలని ఒకప్రక్కన టీడీపీ ఎంపీలు పార్లమెంట్‌లో పోరాటం చేస్తూంటే, మరోప్రక్క రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టేలా వైకాపా ఎంపీలు వ్యవహరిస్తున్నారని టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ మండిపడ్డారు. శుక్రవారం విజయవాడలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగిందని టీడీపీ ఎంపీలకు ఇతర రాష్ట్రాలకు చెందిన పార్టీలు మద్దతు పలుకుతుంటే అడ్డుపడుతున్న పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని ఆరోపించారు. రాజ్యసభలో సుజనాచౌదరి విభజన హామీలపై నిలదిస్తుంటే కేంద్రమంత్రిగా ఉంటూ మాట్లాడకూడదని వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి అడ్డుపడటం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర విభజన సమయంలో అప్పటి కేబినెట్‌లో ఉన్నటువంటి మంత్రులు మాట్లాడిన సందర్భాన్ని గుర్తుకుతెచ్చుకోవాలని హితవు పలికారు. పార్లమెంట్ సభ్యులు రాష్ట్ర హక్కుల కోసం పోరాటం చేస్తుంటే విజయసాయిరెడ్డి చర్య హేయమైనదని పేర్కొన్నారు. అప్పటి కేంద్ర ప్రభుత్వం హామీలు చట్టంలో పొందుపరిచిన తరువాత కూడా స్పందనలేకపోవడం తెలుగువారికి ద్రోహం చేయడం కాదా? అని ప్రశ్నించారు.దీని వెనుక వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తమౌతున్నాయని అన్నారు. రాజ్యసభలో వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి వ్యాఖ్యలు కేవలం వాళ్ళ కేసుల నుండి బయట పడే ఆలోచనతోనే చేస్తున్నట్లు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకై అధికార పార్టీ పార్లమెంట్ సభ్యులు పోరాడుతుంటే ప్రతిపక్షంలో ఉన్న వైకాపా ఎంపీలు ప్రవర్తన రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టేలా ఉన్నాయి అన్నారు. రాష్ట్రంలో పెద్దఎత్తున ఉద్యమం జరుగుతావుంటే, కనీసం ఈ రాష్ట్రంలో వుండే తీరికలేకుండా హైదరాబాద్‌కు జగన్ వెళ్లిపోవడంతో ఆయన చిత్తశుద్ధి ఎంటో తెలియజేస్తుందన్నారు. కేంద్రంలో భాగస్వామిగా ఉండి కూడా తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుంటే కేంద్రంతో పొత్తు కోసం వైకాపా తహతహలాడుతోందని విజయసాయి రెడ్డి వ్యాఖ్యలే అందుకు నిదర్శనమన్నారు. మీ కేసుల కోసం రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టడానికి వైకాపా సిద్ధపడిందనే విషయం ప్రజలు గ్రహించారని, వారి ఆగ్రహానికి గురికాక తప్పదని పేరొ ్కన్నారు.

https://play.google.com/store/apps/details?id=com.newseveryday&hl=en

రాష్ట్రానికి ఎయిమ్స్, బడ్జెట్‌లో కెసిఆర్ కిట్లకు నిధులివ్వండి

మెడికల్ కళాశాలలకు సత్వర అనుమతులు, అదనంగా మరిన్ని సీట్లు కావాలి

కేంద్ర మంత్రులు అరుణ్ జైట్లీ, నడ్డాకు మంత్రి లక్ష్మారెడ్డి వినతి



కేంద్ర మంత్రి నడ్డాకు వినతి పత్రం అందజేస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి, ఎంపి జితేందర్‌రెడ్డి తదితరులు

హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: తెలంగాణకు వెంటనే ఎయిమ్స్ మంజూరు చేయాలనీ, బడ్జెట్‌లో ఎయిమ్స్‌తో పాటు కేసీఆర్ కిట్లకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రులు అరుణ్ జైట్లీ, జేపీ నడ్డాకు వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి సి.లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విభజనకు ముందు నుంచీ తెలంగాణ, ఏపీలకు ఎయిమ్స్ ఇస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. అయినప్పటికీ నేటికీ నిధుల కేటాయింపు జరగలేదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం హెల్త్ హబ్‌గా మారిందని, ఇలాంటి తరుణంలో ఎయిమ్స్ మంజూరు చేస్తే రాష్ట్రానికి మరింత మేలు జరుగుతుందన్నారు. బీబీనగర్ నిమ్స్ సమీపంలోనే ఎయిమ్స్ కోసం స్థలం ఇవ్వడానికి సిద్ధం చేశామని చెప్పారు. వైద్య రంగంలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వ సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణలో రాష్ట్ర పథకాలతో పాటు కేంద్ర పథకాలను సైతం సమర్థవంతంగా అమలు చేస్తున్నామనీ, వైద్య,ఆరోగ్య శాఖకు అనేక అవార్డులు రావడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. తదను గుణంగా నిధులు కూడా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఆ తరువాత పార్లమెంటు హౌజ్‌లో వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాను కలసి రాష్ట్రంలో కొత్తగా మహబూబ్‌నగర్‌లో విజయవంతంగా మెడికల్ కళాశాలలు నిర్వహిస్తున్నామనీ, అలాగే, సిద్దిపేటలో ఏర్పాట్లు సిద్ధమయ్యాయని చెప్పారు. కొత్తగా సూర్యాపేట, నల్లగొండల్లోనూ వైద్య కళాశాలలు పెట్టాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారనీ, వాటికి అవసరమైన అనుమతులు త్వరగా మంజూరు చేయాలని కోరారు. అలాగే, దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వ రంగంలో ప్రారంభించిన ఫెర్టిలిటీ కేంద్రాన్ని గాంధీ ఆసుపత్రిలో ప్రారంభించామనీ, దీనికి సైతం నిధులు ఇవ్వాలని కోరారు. అలాగే, మొదటి ఏఎన్ఎంలకు సమానంగా పనిచేస్తున్న రెండో ఏఎన్ఎంలకు సమానంగా వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వం ఇప్పటికే ఆశా వర్కర్లకు ప్రోత్సాహకాలు అందిస్తున్నదని చెప్పారు. ఫర్టిలిటీ, కల్తీ నిరోధానికి చట్టాల పటిష్టానికి ప్రతిపాదనలు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు.



శుక్రారం మంత్రి హరీశ్‌రావుకు వినతి పత్రం అందజేస్తున్న టిడిపి నేతలు

జామాయిల్‌కు గిట్టుబాటు ధర కల్పించండి

మంత్రి హరీష్‌రావుకు టిడిపి ఎమ్మెల్యే, నేతల విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: రాష్ట్రంలోని జామాయిల్ (సుబబుల్) వేసిన రైతులు గిట్టుబాటు ధర రాకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడు తున్నారనీ..ఒక్క ఖమ్మం కొత్తగూడెం జిల్లాల్లోనే దాదాపు 2.50 లక్షల ఎకరాల్లో జామాయిల్ సాగు చేస్తున్నారని..వీరికి వెంటనే గిట్టుబాటు ధర కల్పించాలనీ..ఇబ్బందులను పరిష్కరించాలని రాష్ట్ర ఇరిగేషన్, మార్కెటింగ్, శాసనసభా వ్యవహారాల శాఖమంత్రి టి.హరీష్‌రావుకు టిడిపి-టిఎస్ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.బుచ్చిలింగం తదితరులు కోరారు. శుక్రవారం మినిస్టర్స్ క్వార్టర్‌లోని మంత్రి నివాసంలో వారు ఆయనను కలిసి ఈమేరకు విజ్ఞప్తి చేసి, వినతిపత్రం అందజేశారు. ఈ పంట ఎకరా సాగుకు దాదాపు 30 వేలకుపైగా ఖర్చవుతుందని, రైతులను దళారుల బెడద నుంచి ప్రభుత్వమే కాపాడాలని వారు కోరారు. భద్రచలం బిపిఎల్ కంపెనీ వారు రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా దళారులను ప్రోత్స హిస్తుందని వారు మంత్రికి ఫిర్యాదు చేశారు. ఈ పంటను పొరుగు రాష్ట్రాల్లో మార్కెట్ కమిటీల ద్వారా కొనుగోలు చేయిస్తున్నారన్నారు. మన దగ్గర కూడా ప్రభుత్వపరంగా వెంటనే తక్షణ చర్యలు తీసుకొని రైతాంగాన్ని కాపాడాలని కోరారు. లేకపోతే ఇది రైతాంగాన్ని కుంగతీసు_ందన్నారు. బిపిఎల్ కంపెనీ రైతుల నుండికాక దళారులు చెప్పిన వారి నుండి జామాయిల తీసుకుంటున్నారనీ..ఈవిధంఅ కాకుండా నేరుగా రైతుల నుంచి మార్కెట్ కమిటీల ద్వారా కొనుగోలు చేసే విధంగా చూడాలని, కనీసం టన్నుకు రూ.5500 చెల్లించే విధంగా బిపిఎల్ కంపెనీతో మాట్లాడి రైతాంగానికి గిట్టుబాటు ధర వచ్చే విధంగా చేయాలని మంత్రి హరీష్‌రావుకు టిడిపి-టిఎస్ నేతలు విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈప్రతినిధి బృందంలో పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు టి. బ్రహ్మయ్య, టిఎన్‌టిఎయూసి అధ్యక్షుడు బిఎన్. రెడ్డిలు కూడా పాల్గొన్నారు.

మేజిక్ బ్రిక్స్ బిగ్‌బ్యాంగ్ హోమ్ కార్నివాల్

హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: భారతదేశపు నం.1 ప్రాపర్టీ సైట్ మ్యాజిక్ బ్రిక్స్ దేశంలోనే అతి పెద్ద రుణదాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా బిగ్ బ్యాంగ్ హోమ్ కార్నివాల్ క్యాంపెయిన్‌ను ప్రకటించాయి. ప్రతీ భారతీయుడి సొంత ఇంటి కలను నిజం చేయగల ఈ ఆన్‌లైన్ హౌసింగ్ పండుగ నెల రోజుల పాటు కొన సాగనుంది. మార్చి 9న ప్రారంభమయ్యే ఆన్‌లైన్ హౌసింగ్ పండుగ దేశంలోని 22 నగరాల్లో 16 వేల యూనిట్లను ప్రదర్శిస్తుంది. 97 మంది ప్రాజెక్టులను ప్రదర్శించడానికి 62 మంది డెవలపర్లు ముందుకు రాగా ఆమోదిత ప్రాజెక్టులపై ఎస్‌బీఐ లోన్లను అందిస్తోంది. బిగ్ బ్యాంగ్ హోమ్ కార్నివాల్ పేరుతో ప్రత్యేక శైలిలో రూపొందిన అతిపెద్ద ఆన్‌లైన్ హౌసింగ్ ఫెస్టివల్ ద్వారా ఖాతా దారులు దేశపు నం.1 ప్రాపర్టీ సైట్‌గా మ్యాజిక్ బ్రిక్స్‌లకున్న ప్రాచుర్యం కారణంగా ఇదొక గొప్ప అవకాశం కానుంది. బిగ్ బ్యాంగ్ హోమ్ కార్నివాల్ ప్రారంభాన్ని ఉద్దేశించి మ్యాజిక్ బ్రిక్స్ స్ట్రాటజిక్ అకౌంట్స్‌కు సేల్స్ హెడ్‌గా వ్యవ హరిస్తున్న రితేష్ మోహన్ మాట్లాడుతూ దేశపు అతిపెద్ద రుణ దాత అయిన ఎస్‌బీఐతో కలసి బిగ్ బ్యాంగ్ కార్నివాల్‌ను ప్రారంభిస్తున్నందుకు సంతో షంగా ఉందన్నారు. 2017లో జరిగిన మొదటి విడతలో అసాధారణ స్పందన వచ్చిందనీ, ఈ సంవత్సరం డెవలపర్లు మరింత ఉత్సాహవంత మైన ఆఫర్లను డెవలపర్లు అందిస్తున్నట్లు చెప్పారు. 2, 3 విభాగంలో పెద్ద అపార్ట్‌మెంట్ల కోసం వెతికే వినియోగదారులు మా ప్లాట్‌ఫార్మ్‌లో గత 12 నెలల కాలంలో గణ నీయంగా పెరిగారని చెప్పారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాల వల్ల బిగ్ బ్యాంగ్ హోమ్ కార్నివాల్ సమయంలో ఈ డిమాం డ్ కొనుగోళ్ల రూపంలోకి మారుతుందని ఆశిస్తున్న ట్లు పేర్కొన్నారు. ఈ కార్నివాల్‌లో అనేక మంది డెవలపర్లు వినియోగదారులకు ఇంటర్నేషనల్ హాలిడేస్, ఫ్రీ కార్ పార్కింగ్, క్లబ్ మెంబర్‌షిప్, చ.అ.రూ.350 క్యాష్ డిస్కౌంట్, జీఎస్టీ ఫ్రీ రిజిస్ట్రేషన్, ఫ్రీ మోడ్యులార్ కిచెన వంటి ఆకర్షణీయమైన డీల్స్ అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్నివాల్‌ను ఉద్దేశించి ఎస్‌బీఐ (రిటైల్, డిజిటల్ బ్యాంకింగ్) ఎండీ పికే గుప్తా మాట్లాడుతూ తమ కస్టమర్ల రుణాలకు సంబంధించి ఉత్తమ అవ కాశాలను అందిం చాలన్నదే తమ ఉద్దేశ్యమనీ, ఆకర్ష ణీయమైన వడ్డీ రేట్లతో జీరో ప్రాసెసింగ్ ఫీ వసూలు చేసి హోమ్ లోన్లు అందిస్తున్నట్లు చెప్పా రు. అంతేకాకుండా 45 ఏళ్ల వయసు వరకూ యువతరానికి అదనంగా 20 శాతం లోన్ ఇవ్వడం జరుగుతుందనీ, వినియోగదారులు ప్రాపర్టీ కొనాలో, వద్దో నిర్ణయించుకునే లోపే హోమ్ లోన్లను ప్రీ అప్రూవల్ చేసుకునే సౌకర్యం ఉందన్నారు.

మాస్టర్ ఆరేటర్ కాంటెస్ట్-2లో నారాయణ విద్యార్థినులదే హవా !

హైదరాబాద్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: నారాయణ గ్రూపు ఆప్ స్కూల్స్, హైద్రాబాద్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మాస్టర్ ఆరేటర్ కాంటెస్ట్-2 విజయవాడ కానూరులోని కెన్నడి క్యాంపస్‌లో ఘనంగా జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్ర లయోలా కాలేజ్ మాజీ ప్రొఫెసర్ ఎం.సి.దాస్, డెక్కన్ టుబాకో ఎంటర్ ప్రైజేస్ డైరెక్టర్ షఫీక్ ఖాన్, నారాయణ లెర్నింగ్ అండ్ డెవలప్ మెంట్ డిపార్టుమెంట్, హెడ్‌ఆఫ్ డిపార్టుమెంట్ విజయలక్ష్మి హాజరైయ్యారు. ఈసందర్భంగా ఆంధ్ర లయోలా కాలేజ్ మాజీ ప్రొఫెసర్ ఎంసి.దాస్ మాట్లా డుతూ ఈకార్య క్ర మం విద్యార్థులు మాట్లాడే విధా నంలో చాలా మార్పులు తీసుకొస్తుందని ఆశీస్తున్నట్లు తెలిపారు. ఒక అంశంపై సమగ్ర అవగాహనతోపాటు, ఎటువంటి తడబాటు లేకుండా ఆకట్టుకునేలా మాట్లాడటం చాలా గొప్ప విషయమన్నారు. మరో అతిథి షఫీక్ ఖాన్ మాట్లాడుతూ ఎంతో ఆత్మ విశ్వాసం, మరెంతో ప్రతిభ ఉంటే గాని ఇలాంటి ప్రోగ్రామ్స్‌లో పాల్గొనటం సాధ్యం కాదన్నారు. విద్యా ర్థులందరికీ అభినందనలు తెలిపారు. నారాయణ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డా. సింధూర నారాయణ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలన్నీ నారాయణ విద్యా విధానంలో ఓ భాగమన్నారు. విద్యార్థుల్లో దాగిన ప్రతిభను వెలికి తీయడానికి సరికొత్త ప్రోగ్రామ్స్‌ను ప్రవేవపెట్టడంలోనూ నారా యణ అందరికన్నా ముందుందన్నారు. ఈ ప్రోగ్రామ్ మొత్తం 3 విభాగాల్లో జరిగిందని తెలి పారు. సబ్ జూనియర్ కేటగిరీలో పి.హాసిని మొదటి బహుమతి అందుకోగా, వైష్ణవి రెండవ బహుమతిని, జిఎల్. హార్షిత మూడవ బహుమతిని దక్కించు కున్నట్లు చెప్పారు. అలాగే జూనియర్ కేటగిరీలో హాసిని సత్యప్రసన్న కుమారి మొదటి బహుమతిని సాధించగా..సి ఠాగూర్ రెండవ బహుమతిని, వై. కార్మిక్ మూడవ బహుమతిని కైవసం చేసుకున్నార న్నారు. అదే విధంగా సీనియర్ కేటగిరీలో వంశీ త్రివేణి మొదటి బహుమతిని, సిహెచ్. చరణ్‌రెడ్డి రెండవ బహుమతి, వై. వైష్ణవి సాయి మూడవ బహుమతిని అందుకున్నారన్నారు. ఈకార్యక్రమానికి డి. నవీన్ చలసాని పంకజ, జివిఆర్ మణిలాల్ జడ్జీలుగా వ్యవహరించారు. మాటలతో ఆకట్టుకున్న విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈకార్యక్రమానికి విజయలక్ష్మి అధ్యక్షత వహించారు. ఇంకా ఈ కార్యక్రమానికి నారాయణ విద్యాసంస్థల డిజియమ్స్, డివిజనల్ డిజియమ్స్, ప్రోగ్రామ్ ఇన్‌ఛార్జ్‌లు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులు పెట్టుబడి తగ్గించుకునేందుకు దృష్టి సారించాలి: మంత్రి పోచారం



శుక్రవారం వ్యవసాయ వర్సిటీలో అగ్రిటెక్-2018 సదస్సును ప్రారంభిస్తున్న మంత్రి పోచారం

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: రైతులు వ్యవసాయం చేసేందుకు పెట్టుబడి తగింపుపై దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవ సాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వ హించిన జాతీయ పరిశ్రమల సమాఖ్య అగ్రిటెక్ 2018 మూడు రోజుల సదస్సును ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతు అప్పు లేని రైతుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నా రు. రైతుకు రెట్టింపు ఆదాయం దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సేంద్రీయ వ్యవసాయంపై రైతులు దృష్టి సారిస్తే అది రైతులకు ఎంతో మేలు చేస్తుం దన్నారు. ఎఫ్రిల్ మొదటి వారం నుంచి మే15 వరకు 72 లక్షల రైతులకు 6వేల కోట్ల రూపాయల పెట్టుబడి అందిస్తున్నామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత వ్యవ సాయానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తూ 24 గంటల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫి రాబోయే రోజుల్లో ఎకరాకు 4వేల చొప్పున పెట్టుబడి ఇవ్వ నుందన్నారు. దేశంలోనే ఈ కార్యక్రమానికి తెలం గాణ రాష్ట్ర మొదటగా శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం దండగా అన్న భావనలో ఉన్న రైతులకు ప్రభుత్వం తీసు కున్న నిర్ణయం వల్ల ఇప్పుడు పండుగల రైతులు వ్యవసాయాన్ని చేస్తున్నారని పేర్కొన్నారు. జాతీయ పరిశ్రమల సమాఖ్య చైర్మెన్ మాట్లాడుతూ దేశార్థికాభివృద్ధికి వ్యవసాయం ఎంతో కీలక మన్నారు. రైతులను ప్రోత్సహించే విధంగా కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంద న్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు వ్యవ సాయ విశ్వవిద్యా లయం 13 నూతన రకాలను రూపొందించి రైతులకు అందిం చిందని రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తుందని విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.ప్రవీణ్‌రావు అన్నారు. వ్యవసాయ అధికారులకు నైపుణ్యం పెంపొందించేందుకు ఇప్పటికే 8 బ్యాచ్ లకు శిక్షణ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రిటెక్ 2018 చైర్మెన్ అనిల్ కుమార్, కేశవన్, కోరమాండల్ ఇంటర్నేషనల్ ఎండి సమీర్ గోయల్,సంజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాలను నిర్లక్ష్యం చేస్తున్నారు

ఎపికి ప్రత్యేకహోదా ఎందుకు ఇవ్వడం లేదు: రాజ్యసభలో రేణుక ఫైర్



హైదరాబాద్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: కేంద్రం తెలుగు రాష్ట్రాలను పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ ఫైర్‌బ్రాండ్ రేణుకా చౌదరి పార్ల మెంట్‌లో ప్రశ్నిం చారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా శుక్ర వారం ఆమె రాజ్య సభలో మాట్లాడుతూ విభజన సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇదే సభలో హామీ లిచ్చాం, అమలు చేయా ల్సిన బాధ్యత లేదా అని ప్రశ్నించారు. ఎపికి ప్రత్యేక హోదా ఇవ్వడానికి కేంద్రానికి ఉన్న ఇబ్బంది ఎంటని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్‌లో రైతుల సంక్షేమానికి నిధులు కేటా యించలేదని, రుణమాఫీకి నిధులు ఇవ్వ డం లేదన్నారు. ఎన్నికలు వస్తున్నందునే రైతులు గుర్తు కొచ్చారా రైతుల కష్టాలు ఈ ప్రభుత్వానికి ఏం తెలుసని నిలదీశారు. కౌలు రైతులకు పైసా కేటాయిం చలేదన్నారు. పార్లమెంట్‌లో మహిళలకు మోడీ ప్రభుత్వం ఎంత గౌరవం ఇస్తుందో చూస్తున్నామని, ఇక మహిళా రైతుల గురించి ఏం మాట్లాడతామని విమర్శలు వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్రమోడీ తన నవ్వును రామాయణంలోని శూర్పణఖ పాత్రతో పోల్చడాన్ని ఆయన హోదాను సభా గౌరవాన్ని కాపాడేందుకే మిన్నకున్నానని బయట ఈ వ్యాఖ్యలు చేసుంటే తన సంగతి తెలి సేదని రేణుక వ్యాఖ్యానిం చారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజి జుపై హక్కుల తీర్మా నాన్ని ప్రవేశ పెట్టారు. రాజ్య సభలో తన నవ్వుపై మోడీ అన్న మాటలను ప్రస్తా విస్తూ రామా యణం సీరియల్‌లో శూర్పణఖ నవ్వు తున్న వీడి యోను కిరణ్ రిజుజు ఫేస్‌బుక్‌లో పోస్టు చేయగా దానిపై తీవ్ర విమర్శలు రావడంతో పోస్టును తొలగిం చారు. దీనిపై ముందు హెచ్చరించినట్లుగానే రేణుక దీనిపై అభ్యం తరాన్ని వ్యక్తంచేస్తూ శుక్రవారం రాజ్య సభలో హక్కుల తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రిజిజు వైఖరిపై చర్చించి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పత్తి అక్రమ రవాణాతో ఆదాయానికి గండి

కాటన్ మిల్లర్ల అసోసియేషన్

హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: ఇతర రాష్ట్రాలకు అక్రమంగ తరలిపోతున్న పత్తి కారణంగా తెలంగాణలోని కాటన్ జిన్నింగ్ మిల్లులు, కార్మికులు నష్టపోతున్నారని తెలంగాణ కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చింది. రాష్ట్రంలో ఆయిల్ మిల్లులు లేకపోవడం, ఇతర రాష్ట్రాల్లో గింజలకు 200 నుండి 300 రూపాయల వరకూ రేటు ఎక్కువగ ఉన్న కారణంగా ఇతర రాష్ట్రాలకు మధ్య దళారులు పత్తిని తరలిస్తున్నారని తెలిపింది. అంతేకాకుండా రాష్ట్రంలో మార్కెట్‌లకు రావాల్సిన ఒక శాతం మార్కెట్ ఫీజు, 2.5 శాతం జిఎస్టీ ఆదాయాన్ని ప్రభుత్వం కోల్పోతోందన్నారు. ఎటువంటి పన్నులూ చెల్లించకుండా ఇతర రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తున్న పత్తిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఈమేరకు అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. మధ్య దళారులు పత్తిని తక్కువ ధరలకు కొనుగోలు చేసి పన్నులు, మార్కెట్ ఫీజులు చెల్లించకుండా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారని వెల్లడించింది. ఈవిధంగా రాష్ట్రం నుండి ప్రతీ రోజూ వందలాది లారీల పత్తిని మహారాష్ట్ర, గుజరాత్, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు తరలిపోతోందని ఆందోళన వ్యక్తం చేసింది. కాగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతీ ఏడాది 50 నుండి 60 లక్షల బేళ్ల ప్రాసెసింగ్ జరుగుతోంది. ప్రభుత్వ ప్రోత్సాహం కారణంగా రాష్ట్రంలో ఒక కోటి బేళ్ల పత్తిని ప్రాసెసింగ్ చేసే సామర్థ్యం పెరిగినట్లు జిన్నింగ్ మిల్లర్లు చెబుతు న్నారు. మరోపక్క దళారుల కారణంగా రాష్ట్రం లోని కాటన్ జిన్నింగ్ మిల్లులు తెచ్చిన అప్పులు కూడా తీర్చే పరిస్థితి లేకుండా ఉన్నట్లు తెలియవచ్చింది.

13న ఫ్రెంచ్ ఏరియల్ షో: మంత్రి చందూలాల్



హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: ఇండో-ఫ్రెంచ్ ప్రభుత్వాల ఒప్పందంలో భాగంగా ఈనెల 13న ఫ్రెంచ్ ఏరియల్ షో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఎ.చందూలాల్ తెలిపారు. దేశ వ్యాప్తంగా 33 నగరాలలో నిర్వహిస్తుండగా తొలి ప్రదర్శనను హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు చెప్పా రు. ఈ మేరకు శుక్రవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో వివ రాలను వెల్లడించారు. ఫ్రెంచ్ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ ఫ్రాన్స్ ఆధ్వర్యంలో బాన్‌జౌర్ ఇండియా-2018 ఉత్సవాలలో భాగంగా 18 మంది కళాకారులతో తొలి సారిగా భారీ సాంస్కృతిక ప్రదర్శనను నిర్వహిస్తు న్నట్లు పేర్కొన్నారు. పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో నృత్యం, సంగీతం, సర్కస్, క్రాఫ్ట్, ఆర్కెస్ట్రా అన్ని కలిపి అద్భుతంగా ఉంటుందన్నారు. ఫ్రెంచ్ ప్రభుత్వ నిధులు దాదాపు రూ. కోటి ఖర్చుతో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. ఈ ప్రదర్శనకు ఎలాంటి ప్రవేశ రుసుము లేదనీ, నగర వాసులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పాపారావు మాట్లాడుతూ ఇండో-ఫ్రెంచ్ ప్రభుత్వాల మధ్య సన్నిహిత సంబంధాలలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు హైదరాబాద్‌లో నిర్వహించడాన్ని ఆయన ప్రశంసించారు. ఈ సమావేశంలో ఫ్రెంచ్ ఇన్స్‌టిట్యూట్ ఫ్రాన్సిస్ డైరెక్టర్ ఎమిలిన్ పాల్గొన్నారు.

రామప్పలో శివరాత్రి సాంస్కృతిక ఉత్సవాలు

భూపాలపల్లి జిల్లాలోని రామప్ప దేవాలయంలో శివరాత్రి సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. తెలంగాణలోని రామప్ప దేవాలయాన్ని ప్రపంచ వారసత్వ సంపదలో గుర్తింపు తెచ్చేందుకు గాను తొలి ప్రయత్నంలో భాగంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

14 నుంచి 19 వరకు హెరిటేజ్ జైల్ వీక్: డిజి వి.కె.సింగ్

హైదరాబాద్ (సైదాబాద్), ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: తెలంగాణా జైళ్ల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ నుంచి 19వ తేదీ వరకు సంగారెడ్డిలో హెరిటేజ్ జైల్ వీక్‌ను నిర్వహిస్తున్నట్లు డిజి వి.కె.సింగ్ తెలి పారు. సంగారెడ్డిలో హెరిటేజ్ జైలు మ్యూజియంలో వారం రోజుల పాటు స్పోర్ట్స్, వ్యాసరచన, ఫైన్ ఆర్ట్స్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఈ వారంరోజులపాటు సంగారెడ్డి హెరిటేజ్ జైలు మ్యూజియం సందర్శన ఉచితంగా ఉంటుందని డిజి తెలిపారు. ఈ నెల 14వ తేదీన హెరిటేజ్ జైలు వీక్‌ను డిజి ప్రారంభిస్తుండగా ఈ నెల 19వ తేదీన జరిగే ముగింపు వేడుకలకు హోంశాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సంగారెడ్డి జైలులో ఏర్పాటు చేసిన ఆయుర్వేదిక్ విలేజ్ హోంమంత్రి చేతుల మీదుగా ప్రారంభం కానుంది.

నేడు సెలవు లేదు.. పని దినమే

నిజామాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు శనివారం యధా విధిగా పనిచేయనున్నాయి. నేడు రెండో శనివారం అయిన ప్పటికీ పని దినాలుగా ప్రకటిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఏడాది జనవరి 1న ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించింది. ఆ రోజు సెలవు ఇచ్చినందున నేడు ప్రభుత్వ కార్యాలయాలన్నీ యధావిధిగా పనిచేయ నున్నాయి. విద్యా సంస్థలు సైతం నేడుకొనసాగ నున్నాయి. ఈమేరకు అన్ని ప్రభు త్వ విద్యా సంస్థలు ఇప్పటికే సమాచారాన్ని విద్యా ర్థులకు చేరవేశాయి.

తెలంగాణకిచ్చిన హామీల్లో ఒక్కటీ పూర్తిగా అమలు కాలేదు!

ఎపి ఎంపిల ఆందోళనకు మద్దతు తెలిపిన టిఆర్ఎస్ ఎంపి కెకె!

హైదరాబాద్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా పూర్తిగా అమలు కాలేదని..నీటి పంపకాల్లో తెలంగాణకు న్యాయం జరగలేదని.. టిఆర్ఎస్ ఎంపీ కే.కేశవరావు వ్యాఖ్యానించారు. ఏపికి జరిగిన అన్యాయంపై పార్లమెంటులో టిడిపి, వైఎస్సార్సీ ఎంపీల నిరసనకు కేకే మద్దతు తెలిపారు. శుక్రవారం రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టంలోని హామీలను తక్షణం అమలు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఏపికి ఒక న్యాయం..తెలంగాణకు మరో న్యాయం అన్నట్లు చూడటం సరికాదన్నారు. ఏపి అవసరాలను..అలాగే తెలంగాణ అవసరాలను దృష్టిలో పెట్టుకుని నీటి పంపకాలు ఉండాలని, కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నిధులివ్వాలని కోరారు. ఏపికి న్యాయం జరిగేందుకు తాను మద్దతిస్తామని..ఏపి నేతలు ఆందోళన చేస్తుంటే ఆర్థికమంత్రి జైట్లీ ఏం చేస్తున్నారనీ ఆయన ప్రశ్నించారు. వెల్‌లోకి వచ్చిన వారిని సస్పెండ్ చేసే విషయంలో వివక్ష తగదని..ఒకరిని సస్పెండ్ చేసి మరొకరికి అనుమతిస్తారా? ఇదేమి విధానం? అని కేకే ప్రశ్నించారు.

ధనిక రాష్ట్రమైతే అప్పులెందుకు?: టి.జాక్ చైర్మన్ ప్రొ.కోదండరాం



నిజామాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: తెలంగాణ ధనిక రాష్ట్రం....అంటున్న సీఎం కేసీఆర్ అప్పులు ఎందుకు చేస్తున్నారో చెప్పాలని టీ జాక్ చైర్మన్ ప్రొ.కోదండరాం ప్రశ్నించారు. ప్రభుత్వం లెక్కల ప్రకారమే రాష్ట్రంలోని వివిధ విభాగాలలో ఉన్న 2 లక్షల ఖాళీలు ఉన్నా భర్తీ చేయడం లేదని విమర్శించారు. శుక్రవారం ఇక్కడ తెలంగాణలో విద్యా రంగ సమస్యలపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలో విద్యా రంగం సంక్షోభంలో పడిందనీ, ఈ రంగంలోని సమస్యలను సీఎం కేసీఆర్ పట్టించుకోవడం లేదని విమర్శించారు. సీఎం కేసీఆర్ చేస్తున్న దుబారా ఖర్చులతో రాష్ట్రం లక్ష కోట్ల అప్పులలో కూరుకుపోయిందనీ, దీనికి పాలకులే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కిల్ డెవలెప్‌మెంట్ కేంద్రాలు అక్రమ సంపాదనలను నిలయాలుగా మారాయని దుయ్యబట్టారు. గతంలో టీ జాక్ చేసిన ఉద్యమం ఫలితంగా యూపీపీఎస్సీ తరహాలో ఇయర్ క్యాలెండర్ ప్రకటిస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోలేదని చెప్పారు. తాము పెద్ద చదువులు చదివినప్పటికీ ఉద్యోగాలు వస్తాయన్న ఆశ లేక చాలా మంది నిరుద్యోగ యువత నిరాశతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారనీ, వాటికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు.

కెసిఆర్ కాలిగోటికి సరిపోరు!

అధికారం దక్కదనే ఆందోళనతోనే అబద్ధపు ప్రచారం

వచ్చే ఎన్నికల్లో వంద సీట్లు గెలిచి చరిత్ర సృష్టిస్తాం

కాంగ్రెస్ నాయకులపై నిప్పులు చెరిగిన ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: కాంగ్రెస్ నాయ కులు సిఎం కేసిఆర్ కాలిగోటికి సరిపోరని, ఆయనపై విమ ర్శలు చేయడమంటే సూర్యు డిపై ఉమ్మి వేయడమే నని శాసనమండలిలో ప్రభుత్వవిప్ డా. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ధ్వజ మెత్తారు. టిఆర్ఎస్ ఎల్పీలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు దద్దమ్మలని అన్నది మంత్రి కేటిఆర్ అభిప్రాయం కాదని, రాష్ట్ర ప్రజల అభిప్రాయమని స్పష్టం చేశారు. 60 ఏళ్ల ప్రజలను మోసగించిన దద్దమ్మ లను దద్దమ్మలనక ఏమనాలి? అని పల్లా ప్రశ్నిం చారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు కాంగ్రెస్ నాయకులు ఎక్కడ వెనుకబడి ఉనికి కోల్పోతామోనని పోటీలు పడి పూనకం వచ్చినట్లు తిట్ల పురాణం విప్పు తున్నారని ఆయన మండిపడ్డారు. తెలంగాణ ఉద్య మంలో కాంగ్రెస్ పాత్ర ఏమీ లేదన్నారు. తెలంగాణపై మోసాలపై మోసాలు చేస్తూ వందలాది మంది చనిపోవడానికి కారణమయ్యారన్నారు. రాష్ట్రం వచ్చిన తర్వాత కూడా మూడున్నరేళ్లుగా అభివృద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్ నాయకులను దద్దమ్మలనక ఏమంటారో చెప్పాలన్నారు. గతంలో జైపాల్‌రెడ్డి రాజీవ్‌గాంధీని ఉరితీయాలని ఇష్టం వచ్చినట్లు తిట్లలేదా? రేవంత్‌రెడ్డి సోనియాగాంధీని బలిదేవత అని విమర్శించలేదా? తెలంగాణ ఇచ్చిన ప్రజలు ఓట్లు వేయలేదన్న నిరాశ కొందరిలో ఉందని, అధికారం ఇక ఎప్పటికీ రాదన్న నిరాశ మరికొందరిలో ఉందని ఎద్దేవాచేశారు. గతంలో మంత్రులుగా పనిచేసిన కాంగ్రెస్ నాయకులు ప్రజలను పట్టించుకోకుండా జల్సాల్లో మునిగి తేలారని రాజేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. టిఆర్ఎస్ మంత్రులు నిరంతరం జిల్లాల్లో పర్యటిస్తూ ప్రజల మధ్యన ఉంటున్నారనీ, ఆరు దశాబ్దాలుగా నీళ్ల కోసం ఇబ్బందులు పడుతున్నా స్వచ్ఛమైన తాగునీళ్లు ఇవ్వని దద్దమ్మలు కా ంగ్రెస్ నాయకలని, అవినీతి పొరలు కమ్ముకున్న వారు మిషన్‌భగీరథ స్కీమ్‌లోనూ అవినీతి కనిపిస్తుందని, మాకు భగీరథ పైపుల్లో నీళ్ల కనిపిస్తున్నాయన్నారు. తాగడానికే మాత్రమే నీళ్ల ఇవ్వకుండా ఇంటి అవసరాలన్నింటికి ఎందుకు నీళ్ల ఇస్తున్నారని కాంగ్రెస్ నేత జీవన్‌రెడ్డి అనడం దురదృష్టకరమన్నారు. నాణ్యమైన విద్యుత్‌ను 24 గంటలూ ఉచితంగా సరఫరా చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. పాలమూరు జిల్లాలో పెండింగ్‌ప్రాజెక్టులను పూర్తి చేస్తూ దాదాపు 8 లక్షల ఎకరాలకు అదనంగా నీరిస్తున్నామన్నారు. 197 కేసులేసినా ఆసియాలోనే అత్యంత వేగంగా పనులు సాగుతున్న ప్రాజెక్టుగా కాళేశ్వరం చరిత్రకెక్కిందని పల్లా గుర్తు చేశారు. మా ప్రభుత్వం దేశానికే పాఠాలు నేర్పేలా 54 అద్భుత పథకాలు అమలు పరుస్తుందని ఆయన పేర్కొన్నారు. రాహుల్‌గాంధీ చదువులో, అనుభవంలో కేటిఆర్ కన్నా పెద్దవాడు కాదని, సిరిసిల్ల నుంచి సిలీక్యాన్ వ్యాలీ వరూ అభినందనలు అందకున్న చరిత్ర మంత్రి కేటిఆర్‌దని ప్రభుత్వ మంచిగా పనిచేస్తున్నందునే ఈ మూడున్నరేళ్లలో ఎన్నికలె ఎక్కడ జరిగినా ప్రజలు టిఆర్ఎస్‌కు అప్రతిహిత విజయాలు కట్టబెట్టారన్నారు. కాంగ్రెస్ ఎన్నికుట్రలు చేసిన బంగారు తెలంగాణ సాధించి తీరుతామని.. వచ్చే ఎన్నికల్లోనూ టిఆర్ఎస్ వందసీట్లు సాధించి కొత్త చరిత్ర సృష్టిస్తుందని డా. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

రూ.50 వేలకు మించి సరకును మార్కెట్‌కు తీసుకొస్తే వే బిల్ తప్పనిసరి

నిజామాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: రాష్ట్రంలోని మార్కెట్ యార్డులకు రూ. 50,000కు పైగా విలువైన సరుకును తీసు కొచ్చి నట్లయితే దానికి సంబంధించిన వే బిల్ తప్ప నిసరిగా ఉండాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి సరుకును తరలించే క్రమంలో జీఎస్టీ యాక్ట్-2017 ప్రకారం సంబంధిత బిల్లులను చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఈ వే బిల్లులను ప్రభుత్వ పోర్టల్ నుంచి పొందవచ్చని ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేనల్ స్పష్టం చేశారు.

https://play.google.com/store/apps/details?id=com.newseveryday&hl=en

'ఐ'బ్రో కలరింగ్

మీ కనుబొమలకు ప్రత్యేకమైన లుక్ ఇవ్వడానికి కొన్ని చిట్కాలు...

❂ మేకప్ చేసుకోవడానికి సహజంగానే మహిళలు ఎంతో ఆసక్తి చూపుతారు. ముఖంపై ఎక్కువ జాగ్రత్త తీసుకునేది కనుబొమ్మలపైనే. వ్యక్తి ఫీచర్స్‌ని ఇవి వెల్ల డిస్తాయి. సవ్యంగా కనిపించేలా చేస్తాయి. ఇవి సరైన ఆకారంలో ఉండకపోతే వాటి ప్రభావం అందంపై పడుతుంది.

❂ ప్రస్తుత ఫ్యాషన్ ప్రపంచంలో 'ఐ'బ్రో కలరింగ్ ఫ్యాషన్‌కి బాగా ఆదరణ లభిస్తోంది. ఇందులో మొదటి పద్ధతి 'ఐ' బ్రో కలర్ పెన్సిల్‌తో కలరింగ్ చేయడం. రెండో పద్ధతి బ్రాండెడ్ కలర్స్, చిన్న బ్రష్‌తో కలరింగ్ చేయడం. దీనికోసం 'ఐ' బ్రో పౌడర్‌నూ ఉపయోగిస్తారు.

'ఐ' బ్రో కలర్ పెన్సిల్

❂ మీరు మీ కనుబొమ్మలను కలర్‌పెన్సిల్‌తో దిద్దుకుని అందమైన లుక్ తీసుకురావచ్చు. ఈ కలర్ పెన్సిల్స్ 10-12 రంగుల్లో మార్కెట్లో లభిస్తున్నాయి.



❂ 'ఐ'బ్రో పెన్సిల్‌తో కనుబొమ్మలపై చిన్న స్ట్రోక్స్ ఇచ్చి తర్వాత బ్రోజ్ లోపల చేతులతో నెమ్మదిగా రాయాలి. దీన్ని ఏదైనా కాటన్ బడ్‌తో చేయవచ్చు. చిక్‌లుక్ కోసం మీకు నచ్చిన కలర్ షేడ్స్‌లలో పెన్సిల్‌తో విభిన్న రకాల స్ట్రోక్స్ ఇవ్వచ్చు.

పౌడర్ కలరింగ్

ఒకవేళ మీరు బ్రో పౌడర్‌తో కలరింగ్ చేయాలనుకుంటే ఆ కలర్ వేసుకోవడానికి చిన్న 'ఐ' బ్రో బ్రష్ ఏదా స్పాంజ్‌ను వాడవచ్చు.

❂ పౌడర్ వేసుకునేటప్పుడు ఒక విషయం గుర్తుంచుకోవాలి. కనుబొమ్మల చుట్టుపక్కల చర్మంపైన పౌడర్ పడకూడదు. ఆ తర్వాత స్పాంజ్‌తో మెల్లమెల్లగా పౌడర్‌కు నేచురల్ లుక్ ఇవ్వడానికి ప్రయత్నించాలి. కలర్ పౌడర్‌ను ఎంచుకునేటప్పుడు కనుబొమ్మల ఆకారం, సైజును దృష్టిలో పెట్టుకోవాలి.

ఆకర్షణీయంగా కనిపించడానికి

❂ మేకప్‌తో మరింత వెరైటీ లుక్ కావాలనుకుంటే కనుబొమ్మలు, కనురెప్పలపై ఒకే రంగు వాడాలి. దాంతో పాటు 'ఐ' లైనర్ కూడా మ్యాచింగ్ కలర్‌తో వేసుకోవచ్చు.

సైడ్ ఎఫెక్టులు ఉండవు

కనుబొమ్మలపై కలరింగ్ చేయడానికి ఏమాత్రం భయపడాల్సిన అవసరం లేదు. రాత్రి పడుకునే ముందు కళ్లను నీళ్లతో కడుక్కుంటే కలర్ పూర్తిగా తొలగిపోతుంది. దీంతో ఎలాంటి సైడ్‌ఎఫెక్టులు ఉండవు. చిన్నచిన్న పార్టీలకూ వాటిని వేసుకుని వెళ్లవచ్చు.

గుర్తుపెట్టుకోవాల్సినవి

❂ ఎప్పుడూ అలాంటి కలర్స్‌నే వాడండి. అవి మీ జుట్టుకు, చర్మం రంగుకు కొత్త లుక్ ఇస్తాయి.

❂ కనుబొమ్మలకు కలరింగ్ చేసుకుని ఆ తర్వాత రాత్రి కడిగేసుకుంటే చర్మం తిరిగి సహజంగా మారిపోతుంది. దీంతో ఎలాంటి సైడ్ ఎఫెక్టులు ఉండవు. ❂ కలరింగ్‌ను ఏదైనా పార్టీకి వెళ్ళేటప్పుడు వేసుకోవచ్చు. వీటికోసం షైన్ పెన్సిల్స్ కూడా లభిస్తున్నాయి. ❒

జీవన పయనంలో చేయూతనివ్వండి



✡ పిల్లలు మట్టిముద్దల్లాంటి వారు. వాళ్లని మనం ఎలా తయారుచేస్తే వారు అలా తయారవుతారు. కాబట్టి చిన్నతనం నుంచే మంచి గుణాలను, లక్షణాలను అలవాటు చేయండి. మీకు మీ పిల్లలకు మధ్య మంచి స్నేహపూరిత సత్సంబంధం ఉన్నప్పుడు మీ పిల్లలు అన్ని విషయాలు మీతో చర్చించగలుగుతారు. వారి ఆనందాన్ని, వారి బాధల్ని మీతో పంచుకోగలుగుతారు. స్వతంత్రంగా మీ పిల్లలు తీసుకునే నిర్ణయాలు మీరు తెలుసుకుని వాటిలోని తప్పొప్పులనూ, మంచిచెడులను వారికి అవగతమయ్యేలా వివరించండి.

✡ ఉదయాన్నే పిల్లలను నిద్రలేపేటప్పుడు ప్రేమగా, హాయిగా నిద్రలేపండి. అరుపులతో, కేకలతో తిడుతూ నిద్రలేపకండి. ప్రశాంతంగా హాయిగా నిద్రలేస్తే రోజంతా వారు అదేవిధంగా ఉంటారు. అంతేగాక తల్లిదండ్రుల పట్ల వారు ప్రేమగా కూడా ఉంటారు. తల్లిదండ్రులు ప్రక్క నుంటే పిల్లలూ హాయిగా ఫీలవుతారు. వారికి అర్థంకానివి చెబుతూ, ప్రశాంతంగా, మాట్లాడుతూ వారిచేత హోంవర్క్ చేయించాలి.

✡ పిల్లలు ఎప్పుడైనా వారితోటి వారిపట్ల దురుసుగా ప్రవర్తిస్తే అరక్షణం కూడా నిర్లక్ష్యం చేయకుండా వారు చేసిన తప్పులను వారికి వివరించి వెంటనే క్షమాపణ అడిగేలా వారిని సరిచేయండి. పశ్చాత్తాపమే చేసిన తప్పుకు సరైన ప్రాయశ్చిత్తం. అబద్ధాలు చెప్పడం, చాడీలు చెప్పడం లాంటివి అసలు సహించకండి. పిల్లలతో ప్రశాంతంగా మాట్లాడి ఇంకొకసారి ఇటువంటి తప్పు చెయ్యకూడదని సున్నితంగా మందలించండి.

✡ పిల్లల వయసుని బట్టి అప్పుడప్పుడు వారి బరువుని గమనిస్తుండండి. వయసుకి తగ్గ ఎత్తు, బరువు ఉన్నారో లేదో కూడా గమనించి వైద్యుని సంప్రదించడం మంచిది తగినంత ఎత్తు పెరగకపోవడమన్నది వంశపారంపర్యంగా ఉంటే సరి. లేనిపక్షంలో వైద్యుని సంప్రదించాలి. అవసరమున్నా లేకున్నా మంచినీరు మరిన్ని త్రాగేలా చూడండి. పిల్లల ఆరోగ్యానికి ఎంతో మంచిది. చిన్నతనం నుండి వారికి ఆరోగ్యాన్ని గురించి అవగాహన కలిగించాలి.

✡ పిల్లల్ని పిల్లలుగానే ఉండనివ్వండి. అంతేగానీ వారు పెద్దవారిలాగా ప్రవర్తిం చాలని ఆశించకండి. మీ అభిప్రాయాలనూ, మీ ఆలోచనలనూ, మీ అభిరుచులనూ పిల్లలపై బలవంతంగా రుద్దకండి. అలా అని వారికి చెప్పకుండా ఉండకండి. పిల్లల్లో దాగి ఉన్న మంచి గుణాలను పరిశీలించండి. పిల్లలకు స్వతంత్ర్యం ఇవ్వండి. కానీ దానిని వారు దుర్వినియోగం చేయకుండా జాగ్రత్తగా కనిపెట్టండి.

✡ చిన్నపిల్లలు కొట్టుకోవడం సహజం. పక్కింటి వారు, మన పిల్లలు కొట్టుకున్నారని మీరు గొడవలకెళ్లకండి. అంతేగాక దాచడం, కుళ్లుబోతుతనం కపటం వంటివి చాలామంది తమ తమ పిల్లలకి నేర్పుతుంటారు. కానీ ఇలా చేయడం వల్ల మీ పిల్లలని మీరే చెడగొడుతున్నారన్న విషయాన్ని గమనించండి. ఇచ్చిపుచ్చుకోవడం కూడా మీ పిల్లలకి అలవాటు చేయండి. అంతమాత్రాన కనిపించిన వారినల్లా చేయి చాపమని చెప్పాల్సిన పనిలేదు.

✡ మీ పిల్లలకు లెక్కలేనన్ని నియమాలు, నిబంధనలు పెట్టకండి. వారు మీతో మనసు విప్పి మాట్లాడేలా మీ పిల్లలకు, వారి మనసుకు దగ్గరగా ఉండండి. మీ పిల్లలకు మీరిచ్చిన మాటను నిలబెట్టుకునేలా ఉండండి. మిమ్మల్ని చూసే మీ బిడ్డలు కూడా ఇచ్చిన మాట నిలబెట్టుకునే లక్షణాన్ని కలిగి ఉంటారు. ఎప్పుడు మీ పిల్లల లోపాలను ఎత్తి చూపకండి.

✡ పిల్లలకు చిన్నతనం నుంచే మీ పరిస్థితి, మీ డబ్బు విలువ, వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవడం లాంటి మంచి లక్షణాలు నేర్పించండి. బంధాలు, బంధుత్వాల విలువ మీ పిల్లలకు తెలియజేయండి. పెద్దవారిని గౌరవించడం, వారికి పరిచర్యలు చేయడం, అందరితో ప్రేమగా మెలగడం వారికి చిన్నతనం నుండే నేర్పించాలి.

✡ పిల్లలకు ప్రతి పరిస్థితిలో చేయూత ఎంతో అవసరం. వారి జీవితపు పరుగు పందెంలో వారెప్పుడైనా ఓటమి పాలైనపుడు వారికి చేయూతనిచ్చి తిరిగి వారిని నూతనోత్సాహంతో నిలబెట్టే బాధ్యత తల్లిదండ్రులపై ఉంది. ఓటమి పాలైన మీ బిడ్డలను నిరుత్సాహపరచవద్దు. నిందించవచ్చు. నిలదీయవద్దు. పదిమంది ముందు వారిని కించపరచవద్దు.

✡ 'కాలం' దాని విలువలను పిల్లలకు చిన్నతనంలోనే తెలపాలి. ఎందుకంటే పోగొట్టుకున్న డబ్బునైనా తిరిగి సంపాదించగలం కానీ పోగొట్టుకున్న కాలాన్ని తిరిగి సంపాదించలేము.

పిల్లలకు సమయపాలన ఏటైముకు చెయ్యాల్సిన పనులు ఆ టైముకు చేసేటట్లు, సమయాన్ని వృథా చేయకుండా ఉండే విధంగా వారికి శిక్షణనివ్వండి.

✡ పిల్లలను నలుగురిలో తిట్టడం, కొట్టడం వలన గానీ వారు ఆత్మన్యూనతకు గురై మానసికంగా కృంగిపోతారు.

పిల్లల్ని కొట్టడం వలన మీరు ఆశించిన మంచి నడతను మీరే పాడుచేయడం జరుగుతుంది. వారు మానసికంగానూ, శారీరకంగానూ గాయపడతారు. వారు మానసికంగా కృంగిపోవడమే కాక ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయి ఏమీ సాధించలేని చేతగాని వారౌతారు.

✡ పిల్లల అవసరాలను తెలుసుకునే ప్రయత్నం ఎప్పటికప్పుడు చెయ్యాలి.

పిల్లలలో మీకు నచ్చిన లక్షణాలను వారికి చెప్పే వారిని మెచ్చుకోండి. మీ మెప్పులకోసం మరిన్ని మంచి లక్షణాలను అలవర్చుకుంటారు.

పిల్లలతో మాట్లాడేటప్పుడు ఎప్పుడూ వారి కళ్లల్లో కళ్లు పెట్టి సూటిగా వారిని చూస్తూ సంభాషించాలి. దీని వలన మీ మధ్య బంధం మరింతగా బలపడుతుంది.

✡ 'ఓటమి' అనేది జీవితంలో ఏ వయస్సు వారికైనా ఎదురయ్యే అనుభవమే. మీ చిన్నారులు చదువులుగానీ, ఆటల్లో గానీ ఓటమి కలిగినపుడు నిరాశతో మునిగినపుడు వారిని ధైర్యపరచి ఆ ఓటమిలో వారు నేర్చుకోవలసిన పాఠాలను మునిగినపుడు వారిని ధైర్యపరచి ఆ ఓటమిలో వారు నేర్చుకోవలసిన పాఠాలను వారికి బోధించండి.

ఏ విషయాల్లోనైనా వారి గెలుపునకు మీరు బాసటగా నిలవండి. ఓటమిని కూడా సంతోషంగా అంగీకరించే తత్వాన్ని వారికి నేర్పించండి.

✡ పిల్లలు భావ వ్యక్తీకరణ చేయడానికి వారిని ప్రోత్సహించడం చాలా అవసరం.

వారు మాట్లాడుతున్నప్పుడు ఆసక్తిగా విని వారి భావ ప్రకటనలో ఉన్న అంతరార్థాన్ని గ్రహించండి. వారి అభిప్రాయాలను కూడా అడిగి తెలుసుకుని, వారి ఫీలింగ్స్‌కు కూడా విలువనివ్వండి. మీ పిల్లల భావవ్యక్తీకరణకు అనుగుణంగా మీ అభిప్రాయాలను కూడా వ్యక్తీకరించండి. ❒

వృత్తి నిపుణుల కౌన్సెలింగ్ తప్పనిసరి

నమస్కారం మేడమ్, నాపేరు ఉమ. నాకు ఇద్దరు అమ్మాయిలు. మూడేళ్ల క్రితం మా పెద్దామ్మాయి ప్రేమ వివాహం చేసుకుంది. అది కులాంతర వివాహం కావడంతో మావైపు నుండి, ఆ అబ్బాయివైపు నుండి ఎలాంటి సహాయం లేదు. కొంతకాలం వాళ్లు అన్యోన్యంగానే ఉన్నారు అని తెలిసింది. గత సంవత్సరం నుండి వాళ్ల మధ్య గొడవలు వస్తుంటే తల్లిగా నేను చూడలేక వాళ్లకు నచ్చచెబుతూ వస్తున్నాను. కానీ వాళ్లమధ్య తగాదాలు ఇంకా ఎక్కువ కావడంతో నాకు తెలిసిన వాళ్ల సహాయంతో ఒక చిన్న కౌన్సెలర్‌ను కూడా సంప్రదించాం. అయినా కాని వాళ్ల కాపురంలో ఎలాంటి మార్పు లేదు. ఇంకా వాళ్ల మధ్య గొడవలు పెరుగుతూనే ఉన్నాయి. నేను ఇలా మా అమ్మాయికి సహాయం చేస్తున్న విషయం నా భర్తకి తెలియదు. తెలిస్తే ఏం అవుతుందో అని భయంగా వుంది. ఇలా మా అమ్మాయి కాపురం ఏం అవుతుందో అని చాలా ఆందోళనంగా వుంది. దయచేసి మా అమ్మాయి కాపురం సవ్యంగా ఉండే పరిష్కార మార్గాలను సూచించగలరు అని కోరుతున్నాం. - పి.ఉమ, సంతోష్‌నగర్



డా॥ శారద
సైకాలజీ ప్రొఫెసర్

మీరు తప్ప ఈ సమస్యను పరిష్కరించుకోగలరు. మీరు వృత్తి నిపుణుల దగ్గర అంటే ప్రొఫెషనల్ కౌన్సెలర్ దగ్గర సలహా సంప్రదింపులు తీసుకో వాలి. ఎవరంటే వారు కౌన్సెలింగ్ చేయలేరు. వృత్తి నైపుణ్యం గలవారే ప్రొఫెషనల్ కౌన్సెలింగ్ చేయ గలరు. నిష్ణాతులైన కౌన్సెలర్లు మాత్రమే ఇలాంటి సమస్యలకు పరిష్కారం చూపగలరు. కౌన్సెలర్లు వృత్తిపరంగా సమర్థులు కాలేరు. అందువల్ల ఈ విషయమై జాగ్రత్త వహించి, మీ అమ్మాయికి నైపుణ్యం గలవారితోనే సలహా లిప్పించండి. అప్పుడు సత్వర పరిష్కారం దొరుకుతుంది. ఇందులో అనుమా నం లేదు. ఎవరంటే వారు ఆపరేషన్ చేయలేరు. కేవలం సర్జన్లు అయిన వైద్యులు మాత్రమే చేయగలరు. అందువల్ల మీరు సానుకూలంగా ఆలోచించి, సరైన, స్పష్టమైన నిర్ణయం తీసుకోండి. జీవితాంతం ఆనందించే ఒక అపూర్వ మైన కానుక. ప్రతిదినం ఆనందానుభూతులలో గడపాలి. ఇది తప్పనిసరి.

అత్తపోరు భరించలేకపోతున్నా..

నమస్కారం మేడమ్, నాపేరు లక్ష్మి. నాకు వివాహం జరిగే నాలుగేళ్ల య్యింది. నా భర్త ఒక ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నారు. నేను డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాను. మేం చాలా అన్యోన్యంగా ఉంటాం. కాని ఈమధ్య కాలంలో మా అత్తయ్య ఇక నా చదువు పక్కనపెట్టి, పిల్లల్ని ఎప్పుడు కంటారు అని ఇబ్బంది పెడుతున్నారు. మాకు పిల్లలు కావాలనే వుంది. కానీ ఇంకో ఇయర్ నా డిగ్రీ పూర్తవుతుంది. అప్పుడు పిల్లల్ని కనాలని ఉంది. కానీ మా అత్తగారి సూటిపోటి మాటలతో నేను కాలేజీలో ఒత్తిడికి గురవుతు న్నాను. ఒకవైపు చదువు, మరొకవైపు అత్తగారి ఒత్తిడిలను తట్టుకోలేకపో తున్నాను. దీంతో నాకు జీవితంపై విరక్తి వస్తుంది. దీని ప్రభావం నా ఆరోగ్యం మీద పడుతుంది. దయచేసి ఈ సమస్యకి సరైన పరిష్కారం చూపించండి. - లక్ష్మి, హైదరాబాద్

మనస్విని

మీరు తప్పక ఈ విరక్తి నుండి, సమస్యల నుండి బయట పడగలరు. ముందుగా ప్రాధమ్యాలను ఎంచుకోవాలి. మీ పాత్రలపై మీకు అవగాహన ఉండాలి. రెండు పాత్రలూ ఒకేసారి పోషించాలంటే మీకు చాలా స్పష్టమైన అవగాహన ఉండాలి. లేకపోతే చాలా ఇబ్బందులు పడవలసి వస్తుంది. మీరు తప్పక వృత్తి నిపుణుల సలహాలు తీసుకోవాలి. కౌన్సెలర్స్ తప్పక మీ సమస్యను సత్వర పరిష్కారం చేస్తారు. ఇందులో అనుమానం లేదు. మీ ఆలోచనా తీరు సానుకూలంగా మార్చుకోవాలి. ఆత్మవిశ్వాసం పెంపొందించు కోవాలి. ఆత్మస్థయిర్యంతో ఏ సమస్యనైనా తేలిగ్గా పరిష్కరించుకోవచ్చు. మీ దృక్పథం సానుకూలంగా మార్చుకోవాలి. ఆలోచనల సానుకూలంగా మార్చుకొంటే, ఎన్నో మంచి ఫలితాలు కన్పిస్తాయి. ఏ పాత్రనలు నా ప్రేమతో, స్పష్టతతో, అవగాహనతో పోషించాలి. ఇది తప్పక చేయాలి. మీకిష్టం లేకపోతే, మీరు ఏపనీ చేయనక్కర్లేదు. ఏపనినైనా ఇష్టంగా చేయాలి. ఆనందంగా చేయాలి. ఉత్సాహంగా చేయాలి. ఎవరో ఏదో అన్నారని మనసు కష్టపెట్టుకోకూడదు. ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలి. ధైర్యంగా మీ పనులు మీరు చేసుకోవాలి. మీకు సానుకూలంగా చేస్తే, ఏపనినైనా చక్కగా చేయగలరు. ఇందులో సందేహం లేదు. ❒




భయాలను అధిగమించండి

మీరు భయపడుతున్నారా. భలేవారే. అలా ఊరికే భయపడకండి. ప్రతి చిన్న విషయానికి భయపడుతూ, కంగారుపడుతూ ఉంటే మీరు మానసికంగా బలహీనులవటమే కాకుండా, మీ అభివృద్ధికి ఎన్నో అవరోధాలు, ఆటంకాలు వచ్చినా, తిరస్కారానికి గురికావాల్సి వచ్చినా, పరీక్షలో ఫెయిలయినా, ఏదైనా ఎలాంటి సందర్భమైనా సరే, మీ మనసు భయం వైపు మొగ్గితే మీరు విషయ పరిస్థితిలో చిక్కుకున్నట్లే.

అలా ప్రతి చిన్న విషయానికి భయపడే వారికి మీరు దూరంగా ఉండండి. అలాంటి వారికి మీరు దగ్గరగా ఉంటే మీ మనసు కలుషితమవుతుంది. మీకు తెలియకుండా మీరూ భయానికి లోనుకావడం ప్రారంభిస్తారు. అసలు నేనెందుకు భయపడాలి అని మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి. ధైర్యంగా, నిబ్బరంగా ఉండండి. భయం వీడితే జయం మీదే.

భయం అనేది మీ మనసుకి సంబంధించింది. అంతేకానీ, ఈ ప్రపంచంలో భయపడటానికి ఏమీ లేదు. మీకు చెడు చేయడానికి ప్రత్యేకించి ఏదీ తయారు చెయ్యలేదు. భయం అనేది ఓ భూతం లాంటిది. అది మీ మనసులోనే ఉంది. వెంటనే దానిని బయటికి తరిమివేయండి. మీకు ఎవరివల్లా, దేనివల్లా హాని జరగదని మీరు నమ్మితే, భయం మిమ్మల్ని వదలి పారిపోతుంది. అంటే భయం పిరికివాళ్ల లక్షణం అన్నమాట. పిరికివాళ్లే భయపడతారు. ధైర్యంగా ఉండే వారికి భయం అన్నమాటే తెలియదు. జీవితంలో దేన్నైనా ధైర్యంగా ఎదుర్కోండి. పాజిటివ్ దృష్టితో చూడండి. భయం లేకపోతే సక్సెస్ మీదే. ❒



కానుక

❂ ఖర్జూరపు పళ్లు తిని గోరువెచ్చని నీళ్లు తాగితే ఎముకల నొప్పులు తగ్గుతాయి. ఖర్జూరాలు నీళ్లలో బాగా నానబెట్టి పిసికి ఆ నీరు తాగిన గుణం కనిపిస్తుంది.

❂ టైఫాయిడ్ వల్ల పేనుకొరుకుడు వల్ల ఏర్పడే మచ్చలు పోవాలంటే తెల్ల లేదా పచ్చ గన్నేరు ఆకులు బాగా మర్దించి పడుకొనేటప్పుడు తలకు పట్టించాలి ఇలా నెలరోజులు చేస్తే ఆ మచ్చలు పోతాయి. ❒

క్యారెట్ మంచూరియా

కావలసినవి

క్యారెట్ తురుము-ఒక కప్పు, శనగపిండి-రెండు కప్పులు
కార్న్‌ఫ్లోర్-ఒక కప్పు, అల్లం, వెల్లుల్లి పేస్ట్-ఒక చెంచా
ఉప్పు-రుచికి తగినంత, కారం-తగినంత, వాము-చిటికెడు

తాలింపుకోసం:

నూనె-కొద్దిగా, ఉల్లిపాయ-1(సన్నగా కోరుకోవాలి), అల్లం,వెల్లుల్లి పేస్ట్-అరచెంచా
సోయాసాస్-ఒక చెంచా, టమాటసాస్-ఒక చెంచా
కొత్తిమీర తరుగు-ఒక చెంచా



తయారుచేసే విధానం

ముందుగా ఒక గిన్నెలో తురిమిన క్యారెట్, శనగపిండి, కార్న్‌ఫ్లోర్, అల్లంవెల్లుల్లి పేస్ట్, ఉప్పు, కారం, వాము వేసి కలపాలి. అందులో కొద్దిగా నీళ్లు పోసి ముద్ద చేసుకోవాలి. తరువాత ఫ్రైయింగ్‌పాన్‌లో నూనెపోసి వేడిచేయాలి. ముందుగా కలుపుకున్న పిండిముద్దను తీసుకుని చిన్న చిన్న ఉండలు చేసి కాగుతున్న నూనెలో వేసి అన్నివైపులా బంగారు రంగు వచ్చే వరకు వేయించి తీయాలి.

మరొకపాన్‌లో కొద్దిగా నూనెవేసి వేగాక ఉల్లిపాయ ముక్కలు వేసి అవికాస్త వేగాక అల్లంవెల్లుల్లి పేస్ట్, సోయాసాస్, టమాట సాస్ వేసి కాసిని నీళ్లుపోసి గ్రేవీలాగా చేయాలి. తరువాత వేయించిన క్యారెట్ మంచూరియాలను అందులో వేసి బాగా మిక్స్ చేసి పక్కకు దింపుకోవాలి. చివరగా కొత్తిమీరతో గార్నిష్ చేసి వేడివేడిగా సర్వ్‌చేయాలి. ❒

దేవుడికి రుణపడి ఉండాలి

ఆధ్యాత్మికం

జ్ఞానము రెండు విధాలు: 1. ప్రపంచ జ్ఞానము. 2. పారమార్థిక జ్ఞానము. పారమార్థిక జ్ఞానము నిత్యమైనది. ప్రపంచ జ్ఞానము అనిత్యమైనది. సరస్వతీదేవి జ్ఞానము పారమార్థికమైనది కనుక శుద్ధమైనది. స్వచ్ఛమైనది. అమలమైనది. ఈ కారణం చేత శారదాదేవి అమల కమలాధివాసిని అని స్తుతించబడింది. రెండవ వస్తువును ఆశ్రయించినది ఏదైనా అనిత్యమే. అశుద్ధమే. అశుద్ధము బాహ్యములోను, ఆంతర్యంలోను గోచరించినపుడు మనలో స్వచ్ఛత లోపిస్తుంది.

మనం ధరించిన గుడ్డలు మలినమవుతాయి. మన చర్మము మట్టిచేత మలినపడుతుంది. బాహ్యంలో చరించడం వలన నోరు, ముక్కు, చెవులు అన్నీ మలినపడుతూ ఉంటాయి. ఈ మాలిన్యాన్ని అరికట్టేందుకు దేహాన్ని కప్పుకోవడమే గాక, దానిని తొలగించుకొనేందుకు స్నానాదులనాచరిస్తాము. ఏది పట్టుకున్నా, దేనిని ముట్టుకున్నా అశుద్ధమే. కనుక సూక్ష్మదృష్టితో చరిస్తూ ఉంటాము. అనివార్యమైనపుడు శుద్ధికర్మను ఆచరిస్తూ ఉంటాము. ఉండకూడనిది అశుద్ధము. అలాంటిది ఉన్నదని తెలియగనే దానిని తొలగించే ప్రయత్నం చేస్తూ ఉంటాము. ఇదంతా బాహ్యశుద్ధి. దీని విషయంలో సర్వులూ ఏకీభవిస్తారు.

రెండవది అంతఃశుద్ధి. ఇది ఆంతరంగిక శుభ్రత. ఇది చాలా విశిష్టమైనది. అందరికీ తేలికగా మ్రింగుడుపడనిది. ఇది మనసుకు సంబంధించింది. దీని విషయంలో జాగ్రత్తపడడం సర్వులకూ సాధ్యం కాదు.

దేహమాలిన్యాన్ని శుద్ధిచేసుకొన్నట్లే, మనోమాలిన్యాన్ని కూడా శుద్ధి చేసుకోవాలి.



దేహానికి మాలిన్యం అంటినట్లు దేహానికి తెలియదు. దానిని మనసు తెలుసుకుంటుంది. కానీ తనకు మాలిన్యం అంటినట్లు మనసు గుర్తించదు. గ్రహించదు. ఇక్కడే అంతశ్శుద్ధికి అవరోధము ఏర్పడుతుంది. ఇతరుల దోషాలు గుర్తించడం అందరికీ సాధ్యమే. తమ దోషాలు గుర్తించడమే కష్టం. దేహాన్ని అంటిన మలినం దేహారోగ్యాన్ని పాడుచేస్తుంది. మనసునంటుకున్న మాలిన్యం మనసు ప్రశాంతతను భగ్నం చేస్తుంది. ముందు అశుద్ధాన్ని గుర్తించాలి. ఆ తరువాతే దానిని నిర్మూలించడం జరుగుతుంది.

కామక్రోధాలు, రాగద్వేషాలు, ఈర్ష్యాసూయాలు, మానావమానాలు, జయాపజయాలు, సుఖ దుఃఖాలు- ఇవన్నీ మనసును కలుషితం చేసే మాలిన్యాలే. మనశ్శాంతిని భగ్నం చేసే అవరోధాలే. వీటిని మనసు నుండి దూరం చేసినపుడే మనసు శుద్ధిపడుతుంది. మనసులో అవగాహన పెరుగుతూ ఉంటే మనసులోని అశుద్ధం కరిగిపోతూ ఉంటుంది. ఒక వ్యక్తి మనలను నిందించినపుడు, నిష్కారణంగా బాధించినపుడు మనకు బాధ కలుగుతుంది. ఆ బాధ విస్తృతమయ్యే కొలది ద్వేషంగా పరిణమిస్తుంది. వెంటనే క్రోధం జనిస్తుంది. దాని ఫలితంగా అకృత్యాలు సాగినా ఆశ్చర్యపడవలసిన పనిలేదు. క్రోధానికి చేతలు చేతులే గాని, చిత్తము చెవులు ఉండవు. నిందించిన వ్యక్తిలో ద్వేషం పుట్టింది. కానీ ఆ పుట్టిన ద్వేషం మనలో పెరుగుతున్నదని మనం గుర్తించము. ఆ పెరిగే ద్వేషము మనలో ఎంతగా అశాంతిని పెంచుతుందో కూడా ఊహించలేము. ఎదుటి వ్యక్తిలో ద్వేషం ఉండొచ్చు. అది అతనిలో ఉండటం వల్ల మనకు అశాంతి రాలేదు. దానిని మనం గుర్తించడం వల్ల వచ్చింది. గౌరవించి అందల మెక్కించడం వల్ల వచ్చింది. క్రోధంతో ఎదుటి వ్యక్తి మనసు మలినపడితే దానిని ద్వేషరూపంలో మనం స్వీకరించి మన మనసును మలినం చేసుకొంటున్నాము. ఇక్కడ ఒక్క విషయాన్ని గమనించాలి. దేహానికి మలినం అంటితే వెంటనే కడిగేసుకుంటున్నాం. మనసుకు అంటిన ఈ మలినాన్ని శుద్ధి చేసుకొంటున్నామా? దేహం విషయంలో నిత్యమూ జాగరూకులమై ఉన్నాము. మాలిన్యాన్ని క్షణం ఉంచుకోవడం లేదు. మనసు విషయంలో కూడా అలాగే ఉండాలి. దేహమున్నంతవరకు ఆరోగ్యాన్ని వాంఛించేవారు దేహాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి. మనసున్నంత వరకు ప్రశాంతతను ఆశించేవారు మనసును శుచిగా ఉంచుకోవాలి.

అహం శుద్ధ ఇతి జ్ఞానం శౌచ మాహు ర్మనీషిణః

"నేను శుద్ధుడను అనెడి జ్ఞానము శౌచమని బుధజనులు పలికారు" అన్నది ఉపనిషత్తు. రెండవ వస్తువును ఆశించడం రాగమయితే, రెండవ దానిని నిషేధించడం ద్వేషమవుతుంది. ఈ రెండూ అశుద్ధాలే. అశౌచాలే.

ఎదుటి వ్యక్తిలో గోచరించిన దోషం మనలో ద్వేషానికి నాంది పలికింది. ఆ వ్యక్తిలో దోషాలేనా ఉండేది? సుగుణాలు లేవా? వాటిని గుర్తించగనే ఆ వ్యక్తిపై ఇంతవరకు ఉన్న ద్వేషము అదృశ్యమై ప్రేమ పుట్టుకొస్తుంది. ప్రేమ మనసులో కదలడమే శౌచము. ద్వేషపంకాన్ని ప్రేమజలముతో కడిగేసుకోవాలి. మనసును అరిషడ్వర్గాలు ఆశ్రయించకపోతే మనసు నిర్మలంగా ఉంటుంది. ఎవరిలోనో దోషాలున్నాయని దిగులు చెందడమెందుకు? ఆవేశపడటమెందుకు? ఆ దోషాలు మనలో లేనందుకు భగవంతునికి కృతజ్ఞతలు తెలుపుకో వాలి. మనమూ అంతే. ఉండకూడనివి ఊడిపడితే పడనీ. అవి వచ్చాయి. కనుకపోతాయి. స్వచ్ఛత ఎప్పుడూ ఉంటుంది. శౌచము సదా ప్రకాశిస్తూ ఉంటుంది. అదియే జ్ఞానము. - చైతన్యానంద



మెగా హీరో వరుణ్‌తేజ్, నూతన దర్శకుడు వెంకీ అల్లూరి దర్శకత్వంలో చేసిన చిత్రం 'తొలిప్రేమ'. ఈనెల 10న శనివారం (నేడు) విడుదల కానుంది.. ఈ సందర్భంగా వరుణ్‌తేజ్ మీడియాతో మాట్లాడారు.. ఆ విశేషాలు..

అరె అపుడు ఎందుకలా చేశాం.. అని ఆలోచిస్తే చాలు..

> ఇలాంటి సినిమాలు తెలుగులో వస్తే ఎంత బాగా ఉంటుందో అనుకునేవాణ్ణి. అందుకే సినిమాలు మొదలుపెట్టాక ఆ ప్రయత్నమేదో నేనే చేద్దామని.

మీ 'తొలిప్రేమ'కు కళ్యాణ్‌గారి 'తొలిప్రేమ'కు తేడా ఏంటి?

చాలా తేడా ఉందండి.. బాబాయ్ సినిమా అప్పటి యువతను ఆకుట్టుకుంటే ..నాసినిమా ఇప్పటి యువతకు నచ్చేలా ఉంటుంది.. ట్రీట్మెంట్ మొత్తం వేరుగా ఉంటుంది.

అంటే ఎలా ఉండబోతోంది?

లేత వయసులో పుట్టి తొలిప్రేమ ఎలా ఉంటుంది.. అందులోంచి బయటకురావటం ఎంత బాధాకరంగా ఉంటుంది.. అనేది ఇందులో చూడొచ్చు..

మీ పాత్ర ఎలా ఉండబోతోంది?

ఇందులో నేను కొంచెం అగ్రెసివ్‌గా కన్పిస్తాను.. అంటే చేసే ప్రతి పనీ కరెక్టే అనే యారోగెన్స్ ఎక్కువగా నాలో కన్పిస్తుంది. ఎక్కువ హుషారుగా , కొంచె రఫ్‌గా ఉంటాను.

ఫిదా సినిమాలో మీకు ఇందులో మీకు ఏమైనా పోలికలుంటాయా?

ఏమీ ఉండవు.. ఫిదాలో చాలా నెమ్మదిగా, మెత్తగా కన్పిస్తాను.. కానీ ఇందులో ఇందాక చెప్పినట్టు అగ్రెస్సివ్‌గా , యారోగెంట్‌గా ఉంటాను.

ఓవర్సీస్‌లో ప్రీమియర్లు పడ్డాయి కదా. టాక్ ఎలా ఉంది?

చాలా బాగుంది.. నా ఫ్రెండ్స్ చాలా మంది చూసి నాకు ఫోన్ చేసి బాగుందని మెచ్చుకుంటున్నారు.. నా పెర్ఫామెన్స్ కూడ బాగుందంటున్నారు..

ఈసినిమాతో ఏం చెప్పాలనుకుంటున్నారు?

ఈ కాలం ప్రేమికులు చిన్నచిన్న గొడవలకే ఈగో ప్రాబ్లమ్స్ వచ్చి విడిపోతున్నారు.. ఏ సినిమాలో కూడ కథ ఇదే.. ఈ సినిమా చూసైనా విడి పోయినవారు అరె అపుడు ఎందుకలా చేశాం.. అని ఆలోచిస్తే చాలు..

మీరు డిఫరెంట్ స్క్రిప్టులు ఎంచుకోవటం వెనుక కారణం?

నాకు ఈసినిమాలు బాగా ఇష్టం.. హాలీవుడ్ సినిమాలు కూడ ఎక్కువగా చూసేవాడ్ని. అపుడు ఇలాంటి సినిమాలు తెలుగులో వస్తే ఎంత బాగా ఉంటుందో అనుకునేవాణ్ణి. అందుకే సినిమాలు మొదలుపెట్టాక ఆ ప్రయత్నమేదో నేనే చేద్దామని భిన్నమైన స్క్రిప్టులు చేస్తున్నాను.

మీ డైరెక్టర్ గురించి చెప్పండి?

మా డైరెక్టర్‌వెంకీ నాకు చాలా కాలం నుంచి తెలుసు.. ఫిదా కంటే ముందే ఈసినిమాకు సైన చేశాను.. నా చెల్లెలు నిహారిక వెబ్‌సిరీస్ చేసేటపుడు వెంకీ స్క్రిపుటలో హెల్ప్‌చేసేవాడు.. నిహారికకు వెంకీ దగ్గర కథ ఉంది వినమని చెప్పింది.. అతను చెప్పిన కథ నచ్చి ఒప్పుకున్నాను.. సినిమాను కూడ చాలా బాగా తీశాడు వెంకీ.

మీ బాబాయ్ పవన్‌కల్యాణ్ గారు సినిమాలు పూర్తిగా వదిలేయటం పై మీ కామెంట్?

అది బాబాయ్ వ్యక్తిగతం.. ఒకరకంగా ఆయన సినిమాలు వదిలేయటం బాధగానే ఉంది. కానీ సినిమాలకన్నా ఆయనకు చేయాల్సిన పెద్దపనులు చాలా ఉన్నాయి.. అయన ప్రజలకి మరింత దగ్గరగా వెళ్లి సేవ చేస్తానంటే అందరికీ సంతోషమే.. అంత స్టార్‌డమ్ , ఫ్యాన్ బేస్ , ఫాలోయింగ్ ఉండి అన్నిటినీ ఒక్కసారిగా వదిలి వెళ్లిపోవటానికి చాలా గట్స్ కావాలి.. నేనైతే ఆ సాహసం చేయను.



రంగస్థలం.. రామలక్ష్మి వచ్చేసింది

సుకుమార్ సినిమా అంటేనే పాత్రలు.. కథ, సన్నివేశాల్లో కొత్తదనాన్ని ఆశిస్తారు మన ప్రేక్షకులు.. ఇప్పటివరకు చేసిన అన్ని సినిమాల్లోనూ ఆ కొత్తదనం ఉండేలా చూసుకున్న సుకుమార్ త్వరలో రిలీజ్ కానున్న 'రంగస్థళం'లో కూడ అదే భిన్నత్వం చూపించనున్నారు.. ముఖ్యంగా పాత్రల విషయంలో ఇప్పటికే వినికిడి లోపం ఉన్న చిట్టిబాబుగా రామ్ చరణ్‌ను విభిన్నంగా చూపించిన ఆయన సమంతను మరింత ఆకట్టుకునేలా చూపించారు.. ఇన్నాళ్లు గ్లామర్ పాత్రలు చేస్తూ వచ్చిన ఆమె 'రంగస్థలం'లో మాత్రం రామలక్ష్మిగా డిగ్లామరైస్డ్ పాత్రలో అచ్చమైన పల్లెటూరి యువతి లుక్‌లో ఇదివరకెన్నడూ మనం చూడని సమంతలా కన్పిస్తూ సినిమాపై తన ఫెర్ఫామెన్స్ పై అంచనాలు పెంచేసింది.. ఇదిలా ఉండగా, మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై రూపొందుతున్న భారీ చిత్రం రంగస్థలం.. స్టార్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో నవీన్ ఎర్నేని, వై.రవిశంకర , మోహన్ (సివిఎం) నిర్మాతలు.. ఈ ప్రెస్టీజిఎస్ చిత్రాన్ని నిర్మించారు.. మార్చి 30న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ అవుతుంది.. సినిమాలో మెగా పవర్‌స్టార రామ్‌చరణ్ , హీరోయిన్ సమంతలకు సంబంధించిన టీజర్స్‌ను విడుదల చేశారు. రాక్‌స్టార్ దేవిశ్రీప్రసాద్ ఈసినిమాకు సంగీతం అందించారున ఈ ఆల్బమ్‌లో తొలి పాటను వాలెంటైన్స్‌డే సందర్భంగా ఫిబ్రవరి 13న విడుదల చేయనున్నారు. మరి ఈ మధ్య కాలంలో చూడనటువంటి పాత్రల తరహాలో ఉన్న చిట్టిబాబు , రామలక్ష్మిలు ఎలా ఎంటర్‌టైన్ చేస్తారో చూడాలంటే మార్చి 30 వరకు ఆగాల్సిందే మరి.

చాలా మంచి సినిమా: మంజుల



యంగ్ హీరో సందీప్‌కిషన్ అమైరా దస్తూర్, త్రిధా చౌదరి హీరోయిన్లుగా మంజుల ఘట్టమనేని ఆనంది ఆర్ట్‌క్రియేషన్స్ , ఇందిరా ప్రొడక్షన్స్ బేనర్స్‌పై పి.కిరణ్, సంజయ్ స్వరూప్ నిర్మించిన చిత్రం 'మనసుకు నచ్చింది',, రాదాన్ మ్యూజిక్ అందించిన ఈచిత్రం ఆడియోవేడుకను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు.. హీరో సందీప్ కిషన్, హీరోయిన్ అమైరా దస్తూర్, దర్శకురాలు మంజుల, నిర్మాత పి.కిరణ్, సంజయ్‌స్వరూప్, నటి అనితాచౌదరి, మాటల రచయిత సాయిమాధవ్ బుర్రా, ఆర్ట్ డైరెక్టర్ హరి పాల్గొన్నారు. ఆడియో బిగ్ సిడిని ప్రముఖ జర్నలిస్టులు ఇన్‌కేబుల్ శ్రీను, నాగేంద్రప్రసాద్, చల్లా భాగ్యలక్ష్మి విడుదల చేశారు. దర్శకురాలు ఘట్టమనేని మంజుల మాట్లాడుతూ, ఇది చాలా మంచి సినిమా అని, నేను ఏంటి అనేది ఈసినిమా రిలీజ్ అయ్యాక తెలుస్తుందని అన్నారు.. ఈ సినిమా ప్రతిఒక్కరికీ నచ్చుతుందని అన్నారు. మా ఆయన ఈచిత్రంలో ఒక స్పెషల్‌క్యారెక్టర్ చేశారని అన్నారు. బేసిగ్గా నేను రొమాంటిక్ పర్సన్‌అని, నాకు లవ్‌స్టోరీస్ అంటే చాలా ఇష్టం అని అందుకే ఒక అందమైన లవ్‌స్టోరీని కథగా రాసుకున్నానని అన్నారు.. మహేష్ బాబు ఈసినిమా సాంగ్స్, ట్రైలర్ చూసి షాకయ్యాడని, వాయిస ఓవర్ చెప్పేటపుడు సినిమా చూసి చాలా ఇంప్రెస్ అయ్యాడని అన్నారు.. నా తదుపరి చిత్రంకు కూడ కిరణ్‌గారనే ప్రొడ్యూసర్ అని అన్నారు.

హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ, నా కెరీర్‌లో గుర్తిండిపోయే సినిమా ఇచ్చిన కిరణ్‌గారి ఆనంది ఆర్ట్స్‌లో ఇది నా మూడవ సినిమా అన్నారు.

మాటల రచయిత సాయిమాధవ్‌బుర్రా మాట్లాడుతూ, ఈసినిమా అందరి ప్రేక్షకుల మనసులకి నచ్చే కథ అందరికీ నచ్చే డైలాగులగు రాయటానికి ట్రై చేశానని అన్నారు. ఈ క్రెడిట్ అంతా మంజులగారికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో నిర్మాత పి.కిరణ్, నిర్మాత సంజయ్ స్వరూప్, హీరోయిన్ అమైరా దస్తూర్ తదితరులు మాట్లాడారు.



'శీనుగాడి ప్రేమ'



సుష్మ ఎంటర్‌టైన్‌మెంట్స్ మీడియా పతాకంపై శ్రీనివాసరావు హీరోగా నటిస్తూ నిర్మిస్తున్న చిత్రం శీనుగాడి ప్రేమ.. సిస్సి యర్రా మామా ట్యాగ్‌లైన్.. ఆర్‌కె దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ప్రణవి, కావేరి , చాందిని హీరోయిన్లు, రమణ సాకే సంగీతం సమకూర్చిన ఈచిత్రం ఆడియోను శుక్రవారం ప్రసాద్ ల్యాబ్స్‌లో విడుదల చేశారు.. ముఖ్యఅతిథిగా టిఎఫ్‌సిసి చైర్మన ప్రతాని రామకృష్ణగౌడ్ తొలిసిడిని ఆవిష్కరించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ, పాటలు టీజర్ చాలా బాగున్నాయని, కొత్తవారైనా ఎంతో అనుభవం ఉన్న నటీనటుల్లా నటించారని అన్నారు. దర్శకుడు ఆర్‌కె అన్ని వర్గాలకు నచ్చేవిధంగా సినిమాను తీర్చిదిద్దారన్నారు. కొత్తవారు చిత్ర పరిశ్రమకు రావాలని అని, ఇలాంటి చిత్రాలను ఆదిరించాలని అన్నారు. కార్యక్రమంలో తుమ్మలపల్లి రామసత్యనారాయణ,వీర శంకర్, లయన్ సాయి వెంకట్, సంగీత దర్శకుడు రమణ సాకి.. హీరో, నిర్మాత శ్రీనివాసరావు, దర్శకుడు ఆర్‌కె తదితరులు మాట్లాడారు.

విదేశీ నటుల 'సూపర్ స్కెచ్'



తెలుగు సినిమాల సరిహద్దులు ఏనాడో చెరిగి పోయాయి.. మన దగ్గర కలెక్షన్ల వర్షం ఎంతకు రుస్తుందో ఓవర్సీస్‌లోనూ అలాగే ఓవర్ ఫ్లో అవు తోంది.. వసుదైక కుటుంబం అయిన ఈ తరుణంలో తెలుగు చిత్రాల్లో విదేశీ నటులు కూడ అరుదుగా సందడి చేస్తున్నారు.. తాజా గా సూపర్ స్కెచ్ లోనూ విదేశీ తారాగణం కన్పించ నుంది.. మైండ్ గేమ్ కాన్సెప్ట్‌తో రూపొందుతున్న చిత్రమిది.. రవికుమార్ చావలి దర్శకత్వం వహిస్తున్నారు.. పలు హిట్ చిత్రాలు అందించిన దర్శకుడు రవికుమార్ చావలి తాజాగా ఆయన మరికొంత మంది కొత్తవాళ్లను ప్రోత్సమిస్తూ తెరకెక్కి స్తున్న చిత్రమే సూపర్ స్కెచన్.. నర్సింగ్ , ఇంద్ర,సమీర్ , దత్ కార్తీక్, చక్రి ,మాగతంటి అనిత , సుభాంగీ , విదేశీ నటులుల సోఫియా, గ్యారీ టాన్ టోనీ (ఇంగ్లండ్) ఇందులో కీలకపాత్రధారులు.



https://play.google.com/store/apps/details?id=com.newseveryday&hl=en

https://play.google.com/store/apps/details?id=com.newseveryday&hl=en

బోర్డు ఆమోదం లేకుండా రూ.500 కోట్లు మళ్లింపు

పదవుల నుంచి వైదొలిగిన మల్విందర్, శివిందర్‌సింగ్‌లు

ఆర్థికఫలితాలపై సంతకంచేయమన్న డెల్లాయిట్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: భారత్ ఫార్మాస్యూటికల్(ప్రమోటర్స్) మల్విందర్, శివిందర్‌సింగ్‌లు బోర్డు అనుమతి లేకుండా ఫోర్టిస్‌నుంచి రూ.500 కోట్లు తీసుకున్నట్లు ఫోర్టిస్ హెల్త్‌కేర్ ఆస్తి అప్పుల పట్టీలో స్పష్టమయిందియింది. నగదు లేదా నగదు సమాన ఉత్పత్తులను వారు పొందినట్లు వెల్లడి అయింది. ఈ నగదు మొత్తం సింగ్స్ నియంత్రణలోనికే వివిధ మార్గాల్లో వెళ్లినట్లు తేలింది. డాలర్లలో చూస్తే సింగ్ బ్రదర్శనుకున్న సొమ్ము 78 మిలియన్ డాలర్లుగా ఉంది. స్టాక్ ఎక్స్ఛేంజీల్లోలిస్టెడ్ అయిన కంపెనీగా ఆసుపత్రి గ్రూప్‌లో సింగ్ సోదరులు బోర్డు అనుమతిలేకుండా ఏడాదిక్రితం ఈ మొత్తం డ్రాచేసినట్లు తెలుస్తోంది. సింగ్‌సోదరుల హయాంలో ఉన్నప్పుడే ఈ నిధులను బదలాయించారు. ఫోర్టిస్ ఆడిటర్ డెల్లాయిట్, హాస్కిన్స్ అండ్ సెల్స్ ఎల్‌ఎల్‌పి సంస్థ కంపెనీ రెండోత్రైమాసిక ఫలితాలపై సంతకం చేసేందుకు నిరాకరించింది. ఈ నిధులు మొత్తం రిటర్ను చేయాలి లేదా ఖాతాలకు లెక్కచెప్పిన తర్వాతనే సంతకంచేస్తామని వెల్లడించింది. అయితే సింగ్ సోదరులు ఈ నిధులను ఎందుకు తీసుకున్నారు? దేనికి వినియోగించారన్నది మాత్రం తెలియరాలేదు. ఫోర్టిస్ వ్యవస్థాపకులు మల్విందర్‌సింగ్ ఆయన సోదరుడు శివిందర్‌లు తాము తీసుకున్న సొమ్మును వెనక్కు ఇచ్చేందుకు కసరత్తులు చేస్తున్నారు. దీనితో కంపెనీ తన ఆర్థికఫలితాలను ఎంతో కొన్ని రుణాల వీలుకలుగుతుందని చెపుతున్నారు. ఫోర్టిస్ కంపెనీ అధికార ప్రతినిధి మాట్లాడుతూ కంపెనీ 473కోట్ల రుణాన్ని కొన్ని కార్పొరేట్ సంస్థలకు సహజసిద్ధమైన ట్రెజరీ కార్యకలాపాలుగా ఇచ్చిందని, జులై 2017 నాటికే ఇచ్చిందని అన్నారు. గత ఏడాదితోపాటు ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో సైతం కొన్ని రుణాల లక్షల రూపాయిలు ఇచ్చిందని అన్నారు. ఈకంపెనీలు సహజంగానే సింగ్ కార్పొరేట్‌గ్రూప్‌లో కంపెనీలుగా ఉన్నాయని ఈ రుణాలను సంబంధిత పార్టీల లావాదేవీలుగా గుర్తించినట్లు కంపెనీ ప్రతినిధి వెల్లడించారు. అలాగే రీపేమెంట్‌ను కూడా ప్రారంభించినట్లు కంపెనీ ప్రతినిధి ఒకరు చెప్పారు. ఫోర్టిస్‌గురువారం ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ పదవికి మల్విందర్‌సింగ్‌రాజీనామా చేసినట్లు వెల్లడించింది. శివిందర్‌సింగ్ కూడా వైస్‌ఛైర్మన్‌పదవినుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించింది. ఔషధ కంపెనీ విక్రయానికి సంబంధించి కోర్టు తీర్పు ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తేలింది. తమరాజీనామాలద్వారా కంపెనీకి సంబంధించిన ప్రమోటర్లపై ఎలాంటిప్రభావం చూపించకూడదన్న నిర్ణయంతోనే జరుగుతున్నదని అంచనా. భారత కంపెనీలచట్టంప్రకారం ఎలాంటి లావాదేవీలకైనా బోర్డుఅనుమతి తప్పనిసరి. నిర్దిష్టమొత్తం దాటినపక్షంలో బోర్డు అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. లేనిపక్షంలో వాటాదారుల అనుమతులు కూడా విధిగా తీసుకోవాలి. ఎలాంటి అనుమతులు, ఆమోదం లేకుండా ఇలాంటి లావాదేవీలు నిర్వహించేందుకువీలులేదు. అది ఉల్లంఘించినపక్షంలో ఐదు లక్షల రూపాయలు జరిమానాకూడా ఉంటుంది. డెల్లాయిట్ అధికార ప్రతినిధి తమ ప్రశ్నలను ఫోర్టిస్‌కు పంపిస్తూ ఆడిటింగ్‌సంస్థ నిర్దిష్టమైన క్లయింట్ సమాచారాన్ని వెల్లడించలేమని వెల్లడించింది.





రెండు,మూడు త్రైమాసిక ఫలితాలను ఈనెల 13వ తేదీ ప్రకటించాల్సి ఉంది. ఫోర్టిస్ నగదు నగదు సమాన ఉత్పత్తులు 540కోట్లుగా ఉన్నట్లు అంచనా. అంతకుముందు సంవత్సరం 140కోట్లతో పోలిస్తే ఎక్కువే. కంపెనీపరంగా ఫోర్టిస్ హెల్త్‌కేర్‌కు రుణభారం పెరిగింది. 2016లోనే 150కోట్ల డాలర్లకు పెరిగింది. భారతీయ బిజినెస్‌రంగంలో ప్రమోటర్లు కంపెనీని తమ భారీ వాటాతో నియంత్రించే అధికారంఉంది. సింగ్‌సోదరులు ఫోర్టిస్‌లో 34 శాతం వాటాలు కలిగి ఉన్నట్లు ఎక్స్ఛేంజి రిటర్నుల్లో స్పష్టంచేసారు. సింగ్‌సోదరులు న్యూయార్క్ కేంద్రంగా ఉన్నప్రైవేటు ఈక్విటీసంస్థ సిగ్మర్ గ్రూప్ అండ్ సంస్థపరంగా న్యాయస్థానంలో వాదనలు ఎదుర్కొంటున్నారు. సంస్థ నిధులను మరొక ట్రేడింగ్ సంస్థకు బదలాయించిందని, వాటిని పర్యవేక్షణ, సాయంచేసేందుకే ఈవిధంగా బదలాయించిందని ఆరోపించింది. వారి వ్యక్తిగత రుణాలను పరిష్కరించుకునేందుకే ఈనిధులు బదలాయించిందని ఢిల్లీ హైకోర్టులో సైతం కేసు దాఖలుచేసింది. ఇక సింగ్స్ ఆర్థికసేవల సంస్థ రెలిగేర్ ఎంటర్‌ప్రైజెస్ 21రుణాలు తీసుకుంది స్వతంత్ర కంపెనీలుగా ఉన్న ఈ కంపెనీలు 300 మిలియన్ డాలర్ల వరకూ ఉన్నట్లు అంచనా. అదేరోజు ఈ మొత్తం సింగ్ సోదరుల సంస్థలకు వచ్చాయి. 2016 రికార్డులను కేంద్ర బ్యాంకు విచారణలో తేలినట్లు వెల్లడి అయ్యాయి. అయితే సింగ్‌సోదరులు ఈ ఆరోపణలన్నీ అవాస్తవాలని కొట్టిపారేసారు. అయితే భారత సుప్రీంకోర్టు సింగ్‌సోదరులను ఫోర్టిస్‌లో వాటాలను విక్రయించడం కానీ, షేర్ల విభజనకానీ చేయవద్దని సూచించింది. దాయిచి సంస్థ పిటిషన్‌మేరకు సుప్రీంకోర్టు తన నిర్ణయాన్ని ప్రకటించింది. అలాగే ఢిల్లీకోర్టు ద్వారా సింగపూర్ సంస్థ విధించిన జరిమానా 550 మిలియన్ డాలర్లు ఢిల్లీకోర్టు ఉత్తర్వులు జారీచేసింది. సింగపూర్ ట్రిబ్యునల్‌లోని పిటిషన్‌ను విచారించిన తర్వాత సింగ్ సోదరుల నష్టంతోపాటు వడ్డీతో సహాచెల్లించాలని రూలింగ్ ఇచ్చింది. అయితే సింగ్ సోదరులు ఎలాంటి అవకతవకలకు పాల్పడ లేదని, నిబంధనల ప్రకారమే చేసినట్లు వెల్లడించారు. ఇటీవలి ఢిల్లీకోర్టు రూలింగ్‌ను సమీక్ష చేస్తున్నట్లు వెల్లడించారు.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
రిల్‌ఇన్‌ఫ్రా	451.95	1.86
జెట్‌ఎయిర్‌వేస్	791.70	1.92
హెచ్‌సిఎల్	962.65	1.86
టాటాస్టీల్	683.65	1.83
విజయాబ్యాంకు	60.90	1.25
ఎంఎంటిసి	56.60	0.89
ఐడిబిఐ	62.80	2.20
ప్రెస్టీజ్	301.55	2.22
ఎన్‌బిసిసి	211.10	1.25
ఎన్‌ఎండిసి	135.65	1.57
సిప్లా	621.90	1.34

మార్కెట్ నష్టాలు (బిఎస్‌ఇ)

హాత్‌వే	37.10	-4.50
ఐటిసి	379.20	-1.74
ఎస్‌బ్యాంకు	325.55	-2.84
విప్రో	285.00	-1.59
బజాజ్‌ఆటో	3103.50	-1.55
టాటామోటార్స్	369.20	-1.51
ఇన్‌ఫ్రాటెల్	341.35	-2.46
కోరమండల్	532.70	-2.41
ఎల్‌అండ్‌టి	1329.35	-1.33
ఐడియా	83.85	-2.10
బయోకాన్	606.85	-1.26

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)		(Rs. Per Kg)
ఫామ్‌గేట్	(Farmgate)	68
డ్రెస్డ్	(Dressed)	90
విత్ స్కిన్	(with skin)	131
స్కిన్‌లెస్	(Skinless)	149

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (10 - 2 - 2018) NECC RATES

వందకు, రూ.లలో		Rs.per 100 eggs
హైదరాబాద్	345	Hyderabad
(రిటైల్ ధర రూ.4.05		(Retail Price Rs.4.05)
విజయవాడ	335	Vijayawada
గోదావరి	335	Godavari
విశాఖపట్నం	340	Visakha
వరంగల్	347	Warangal
చిత్తూరు	373	Chittoor
చెన్నై	380	Chennai
ముంబయి	390	Mumbai
న్యూఢిల్లీ	365	New Delhi
కోల్‌కతా	373	Kolkata
బెంగళూరు	365	Bangalore
నమక్కల్	365	Namakkal

బులియన్ ధరలు

	9 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30480	30790
22 క్యారెట్లు (10గ్రా)99.5	28600	28910
వెండి .999 (కేజీ)	40752	41547
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30470	30750
22 క్యారెట్లు (10గ్రా)99.5	28590	28870
వెండి .999 (కేజీ)	40741	41532
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	30460	30770
22 క్యారెట్లు	28580	28890
వెండి బార్ (కేజీ)	40733	41566
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	30500	30810
22 క్యారెట్లు (10గ్రా)	28620	28930
వెండి (కేజీ)	40764	41570
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30460	30770
22 క్యారెట్లు (10గ్రా)99.5	28580	28890
వెండి .999 (కేజీ)	40752	41547
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	30460	30770
22 క్యారెట్లు	28580	28890
వెండి బార్ (కేజీ)	40752	41547

వణికిస్తున్న అమెరికా మార్కెట్లు

వాషింగ్టన్, ఫిబ్రవరి 9: గ్లోబల్ మార్కెట్ల పతనం ఇన్వెస్టర్లను దడదడలాడిస్తోంది. చిన్న చితకా ఇన్వెస్టర్ల నుంచి బడా ఇన్వెస్టర్ల వరకూ అందరూ ఈ తాకిడిని తట్టుకోలేక, భారీ మొత్తంలో సొమ్మును పోగొట్టుకుంటున్నారు. మూడు రోజుల కిందటి నుంచి అమెరికా స్టాక్ మార్కెట్లు ప్రపంచాన్ని వణికిస్తున్నాయి. నేడు కూడా మరోసారి ధమాల్‌మన్నాయి. దీంతో ప్రపంచంలో అత్యంత ధనికవంతులు దాదాపు తమ నికర సంపద నుంచి సుమారు 100బిలియన్ డాలర్ల(రూ.6,43,065కోట్లకు పైగా) సంపదను కోల్పోయారు. వీరిలో 20మంది అయితే ఏకంగా ఒక్కొక్కరు ఒక బిలియన్ డాలర్ల మేరు (రూ.6432 కోట్లను) పోగొట్టుకున్నారు. ప్రపంచంలో అత్యంత ధనికవంతుడైన అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ సంపద 5.3బిలియన్ డాలర్లు (రూ.34,092కోట్లు) పడిపోయి 113.2 బిలియన్ డాలర్లు (రూ.7,28,045కోట్లు)గా నమోదైందని బ్లూమ్‌బర్గ్ బిలీనియర్స్ ఇండెక్స్ వెల్లడించింది. స్టాక్ మార్కెట్ల పతనంతో అమెజాన్ డాట్‌కామ్ ఇంక్ షేర్లు 4.7శాతం పడిపోయాయి. బెర్క్‌షైర్ హాత్‌వే ఇంక్ ఛైర్మన్ వారెన్ బఫెట్ సంపద కూడా 3.5బిలియన్ డాలర్లు, ఫేస్‌బుక్ ఇంక్ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్‌బర్గ్ సంపద 3.4బిలియన్ డాలర్లు హరించుకుపోయింది. ఎలన్ మస్క్ 1.1బిలియన్ డాలర్లను కోల్పోయారు. అన్నింటి కంటే ఎక్కువగా టెస్లా షేర్లు 8.6శాతం కుదేలయ్యాయి. కాగా, డోజోన్స్ ఇండస్ట్రీయల్ యావరేజ్, ఎస్‌అండ్‌పి 500ఇండెక్స్‌లు నవంబర్ నాటి కనిష్టస్థాయిలకు పడిపోయాయి. ఫెడ్ వడ్డీరేట్లను పెంచబోతుందని అంచనాలు, ద్రవ్యోల్బణం పెరగబోతుందనే అంచనాలు అమెరికా స్టాక్ మార్కెట్లను పడగొడుతున్నాయి. అమెరికా స్టాక్ మార్కెట్‌లో నెలకొన్న ఈ మునలం ప్రపంచస్థాయి స్టాక్ మార్కెట్లన్నింటిపై ప్రభావం చూపుతోంది. మన స్టాక్ మార్కెట్లలో ఒకటైన సెన్సెక్స్ కూడా ప్రారంభంలో 500 పాయింట్లకుపైగా పడిపోయింది. ప్రస్తుతం 445 పాయింట్ల నష్టంలో 33,967 వద్ద కొనసాగుతోంది.



పతన మార్కెట్లో తీపెక్కిన షుగర్ షేర్లు!


ముంబై, ఫిబ్రవరి 9: ప్రపంచవ్యాప్త అమ్మకాలతో పతన బాట పట్టిన దేశీయ స్టాక్ మార్కెట్లలో ప్రస్తుతం షుగర్ రంగ షేర్లు ఇన్వెస్టర్లకు లాభాల తీపిని పంచుతున్నాయి. బిఎస్‌ఇలో పలు షుగర్ షేర్లు 20-3 శాతం మధ్య పెరిగాయి. అవధ్ షుగర్స్ 20 శాతం దూసుకెళ్లగా, ధంపూర్, మగధ్, మవానా, ఉత్తమ్, ద్వారికేష్, త్రివేణీ, దాల్మియా, గాయత్రి, తిరుఅరూరన్ తదితరాలు 13-3శాతం మధ్య ఎగశాయి. ఈ ఏడాది చెరకు సీజన్‌లో చక్కెర ఉత్పత్తి ఊపందుకోనున్నట్లు అంచనాలు వెలువడుతున్నాయి. దీంతో ధరలు పతనంకాకుండా నిలువరించే బాటలో దేశీయంగా చక్కెర అమ్మకాలపై షుగర్ మిల్లులకు ప్రభుత్వం తాజాగా పరిమితులను విధించింది. ఫిబ్రవరి, మార్చిలలో ఈ పరిమితులు అమలుకానున్నాయి. ఫిబ్రవరిలో చక్కెర మిల్లులు తమ నిల్వలను 83 శాతం వరకూ నిలపుకోవలసి ఉంటుంది. మార్చికల్లా 86శాతం నిల్వలను కొన సాగించాల్సి ఉంటుంది. తద్వారా దేశీయంగా అధిక విక్రయాలకు తెరపడనుంది. దేశీయంగా విక్రయాలకు చెక్ పెట్టడంతోపాటు చక్కెర దిగుమతులపైనా ప్రభుత్వం సుంకాన్ని పెంచుతూ ఆదేశాలు జారీచేసింది. ప్రస్తుతమున్న 50 శాతం సుంకాన్ని 100శాతానికి హెచ్చరించింది. ఫలితంగా ఇప్పటికే క్షీణపథంలో సాగుతున్న చక్కెర ధరలను నిలిపేందు కు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రస్తుత సీజన్‌లో పాకిస్థాన్ తదితర దేశాల నుంచి చౌక దిగుమతులు దేశీయ మార్కెట్‌ను ముంచెత్తకుండా ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని పెంచినట్లు పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి. ఈ చర్యల వల్ల చక్కెర ధర స్థిరత్వాన్ని పొందుతుందని, తద్వారా మిల్లర్ల రైతులకు బకాయిలను చెల్లించేందుకు ఆసక్తి చూపు తారని ప్రభుత్వ వర్గాలు తెలియజేశాయి. ఒకవేళ మార్చి క్వార్టర్‌కల్లా చక్కెర నిల్వలు పెరిగితే మరోవైపు ఎగుమతి ప్రోత్సాహ కాలను ప్రకటించడం వంటి చర్యలు చేపట్టే అవకాశమున్నట్లు తెలియజేశాయి. ఈనేపథ్యంలో షుగర్ రంగ షేర్లకు డిమాండ్ ఊపందుకున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు.

ఎస్‌బిఐకి రూ.2416 కోట్ల నష్టం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం మూడోత్రైమాసికంలో రూ.2416 కోట్ల నష్టం చవిచూసింది. అంతకుముందు ఏడాది ఇదేకాలంలో బ్యాంకు 2610కోట్ల నికరలాభం ఆర్జించింది. బ్యాంకుపరంగా స్థూల రానిబాకీల శాతంమొత్తం అడ్వాన్సుల్లో 10.35శాతానికిపెరిగింది. అంతకుముందు త్రైమాసికంలో ఇదే రానిబాకీలు 9.83శాతంగా నిలిచాయి. నికర నిరర్ధక ఆస్తులు కూడా 5.61శాతంగా ఉన్నాయి.అంతకుముందు త్రైమాసికంలో 5.43శాతంగా ఉన్నాయి. ఇక ఎన్‌పిఎలకు కేటాయింపులు ఆరుశాతం పెరిగి 17760 కోట్లకు పెరిగాయి. అలాగే గత త్రైమాసికంలో చూస్తే 16,710 కోట్లుగా ఉన్న కేటాయింపులు భారీగాపెరిగా యనిఅంచనా. శుక్రవారంబ్యాంకుషేర్లు బిఎస్‌ఇలో 1.68 శాతంక్షీణించిరూ.296.40లుగా కొనసాగాయి.

భారీ డిపాజిట్లపై ఐటి హెచ్చరికలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: పాతనోట్ల రద్దు తర్వాత డిపాజిట్ చేసిన పెద్ద మొత్తాల నగదుపై ఆదాయపు పన్ను శాఖ మరోసారి హెచ్చరికలు జారీచేసింది. నోట్లరద్దు తర్వాత డిపాజిట్ చేసిన ఈ మొత్తాలతో మార్చి 31వరకు రిటర్నులు దాఖలు చేయాలని ఆదేశించింది. ఒకవేళ రిటర్నులు దాఖలు చేయకపోతే, జరిమానాలు, న్యాయపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. అర్హులైన ట్రస్ట్‌లు, రాజకీయపార్టీలు, అసోసియేషన్లు ఈ తుది డెడ్‌లైన్ వరకు ఆదాయపు పన్నురిటర్నులు దాఖలు చేసి, క్లీన్‌చీట్‌పొందాలని పేర్కొంది. ప్రముఖ దినపత్రికల్లో ప్రజా ప్రకటనల ద్వారా ఆదాయము పన్ను శాఖ ఈ ఆదేశాలను జారీచేసింది. 2016-17,2017-18 ఆర్థికసంవత్సరాలకు గాను ఐటిఆర్‌లను సమీక్షించుకోవడానికి, పెండింగ్‌లో ఉన్న రిటర్నులు దాఖలు చేయడానికి ఇదే తుది ఆదేశంగా పేర్కొంది. ఒకవేళ మీరు బ్యాంకు అకౌంట్‌లో పెద్ద మొత్తంలో నగదు డిపాజిట్ చేస్తేన ఐటిఆర్‌లను ఫైల్ చేయాలని, లేదంటే పెనాల్టీ ఎదుర్కోవాల్సి వస్తుందని పబ్లిక్ అడ్వయిజరీ కూడా హెచ్చరించింది. అన్ని కంపెనీలు, సంస్థలు, బాధ్యతాయుత భాగస్వామ్య సంస్థలు, ట్రస్టులు, అసోసియేషన్లు, రాజకీయపార్టీలు ఎవరూ కూడా దీనికి మినహాయింపు కాదని, అందరికీ ఇది వర్తిస్తుందని తెలిపింది. రూ.2.5లక్షల కంటే ఎక్కువ మొత్తంలో ఆదాయము ఉన్న వ్యక్తులు, హిందూ అవిభక్త కుటుంబాలు, రూ.3లక్షలకు పైన, రూ.5లక్షలకు పైన ఉన్న ఆదాయమున్న సీనియర్ సిటిజన్లందరూ ఈ ఆర్థిక సంవత్సరాలకు గాను రిటర్నులు దాఖలు చేయాలని ప్రకటించింది.




బిఎస్‌ఎన్‌ఎల్ కొత్తప్లాన్

ముంబై, ఫిబ్రవరి 9: టెలికాం రంగంలో నెలకొన్న తీవ్రమైన పోటీకర వాతావరణంలో, ప్రభుత్వ రంగ టెలికాం కంపెనీ మరో సరికొత్త ప్లాన్‌ను తన కస్టమర్ల ముందుకు తీసుకొచ్చింది. అపరిమిత డేటా, అపరిమిత వాయిస్ కాలింగ్‌ను 84రోజుల పాటు ఉచితంగా అందించేందుకు రూ.1,099ప్లాన్‌ను ఆవిష్కరించింది. ఈ ఆఫర్ కేవలం తన ప్రీపెయిడ్ కస్టమర్లకు మాత్రమేనని కంపెనీ తెలిపింది. స్పీడు పరిమిత లేకుండా అపరిమిత డేటా అందించడం ఈ ప్లాన్ ప్రత్యేకత. వాయిస్‌కాల్స్: ఈ రూ.1,099ప్రీపెయిడ్ డేటా రీఛార్జ్ ఓచర్ కింద అపరిమిత కాల్స్‌ను బిఎస్‌ఎన్‌ఎల్ ఆఫర్ చేస్తోంది. హోమ్ సర్కిల్‌కు, నేషనల్ రోమింగ్‌కు ఈ కాల్స్‌ను సద్వినియోగం చేసుకోవచ్చు. రూ.1.099ప్రీపెయిడ్ డేటా ఓచర్‌లో 84రోజుల పాటు రోజుకు 100ఎస్‌ఎంఎస్‌లను ఉచితంగా అందించనుంది. అంటే వాలిడిటీ పిరియడ్ అయిపోయేంత వరకు రోజుకు 100ఎస్‌ఎంఎస్‌లను చందాదారులు పంపించుకోవచ్చు. 84 రోజుల తర్వాత డేటా వాడకంపై యూజర్లకు 10కేబి డేటాకు 3పైసల ఛార్జీ విధించనుంది. రూ.1.099రీఛార్జ్ ప్యాక్‌లో పిఆర్‌బిటి అందుబాటులో ఉంది. బిఎస్‌ఎన్‌ఎల్ ఆఫర్‌చేసే ఈస్పెషల్ సర్వీసు ద్వారా డిఫాల్ట్ రింగ్‌నే కాకుండా యూజర్లు సరికొత్త ట్యూన్‌ను సెట్ చేసుకోవచ్చు.ఈప్లాన్ రిలయన్స్‌జియోవంటి ప్రత్యర్థులకు గట్టిపోటీ ఇవ్వనుందని కంపెనీ చెబుతోంది.

పెద్దనోట్ల రద్దు తర్వాత డిపాజిట్లపై ఐటిఆర్‌లు దాఖలుచేయాలి

గడువులోపు లేకుంటే భారీ జరిమానా, ప్రాసిక్యూషన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: పెద్దనోట్ల రద్దు తర్వాత భారీ ఎత్తున బ్యాంకు ఖాతాల్లో నగదు జమచేసిన వారు వెంటనే ఆదాయపు పన్ను సవరించిన ఫారమ్‌లలో రిటర్నులు దాఖలుచేయాలని ఆదేశించింది. అన్ని కంపెనీలు సైతం తమతమ రిటర్నులను మార్చి 31వ తేదీనాటికి దాఖలుచేయాలని లేనిపక్షంలో జరిమానా, ప్రాసిక్యూషన్ కూడా నిర్వహించాల్సి ఉంటుందని హెచ్చరించింది. అంతేకాకుండా అర్హులైన ట్రస్టులు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాలు సైతం తమతమ ఐటిఆర్‌లను తుదిగడువులోపు దాఖలుచేసి ప్రక్షాళన చేసుకోవాలని వెల్లడించారు. ఇందుకోసం ఆదాయపు పన్నుశాఖ పెద్దఎత్తున వ్యాపార ప్రకటనలు సైతం జారీచేసింది. ఇదే తుది హెచ్చరిక అని, వెంటనే 2016-17, 2017-18 సంవత్సరాలకు సంబంధించి వెంటనే మార్చిలోపు రిటర్నులు దాఖలుచేయాలని కోరింది. కొన్ని కేటగిరీల పన్నుచెల్లింపుదారులకు ఇప్పటికీ వ్యవధి ఉన్నదని, వారు కూడా చివరినిమిషంలో రాకుండా ఐటిఆర్‌లను గడువులోపే దాఖలుచేయాలని ఆదేశించింది. బ్యాంకుఖాతాల్లో భారీ ఎత్తున లావాదేవీలు, పెద్ద మొత్తంలో నగదు డిపాజిట్లు చేసినపక్షంలో వాటిని కూడా రిటర్నుల్లో చూపించాలని సూచించింది. రిటర్నులు దాఖలుచేయకపోవడం, ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలులో తప్పులు దొర్లడం వంటివి భారీ జరిమానా, ప్రాసిక్యూషన్‌కు దారితీస్తాయని గుర్తుంచుకోవాలని సూచించింది. అసలు ఐటిఆర్‌లను దాఖలుచేయకపోవడం, తప్పుడు రిటర్నులు దాఖలు చేయడం వంటివి పట్టుకున్న పక్షంలో భారీ ఎత్తున శిక్షార్హులవుతారని అంచనా వేసింది. అన్ని కంపెనీలు, సంస్థలు, పరిమిత భాగస్వామ్యసంస్థలు కూడా తమ తుది గడువును ఉపయోగించుకోవాలని వెల్లడించాయి. ట్రస్టులు, సంఘాలు, రాజకీయ పార్టీలకుసైతం ఇదే గడువు వర్తిస్తుందని వెల్లడించింది. కనిష్ట పన్ను విధింపునకు మినహాయింపులు అధిగమించిన పక్షంలో వారుసైతం పన్నులు చెల్లించాల్సి వస్తుంది. హిందూ అవిభక్త కుటుంబాలు, ఆదాయం 2.5 లక్షలు దాటి ఉన్నసంస్థలుకుటుంబాలు, సీనియర్ సిటిజన్లు అయితే మూడులక్షలకుపైబడిన వారు అంటే 60నుంచి 80 ఏళ్లవరకూ ఉన్న వారితో పాటు 80 ఏళ్లకుపైబడిన వారికి ఐదులక్షల రూపాయలవరకూ ఆదాయపు పన్ను పరిమితులు ఉన్న సంగతితెలిసిందే. ప్రస్తుతం వీరు కూడా తమతమ ఆదాయపు పన్ను రిటర్నులను సకాలంలో నిర్దేశించిన గడువులోపు దాఖలు చేయా లని ఆదాయపు పన్నుశాఖ వెల్లడించింది.



స్టాక్ మార్కెట్లపై ప్రపంచమార్కెట్ల మాంద్యం

మరోసారి నష్టాల్లోకి సెన్సెక్స్, నిఫ్టీ

ముంబయి,ఫిబ్రవరి 9: స్టాక్ మార్కెట్లు మరోసారి మందగమనంతో ముగిసాయి. ప్రపంచమార్కెట్లలో నెలకొన్న మాంద్యం భారతీయ మార్కెట్లను దెబ్బతీసింది. బిఎస్‌ఇ సెన్సెక్స 407 పాయింట్లు దిగజారి నెలరోజుల కనిష్టస్థాయిని నమోదు చేసింది. 34,005.76పాయింట్ల వద్ద నమోదయింది. నిఫ్టీ 10,500 మార్కునుసైతం అధిగమించింది. ప్రపంచ మార్కెట్లలో ఎగిసిపడిన మాంద్యం వల్ల అమెరికా వడ్డీరేట్ల పెంపునిర్ణయంపై అనిశ్చితి నెలకొనడంతో మార్కెట్లలో కూడా మాంద్యం నెలకొంది. విదేశీ ఫండ్‌సంస్థల నుంచి భారీగా విక్రయాలు జరిగాయి. వాల్‌స్ట్రీట్‌లో నెలకొన్న పరిణామాలు భారత్ మార్కెట్లపై తీవ్రప్రభావంచూపించాయనే చెప్పాలి. డౌజోన్స్ అమెరికా ట్రెజరీ బాండ్ల రాబడులు పెరగడంతో అమ్మకాలు పెరిగాయి. బిఎస్‌ఇ30షేర్ సెన్సెక్స్ ప్రారంభంలో దిగువ స్థాయిలోనే పెరిగింది. తదనంతరం కూడా 34వేల మార్కును దాటలేదు. ఒక్కసారిగా 33,849.65 పాయింట్లకు దిగజారింది. ఈ సూచీలో చూస్తే 407.40 పాయింట్లు క్షీణించి 34,070.73పాయింట్లవద్దకు చేరింది. గడచిన నెలజనవరి 4వ తేదీనాటి కనిష్టస్థాయిని నమోదు చేసింది. ఆరోజుల్లోనే 33,969.64 పాయింట్లకు దిగజారిన సంగతి తెలిసిందే. ముందురోజు కూడా సెన్సెక్స్ 330.45 పాయింట్లు రికవరీ అయింది సానుకూలంగానే వస్తున్నాయని ఆశించిన తరుణంలో శుక్రవారం మళ్లీ నష్టాల్లోకే జారుకున్నాయి. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 12.90 పాయింట్ల దిగువన 10,454.95 పాయింట్లవద్ద ముగిసింది. రోజు మొత్తం 10,398.20 పాయింట్లు, 10,480.20 పాయింట్ల మధ్యలో నడిచింది. వారం మొత్తంమీదచూస్తే బిఎస్‌ఇ సెన్సెక్స్ 1060.99 పాయింట్లు క్షీణించింది. నిఫ్టీ 305.65 పాయింట్లు నష్టపోయింది. సెన్సెక్స్‌పరంగాజీవితకాల గరిష్టస్థాయిని చూస్తే 2438.22పాయింట్లు క్షీణించింది. లేదా 6.69 శాతంగా క్షీణించింది. 36,443.98పాయింట్లుగా వచ్చింది. నిఫ్టీ 716.90 పాయింట్లు క్షీణించింది. 11,171.55 పాయింట్లుగా నమోదయింది. విదేశీపోర్టుఫోలియో ఇన్వెస్టర్లు 2297.09 కోట్లు విలువైన షేర్లను విక్రయించారు. దేశీయ ఇన్వెస్టర్లు 2373.59 కోట్ల విలువైన షేర్లను కొనుగోలుచేసినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఆసియా,యూరోప్ షేర్లుసైతం భారీగా నష్టపోవడంతో యూరోప్ స్టాక్స్600 సూచి 0.2శాతానికి పడి పోయింది. యూరోపియన్ మార్కెట్ల షేర్లు ప్రతికూలంగా ముగిసాయి. వాల్‌స్ట్రీట్ మార్కెట్లు ద్రవ్యోల్బణం పెరుగుతుందన్న అంచనాలతో మరింత దిగజారాయి. డౌజోన్స్ 4.2శాతం నష్టాల్లో ముగిసింది. ఎస్‌అండ్‌పి 500 సూచీ 3.8శాతం దిగజారింది. బెంచ్‌మార్క్ సూచీలు 1.7శాతం క్షీణించాయి. బ్యాంకింగ్, ఫైనాన్స్, టెక్, ఐటి, టెలికాం రంగాల కంపెనీలు భారీనష్టాలకు గురయ్యాయి. మెటల్, రియాల్టీ, విద్యుత్‌రంగ సూచీలు లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు,రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, ఇన్ఫోసిస్, భారతి ఎయిర్‌టెల్, ఎస్‌బిఐ వంటివి భారీగా దిగజారాయి. మూడురోజుల పరంగాచూస్తే సెన్సెక్స్ 1710 పాయింట్లు నష్టపోయింది. ఒక్క మంగళవారం ఇంట్రాడేలోనే 1274పాయింట్లు నష్టపోయింది. ఐసిఐసిఐబ్యాంకు, యాక్సిస్‌బ్యాంకులతో పాటు విప్రో, బజాజ్ ఆటో, కోటక్ మహీంద్ర, ఎల్‌అండ్‌టి, టాటామోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, హీరో మోటోకార్ప్, మారుతిసుజుకి 1-3శాతం దిగజారాయి.



రూ. 15వేలకే ఐఫోన్, ఐప్యాడ్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: ఆపిల్ ఐఫోన్, ఐప్యాడ్ మోడల్స్‌పై హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు భారీ డిస్కౌంట్లను ప్రకటించింది. హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు కార్డుల ద్వారా అధికారిక డీలర్ల వద్ద ఆపిల్ డివైజ్‌ను కొనుగోలు చేయాలనుకునే కస్టమర్లకు 10వేల రూపాయల వరకు క్యాష్‌బ్యాక్ అందిస్తోంది. ఈ ఆఫర్ ఇఎంఐ లావాదేవీలకు మాత్రమే అందుబాటులో ఉండనున్నట్లు పేర్కొంది. ఐఫోన్ ఎస్‌ఈ, ఐఫోన్ 6పై 7వేల రూపాయల క్యాష్‌బ్యాక్ ఇస్తోంది. ఇది కేవలం హెచ్‌డిఎఫ్‌సి డెబిట్, క్రెడిట్ కార్డులపై మాత్రమే కొనుగోలుచేయాలి. అది కూడా ఈఎంఐ రూపంలోనే వర్తిస్తుంది. ప్రస్తుతం ఐఫోన్ ఎస్‌ఈ 32జిబి రూ.22వేలుగా ఉంది. 7వేల రూపాయల క్యాష్‌బ్యాక్‌తో రూ.15వేలకే ఐఫోన్ ఎస్‌ఈ లభిస్తోంది. ఐఫోన్ 6 పైన కూడా ఇదే విధమైన ఆఫర్ అందిస్తోంది. ఐప్యాడ్, ఐప్యాడ్ మినీ 4, ఐప్యాడ్ ప్రొ ఈఎంఐ లావాదేవీలపై రూ.10వేల వరకు క్యాష్‌బ్యాక్‌ను హెచ్‌డిఎఫ్‌సి ఆఫర్ చేస్తోంది. దీంతో 9.7అంగుళాల వై-ఫై ఓన్లీ మోడల్ ఐప్యాడ్ 32 జిబి స్టోరేజ్ అత్యంత తగ్గింపుకు వస్తోంది. ప్రస్తుతం రూ.25వేలకు విక్రయిస్తున్న ఈ స్మార్ట్‌ఫోన్, 10వేల రూపాయల క్యాష్‌బ్యాక్ ఆఫర్‌తో కేవలం రూ.15వేలకు మాత్రమే లభిస్తోంది. ఐఫోన్ షోరూమ్‌లు, ప్రముఖ మొబైల్ షాపుల్లో హెచ్‌డిఎఫ్‌సి డెబిట్, క్రెడిట్ కార్డ్ల ద్వారా కొనుగోలు చేసిన వారికి మాత్రమే ఈ డిస్కౌంట్లు అందుబాటు లో ఉంటాయి. ఫిబ్రవరి 14వ తేదీ వరకుఈ ఆఫర్ అందుబాటులో ఉంటుందని కంపెనీ ప్రకటించింది. ఇటీవల ఇదే రకమైన క్యాష్‌బ్యాక్ ఆఫర్‌ను ఐఫోన్ ఎక్స్, ఐఫోన్ 8, ఐఫోన్ 8ప్లస్‌లపై కూడా హెచ్‌డిఎఫ్‌సి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ డివైజ్‌ను ఈఎంఐ లావాదేవీల ద్వారా కొనుగులో చేసిన కస్టమర్లకు క్యాష్‌బ్యాక్‌ను అందిస్తోంది. ఈ ఆఫర్ 2018మార్చి 11వరకు అందుబాటులో ఉంటుంది.



19.3% పెరిగిన ప్రత్యక్ష పన్నుల వసూళ్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: ప్రత్యక్షపన్నుల వసూళ్లపరంగా జనవరి నెలలో 19.3శాతం పెరిగాయి. అంతకుముందు ఏడాదితో పోలిస్తే మరింతగా పెరిగినట్లు అంచనా. కేంద్ర ప్రత్యక్ష పన్నులబోర్డు అంచనాల ప్రకారం ప్రస్తుత సంవత్సరంలో రూ.6.95 లక్షలకోట్లు వసూలు కావాల్సి ఉంది. గత నెల చివరినాటికి 6.89 లక్షలకోట్లు వసూలయినట్లు తేలింది. నికర ప్రత్యక్ష పన్నులవసూళ్లు 69.2 శాతం సవరించిన అంచనాల లక్ష్యానికి చేరువగా ఉన్నాయి. మొత్తం సవరించిన అంచనాల్లో 10.05 లక్షలకోట్లుగా ఉన్నాయి. పన్నువసూళ్ల గణాంకాలను వివరిస్తూ రీఫండ్స్ సర్దుబాటుకు ముందు 13.3శాతం పెరిగి 8.21 లక్షల కోట్లుగా ఉన్నట్లు అంచనా. రీఫండ్స్‌పరంగా మొత్తం రూ.1.26 లక్షల కోట్లు జారీచేసినట్లు సిబిడిటి వెల్లడించింది. గత ఏడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది జనవరి చివరి వరకూ రీఫండ్‌లను ఎప్పటికప్పుడు విడుదల చేసినట్లు సిబిడిటి వెల్లడించింది. కార్పొరేట్ ఆదాయపన్ను పరంగా 19.2శాతం పెరిగింది. అదే వ్యక్తిగత ఆదాయపు పన్నుపరంగాచూస్తే 18.6శాతం పెరిగిందని సిబిడిటి వెల్లడించింది.



కైరోస్ గడియారాలను ప్రవేశపెడుతున్న క్యూనెట్

హైదరాబాద్, ఫిబ్రవరి 9: ఆసియా ఖండంలో ప్రముఖ విక్రయ సంస్థ క్యూనెట్ అయిదు అందమైన మోడళ్లలో గడియారలను వాణిజ్య విపణిలోకి ప్రవేశపెట్టింది. లగ్జరీ వాచ్ బ్రాండ్‌గా కైరోస్ వీటిని ఆవిష్కరించింది. ఇది భారత్‌లో లగ్జరీ, స్పోర్ట్ వాచ్‌గా గుర్తింపు పొందుతుందని కంపెనీ వెల్లడించింది. ఈ సందర్భంగా క్యూనెట్ గ్లోబల్ సిఇఒ ట్రెవర్ కునా మాట్లాడుతూ ఫ్యాషన్ రంగంలో లగ్జరీ యాక్సెసరీస్ ధరించేందుకు మహిళలకు ఉన్నన్ని అవకాశాలు పురుషులకు లేవని, అందుకని పురుషుల కోసం ఈ వాచ్‌లను డిజైన్ చేశామని, భారత్ వేగంగా ఆర్థిక అభివృద్ధి చెందుతున్న దేశమని, పురుషులు తమ జీవన విధానాన్ని మార్చుకునేందుకు, కొత్తకొత్త ప్రదేశాలు సందర్శించడంలో, సరికొత్త అనుభూతులను పంచడం ఆసక్తి కనబరుస్తున్నారు. ఇది సఫైన్ క్రిస్టల్‌తో రూపొందించబడి ఉన్నాయి. ఇదివాచ్‌లపై గీతలుపడకుండానే కాకుండా, నీటిలో పడినా కూడా నష్టం వాటిల్లకుండా ఉండేలా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని ఆయన అన్నారు. దీని ధర రూ.62వేలనుంచి రూ.లక్షవరకు ఉంటుంది.

https://play.google.com/store/apps/details?id=com.newseveryday&hl=en

ఆర్థిక, రక్షణ రంగాల్లో మరింత బంధం

మోడీ నాలుగు రోజుల పశ్చిమాసియా పర్యటన



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: గల్ఫ్ దేశాల్లోని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఒమన్ దేశాలతోపాటు ప్రధానమంత్రి పశ్చిమాసియా పర్యటించేందుకు నాలుగు రోజుల పర్యటనను ప్రారంభించారు. ఈదేశాలతో బహుళ విధాలుగా సంబంధాలు పటిష్టం చేసుకునేందుకు గల్ఫ్, పశ్చిమాసియా ప్రాంతంలో పర్యటనను విజయవంతంచేసేందుకు కృషిచేస్తున్నట్లు విదేశాంగశాఖ ప్రకటించింది. పరస్పర సహకారం, రక్షణ, వాణిజ్యం, పెట్టుబడులు, ఉగ్రవాదంపై ఉమ్మడిపోరు అంశాలే మోడీ అజెండాలో ప్రధానంగా ఉంటాయి. శుక్రవారంనుంచి 12వ తేదీవరకూ వివిధ దేశాల్లో పర్యటిస్తున్నారు. విదేశాంగ విధానంలో గల్ఫ్‌దేశాలు, ఆసియా ప్రాంతం తమకు కీలక ప్రాధాన్యతనిస్తున్నట్లు వెల్లడించారు. అమ్మన్‌కు చేరుకున్నతర్వాత ప్రధాని కింగ్ అబ్దుల్లా-2ను కలుసుకుంటారు. జోర్డాన్ రాజుతో ఆయన చర్చించిన అనంతరం అక్కడినుంచి పాలస్తీనాకు వెళతారు. పాలస్తీనా అధ్యక్షుడు మహ్మద్ అబ్బాస్‌తో కలిసి చర్చలు జరుపుతారు. పాలస్తీనా ప్రజలకు తమ పూర్తిసహకారం ఉంటుందని, పాలస్తీనా అభివృద్ధిలో భారత్ పాత్ర ఉంటుందని అన్నారు. పాలస్తీనా అధ్యక్షుడు అబ్బాస్ సైతం భారత ప్రధానికి స్వాగతం పలుకుతున్నట్లు ప్రకటించారు. మోడీ తమ దేశ పర్యటన చారిత్రాత్మకం, గుర్తుంచుకోదగినదని అన్నారు. ఒమన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాల్లో కూడా మోడీ పర్యటిస్తారు. అక్కడ భారతీయ సంతతినుద్దేశించి పర్యటిస్తారు. భారత్ గల్ఫ్‌దేశాలమధ్య సంబంధాలను మరింత పటిష్టంచేస్తుంది. సౌదీ అరేబియా, అర్బ్ కంపెనీల సిఇలను దుబాయిలో కలిసి చర్చలు జరుపుతారు. భారత్‌లోని పెట్టుబడులకు గల అవకాశాలను ఆయన వివరిస్తారు. అక్కడ మోడీ ఒమన్‌సుల్తాన్ ఇతరనేతలతో చర్చలు జరుపుతారు. ఒమన్ వాణిజ్యవేత్తలతో సమావేశం అవుతారు. భారత్‌లో పటిష్టమైన ఆర్థిబంధం కోసం మోడి తన పర్యటనలో కృషిచేస్తా రని విదేశాంగశాఖ వెల్లడించింది. సౌదీ అరేబియా లో ఉపాధ్యక్షుడు ప్రధాన మంత్రి షేక్ మోహ్మద్ బిన్ రషీద్, అబూబాబి క్రౌన్ ప్రిన్స్ షేక్ మొహమ్మద్ బిన్ జాయేద్‌తో కలిసి ఇరుదేశాలపై కీలక అం శాలను చర్చిస్తారు.దుబాయిలో జరిగే ఆరో ప్రపంచ ప్రభుత్వ సదస్సులో పాల్గొంటామని ఆదేశ విశిష్ట అతిథి హోదాలో తనకు అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. మొత్తం 4రోజుల పర్యటనలో మోడీ సుమారు 12 ఒప్పందాలకు ప్రాధాన్యతనిచ్చారు. సౌదీలోనే ఈ ఒప్పందాలు జరుగు తాయి. వీటిలో ఆర్థికరంగం, వృత్తినైపుణ్యం వంటి అంశాలు కీలకంగా ఉన్నాయి.

మాల్దీవుల సంక్షోభంపై కన్నేసిన అగ్రరాజ్యం

అఫ్ఘాన్, మయన్మార్, ఉత్తర కొరియాల స్థితిపై కూడా చర్చలు

ప్రధాని మోడీ, ట్రంప్ మధ్య సుదీర్ఘ టెలిఫోన్ సంభాషణ



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్రమోడీలు ప్రస్తుతం మాల్దీవుల్లో నెలకొన్న సంక్షోభంపై కలవరం వ్యక్తం చేసారు. హిందూ మహాసముద్రంలోని ద్వీకపల్పం అయిన మాల్దీవుల్లోని సంక్షోభానికి వెంటనే పరిష్కారం రావాలని ఆకాక్షించారు. ఇతర దేశాలను ముడిపెట్టకుండా, లేదా ఈ పరిస్థితిలో ఎవరి ప్రమేయం లేకుండా ఒకొలిక్కి తీసుకుని రావాల్సి ఉందన్నారు. మాల్దీవుల అధ్యక్షుడు అబ్దుల్లా యమీన్ నిర్ణయంపై ట్రంప్ మోడీలమధ్యచర్చలు జరిగాయి. ఆయన ప్రభుత్వ అనిశ్చితిని తొలగించి పరిష్కరించేందుకు చైనా,పాకిస్తాన్‌వంటి భారత్ సాంప్రదాయ శతృదేశాలకు పంపించడం పట్ల కలవరం వ్యక్తం చేసారు. అలాగే సౌది ఆరేబియాకు సైతం మాల్దీవుల అధ్యక్షుడు ప్రతినిధులను పంపించడం పట్ల ఆందోళన వ్యక్తంచేసారు. గడచిన గురువారం నుంచి మాల్దీవుల్లో రాజకీయ సంక్షోభం నెలకొంది. అయితే మాల్దీవులు ఈ సంక్షోభం పరిష్కరించేందుకు భారత్‌ను మినహాయించలేదని, అయితే సర్ది చెప్పడంలో విఫలం అయిందన్న భావన వ్యక్తం అయింది. మాల్దీవుల సుప్రీంకోర్టు తొమ్మిది మంది జైలులో ఉన్న ప్రతిపక్ష రాజకీయనేతలను విడుదలచేయాలని ఆదేశించడంతో సంక్షోభం ముదిరింది. వారిపై విచారణ రాజకీయంగా కుట్రతో కూడినదని ఘోర తప్పిదమని సుప్రీం విచారణలో వెల్లడించింది. యమీన్‌ప్రభుత్వం కోర్టు ఉత్తర్వులను అమలుచేసేందుకు తిరస్కరించింది. దీనితో రాజధాని మాలేలో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం అయ్యాయి. మాల్దీవులసుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్లా సయీద్ మరో న్యాయమూర్తి ఆలి హామీద్‌లను దేశంలో అధ్యక్షుడు యమీన్ అత్యవసర పరిస్థితిని ప్రకటించిన తర్వాత వీరిద్దరినీ అరెస్టులుచేసారు. ఇండో పసిఫిక్‌ప్రాంతంలో శాంతి సామరస్య పరిరక్షణతోపాటు రక్షణను పెంచేందుకు కృషిచేస్తామని చెపుతూనే అత్యవసర పరిస్థితిని విధించడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. ఈప్రాంతంలో చైనా నుంచి ముప్పు పొంచి ఉందని, భారత్, అమెరికా రెండుదేశాలు కూడా పరిస్థితిని గమనిస్తున్నట్లు శ్వేతసౌధం ఒక ప్రకటన విడుదలచేసింది.ట్రంప్ మోడీలమధ్య టెలిఫోన్ సంభాషణ జరిగిందని శ్వేతసౌధం ప్రకటించింది. ఆఫ్ఘనిస్తాన్‌లో ట్రంప్ కొత్త వ్యూహాన్ని ప్రకటించిన తర్వాత మైన్మార్‌లో రోహింగ్యా శరణార్థుల సంక్షోభం, వారి ఈతిబాధులు, ఉత్తం కొరియాలో అణునిరాయుధీకరణవంటి కీలక అంశాలపై భారత్ అమెరికా అధ్యక్షుల మధ్య చర్చలు జరిగాయని సమాచారం. వాషింగ్టన్ ఇటీవలే పాకిస్తాన్‌కు నిధులసాయం కత్తిరించింది. తాలిబన్ హక్కాని నెట్‌వర్క్‌లకు ఆశ్రయం కల్పిస్తుందన్న ఆరోపణలున్నాయి.


ఆఫ్గనిస్తాన్‌లో సుదీర్ఘ యుద్ధా నికి కారణం ఈ నెట్‌వర్క్‌దే కీలకమని అన్నారు. భారత్ పరంగా ఆఫ్గనిస్తాన్‌కు సాయం పెంచింది. 206లో మరింత ఆయుధ సామగ్రిని అందచేస్తా మని, పాకి స్తాన్ నుంచి వచ్చే ముప్పును ఎదుర్కొ నేందుకు సిద్ధంగా ఉండాలనికూడా సూచించింది. రెండు దేశాలమధ్య ఆర్థిక సహకారం, రక్షణరంగాల్లో మ రింత పటిష్టంచేసుకునేవిధంగా చర్చలు జరి పారు. ఏప్రిల్‌లో దౌత్యపరంగా జరిగే చర్చలు మ రింత కీలకం అవుతాయని శ్వేతసౌధం వెల్లడిం చింది. గత ఏడాది మోడీ ట్రంప్‌లు కలుసుకున్న తర్వాతనే టుప్లస్‌టు చర్చలు ప్రతిపాదన వచ్చింది. ఈచర్చల్లో విదేశాంగ మంత్రి సుష్మస్వరాజ్, రక్షణ మంత్రి నిర్మలాసీతారామన్ భారత్‌పరంగాను, వారి అమెరికావైపు ఇద్దరుమంత్రులు హోంశాఖమంత్రి రెక్స్ టిల్లర్‌సన్, రక్షణ మంత్రి జిమ్‌మ్యాటిస్‌ల మధ్య చర్చలు జరుగుతాయని అంచనా.

సింగిల్ జడ్జి ఆధ్వర్యంలోనే జైట్లీ క్రాస్ ఎగ్జామినేషన్



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: ఆమ్ ఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్,మరో ఐదుగురు పార్టీ నాయకులపై ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ దాఖలుచేసిన పరువునష్టం కేసులో కేంద్రమంత్రిని క్రాస్ ఎగ్జామినేషన్ చేసేందుకు ఒక సింగిల్‌జడ్జి ఆధ్వర్యంలో జరగాల్సి ఉందని, ఈ కేసులో ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా కేంద్ర ఆర్థిక మంత్రి క్రాస్ ఎగ్జామినేషన్‌ను హైకోర్టు సింగిల్‌జడ్జి మాత్రమే చేయాల్సి ఉందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మన్‌మోహన్ పేర్కొన్నారు. ప్రస్తుతం జాయింట్ రిజిస్ట్రార్ ఆధ్వర్యంలో జరగనున్న క్రాస్ ఎగ్జామినేషన్ సింగిల్ జడ్జి ఆధ్వర్యంలోజరగాలని సూచించారు. అలాగే 12 లోపు జైట్లీ క్రాస్ ఎగ్జామినేసన్‌ను పూర్తిచేయాలని అరవింద్ కేజ్రీవాల్‌కు సైతం సూచించారు. 12వ తేదీకి కోర్టు ఈ క్రాస్ ఎగ్జామినేషన్‌ను వాయిదా వేసింది. అంతేకాకుండా కోర్టు కేంద్ర మంత్రి బిజెపినేతను క్రాస్ ఎగ్జామినేషన్ చేసేందుకు సింగిల్ జడ్జిని నియమించే అంశంపై ఏకీభవించింది. అటు కేజ్రీవాల్, ఇటు జైట్లీ కౌన్సెల్ ఇద్దరూ కూడా ఇందుకు అంగీకరించారు. కోర్టుసమక్షంలో జైట్లీ క్రాస్ ఎగ్జామినేషన్ జరగాలని విచారణ ముందుకుసాగేందుకు రెండుపక్షాలు సహకరించాలని న్యాయమూర్తి పేర్కొన్నారు. నిర్దిష్టమైన వ్యవధిలోపు వేగంగా విచారణ జరిపించాలని కోరుకు ఉత్తర్వులుసైతం ఉన్నాయని జడ్జిపేర్కొన్నారు. ఇపుడు కోర్టు జైట్లీ క్రాస్‌ఎగ్జామినేసన్‌కు సంబంధించిన ప్రశ్నలను అనుమతించాలావద్దా అన్నది కోర్టు నిర్ణయిస్తుందని ఈ వివాదంపై ముగింపు పలకాలని, ప్రస్తుతం ఇది మొత్తం సవ్య దిశలో వెళ్లడం లేదని జస్టిస్ మన్మోహన్ పేర్కొన్నారు. కేజ్రీవాల్ జాయింట్ రిజిస్ట్రార్ 2వ తేదీ ఇచ్చిన ఉత్తర్వులపై అప్పీలు సందర్భాంగా కోర్టు మార్గదర్శకాలు వెలువడ్డాయి. జాయింట్‌రి జిస్ట్రార్ కేజ్రీవాల్‌ను 12వ తేదీ లోగా కేంద్ర మంత్రి క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తి చేయాలని కోరింది. ఢిల్లీ, జిల్లా క్రికెట్ అసోసియేషన్‌లో నిధులు గోల్‌మాల్ అయ్యాయని ఆ సమయంలో కేంద్ర మంత్రి జైట్లీ ఈ సంఘం పాలకవర్గంలో ఉన్నట్లు కేజ్రీవాల్ ఆరోపించడంతో జైట్లీ రూ.10 కోట్లకు పరువు నష్టంకేసు దాఖలుచేసిన సంగతి తెలిసిందే. 1999 నుంచి 2013 వరకూ ఢిల్లీ క్రికెట్ సంఘానికి జైట్లీ అధ్యక్షుడిగా పని చేసారు. జైట్లీ కేజ్రీవాల్ అభియోగాలపై పరువు నష్టం కేసు దాఖలుచేసారు. కేజ్రీవాల్‌తోపాటు ఆప్ నాయకులు రాఘవ్ ఛడా, కుమార్ విశ్వాస్, అశుతోష్, సంజయ్‌సింగ్, దీపక్ బాజ్‌పాయిలపై కేసు దాఖలుచేసారు. వీరంతా అవాస్తవ ఆరోపణలు చేసారని ఆయన తన పిటిషన్‌లో ఆరోపించారు.

ప్రభుత్వ వ్యయ బిల్లును ఆమోదించిన సెనెట్



వాషింగ్టన్, ఫిబ్రవరి 9: అమెరికా కాంగ్రెస్ ఎట్టకేలకు ప్రభుత్వ వ్యయబిల్లును శుక్రవారం ఆమోదించింది. కొన్ని గంటలపాటు జాప్యం తర్వాత ఈ బిల్లును ఆమోదించి దేశంలో నెలకొన్న ప్రభుత్వ కార్యకలాపాల నిలిపివేతకు ముగింపు పలికింది. మూడువారాలపాటు ప్రభుత్వ కార్యకాలపాలు ఈ బిల్లు ఆమోదం పొందకపోవడంతో ఎక్కడివక్కడ నిలిచిపోయిన సంగతి తెలిసిందే. అమెరికా హౌస్‌లో 240:186 ఓటింగ్ జరిగింది. దీకితోడు పాకేజిలను విభజించి ప్రభుత్వ నిధలను మార్చి 23వ తేదీవరకూ కొనసాగించేందుకునిర్ణయించింది. వచ్చేరెండేళ్లపాటు ఫెడరల్ ప్రభుత్వ వ్యయం 300 బిలియన్ డాలర్లుగా ఉండవచ్చని అంచనా. సెనెట్ ఈ బిల్లును అర్ధరాత్రి దాటాకా క్లియర్‌చేసింది. కాంగ్రెస్ అర్ధరాత్రి గడువునుసైతం పొడిగించింది. కన్సర్వేటివ్‌సెనేటర్ రాజీ బిల్లుపై ఓటింగ్‌కు అర్ధరాత్రి ముందు నిర్వహించేందుకు అంగీకరించకపోవడంతో కొంతజాప్యంజరిగింది. అయితే ఈ బిల్లు ఆమోదం పొందడంతోట్రంప్ సంతకంతో ఇక ప్రభుత్వ కార్యాలయాలన్నీ తెరుచుకుంటాయి. రిపబ్లికన్ హౌస్ నేతలు ప్యాకేజిని ఆమోదిస్తామని ఆఫర్ ఇచ్చారు. అయితే సెనెట్ లీడర్ల చర్చలతో అర్ధరాత్రి గడువు కూడా దాటింది. దీనితో ప్రభుత్వం నిధుల ప్రాధికారత గడువు ముగిసినట్లయిందని కొందరు పేర్కొన్నారు. దీనితో మొత్తం అమెరికా సెనేట్ ఆమోదించడంతో ప్రభుత్వం మూసివేత సమయంలో నిధుల ఖర్చునుసైతం ఆమోదించడంతో సంక్షోభానికి తెరపడినట్లయింది.



రెండేళ్ల బాలికపై డాన్స్ టీచర్ లైంగిక వేధింపులు

ఆగ్రహోదగ్రులైన విద్యార్థినుల తల్లితండ్రులు

కోల్‌కత్తా, ఫిబ్రవరి 9: కోల్‌కత్తాలోని ఒక నృత్యశిక్షకుడుగా ఉన్న ఒక ఉపాధ్యాయుడు రెండోతరగతి విద్యార్థిని గడచిన ఆరునెలలుగా లైంగికంగా వేధిస్తున్నదని వచ్చిన ఆరోపణలపై శుక్రవారం పోలీసులు అరెస్టు చేసారు. బాలబాలికల లైంగికవేధింపుల నిరోధక చట్టం పరిధిలో ఆమెపై కేసు నమోదుచేసామని బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదుచేయడంతో కేసు నమోదు చేసనట్లు వెల్లడించారు. తన కుమార్తెను గురువారం లైంగికంగా వేధించారని అనుమానించిన ఆమె తల్లి పదేపదే ప్రశ్నించడంతో బాలిక పాఠశాలకు వెళ్లనని మొండికేసింది. తల్లిగట్టిగా నిలదీయడంతో బాలిక మొత్తం ఉదంతాన్ని వివరించినట్లు సమాచారం. కోపోద్రిక్తులైన తల్లితండ్రులు ఈ టీచర్‌పై చర్యలు తీసుకోవాలని దేశప్రియ పార్క్‌వద్ద ఉన్న ఈపాఠశాలవద్ద ఆందోళన నిర్వహించారు. క్యాంపస్‌లోపల సిసిటివి కెమేరాలు లేవని అంతేకాకుండా బాలికలకోసం నిర్దేశించిన పాఠశాలలో పురుష టీచర్లను నియమించడంపట్ల కోపోద్రిక్తులయ్యారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు అధికార యంత్రాంగం పోలీస్ బందోబస్తును పెంచింది. ఇద్దరు పోలీస్ అధికారులు, టోలిగంజ్ పోలీస్‌స్టేషన్ ఇన్‌ఛార్జిలు కూడా విద్యార్థినుల తల్లితండ్రులతో జరిగినఘర్షణలో గాయాలపాలయ్యారు. విద్యామంత్రి పార్థా చటర్జీ మాట్లాడుతూ పాఠశాల పరంగా లోపాలుంటే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వపరంగా భద్రతా మార్గదర్శకాలను జారీచేసామని పాఠశాల యాజమాన్యం ఇలాంటి చర్యలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టాలని కోరారు. బాలికల విద్యా సంస్థల్లో సిసిటివి కెమేరాలను ఏర్పాటుచేయాలని మంత్రి పేర్కొన్నారు.

నేను తలుచుకుంటే ప్రభుత్వాన్ని గద్దె దించుతా: దినకరన్



చెన్నై, ఫిబ్రవరి 9: నేను తలుచుకుంటే ప్రస్తుత ఎఐఎడిఎంకె ప్రభుత్వాన్ని వెంటనే గద్దె దించగలనని పార్టీ బహిష్కృత నేత, శశికళ మేనల్లుడు టిటివి దినకరన్ పేర్కొన్నారు. తన వర్గం అవసరమైతే అమ్మ వ్యతిరేక వర్గాన్ని ప్రభుత్వంనుంచి తక్షణమే సాగనంపగలదని అన్నారు. కావేరి జలవివాదంపై దినకరన్ మాట్లాడుతూ అధికారంలోని ఎఐఎడిఎంకె ఈ వివాదాన్ని సరైన మార్గంలో కొనసాగించలేదని, కేంద్రంతో సక్రమంగా వ్యవహరించలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వపరంగా అప్పట్లో కర్నాటకలోని బిజెపి ప్రభుత్వానికి సమస్యలు తీసుకురాకూడదన్న భావనతో ఉందని అన్నారు. ప్రస్తుతం కర్నాటక అసెంబ్లీ ఎన్నికలకు వస్తున్నందున ఈ వివాదం మరింత ముదరనీయకుండా జాగ్రత్తపడుతోందన్నారు. ఏప్రిల్‌లో బహుశా కర్నాటక 224 స్థానాలకు ఎన్నికలు జరగవచ్చని,మేనెలలో మొత్తం ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని అన్నారు. కర్నాటకలో సిద్ధరామయ్యప్రభుత్వాన్ని గద్దె దించాలని బిజెపి శతవిధాలా ప్రయత్నిస్తోంది. అయితే శుక్రవారం అధికారంలోని ఎఐఎడిఎంకె 150మందిని అసమ్మతివాదులుగా ముద్రవేసి పార్టీనుంచి బహిష్కరించిందని అన్నారు. ఆర్‌కెనగర్ ఉపఎన్నిక సందర్భంగా పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించారని చెపుతున్నారు. టిటివి దినకరన్ ఆర్‌కెనగర్ ఉప ఎన్నికల్లో గెలుపొందారు. ముఖ్యమంత్రిగా ఈ స్థానంలో ప్రాతినిధ్యం వహించిన అమ్మ జయలలిత దివంగతు లవడంతో ఈస్థానానికి ఎన్నిక అనివార్యమైంది.

అమిత్‌షాకోసం లక్ష బైక్‌ల ర్యాలీపై ఎన్‌జిటికి ఫిర్యాదు



ఛండీఘర్, ఫిబ్రవరి 9: రాష్ట్రంలోని జింద్‌లో 15న అమిత్‌షా నిర్వహించనున్న లక్ష మోటారుసైకిళ్ల ర్యాలీవల్ల పర్యావరణ కాలుష్యం అధికంగా ఉంటుందని కార్యకర్త ఒకరు జాతీయ హరిత మండలి ట్రిబ్యునల్‌కు ఫిర్యాదుచేశారు. 2019లో రానున్న సార్వత్రిక ఎన్నికలకోసం పార్టీని సన్నద్ధంచేసేందుకు వీలుగా బిజెపి అధ్యక్షుడు అమిత్‌షా ఆధ్వర్యంలో ఈర్యాలీ నిర్వహిస్తున్నట్లు అక్కడి కేడర్ చెపుతోంది. వాతావరణ కాలుష్యంపరంగా ఎన్‌జిటిలో గురువారం ఫిర్యాదులుచేసారు. బైక్‌ర్యాలీ కారణంగా వాయుకాలుష్యం సూచీమరింతగా పెరుగుతుందని, హర్యానా ఢిల్లీల్లో సైతం ఈ ర్యాలీకి వ్యతిరేకంగా జాట్ సంఘాలు విస్తృతనిరసనకు కసరత్తులుచేస్తున్న ందున మరింత ఉద్రిక్తపరిస్థితుల తోపాటు వాయుకాలుష్యం మరింతపెరుగుతుందని ఫిర్యాదులు వచ్చాయి. ఈ పిటిషన్‌పై ఎన్‌జిటి బెంచ్ జస్టిస్ ఎస్‌పి వాంగ్డి, సత్యవాన్‌సింగ్ గారాయ్‌లు విచారణజరుపుతున్నారు. బిజెపి ర్యాలీకి ఆరురోజులముందు ఈ పిటిషన్ విచారణకు వచ్చింది. సుప్రీం కోర్టు న్యాయవాది విక్టర్ ధిస్సా ఈ పిటిషన్‌ను దాఖలుచేసారు. సమోటారు బైక్‌లస్థానంలో రాష్ట్ర ప్రభుత్వం సైకిళ్లను ఎంపికచేసుకోవాలని ఆయన సూచించారు. ఎవరైతే ర్యాలీలో సైకిళ్లపై సవారీచేస్తారో వారికి ఆరోగ్యపరంగా కూడా మంచిదేనని అన్నారు. ఒక రాజకీయ పార్టీ అధ్యక్షుడికి స్వాగతం పలుకుతూ హర్యానా ప్రభుత్వం లక్ష మోటారుబైక్‌లను ర్యాలీ నిర్వహించడంవల్ల కాలుష్యం విపరీతంగాపెరుగుతుందని న్యాయవాది వెల్లడించారు. రాష్ట్ర బిజెపి ఛీఫ్ ఇందుకోసం 17,108 పోలింగ్ బూత్‌లనుంచి కనీసం ఐదుగురు వ్యక్తుల చొప్పున ఈ ర్యాలీకి రావాలని ఆదేశాలు జారీచేసారు. దీనివల్ల మొత్తంగా జింద్ జిల్లాకు ఫిబ్రవరి 15 నాటికి లక్ష మోటారు బైకులు వస్తాయని అంచనా. ఇటీవలే ఢిల్లీ దేశ రాజధాని పరిసర ప్రాంతాలు ఎక్కువగా వాయు కాలుష్యం సమస్యను ఎదుర్కొంటున్నాయి. ప్రజలను ఇళ్లలోపలే ఉండాలన్న సిఫారసులు కూడా జారీచేసారని, పాఠశాలలు కూడా మూతపడ్డాయని న్యాయవాది వివరించారు. హర్యానా ప్రభుత్వం అవివేకంగా ఈ భారీమోటార్ బైక్ ర్యాలీని నిర్వహిస్తున్నదని, దీనివల్ల ఎన్‌సిఆర్ ప్రాంతానికిసైతం వాయుకాలుష్యం సమస్య మరింతపెరుగుతుందని అన్నారు. అంతేకాకుండా ఈ బైక్ ర్యాలీవల్ల వాతావరణ కాలుష్య స్థాయికూడా పెరుగుతుందని అంచనా. జింద్‌జిల్లా నేషనల్ కేపిటల్ రీజియన్‌లోనికి వస్తుంది. మొత్తం 3606 చదరపు కిలోమీటర్లతో 1.68 లక్షల జనాభాతో ఉంది. లక్షబైక్‌ల ర్యాలీకి రాష్ట్ర ప్రభుత్వం జింద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ర్యాలీ తీస్తే మరింత ట్రాఫిక్ రద్దీకి కారణం అవుతుందని, అంతేకాకుండా వాయు, ధ్వనికాలుష్యాలు మరింతపెరుగుతాయని అన్నారు. భారత్‌స్టేజ్-ఇ నిబంధనలను ఈ వాహనాలు ఎక్కువగా పాటించడం లేదని, ఉద్గారాల నిబంధనలు పాతవిగా ఉన్నాయని అన్నారు. ర్యాలీలో పాల్గొనే మోటారు బైక్‌లన్నీ కూడా ప్రస్తుత ఉద్గారాల నిబంధనలకు అనుగుణంగా ఉండాలని కాలుష్యరహితమైన సైకిళ్లు, ఇ-రిక్షాలు, రవాణాపరంగా మంచివని ఆయన అన్నారు.

వైమానికదళ రహస్యాల లీక్‌పై గ్రూప్ కెప్టెన్ అరుణ్ మార్వాహా అరెస్ట్



అరుణ్ మార్వా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: భారత వైమానిక దళ గ్రూప్ కెప్టెన్‌ను పాకిస్తాన్‌కు రహస్య సమాచారం అందచేస్తున్నారన్న అభియోగాలపై ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. ఫేస్‌బుక్ సాయంతో ఈ గ్రూప్ కెప్టెన్‌తో ఇద్దరు మోడళ్లతరహాలో చర్చలు జరిపి ముగ్గులోకిదించిన తర్వాత ఐఎస్‌ఐవంటి నిఘా సంస్థలకు కీలక సమాచారాన్ని చేరవేసేందుకు వాట్సాప్ వంటి మాధ్యమాన్ని వినియోగించారని ఢిల్లీ పోలీసులు వెల్లడించారు. అరుణ్ మార్వాహా 51ను అరెస్టుచేసి కోర్టులో హాజరుపరిచిన తర్వాత ఐదు రోజులపాటు పోలీస్ కస్టడీకి తీసుకున్నారు. ఢిల్లీ పోలీసుల స్పెషల్ సెల్ అధికారి వివరాలప్రకారం మార్వాహా సమాచారం, దస్త్రాలను ఇద్దరు పాకిస్తానీ ఏజెంట్లతో పంచుకున్నట్లు తేలింది. ఫేసబుక్‌పై ఇద్దరు మహిళలను ఇందుకోసం పాకిస్తాన్ ఐఎస్‌ఐ ఉసిగొలిపిందని తేలింది. ఫేస్‌బుక్ బినామీ ఖాతాలు కిరణ్ రణ్‌ధ్వా, మహిమాపటేల్ పేర్లతో వీటిని రూపొందించారు. మార్వాహా తన స్మార్ట్ ఫోన్‌ను వినియోగించి దస్త్రాలను ఫోటోలుతీసి వాట్సాప్ ద్వారా ఈ ఇద్దరికి అందచేస్తున్నట్లు తేలింది. ఐఎఎఫ్ కేంద్ర కార్యాలయానికి సంబంధించిన కీలక సమాచారం అందించే ప్రయత్నం చేస్తున్నట్లు తేలింది. ఐఎఎఫ్ గ్రూప్‌కెప్టెన్ మార్వాహా ఐఎస్‌ఐ మహిళా ఏజెంట్లతో స్నేహం చేసారని, వీరిద్దరు మోడళ్లుగా కొన్ని నెలలక్రితం ఫోజులిచ్చారని కూడా స్పెషల్‌సెల్ వెల్లడించింది. వాట్సాప్‌పై నిత్యం ముచ్చటించేవారని వారి నగ్నచిత్రాలను మార్వాహాకు పంపించి పూర్తిగా వశపరుచుకున్నారని తేలింది. మార్వాహా విశ్వాసం పొందిన తర్వాత పాకిస్తాన్ ఏజెంట్లు ఈ అధికారినుంచి వివిధ కేటగిరీల దస్త్రాలను డిమాండ్‌చేశారు. శిక్షణ, యుద్ధవైమానిక దళాలకు సంబంధించి వాటి కసరత్తులు, విన్యాసాల పరంగా సమాచారాన్ని తీసుకున్నట్లుతేలింది. గగన్‌శక్తి కసరత్తుల సమాచారాన్నికూడా పంపించినట్లు తేలింది. స్పెషల్ సెల్‌ప్రత్యేక కమిషనర్ ఎంఎం ఓబరాయ్ మాట్లాడుతూ మార్వాహాను వైమానిక దళం గత నెల 31న అదుపులోకి తీసుకున్నదని, ఆతని కార్యకలాపాలు అనుమానాస్పదంగా తేలడంతో ఎయిర్‌ఫోర్స్ ఢిల్లీ పోలీసులను విచారణ చేయాల్సిందిగా కోరినట్లు తెలిపారు. బుధవారం మార్వాహాను అరెస్టుచేసారు. అధికార రహస్యాల చట్టంపరిధిలో ఆతనిపై కేసు నమోదుచేసినట్లు స్పెషల్ కమిషనర్ ఓబరాయ్ వెల్లడించారు. లోధికాలనీ ఏరియాలోని స్పెషల్‌సెల్‌కేంద్ర కార్యాలయంలో మార్వాహాను ప్రశ్నించారు. పోలీసులు ఆయన మరింతగా పెంచుకున్న సంబంధాలపైకూడా దర్యాప్తు చేస్తున్నారు. మార్వాహా ఫోన్‌ను స్వాధీనంచేసుకుని ఫోరెన్సిక్ పరీక్షలకు పంపించారు. ఎయిర్‌ఫోర్స్ కేంద్రకార్యాలయంలో పోస్టింగ్ కారణంగా మార్వాహా మరిన్ని రహస్య పత్రాలను పాకిస్తాన్ వేగులకు పంపించే కసరత్తులు ఎంతవరకూ చేసారన్న అంశంపైనా, ఎన్ని పత్రాలను లీక్‌చేసారన్న అంశాలపైప్రత్యేకసెల్ దర్యాప్తుచేస్తోంది.

మూడు లోక్‌సభ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు



లక్నో, ఫిబ్రవరి 9: ఉత్తరప్రదేశ్‌లోని రెండు లోక్‌సభ నియోజకవర్గాలకు మార్చి 11వ తేదీ ఉప ఎన్నికలు జరుగుతున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. రాష్ట్రంలోని గోరఖ్‌పూర్, ఫుల్పూరు నియోజకవర్గాలు, బీహార్‌లోని అరారియా నియెఓజకవర్గం, భబువా, జెహనాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూడా ఉప ఎన్నికలు జరుగుతాయని ఎన్నికల సంఘం వెల్లడించింది. ఈ నియోజకవర్గాల్లో నామినేషన్లను ఈనెల 20వ తేదీవరకూ స్వీకరిస్తారు. మరుసటిరోజే వాటిని పరిశీలనచేస్తారు. ఈనెల 23వ తేదీ నామినేషన్ల ఉపసంహరణకు తుదిగడువుగా ప్రకటించారు. ఓట్ల లెక్కింపు మార్చి 14వ తేదీ జరుగుతుందని ఎన్నికల సంఘం ప్రకటించింది. వివిధ అంశాలను పరిగణనలోనికి తీసుకున్న తర్వాతనే ఈనిర్ణయం వెల్లడిస్తున్నట్లు ఇసి తెలిపింది. స్థానికంగా వచ్చే వివిధ పండుగలు, వాతావరణ పరిస్థితులు, ఓటర్లజాబితాప్రచురణలు వంటివి జరగాల్సి ఉన్నందున ఈతేదీలే మంచిదని ఎన్నికల సంఘం నిర్ణయించింది. గోరఖ్‌పూర్, ఫుల్పూర్ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు అనివార్యం అవుతున్నాయి. యోగిఆదిత్యనాథ్, కేశవ్‌ప్రసాద్ మౌర్యలు ఈ స్థానాలను ఖాళీచేసి ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయడంతో ఉప ఎన్నికలు నిర్వహించాల్సి వస్తోంది. ఆర్‌జెడి ఎంపి మహ్మద్ తస్లీముద్దీన్ మృతితో అరారియా స్థానం ఖాళీ అయింది.

బిజెపి 2015లో భబువా అసెంబ్లీ స్థానాన్ని గెలుచుకున్నప్పటికీ ఎమ్మెల్యేఆనంద్ భూషణ్ పాండే గడచిన నవంబరులో మృతిచెందారు. మాజీ ఆరోగ్యమంత్రి ముంద్రికా సింగ్ యాదవ్ జెహనాబాద్‌నుంచి ఎన్నికయ్యారు. ఆయన డెంగ్యూవ్యాధితో గత అక్టోబరులో పరమపదించడంతో ఉప ఎన్నిక అనివార్యం అయింది.

https://play.google.com/store/apps/details?id=com.newseveryday&hl=en

అసలే తగ్గిన దిగుబడి,పడిపోయిన పత్తి రేటు

రోడ్ల మీదకు అన్నదాతలు, భారీగా నష్టాలపాలైన రైతాంగం



హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్తతెలంగాణ రాష్ట్రంలో పత్తి ధరలు పడిపోవడంతో రైతాంగం భారీగా నష్టాల పాలవుతున్నారు. అసలే నకిలీ విత్తనాలకు తోడు తెగుళ్ల వ్యాపిండంతో దిగుబడి తగ్గింది. మిగిలిన పత్తికి కనీస మద్దతు ధరలు అయినా వస్తాయని ఆశతో ఎదురు చూసిన రైతులకు నిరాశే మిగులుతోంది. సిసిఐ దళారులతో కుమ్మకై రేట్లను తగ్గించడం పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతోంది. రాష్ట్రంలోని ఆదిలాబాద్ తదితర జిల్లాల్లో సిసిఐ కేంద్రాలేకాకుండా,దళారులు,వ్యాపారులు ఏకమై పత్తి కొనుగోలు రేట్లను తగ్గించినట్లు పలువురు చెబుతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాకు 4,320 రూపాయలుకాగా, ప్రస్తుతం సిసిఐ 3,500 రూపాయలకు మించి కొనుగోలు చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరానికి 35 వేల రూపాయలకు పైగా పెట్టుబడి పెడితే నకిలీలు, తెగుళ్ల కారణంగా దిగుబడి తగ్గినట్లు చెబుతున్నారు. ఎకరానికి మూడు క్వింటాళ్లు కూడా రకపోవడమే కాకుండా ధరలు తగ్గించడంతో ఎకరానికి సుమారు 18 వేల రూపాయల చొప్పున నష్టం వాటిల్లుతోందని రైతులు అంటున్నారు. దీంతో పత్తి రైతులు రోడ్ల మీదకు వచ్చి ఆందోళనలు చేస్తున్నారు. తెలంగాణలో పత్తి విస్తీర్ణం 2017-18లో పెరిగినా దిగుబడి మాత్రం తగ్గనుంది. బీజీ-2 రకం విత్త నాల దెబ్బతో పత్తి ఉత్పత్తి గణనీయంగా పడి పోయింది. ప్రధానంగా బీజీ-2 రకానికి చెందిన పత్తి కారణంగా అనుకున్న దిగుబడి వచ్చే అవ కాశాలు లేకుండా పోయాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుత ఖరీఫ్‌లో అన్ని పంటల కంటే పత్తి సాగు పెరిగింది. రాష్ట్రంలో పత్తి సాగు సాధారణ విస్తీర్ణం 16.76 లక్షల హెక్టార్లు కాగా, ఈ ఖరీఫ్‌లో 18.61 లక్షల హెక్టార్లలో సాగైంది.

అంటే 111 శాతంగా అది నమోదైంది. గత రెండు సంవత్సరాలుగా తె లంగాణలో ఖరీఫ్ సీజనులో పత్తి సాగును పరిశీలిస్తే 2015 సంవత్సరం ఖరీఫ్ సీజనులో ఇదే సమయానికి 16.78 లక్షల హెక్టార్లలో పత్తి సాగు కాగా, 2016 సంవత్సరంలో 12.4 లక్షల హెక్టా ర్లకు పరిమితం అయ్యింది. అది ఈ ఖరీఫ్ సీజ నులో సాధాణ విస్తీర్ణానికి మించి పెద్ద ఎత్తున 18. 61 లక్షల హెక్టార్లలో సాగు కావడం విశేం. కాగా బీజీ-2 రకానికి చెందిన పత్తి సాగు చేయడంతో ఒక్కో మొక్క 6 నుండి 7 అడుగులకు పెరిగాయి. చేను ఇంత బాగా ఎదిగినందున ఎకరానికి 10 నుండి 13 క్వింటాళ్ల దిగుబడివస్తుందని రైతులు ఆ శించారు. అయితే చెట్టు ఎదిగినా పూత, కాయ మా త్రం మొక్కుబడిగా వచ్చినట్లు రైతులు ఆందోళన చెందుతున్నారు. దీంతో ఒక్కో చెట్టుకు 10 నుండి 12 కాయలే వచ్చాయి. ఈ లెక్కన పలు ప్రాంతాల్లో ఎకరానికి 1.5 క్వింటాళ్లకు మించి పత్తి దిగుబడి రాలేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది 47.73 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేయగా, ఎకరానికి సగటున 7 క్వింటాళ్ల చొప్పున 3.76 కోట్ల క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధి కారవర్గాలు అంచనా వేశాయి. కాగా నకిలీ, నాసికరం పత్తి విత్తనాలను కొనుగోలు చేసి రైతులు భారీగా నష్టపోతున్నారు. ఏజెంట్లు, వ్యాపారుల మాటలు నమ్మిన రైతులు పెద్ద ఎత్తున మోసపోయారు.మరోపక్క రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలో పంట బాగా వస్తుందని మాయమాటలు చెప్పిన ప్రైవేటు కంపెనీల ఏజెంట్లు నకిలీ విత్తనాలను అంటగట్టడంతో ఆవే రైతుల పాలిట శాపంగా పరిణమించాయి. ఎరువులు, పురు గు మందులు అనీ నక్రమంగా వాడినా, కాయ కాయకపోవడంతో రైతులు బిత్తర పోతున్నారు. ఈ విధంగా దాదాపు 1.30 లక్షల ఎకరాల్లో సాగు చేసిన పత్తి పంట రైతులను నష్టాలపాలు చేసింది. ఇందు వల్ల దాదాపు 450 కోట్ల రూపాయల మేర రైతులు నష్టపోయినట్లు అంచనా. ఏపుగా ఎదిగిన మొ క్కలకు పూత లేకపోగా, పూసిన మొక్కలకు అంతంత మాత్రంగా కాయలు కాయడంతో దాని ప్ర భావం దిగుబడిపై చూపి రైతులకు పెట్టుబడులు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే భద్రాద్రి జిల్లాలో అమయాకులైన రైతులను లక్ష్యంగా చేసుకుని నకిలీ విత్తనాలను అంటగట్టినట్లు తెలియవచ్చింది. దీంతో అధికంగా నష్టపోయిన పలువురు రైతులు పంటను కాల్చి తమ నిరసనను తెలుపుతున్నారు. రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని కరకగూడెం మండలంలోని పరిసర గ్రామాల్లో రైతులు, గిరిజ నులకు నకిలీ పత్తి విత్తనాలను తక్కువ ధరకు అమ్మి సొమ్ము జేసుకున్నారు. నకిలీ, నాసిరకం విత్త నాల కారణంగా మొక్కలు ఎదుగుదల లేకపోగా, ఎదిగిన మొక్కలు పూత పూయక పోవడంతో ఒక్కొక్క రైతు భారీగా నష్టాలను చవి చూ దాల్సిన పరిస్థితి ఏర్పడింది. పంట పూర్తిగా దెబ్బతిని దిగుబడి రాలేదు. దీంతో పెట్టుబడి పెట్టిన 30 వేల రూపాయలను పూర్తి గా నష్ట పోయినట్లు ఏజెన్సీ ప్రాంతంలోని రైతులు ఆందో ళన చెందుతున్నారు. అయితే ఈ విషయమై షాపు యజమాని అడిగితే తమకు ఎటువంటి సంబంధం లేదని అంటున్నట్లు పలువురు రైతులు చెబు తు న్నారు. దీంతో దిక్కుతోచని స్థితిలో పత్తి చెట్లను కుప్పలుగా వేసి నిప్పుపెట్టి నిరసనను తెలిపారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాల కవర్లపై త యారు చేసిన తేదీ గాని, ధర గాని లేదని అంటు న్నారు. నష్టపోయిన పంటకు పరిహారం ఇప్పిం చాలని రైతులు ఆందోళన చేస్తున్నారు. వారిపై పిడి యాక్టును పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఈవిధంగానే తెలంగాణలోని ఖమ్మం, నల్లగొండ, ఆదిలాబాద్ తదితర జిల్లాల్లో నకిలీ విత్తనాలతో రైతాంగం ఆందోళన చెందుతున్నారు. లైసెన్సులు లేకున్నా దళారులు క్వింటాళ్ల కొద్ది విత్తనాలను గోదా ముల్లో నిల్వలు పెట్టుకుని విక్రయాలు జరిపినట్లు రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం సరఫరా చే స్తున్న పత్తి విత్తనాలకన్నా ప్రైవేటు మార్కెట్లో వాటికంటే తక్కువ ధరలకు లభ్యం కావడంతో పలు వురు రైతులు వాటిపైనే మొగ్గు చూపారు. ప్రధాన కంపెనీలకు చెందిన బ్రాండ్ల పేరుతో నకిలీ విత్త నాలను తయారు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. వాటిని తమకు అనుకూలంగా ఉన్న వారి ద్వారా రైతులకు సరఫరా చేయడంతో ఇప్పుడు కాయలు కాయకపోవడంతో అవి నకిలీగా తేలాయి. ఆంధ్ర ప్రదేశ్‌లోని గుంటూరుకు చెందిన కొందరు వ్యక్తులు తక్కువ ధరకు కిలో 150 నుండి 250 రూపా యల వరకు నాసిరకం విత్తనాల కొనుగోలు చేసి వాటిని తెలంగాణలోని కొన్ని షాపుల ద్వారా రైతు లకు సరఫరా చేసినట్లు తెలుస్తోంది. పత్తిని ఎక్కు వగా సాగుచేస్తున్న గద్వాల, అచ్చంపేట్, కల్వకుర్తి, మిర్యాల్, షాద్‌నగర్ తదితర ప్రాంతాల్లోని కొందరు డీలర్ల ద్వారా కొనుగోలు చేసినట్లు రైతులు చెబు తున్నారు. బహిరంగ మార్కెట్‌లో ఎక్కువగా అ మ్ముడు పోయే కంపెనీల పేర్లతో నకిలీ విత్తనాలను ఎక్కువగా సరఫరా చేసినట్లు సమాచారం. సీడ్ వి త్తనాల ప్యాకింగ్ చేసే ఇమ్మేందుకు ప్రభుత్వం నుండి అనుమతులు పొందిన కొన్ని కంపెనీలు త ప్పుడు చిరునామాతో అధికారులు బురిడీ కొట్టిస్తూ నకిలీ విత్తనాలను తయారు చేస్తున్నారు. కొందరు వ్యక్తులు హైదరాబాద్, మహబూబ్‌నగర్, గుంటూ రు, కర్నూల్ వంటి ప్రాంతాలలోని చిరునామాతో ప్యాకింగ్ అండ్ మార్కెటింగ్‌కు అనుమతులు పొందుతున్నారు. ప్రతీ ఏటా నకిలీ విత్తనాల రైతులను నట్టేటముంచుతున్నా వాటిపై అధికార యంత్రాంగం పూర్తిగా దృష్టి సారించక పోవడంతో దాని ప్రభావం పంటలపై తీవ్రంగా చూపుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈవిధంగా పలు జిల్లాల్లో సరఫరా చేసిన నకిలీ పత్తి విత్తనాలతో పంటలు నష్టపోయి రైతన్నలు విల విల్లాడు తు న్నారు. ఆ కంపెనీలు సరఫరా చేసిన నకిలీ విత నాల కారణంగా పత్తి పంటకు పురుగులు, తెగుళ్ల విజృంభించడం రైతాంగాన్ని కలవ రపెడు తున్నాయి. నకిలీ విత్తనాల కారణంగా పత్తి పంటపై ఎర్ర తె గులు, కాయదొలుచు పురుగులు, వార్మ్, బ్లాకర్మ్స్ తదితర క్రిమి కీటకాలు సోకడంతో రైతులు భారీగా నష్టాలను చవిచూడాల్సి వచ్చింది. రాష్ట్రంలోని కా మారెడ్డి, వికారాబాద్, గద్వేల్ తదితర జిల్లాల్లో తెల్ల దోమ బాధ సోకుతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోని వర్షాభావ ప్రాంతాల్లో తెల్ల దోమ వ్యాపించినట్లు పలువురు అంటున్నారు. నకిలీ, నాసిరకం పత్తి విత్తనాలతో పలువురు రైతులు ఆర్థికంగా నష్టపోయి తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇప్పుడు ధరలు కూడా పడిపోవడంతో రైతుల పరిస్థితి దయ నీయంగా తయారైంది.



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ నేతృత్వంలో శుక్రవారం 114 మంది ఎంపిలతో రాష్ట్రపతిని కలిసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతున్న దృశ్యం

జడ్జిలోయా మృతిపై సిట్ దర్యాప్తు జరిపించాలి

రాష్ట్రపతిని కలిసిన 114 మంది ఎంపిలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: సోహ్రాబుద్దీన్ బోగస్ ఎన్ కౌంటర్ కేసువిచారణచేస్తున్న న్యాయమూర్తి జస్టిస్ బిహెచ్‌లోయా మృతిపై ప్రత్యేక దర్యాప్తు కమిటీని నియమించి విచారణచేయించాలని మొత్తం 114 మంది పార్లమెంటు సభ్యులు రాష్ట్రపతి రామ్ నాథ కోవింద్‌ను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ నేతృత్వంలో మొత్తం విపక్ష ఎంపిలందరూ రాష్ట్రపతి కోవింద్‌ను కలిసి లోయా మృతిపై ప్రత్యేక విచారణ జరిపించాలని కోరారు. 2014 నవంబరులో నాగ్‌పూర్‌లో జస్టిస్ లోయా మృతిచెందారని, రాజకీయ పార్టీలు కాంగ్రెస్ పార్టీతోసహా లోయా మృతి మిస్టరీగా ఉందని విమర్శించాయి. 15పార్టీలకు చెందిన 114 మంది ఎంపిలు రాష్ట్రపతికి ఇచ్చిన వినతిపత్రంపై సంతకాలు చేసాయి. రాష్ట్రపతి తమకు సానుకూలంగా స్పందించారని, లోక్‌సభ, రాజ్యసభలనుంచి సైతం ఉన్న సభ్యులు ఆయన మృతిపై ఎంతో అసంతృప్తితో ఉన్నారని రాహుల్ వెల్లడించారు. జడ్జి లోయా మృతి సంఘటనపై సిట్‌ను ఏర్పా టుచేసి ప్రత్యేక దర్యాప్తు జరిపించాలని రాష్ట్రపతిని కోరినట్లు రాహుల్ గాంధీ వెల్లడించారు.సిబిఐ స్పెషల్‌జడ్జి మృతిపై దేశంలో అనేకమందిప్రజల్లో అసంతృప్తి, అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. స్వతంత్ర ప్రతిపత్తితో కూడిన దర్యాప్తు, విచారణ ఈ కేసులో అతీవసరమని భావిస్తున్నట్లు రాహుల్ వెల్లడించారు. కాంగ్రెస్ అంతకుముందు మాట్లాడుతూ సిట్‌లో సిబిఐనుంచి కానీ ఎన్ఐఎనుంచి కానీ అధికారులు ఉండకూడదని కోరింది. ఈకేసులో సరైన దర్యాప్తు లేనిపక్షంలో తమ పార్టీ దేశంలోని ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజల్లోనికి లోయా మృతి కేసును తీసుకువస్తుందని ప్రకటించింది. జస్టిస్ లోయా కుమారుడు ఇటీవలే మీడియా సమావేశంలో మాట్లాడుతూ తన తండ్రి మృతిపై ఎలాంటి అనుమానం లేదని, ప్రకటించిన వెంటనే రాజకీయ పార్టీలు, ఎన్‌జిఒలు, న్యాయవాదులు సైతం ఆకుటుంబాన్ని వేధించవద్దని కోరారు. 21ఏళ్ల అనుజ్‌లోయా మీడియాతోమాట్లాడుతూ జడ్జిలోయా మృతి 2014 డిసెంబరులో సహ జంగానే జరిగిందని, ఇదొక దురదృష్టకర సంఘ టన అని ఇదితమ వ్యక్తిగత విషయమని అన్నారు. జడ్జి లోయా మృతిపై దర్యాప్తుచేయించాలని రెండు పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలయ్యాయి. మోడీ ఆధ్వర్యంలోని ఎన్‌డిఎ ప్రభుత్వంపై విమర్శల దాడిని మరింత ఉధృతంచేస్తూ రాఫెల్ డీల్‌పై రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ తన వైఖరిని ఎందుకు మార్చుకున్నారో చెప్పాలని, ధరల సమాచారం ఇవ్వడంపై ఆమె తన నిర్ణయం మార్చుకున్నారని విమర్శించారు. రాఫెట్‌జెట్‌ల ధరల సమాచారం ఇస్తామని ప్రకటించిన రక్షణమంత్రి ఆమె ప్రకటనను మార్చుకున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు విమర్శించారు. రాఫెట్ జెట్‌ల కొనుగోలుధరలు తమకు అందించాలని కోరుతూ ఒక ప్రశ్నల జాబి తాను కూడా ప్రభుత్వంపై సంధించేందుకు సిద్ధం చేసింది. అయితే ప్రభుత్వం కాంగ్రెస్ అరోపణలను ఖండించింది.

కాంగ్రెస్ మాత్రం 36 రాఫెల్ ఫైటర్ జెట్ విమానాలను కొనుగోలుచేయడంలో భారీ కుంభకోణం చోటుచేసుకుందని, అవినీతిజరిగిందని కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ప్రచారంచేసింది. పార్లమెంటులో రక్షణ మంత్రి మాట్లాడుతూ ఒ ప్పందంప్రకారం రక్షణరంగ సమాచారం కావడంతో జెట్ విమానాల కొనుగోలుధరలు వెల్లడించేందుకు వీలులేదని స్పష్టంచేసారు. అయితే రక్షణ మంత్రిత్వ శాఖపరంగా ప్రభుత్వం రాఫెల్ యుద్ధవిమానాల కాంట్రాక్టు విలువ వెల్లడించాలంటూ చేస్తున్న విమర్శలు సహేతుకం కాదని, ఇంచుమించుగా ఉన్న కొనుగోలు వ్యయాన్ని ఇప్పటికే పార్లమెంటుకు అందచేసామని ప్రకటించింది.

జిఒ 58ను ప్రభుత్వం రద్దు చేయాలి

లేనిపక్షంలో మార్కెట్లను బంద్ చేస్తాం

పెద్దఎత్తున నిరసన వ్యక్తం చేసిన వివిధ మార్కెట్ల వ్యాపారులు



జివో 58ను రద్దుచేయాలని నినాదాలు చేస్తున్న వ్యాపారస్తులు

మలక్‌పేట, జనవరి 9 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జిఒ నెంబర్ 58ను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ చాంబర్ ఆఫ్ అగ్రిట్రేడర్స్ ప్రధానకార్యదర్శి బట్కిరి విద్యానంద్, సల హాదారులు దడువై రాఘవేందర్, దేవర రాజేశ్వర్ కోశాధికారి కొణిజేటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చేగురి వెంకటరమణ, వంజరి వినోద్‌కుమార్, అనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు సిహెచ్ అనంత్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. మలక్‌పేట మహబూబ్‌మాన్షన్ మార్కెట్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ చాంబర్ ఆఫ్ అగ్రిట్రేడర్స్ ఆధ్వర్యంలో మలక్‌పేట మహబూబ్‌మాన్షన్ మార్కెట్, గుడిమల్కపూర్ పూల మార్కెట్, మాదన్నపేట, ఎల్బీనగర్, బోయినపల్లి కూరగాయల మార్కెట్, సికింద్రాబద్ గ్రేయిన్‌మర్చంట్స్ అసోసియేషన్, జింజర్, గార్లిక్, పోటాటో అసోసియేషన్, ఉస్మాన్ గంజ్ టామరిండ్ అసోసియేషన్, హైదరాబాద్ మిర్చి అసోసియేషన్ ప్రతినిధులతో భారీ సమావేశాన్ని నిర్వహించారు. జిఒ 58ను రద్దు చేయాలని పేర్కొంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వ్యాపారులు, కమిషన్ ఏజంట్లపై జిఒ నెంబర్ 58ను జారీ చేయడం జరిగిందని, దీని ద్వారా వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లు లక్షరూపాయల నుంచి రూ.10లక్షల వరకు బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు. గతంలో రూ.1000నుంచి రూ.3వేలు చెల్లించి వ్యాపారాలు నిర్వహించేవారమని, ఇప్పుడు లక్షల్లో బ్యాంకు గ్యారంటీ ఇచ్చి వ్యాపారాలు నిర్వహించాలంటే కష్టంగా మారిందని ఆవేధన వ్యక్తం చేశారు. ఈనామ్‌ను ప్రవేశపెట్టడడంతో మార్కెట్‌కు వచ్చే సరుకు వంద శాతం నుంచి10శాతం తగ్గిందని, రైతులు మార్కెట్‌కు సరుకును తీసుకురావాడానికి భయ పడుతున్నారని, ఇతర మార్కెట్‌లోకి తీసుకువెళ్లేందుకు మొగ్గుచూపుతున్నారని పేర్కొన్నారు. భారతదేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాన ప్రభుత్వం జిఒ 58ను జారీ చేయడం జరిగిందని, కొత్త చట్టాలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వపాలన రైతులు, వ్యాపారులు, ప్రజల సంక్షేమం కోసం ఉండేలా జర గాలన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జిఒ నెంబర్ 58ను రద్దుచేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 160 వరకు వ్యవ సాయ మార్కెట్లు ఉన్నాయని, వాటిలో వ్యాపారస్తులు, కమిషన్‌దారులు మార్కెట్‌లైసెన్సులను తీసుకుని దశాబ్దాల నుంచి వ్యాపారం నిర్వహిస్తున్నారన్నారు. గత 100 సంవత్సరాల నుంచి వ్యాపారాలు జరుగుతున్నాయని తెలిపారు. రైతులకు అప్పులు ఇవ్వడం, ఎరువులు ఇప్పించడం, ఖాళీబస్తాలను కూడా వారికి ఇవ్వడం, రైతులు తమ సరుకులను వ్యవసాయమార్కెట్‌కు తీసుకువస్తే మంచిగిట్టుబాటు ధరకు అమ్మకం చేసి కమిషన్ ఏజెంట్లు రైతులకు డబ్బులను అందజేస్తున్నరని వివరించారు. మార్కెట్‌కు వచ్చే రైతుల బాగోగులను చూస్తూ రైతు సరుకు అమ్మిన వెంటనే ఏరోజుకారోజు నగదునుఅందజేస్తూ రైతులకు చేదోడువాదోడుగా ఉంటూవ్యాపారస్తులు,కమిషన్ ఏజంట్లు సహకరిస్తున్నారన్నారు. రైతులకు ఎప్పుడు నగదును ఎగ్గోటలేదన్నారు. జిఒ 58 రైతులకు, వ్యాపారస్తులకు గాని ఏవిధంగా ఆమోద యోగ్య మైనది కాదన్నారు. ఇటువంటి జిఒ 58, ఈనామ్ చట్టల వల్ల చిన్నవ్యాపారస్తులందరిని మెల్లగా తోలగించి మల్టినేషనల్ కంపెనిలకు అప్పగించే విధంగా కనిపిస్తుందని ఆరోపించారు. ఇప్పటికైన ఈ చట్టలను వెనక్కితీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి చట్టల వల్ల పూలు, పండ్లు, మిరపకాయ,చింతపండు, అపరాలు,పసుపు కమిషన్ ఏజంట్లు, వ్యాపారస్తులు, రైతులు, కూలీలు, భారీగా నష్టపోతారని పేర్కొన్నారు. జిఒ 58ను రద్దు చేసే వారకు ఆందోళన చేస్తామని జంటనగరాలకు చెందిన వివిధ మార్కెట్ల వ్యాపారస్తులతో కలిసి జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేస్తున్నమని తెలిపారు. మార్కెట్ ఫిజు ఒకసారి ఒకశాతం మాత్రమే కట్టాలని తెలిపారు. జిఒ 58 ప్రకారం రూ. 25లక్షల టర్నోవర్ ఉన్నవారికి రూ.5లక్షలు, 25 లక్షల లోపు ఉన్నవారికి రూ.3లక్షలు, కోటి ట ర్నో వర్ ఉన్నవారికి రూ.10లక్షలు బ్యాంకు గ్యా రంటి ఇవ్వమనడం సమాజంకాదని ఆందోళన వ్యక్తం చేశారు.రెన్యూవల్ లైసెన్సు 5సంవ త్సరాలకు ఒక సారి మాత్రమే ఉండేదని, దాన్ని మూడు సంవ త్సరాలకు చేశారన్నారు.

దర ఖాస్తుపత్రం రూ.ఒక రూపాయి ఉండగా దాన్ని రూ.1000 చే యడం సరైందికాదన్నారు. గతంలో ఏలా ఉందో అదేవి ధా నాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. జిఒ 58 ను రద్దు చేయాలని ముక్తకంఠంతో డిమా ండ్ చేశా రు. వ్యాపారస్తులు ఎందుకు రూ.10లక్షల గ్యా రం టి ఇవ్వాలని ప్రశ్నించారు. ప్రతి పర్చేసర్ లైసె న్సులను తీసుకుని దానికి రూ.10లక్షలు, రూ.5లక్షలు గ్యారంటి ఇవ్వమనడం సమంజంసం కాదన్నా రు.

జిఓ 58ను రద్దు చేయకపోతే మార్కెట్లను బంద్ చేస్తాం

ప్రభుత్వం జారి చేసిన జిఒ 58ను రద్దుచేయాలని లేనిపక్షంలో త్వరలో నగరంలోని మార్కెట్ల వద్ద వ్యాపార కార్యకలపాలను నిలిపివేసి బంద్ పాటిస్తామన్నారు.మార్కెట్‌లో వ్యాపారస్తులు, కమి షన్ ఏజంట్లతో చర్చించి భవిష్యత్తు కార్యచరణను ప్రకటిస్తామన్నారు. జిఒ 58ను నిరసిస్తూ ఈ నెల 12వ తేదిన బంద్ చేయడానికి తలపెట్టడడం జరిగిందని, కాని దాన్ని వాయిదా వేయడం జరిగిందని వివరించారు. జిఒ 58తో వేలాది కుటుంబాలు రోడ్డున పడుతాయన్నారు.జిఒ 58ను రద్దు చేసి పాతవిధానాన్ని కొనసాగించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, తూర్పువెంకటరాంరెడ్డి దుగ్గు జగదీష్, వెంకటేష్, చిగుమల్ల శంకర్, సాయిబాబా, కాలేరు శ్రీనివాస్, అనిల్, దడువై ప్రకాష రావుతదితరులు పాల్గొన్నారు.

వ్యాపారస్తుల జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు

జిఒ 58ను రద్దు చేయాలని పేర్కొంటూ జంట నగరాలకు చెందిన వ్యాపారస్తుల అసోసియేషన్లు ఒకత్రాటి మీదకు వచ్చి జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పాడ్డారు. జాయింట్ యాక్షన్‌కమిటీ ఛైర్మన్‌గా దడువై రాఘవేందర్, సలహాదారులుగా తెలుకుంట్ల రామేష్‌గుప్త, గౌతంజైన్, ప్రధాన కార్యదర్శిగా మానిక్‌ప్రభు, ఉపాధ్యక్షులుగా సోమ దేవేందర్‌రెడ్డి, కృష్ణమూర్తి, దేవర రాజేశ్వర్, మల్ల గౌడ్, తాజుద్దీన్, కార్యదర్శులుగా ఏల్లరెడ్డి, కె.రాంరెడ్డి, సుధాకర్, తలసాని శంకర్‌యాదవ్, సుభాష్‌రెడ్డి, బట్కిరి విద్యానంద్, వంజరి వినోద్‌కుమార్, కోశాధికారిగా కొనిజెటి శ్రీనివాస్ నియమితులయ్యారు.

కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయకపోతే నగరాన్ని ముట్టడిస్తాం

సైఫాబాద్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: రాష్ట్రంలో సంవత్సరాలు తరబడి పనిచేస్తున్న రెండు లక్షల 25 వేల మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను తక్షణమే పర్మినెంట్ చేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు భార్య,పిల్లలు, బంధువులతో మొత్తం ఐదు లక్షల మందితో హైదరాబాద్ నగరాన్ని ముట్టడిస్తారని ఆయన హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక గణాంక శాఖ-కాంట్రాక్ట్ సూపర్‌వైజర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మహాసభలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. టిఆర్ఎస్ పార్టీ అదికారంలోకి వస్తే నెల రోజుల్లోగా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిందని, ఈ మ్యానిఫెస్టోను ముఖ్యమంత్రి కెసిఆర్ భగవద్గీతతో పోల్చారని, అధికారంలోకి వచ్చి 45 నెలలు గడిచినా ఇంత వరకు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను భర్తీ చేయకుండా మోసం చేసిందని ధ్వజమెత్తారు. అసెంబ్లీలో చట్టం తీసుకువచ్చి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతోపాటు డైలీవేజ్, పార్ట్‌టైం, ఎన్ఎంఆర్, కాంటీన్‌జెన్స్, టెంపరేరీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఇప్పటికి ఈ ఉద్యోగుల గరిష్ట వయో పరిమితి దాటి పోయిందని వేరే ఉద్యోగాలు వచ్చే అవకాశం లేదని ఈ ఉద్యోగులను ప్రభుత్వం జిల్లా సెలెక్షన్ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని, రిజర్వేషన్లు, రోస్టర్ పద్ధతి కూడా పాటిందని, ప్రతి దశలో ఎంపిక శాస్త్రీయంగా భహిరంగంగా చేశారని, మరోక వైపు క్లీయర్‌గా ఖాళీలు ఉన్నాయని, వీరిని పర్మినెంట్ చే యడం ద్వారా ప్రభుత్వంకు ఎలంటి అదనపు ఆర్థిక భారం పడదని, ఇలాంటప్పడు ప్రభుత్వం ఎందుకు జాప్యం చేస్తున్నదో అర్ధం కావడం లేదని ఆయన అన్నారు. ఈ కాంట్రాక్టు సూపర్‌వైజర్‌లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం రూ.21వేయిలు చెల్లించాలని, టిఎ, డిఎ కూడా ఇవ్వాలని ప్రతి నెల 1వ.తేదీన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఔట్ సోర్సింగ్ విధానం వల్ల థార్డ్ పార్టీ కాంట్రాక్టులు, ఎజెన్సీలు ఉద్యోగులకు సకాలంలో వేతనాలు చెల్లించడం లేదని వారిని మోసం చేసి కోట్లాది రూపాయాలను దోచుకుంటున్నారని, శ్రమ శక్తిని దోపిడి చేస్తున్నారని ఆయన ధ్వజమోత్తారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయకపోతే ఏం ముఖం పెట్టుకుని ఎన్నికల్లో ఓట్లు అడగటానికి వస్తారని ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. సంఘం జాతీయ ఉపాధ్యక్షులు బుజ్జ క్రిష్ణ, నాయకులు భూపేశ్ సాగర్, కోట్ల శ్రీనివాస్, అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్యాం కుమార్, శ్రీనివాస్, నాయకులు ఎండి మన్సూర్, శ్యాం తదితరులు పాల్గొన్నారు. ఆర్.కృష్ణయ్య రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం కార్యదర్శిగా డాక్టర్ సిహెచ్ మృత్యుంజయ రావును నియమించారు.

బిసిలను చైతన్య పరిచేందుకు రౌండ్‌టేబుల్ సమావేశాలు

తెలంగాణ బిసి జాగృతి సంస్థ నేత మురళీకృష్ణ

హైదరాబాద్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త రాష్ట్ర వ్యాప్తంగా బిసిలను చైతన్య పరిచేందుకు నియోజకవర్గాల వారీగా రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామని తెలంగాణ బిసి జాగృతి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.మురళీకృష్ణ అన్నారు. 'మేమెంతో మాకంత' వాట సాధన కోసం అన్ని బిసి కులాలను సంఘటితం చేస్తామన్నారు. అంబర్‌పేట ఆలీకేఫ్ చౌరస్తాలోని తెలంగాణ బిసి జాగృతి కార్యాలయంలో సమావేశం జరిగింది. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కత్తుల సుదర్శన్‌రావు, ఉపాధ్యక్షుడు బోయపల్లి లింగంగౌడ్, కొండూరి బాలస్వామితో కలిసి ఆయన సమావేశ వివరాలను వెల్లడించారు. రాష్ట్ర జనాభాలో 54శాతం జనాభా కలిగిన బిసిలకు 119 అసెంబ్లీ స్థానాల్లో 19 మంది మాత్రమే ఎమ్మెల్యేలు ఉండడం అన్యాయమని అన్నారు. జనాభా నిష్పత్తి ప్రాతిపదికన సామాజిక న్యాయం సాధించుకోవడమే ధ్యేయంగా బిసిలను చైతన్యం చేయనున్నామని చెప్పారు.సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో బిసిలపై స్వారీచేస్తూ వెనుకబడిన వర్గాలుగా చిత్రీకరిస్తున్న అగ్రకులాల ఆదిపత్య దురహంకారాన్ని నియోజకవర్గాల వారీగా ఈనెల చివరి వారం నుండి నిర్వహించే రౌంట్ టేబుల్ సమావేశాల్లో ప్రశ్నిస్తామని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో బిసి బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో 50శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్ర ప్రభుత్వంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని, విద్య, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్ తొలగించాలని ఈ సమావేశాల్లో నినదిస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కార్పొరేషన్లకు నిధులు, విధులు కేటాయించాలని, రాష్ట్రంలో 25వేల కోట్లతో బిసి సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయాలని మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిసి జాబితాలో ఉన్న అన్ని కుల సంఘాలకు, 5ఎకరాల చొప్పున స్థలాలు, ఆయా కులాల భవన నిర్మాణాలకు 10 కోట్ల చొప్పున నిధులు కేటాయించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంస్థ సంయుక్త కార్యదర్శి పుట్ట యాదగిరి, కార్యదర్శులు పాతకోట మహేష్, వేణుగోపాలచారి, ప్రతినిధులు పాతకోట అంజయ్య, రాజు, విజయ్ పాల్గొన్నారు.

అమెరికా గ్రీన్‌కార్డుల జారీలో లాటరీ విధానం ఇక బంద్

అన్నిటా దిబెస్ట్‌గా ఉన్న వలసలకే గ్రీన్‌కార్డు



అవెరికా అధ్యక్షుడు ట్రంప్

వాషింగ్టన్,ఫిబ్రవరి9,ప్రభాతవార్తగ్రీన్‌కార్డుల జారీలో ఇప్పటి వరకూ అమలులో ఉన్న లాటరీ విధానానికి అమెరికా స్వస్తి పలికింది.

ఈ విధానం వల్ల అత్యు న్నత నైపుణ్యం కలిగి హెచ్1బి వీసాకలిగి ఉండి కూడా అమెరికాలో స్థిరపడాలి అనుకొనే వారికి ఇ బ్బందిగా ఉండేది. ఏడాదికి 50వేల గ్రీన్‌కార్డులు లాటరీ విధానం వల్ల ఎంపిక చేస్తుండటంతో స్కిల్డ్ వర్కర్లే ఎక్కువగా నష్టపోతున్నారు. ఇటీవల ట్రంప్ ప్రభుత్వం వీసాలు, గ్రీన్ కార్డుల జారీ విషయంలో కఠిన నిబంధనలను తీసుకువచ్చిన నేపథ్యంలో లాటరీ విధానాన్ని రద్దుచేయాలని గతంలోనే నిర్ణయించింది. అయతే శుక్రవారం నాడు ట్రంప్ ప్రభుత్వం అధికారికంగా లాటరీ విధానాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. వీసాల జారీ విషయంలో లాటరీ విధానానికి స్వస్తి పలకాల్సిన సమయం ఆసన్నమైందని ట్రంప్ తన అధికారిక ట్విట్టర్‌లో శుక్రవారం పోస్టింగ్ చేసారు.

అమెరికన్లను అన్ని విధాలుగా బలపరిచేందుకు ఈ నిర్ణయం దోహద పడుతుందని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. వైట్‌హౌస్ డిప్యూటీ ప్రెస్ కార ్యదర్శి రాజ్ షా మీడియాతో మాట్లాడుతూ... వివిధ మతాలకు, జాతులతో సంబంధంలేకుండా అత్యుత్తమ నైపుణ్యం కలిగిన విదేశీయులే అమెరికాలో అడుగుపెట్టాలని ట్రంప్ ఆకాంక్ష అని, చట్టబద్ధమైన వలసలలనే ప్రోత్స హించాలని ఆయన అభిమతమని అన్నారు.వివిధ మతాల వారు అమెరికాలోకి రావచ్చని అయితే వారు అన్నింటిలో దిబెస్టుగా ఉండాలన్నదే ట్రంప్ ప్రయత్నమన్నారు. అందుకే వాసా విధానంలోనూ, గ్రీన్‌కార్డులలోనూ తదనుగుణ మార్పులు చేసారని అన్నారు.

హైదరాబాద్‌లో డ్రగ్స్ పట్టివేత ముగ్గురు విదేశీయులు అరెస్ట్



పట్టుబడిన డ్రగ్స్‌తో విదేశీయులు

పంజాగుట్ట, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త: నగరంలో డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఓ ముగ్గురు నేజీరియన్ దేశస్థులను వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమా వేశంలో టాస్క్‌ఫోర్స్ డిసిపి పి.రాధా కృష్ణారావు నిందితుల వివరాలు వెల్లడించారు. సియర్రా లియోన్ దేశానికి చెందిన అనాల్డ్ మార్టియన్స్ డోన్‌లాక్ అలియాస్ అనాల్డ్ (28), నైజిరియాకు చెందిన ఒకరియే జాన్ చుక్వ (26), ఓర్జి ఫిలిప్ కెలిచుక్వ (27)లు స్టడీ వీసాపై నగరానికి వచ్చి గత కొన్నేళ్ళుగా నగరంలోని బంజారాహిల్స్ ప్రాం తంలో ఓ అపార్టమెంట్‌లో ఫ్లాట్ అద్దెకు తీసు కున్నారు. అయితే వీరంతా నైజిరియా నుంచి నగరంలోని అవసరమైన వారికి కొకైన్, హెరా యిన్ డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నారు. నింది తుల్లో ఒక రియే జాన్ చుక్వ గతంలో డ్రగ్స్ సరఫరా చేస్తూ రాచకొండ కమీషనరేట్ పరిధిలో పట్టుబడి జైలుకు వెళ్ళి బేయిల్‌పై విడుదలయ్యాడు. శుక్రవారం వీరంతా డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు టాస్క్‌ఫోర్స్ సిబ్బందికి సమాచారం అందడంతో వలపన్ని నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి 20 గ్రాముల కొకైన్, 3గ్రాముల హెరా యిన్ డ్రగ్, 2 పాస్ పోర్టు, 11 సెల్‌ఫోన్‌లు స్వా దీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు డిసిపి తెలిపారు.

మాల్దీవుల అధ్యక్షుడిని తప్పుపట్టిన ఐక్యరాజ్యసమితి

మాల్దీవులలో మారని స్థితి..నలుగురు విదేశీ జర్నలిస్టుల అరెస్టు
ఏజెన్సీ ఫ్రాన్స్ ప్రెస్‌కు చెందిన ఇద్దరు భారతీయ విలేకరుల అరెస్టు
గుడ్డిగా ప్రవర్తిస్తున్నారు.. రాజ్యాంగాన్ని కాలరాస్తున్నారు

న్యూయార్క్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: మాల్దీవులలో అధ్యక్షుడు అబ్దుల్లా యమున్ ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని విధించటాన్ని గురువారం ఐక్య రాజ్య సమితి తప్పు పట్టింది. ఐక్యరాజ్యసమితి జెనరల్ సెక్రెటరీ ఆంటోనియో గుటెర్రెస్ తరుపున సమితి రాజకీయ వ్యవహారాల విభాగానికి చెందిన ఉప కార్యదర్శి మిరోస్లావ్ జెన్కా మీడియాతో మాట్లాడుతూ...ప్రజల సంక్షేమాన్ని భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అధ్యక్షుడు రాజ్యాంగాన్ని అనుసరించి నడుచుకోవాలని అన్నారు. తక్షణం ప్రజలకు న్యాయ మార్గాలను తగిన రక్షణ కల్పించాలని, ప్రభుత్వం చట్టాలను రాజ్యాంగాన్ని అనుసరించాలని అప్పుడే సమస్యకు పరిష్కారం కనుగొనేందుకు అవకాశం చిక్కుతుందన్నారు. అయితే బుధవారమే ఐరాస మాల్దీవుల సమస్యపై స్పందించింది. ఐరాస మానవహక్కుల విభాగం కమీషనర్ జెయిద్ రాజాద్ అల్‌హుసేన్ మాల్దీవుల అధ్యక్షుడిని తీవ్రంగా తప్పు పట్టారు. రాజ్యాంగ విలువలకు కట్టుబడకుండా గుడ్డిగా తన నిర్ణయాలను అమలు చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలకు గ్రహణం పట్టిస్తున్నారని విమర్శించారు. వెంటనే ఎమర్జెన్సీని ఎత్తివేసి ప్రజాస్వామిని పునరుద్ధించాలని మాల్దీవుల అధ్యక్షుడికి



సూచించారు. అయితే ఆయన నుండి స్పందన కర్వైంది. గురువారం జెనరల్ సెక్రెటరీ ఆఫీసు నుండి అబ్దుల్లా యమున్‌ను తప్పుపడుతూ అధికారికంగా ప్రకటన వెలువడింది. వెంటనే ప్రజాస్వామ్యాన్ని పునరుద్దించాలని కఠినంగా సూచించారు. పార్లమెంటును , సుప్రీంకోర్టును ముప్పు...

సైన్యం అధీనంలోకి తీసుకోవటం మాల్దీవులలో రాజ్యాంగం అమలు అవ్వటంలేదని తెలుస్తోందని అన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అన్నారు. ముస్లిం, అరబ్ దేశాలనుండి కూడా యమున్ తీరుపై విమర్శలు వస్తున్నాయి.

మాల్దీవులలో మారని స్థితి

దేశంలో ఎమర్జెన్సీ విధించి ప్రజాస్వామ్యానికి గ్రహణం పట్టించిన అధ్యక్షుడిపై ప్రపంచ వ్యాప్తంగా విమర్శలు వస్తున్నా యమున్ తీరు మారలేదు. శుక్రవారం ఏజెన్సీ ఫ్రాన్స్ ప్రెస్‌కు చెందిన నలు గురు విదేశీ జర్నలిస్టులను పోలీసులు అరెస్టు చేసారు. అందులో ఇద్దరు భారతీయులు ఉన్నారు. అమృతసర్‌కు చెందిన మోనీ శర్మా, లండన్‌కు చెందిన అతిష్ రాజివ్ పటేల్ అక్కడ పరిస్థితిని తెలుసుకోవడానికి వెళ్లగా సైన్యం, పోలీసులు అదుపులోకి తీసుకుంది. అక్కడి పార్లమెంటు సభ్యుడు ఆలీ అజార్ మాట్లాడుతూ మాల్దీవులలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని, ప్రతికా స్వేచ్ఛను హరించారని అన్నారు. దేశంలో అధ్యక్షుడికి వ్యతిరేకంగా ఉన్న కొన్ని పత్రికలను, టీవీ ఛానళ్లను ప్రభుత్వం మూసివేయిస్తోందని తెలిపారు. భారత్‌పై చైనా ఆక్రోశం ఐక్యరాజ్య సమితి, అమెరికాతో సహా మాల్దీవులలో సమస్య పరిష్కారానికి భారత్ పూనుకుంటుందని ప్రత్యక్షంగా పరోక్షంగా సూచించటంపై చైనా తన అక్క సును వెళ్లగక్కింది. దక్షిణ ఆసియా ప్రాంతంలో దోక్లాం లాగా మాల్దీవుల తాయారు అవ్వాలని చైనా భావించటంలేదని చైనా విదేశాంగ అధికార ప్రతినిధి బీజింగ్‌లో అన్నారు. భారత్ మాల్దీవులకు పంపేందుకు తన సైన్యాన్ని సిద్ధంగా ఉంచింది అన్న వార్తలు వస్తున్నాయని అందుకే ఎవ్వరి కప్పుడు భారత్‌ను నం ప్రదిస్తున్నామని ప్రతినిధి చెప్పారు. ఇప్పటికే మాల్దీవులలో ప్రతి పక్షపార్టీలు భారత్ సహాయాన్ని కోరాయి. దేశా ధ్యక్షుడు ఆయన అధికార పార్టీ సంక్షోభ పరి ష్కారానికి చైనా,సౌదీ అరేబియా సహకారాన్ని కోరాయి. మాల్దీవులలో ఈ రెండు దేశాలే ఎక్కువ శాతం పెట్టుబడులు పెట్టాయి. ఈ నేపథ్యంలో భారత్ మాల్దీవుల సమస్యలో కల్పించుకోకుండా చైనా ఏదో విధంగా అడ్డుకొనే ప్రయత్నం చేస్తోంది

మాది కొత్త రాష్ట్రం, ఎక్కువ కేటాయింపులు కావాలి
కేంద్ర 15వ ఆర్థిక సంఘంతో మంత్రి ఈటల భేటీ



కొత్తరాష్ట్రానికి నిధులు ఎక్కువ అవసరం అవుతాయని 15వ ఆర్థిక సంఘానికి విజ్ఞప్తి చేస్తున్న ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి9: తెలంగాణ లాంటి కొత్త రాష్ట్రాలకు నిధులు ఎక్కువ అవసరం అవుతాయని, ఎక్కువ కేటాయింపులు ఉండేలా చూడాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ కేంద్ర 15వ ఆర్థిక సంఘానికి విజ్ఞప్తి చేశారు. మిషన్ భగీరథ,మిషన్ కాకతీయ, షాదీ ముబారక్ చేపడుతూ, భారీ నీటిపారుదల ప్రాజె క్టులు నిర్మిస్తున్న తెలంగాణకు కేటాయింపుల విష యంలో కేంద్ర బడ్జెట్‌లో నష్టం జరిగిందని వివ రించారు.ప్రొగ్రెసివ్ స్టేట్స్ విషయంలో ఆర్థిక సంఘం తగిన సిఫార్సులు చేయాలని కోరారు. ఎన్‌కె సింగ్ అధ్యక్షతన ఏర్పడిన 15వ ఆర్థిక సంఘం శుక్రవారంనాడు హైదరాబాద్‌లో దక్షిణాది రాష్ట్రాల ఆర్థిక శాఖ ముఖ్య అధికారులతో సమా వేశం అయింది. మహారాష్ట్రతో పాటు దక్షిణాది రాష్ట్రాల అధికారులందరూ ఈ సమావేశానికి హాజ రయ్యారు. మర్రిచెన్నారెడ్డి హెచ్‌ఆర్‌డి ఇన్‌స్టి ట్యూట్‌లో జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రతిపాదనలను ఆర్థిక శాఖ అధికారులు అందజేశారు. ఈ బృందానికి ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ హాజరయ్యారు. తెలంగాణ లాంటి కొత్త రాష్ట్రాలకు నిధులు ఎక్కువ అవసరం అవుతుందని ఎక్కువ కేటాయింపులు జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, షాదీ ముబారక్, భారీ నీటిపారుదల ప్రాజెక్టు నిర్మిస్తున్న తెలంగాణ బడ్జెట్ కేటాయింపుల విషయంలో నష్టం జరిగిందని ప్రొగ్రెసివ్ స్టేట్స్ విషయంలో ఆర్థిక సంఘం తగిన సిఫార్సులు చేయాలని కోరారు. ఎన్‌కె సింగ్ అధ్యక్షతన 15వ ఆర్థిక సంఘం అక్టోబర్ 30,2019లోపు రిపోర్టును సమర్పించ నున్న నేపథ్యంలో ఈ సమావేశం జరిగింది. శుక్రవారంనాడు జరిగిన సమావేశానికి 15వ ఆర్థిక సంఘం కార్యదర్శి అరవింద్ మెహత అధ్యక్షత వహించారు. మార్చి 15 లోపు రిపోర్ట్స్ అన్నీ ఇవ్వాలని కోరారు.

భారత్ యువతపై ఐసిస్ సరికొత్త వ్యూహం

తాజాగా మహిళలను పెళ్లి పేరిట వంచించి సెక్స్ బానిసలుగా మార్చేందుకు ఎత్తుగడలు

హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త : మధ్య ఆసియాతో పాటు యూరప్‌లోని అనేక దేశాలలో మారణ హోమం, వరుస విధ్వంసాలు సృష్టిస్తూ ఆయా దేశాలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న ఇస్లామిక్ స్టేట్స్ (ఐసిస్) ఉగ్రవాదులు ఇండియాలో యువతను ఆకర్షించేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరించసాగింది. నిన్నటి వరకు ఇక్కడి యువతను ఉగ్రవాదం వైపు మళ్లించేందుకు యత్నించిన ఐసిస్ తాజాగా భారత్‌కు చెందిన మహిళలను పెళ్లిళ్ల పేరిట వంచించి సెక్స్ బానిసలుగా మార్చేం దుకు ఎత్తుగడలు వేయసాగింది. కేరళలో ఓ యువకుడు మరో మతానికి చెందిన యువతిని ప్రేమ పేరుతో తన మతంలోకి మార్పించి పెళ్లి చేసుకుని ఆనక ఆమెను దుబాయ్‌కు తీసుకు వెళ్లి సెక్స్ బానిసగా మార్చి సిరియాలోని ఐసిస్ ఉగ్రవాదులకు అప్పగించేందుకు చేసిన కుట్ర వెలుగు చూడడం దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది.దీనిపై ఒక్కసారిగా అప్రమత్తమైన కేంద్రం ఈ తరహా ఘటనలపై నిరంతరం ఆరా తీస్తూ వుండాలని అన్ని రాష్ట్రాలను హెచ్చరించింది. ఇండియాలో ఐసిస్ కోసం ఓ మహిళను సెక్స్ బానిసగా మార్చేందుకు జరిగిన కుట్ర ఇదే మొదటిది కావడంతో దీనిపై ఓవైపు కేరళ పోలీసులతో పాటు మరో వైపు జాతీయ దర్యాప్తు సంస్థ (నియా) విచారణ చేబట్టాయి. ఈ కేసులో బాధితురాలి భర్త రియాజ్‌ను కేరళ పోలీసులు ఇప్పటికే అరెస్టు చేయగా ఇటువంటి ఘటనలు ఏమైనా జరిగాయా..? అన్న కోణంలో నూ విచారణ జరుగుతోంది.ఐసిస్ ఉగ్రవాద సంస్థ గురించి అందరికి తెలిసిందే. సిరియా, ఇరాక్‌లలోని కొంత భూభాగాన్ని ఆక్రమించి దాని కేంద్రంగా పనిచేస్తున్న ఐసిస్ నాటో దళాల దాడికి పతనావస్థలో వున్నా ఇతర దేశాల్లో తమ సంస్థ కార్యకలాపాలను విస్తరించేందుకు నిరంతరం ప్రయత్నిస్తూనే వుండడం నిఘా వర్గాలను ఆశ్చర్యానికి గురిచేయసాగింది. సిరియా, ఇరాక్‌లలో వరుస దాడులతో చాలా భూభాగం కోల్పోయిన ఐసిస్ తన తదుపరి స్థావరాన్ని ఆఫ్ఘనిస్తాన్‌కు మార్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు వార్తలు రాసాగాయి . ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ సరిహద్దుల్లో గల తాలిబన్ల అడ్డాలను తమ స్థావరాలుగా మార్చుకునేందుకు ఐసిస్ కొంత కాలంగా ప్రయత్నిస్తుండడం గవనార్హం. ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్‌లలో ఇప్పటికే తాలిబన్లు నిత్యం మారణ హోమం సృష్టిస్తుండడం రెండు దేశాలకు మింగుడు పడని అంశంగా మారింది. ఓవైపు ఆఫ్ఘనిస్తాన్‌లో దాడులకు యత్నిస్తున్న ఐసిస్ మరోవైపు భారత్‌లో వేళ్లూనుకునేందుకు ఐదేళ్లుగా ప్రయత్నాలు చేస్తూనే వున్నా నిఘా వర్గాల అప్రమత్తత వల్ల ఆ కుట్రలు భగ్నమవుతూనే వున్నాయి.ఇండియాలో వరుస దాడులకు, భారీ పేలుళ్లకు, అంతకు మించిన మారణ హోమాన్ని సృష్టించేందుకు ఐసిస్ అనేక రకాల కుట్రలు చేసిందని చెప్పాలి. ఇందుకోసం ఇక్క డి యువతనే సాధనాలుగా ఎంచుకోవడం విశేషం. ఈ క్రమంలోనే మొదట ఇండియాలోని కొన్ని ప్రాంతాలను ఐసిస్ ప్రత్యేకంగా టార్గెట్ చేసు కుని ఒక వర్గం యువత ను వలలో వేసుకునేందుకు అనేక ఎత్తుగడలను వేసింది. ఈ క్రమంలో ఐసిస్ కొంతమేర విజయం సాధించిందనే చెప్పాలి. ఐసిస్ మాయలో పడి దేశ వ్యాప్తంగా పలు నగరాలకు చెందిన వెయ్యి మంది వరకు యువతీ యువకులు ఐసిస్‌లో చేరేందుకు సిరియా వెళ్లారని నిఘా వర్గాలకు అందిన సమాచారం తేటతెల్లం చేసింది. ఇందులో 20 మంది వరకు యువకులు సిరియా అంతర్యుద్ధంలో మరణించగా ఇంకొందరు అఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్‌లో జరిగిన పోరులో చని పోయారు. ఇలా చనిపోయిన వారిలో హైదరాబాద్, కేరళ, ముంబాయికి చెందిన వారు వున్నట్లు తేలింది. ఇదే సమయంలో కొందరు యువకులను ఐసిఎస్‌లో చేరేందుకు వెళుతుండగా దేశంలోని పలు ప్రాంతాల్లో గల విమానా శ్రయాలలో పోలీసులు పట్టుకుని వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఇలా తిరిగి వచ్చిన వారిలో కొందరు తల్లిదండ్రుల కు చెప్పకుండా మళ్లీ ఐసిస్‌లో చేరేందుకు వెళ్లిన వారు కూడా వున్నారు. వీరిలో కేరళకు చెందిన వారే అధికంగా వున్నట్లు నిఘా వర్గాలు తేల్చాయి. ఇతర దేశాలతో పోలిస్తే ఇండియాలో వేరే దేశాలకు చెందిన వారిచేత ఉగ్రవాద దాడులు చేయించడం అంత సులువైనది కాదని ఐసిస్ గతంలోనే గ్రహించింది. గతంలో ఒకసారి సిటీ టాస్క్‌ఫోర్స్ కార్యాలయంపై పాకిస్తాన్ దేశానికి చెందిన లష్కర్ ఏ తొయిబా అనే ఉగ్రవాద సంస్థ బంగ్లాదేశ్‌కు చెందిన దాలిన్ అనే ఆత్మాహుతి సభ్యుడి చేత జరిపిన దాడి సఫలం కాక పోవడం ఇందుకు ఒక ఉదాహరణగా ఐసిస్ గ్రహించినట్లు నిఘా వర్గాల వద్ద సమాచారం వుంది. టాస్క్‌ఫోర్స్ కార్యాలయంపై జరిగిన ఆత్మాహుతి దాడిలో పెద్ద ఎత్తున పోలీసులను బలిగొనాలని లష్కర్ ఏ తోయిబా భావించగా సత్యనారాయణ అనే హోంగార్డు ధైర్యం చేసి సదరు ఆత్మాహుతి సభ్యుడిని అడ్డుకోవడ ంతో పెద్ద ముప్పు తప్పింది. ఈ ఘటనలో హోంగార్డు తన బలిదానంతో అనేక మంది పోలీసు అధికారులను కాపడగా దాడికి వచ్చిన ఆత్మాహుతి సభ్యుడు దాలిన్ కూ డా బలయ్యాడు. ఇండియాలో ఇప్పటి వరకు పాకిస్తాన్ ప్రేరేపిత ఐఎస్ఐ అనుబంధ సంస్థ లష్కర్ ఏ తోయిబా జరిపిన తొలి ఆత్మాహుతి దాడి ఇదే కావడం గమనార్హం. ఈ దాడిని నిలువరించడంలో పోలీసు శాఖ సఫలం కావడం ఇండియాలో వరుస దారుణాలకు పాల్పడేందుకు యత్నించిన, యత్నిస్తున్న ఉగ్రవాద సంస్థలకు ఇప్పటికీ మింగుడు పడడం లేదని చెప్పాలి. ఈ దాడిలో పాల్గొన్న బంగ్లాదేశ్‌కు చెందిన ఆత్మాహుతి సభ్యుడు దాలిన్‌కు భాష సమస్య కారణంగా తన లక్ష్యాన్ని పూర్తి చేయ లేక పోయాడని ఐఎస్ఐ అనుబంధ ఉగ్రవాద సంస్థలు చాలా సందర్భాలలో పేర్కొన్నాయి. ఈ ఘటన తరువాతే ఇండియాలో విధ్వంసం సృష్టించాలని ప్రయత్నిస్తున్న ఉగ్రవాద సంస్థలు ఇక్కడి యువతను సాధనాలుగా ఎంచుకోవాలని నిర్ణయించి ఆ మేరకు చాలా వరకు ఫలితాలు సాధించసాగాయి. ఈ క్రమంలోనే గోకుల్‌చాట్, లుం బినీ పార్క్ వరుస బాంబు పేలుళ్లు, దిల్‌సుక్‌నగర్ జంట బాంబు పేలుళ్లు, అంతకు ముందు జరిగిన దిల్‌సుక్‌నగర్ సాయిబాబా దేవాలయం వద్ద జరిగిన బాంబు పే లుడు జరిగాయి. ఈ పేలుళ్లలో విదేశీ సంస్థల హస్తం వున్నా పేలుళ్లకు కారకులు మాత్రం ఇక్కడి యువతే కారణంగా వుండడం గమనార్హం. ఇప్పుడు ఇదే వ్యూహాన్ని అమలు చేయాలని ఐసిస్ భావిస్తూ ఇక్కడి యువతను ఆకర్షించేందుకు సరికొత్త ఎత్తుగడలను అనుసరించసాగింది. ఈ క్రమంలోనే ఇంటర్నెట్, సామాజిక మాధ్యమాలను తనకు అనుకూలంగా ఐసిస్ మలచుకోసాగింది. ఇంటర్నెట్ ద్వారా కొందరు యువకులు ఐసిస్‌లో చేరేందుకు ప్రయత్నించి పోలీసులకు దొరికిపోగా ఇంకొందరు చివరి ని మిషంలో పారిపోయారు.

ఇలా దొరికి పోయిన వారిలో హైదరాబాద్, ముంబాయి, కేరళకు చెందిన వారు వున్నారు. ఇంటర్నెట్‌లో యువకులను ఆకర్షించి వారిని ఉగ్రవాదులగా మా ర్చాలని ఐసిస్ లక్ష్యం. ఇక్కడ లభించే పేలుడు పదార్థాలతోనే విధ్వంసాలకు పాల్పడాలని కూడా ఐసిస్ వ్యూహం. అయితే ఈ విషయంలో ఐసిస్ కుట్రలను పోలీసులు తిప్పికొడుతూనే వున్నారు. ఇప్పటి వరకు కొన్ని



ప్రాంతాల యువకులే ఐసిస్ వైపు ఆకర్షించబడగా తాజాగా ఈ జాబితాలో ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్‌కు చెందిన యువత కూడా చేరింది. 2016 మే నెలలో ఉత్తరప్రదేశ్‌లో జరిగిన ఓ ఘటనలో ఐసిస్ హస్తం వెలుగు చూడగా దీనికి కారకుడైన ఆ సంస్థ ఉగ్రవాదిని పోలీసులు కాల్చి చంపారు. ఇక మధ్యప్రదేశ్‌లో ఓ రైలులో సంభవించిన బాంబు పేలుడుకు కూడా ఐసిస్ ఉగ్రవాద సంస్థ కారణమని తేలింది. ఈ రైలులో బాంబు అమర్చిన విషయాన్ని, ఆ తరువాత పేలుడు జరిగిన తీరును షూటింగ్ చేసిన ఉగ్రవాదులు వీటిని సిరియాలోని ఐసిస్ ప్రధాన కార్యాలయానికి పంపడం సంచలనం రేపింది. ఈ ఘటనల తరువాత ఐసిస్ కార్యకలాపాలపై కేంద్రం మరింత నిఘా పెంచింది.

తాజా ఎత్తుగడ...మహిళలను పెళ్లి పేరిట వంచించి సెక్స్ బానిసలుగా మార్చడం

ఐసిస్ తాజా ఎత్తుగడలు ఏమిటంటే మహిళలను పెళ్లి పేరిట వంచించి ఆనక వారిని గల్ఫ్ దేశాలకు తీసుకువచ్చి కొన్ని రోజుల తరువాత సెక్స్ బానిసలుగా మార్చడం. ఈ క్రమంలో తొలిసారిగా కేరలకు చెందిన ఓ యువతి ఐసిస్ సానుభూతిపరుడి చేతిలో చిక్కుకుని చివరి నిమిషంలో బయట పడడం సంచలనం రేపింది. గుజ రాత్‌కు చెందిన ఓ యువతి కేరళకు వలసవచ్చింది. అనంతరం అక్కడ కాలేజీలో చదువుతున్న సమయంలో ఓ యువకుడితో ప్రేమలో పడింది. అనంతరం ఆ యువ కుడు పక్కా పథకంలో తనతో ఆ యువతి సన్నిహితంగా వున్న సమయంలో ఫోటోలు తీసి బ్లాక్ మెయిల్ చేసి, మతం మారేలా చేసి వివాహం చేసుకుని, గల్ఫ్ దేశా లకు తీసుకు పోయాడు. అక్కడ తన భార్యను రియాజ్ అనే యువకుడు ఐసిస్‌కు సెక్స్ బానిసగా మార్చేందుకు సిద్ధమవగా ఆ యువతి చివరి నిమిషంలో తప్పించుకుని ఇండియాకు వచ్చి పోలీసులను ఆశ్రయించింది. ఈ కేసులో రి యాజ్‌ను పోలీసులు అరెస్టు చేసి విచారిస్తున్నారు.

10లక్షలు దాటిన కెటిఆర్ ట్విట్టర్ ఫాలోయర్స్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధిహైదరాబాద్,ఫిబ్రవరి9: రాష్ట్ర ఐటీ,మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ట్విట్టర్‌లో దూసుకుపోతున్నారు. సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టి ్వట్టర్‌లోకి అడుగుపెట్టిన మంత్రి కెటిఆర్ సోషల్ మీడియా వేదికగా అనతికాలంలోనే ఎంతో ప్రజాదరణ చూరగొన్నారు. సమస్యలు తెలిసిన వెంటనే ఆయన స్పందించడంతో నెటిజన్లు కెటిఆర్ ఫోలోవర్స్‌గా మారిపోతున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి కెటిఆర్ ట్విట్టర్ అకౌంట్ ఒక మిలియన్ ఫాలోవర్స్‌ను క్రాస్ చేసింది. నిత్యం ప్రజా సమస్యలను పరిష్కారంతో బీజీగా ఉండే మంత్రి కెటిఆర్ టి ్వట్టర్ వేదికగా నెటిజన్లకు దగ్గరయ్యారు. సమస్యల గురించి ఎవరైనా ట్విట్టర్‌లో పోస్ట్ చేస్తే ఆయన వెంటనే ఆ పోస్టుకు స్పందిస్తారు. సమస్య పరిష్కారం కోసం తన దైన శైలిలో కృషి చేస్తారు. అధికారులను అప్రమత్తం చేయడంతో పాటు సమస్య పరిష్కారం కాగానే దానికి సంబంధించిన ఫోటోలను ఆయన టి ్వట్టర్‌తో పోస్ట్ చేస్తారు. ఆయన స్పందనకు అబ్బురపడిన నెటిజన్లు కెటిఆర్‌ను ఫాలో అవ్వడం మొదలు పెట్టారు. పదుల సంఖ్యలో మొదలైన కెటిఆర్ ఫాలోవర్సు ఇప్పుడు లక్షలకు చేరుకుంది. సమస్య ఏదైనా కెటిఆర్ స్పందన మాత్రం తక్షణమే ఉంటుంది. కరీంనగర్‌లో ఒక విద్యార్థికి ఆరోగ్య సమస్యల గురించి పోస్ట్ చేయగానే ఎక్కడో విదేశాల్లో ఉన్న కెటిఆర్ ఆ పోస్ట్‌కు స్పందించారు.ఆ బాలుడికి కావాల్సిన సాయం చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఫారిన్‌లో ఎంతో బిజీగా ఉన్న కెటిఆర్ క్షణాల్లో సమస్య పరిష్కారానికి కృషి చేయ డంతోనే నెటిజన్లు ఫిదా అయిపోతున్నారు. అందుకే మంత్రి కెటిఆర్ ఫాలోవర్స్‌గా మారిపోతున్నారు. ఇక గ్రేటర్ హైదరాబాద్‌లో అనాధ వృద్ధురాలి సంఘటనపై కూడా కెటిఆర్ స్పందనకు నెటిజన్లు సలాం కొట్టారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఒడిశాకు చెందిన ఓ యువతి శస్త్ర చికి త్సకు సాయం అందించారు. ఒడిశాకు చెందిన రశ్మిత హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తుంది. ఆమె బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. చికిత్సకు ఏడు లక్షలు ఖర్చవుతుందని రశ్మిత అంత ఖర్చు భరించలేదని, ఆమెకు సాయం చేయాల్సిందిగా ఆమె స్నేహితుడు మంత్రి కెటిఆర్‌కు, ఒడిశా ప్రభుత్వానికి ట్విట్ ్టర్‌లో విజ్ఞప్తి చేశాడు. అయితే సొంత రాష్ట్రం ఆదుకోకపోయినా ఆమె వైద్యానికి సాయం చేసి కెటిఆర్ ఔదర్యాన్ని చాటుకున్నారు. మొత్తంగా కెటిఆర్ ట్విట్టర్ అకౌంట్ ఫిర్యాదుల బాక్స్‌గా మారిపోయింది.

మొదట్లో తన పర్యటన వివరాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియచెప్పేందుకు వారధిగా ట్విట్టర్ అకౌంట్‌ను కెటిఆర్ వాడుకున్నారు. రాను రాను కాస్త ఇది కాస్త సమస్యల పరిష్కార వేదికగా మారింది. హైద రాబాద్‌తో పాటు రా ష్ట్రంలోని 31 జిల్లాల్లో ఎవరికి ఏ కష్టమొచ్చినా, ఏ సాయం కావాల్సి వచ్చినా కెటిఆర్ ట్విట్టర్‌కు చిన్న మెసేజ్ పంపిస్తే చాలు సమస్య పరిష్కారం అయినట్లేనని నెట్టి జన్లలో నమ్మకం వచ్చింది.

రియాల్టీ రంగాన్ని కేంద్రం ప్రోత్సహించాలి: కెటిఆర్

మాదాపూర్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్తప్రపంచంలో మరెక్కడాలేని విధంగా రాష్ట్రంలో ఇండస్ట్రియల్ పాలసీని ప్రవేశపెట్టి విజయవంతంగా కొన సాగిస్తున్నామని ఐటి, పురపాలక శాఖ మంత్రి కల్వ కుంట్ల తారకరామారావు పేర్కొన్నారు. మాదాపూర్‌లోని హెచ్‌ఐసిసిలో శుక్రవారం ఆయన 'క్రెడాయ్ యూత్‌కాన్-2018' సదస్సును ప్రారంభించారు. ఈసందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక విధానం ప్రపంచానికే ఆదర్శంగా మారిందని, కేవలం 15రోజుల్లోనే పరిశ్రమకు కావాల్సిన అన్ని అనుమతులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. టిఎస్ఐపాస్ అమల్లోకి వచ్చిన రెండేళ్లలోనే ఆరువేల పరిశ్రమలకు అను మతులిచ్చామని తెలిపారు. తమ విధానాల ద్వారా రాష్ట్రానికి ఇప్పటికే లక్షా 20వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. నగరంలో ప్రారంభమయ్యే ప్రతి అంతర్జాతీయ సదస్సును దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని, దీనిద్వారా హైదరాబాద్‌కు ప్రపంచ గుర్తింపు రావడంతోపాటు అత్యధిక పెట్టుబడులను ఆకర్శించే వీలు కలుగుతుందన్నారు. రాష్ట్రాభివృద్ధికోసం రాజకీయాలను పక్కనబెట్టి ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని, రాష్ట్రం ఏర్పడిన మూడున్నర ఏళ్లలో ఎంతో ప్రగతిని సాధించగలిగామన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరం స్టార్టప్ నుంచి రియలెస్టేట్ వరకు దేశానికే ఆదర్శవంతంగా నిలుస్తోందన్నారు. భారతదేశంలో యువశక్తి ఎక్కువగావుందని, వ్యవస్తను మార్చే శక్తి యువతకే ఉందని, ప్రస్తుతం దేశాన్ని యువతే శాసిస్తుందనడం నిజమని పేర్కొన్నారు. రియాల్టి రంగాన్ని ప్రోత్సహించేందుకు కేంద్రప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈసదస్సులో జమ్మూకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్అబ్దుల్లా, మాజీ కేంద్రమంత్రి సచిన పైలట్‌తోపాటు ప్రతినిధులు పాల్గొన్నారు.

రైతుకు నకిలీ ఘాటు, పట్టించుకోని అధికారులు

హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్తతెలుగు రాష్ట్రాల్లో నకిలీ మిరప రైతాంగాన్ని నిలువునా ముంచాయి. నకిలీ విత్తనాలతో ఖమ్మం తదితర జిల్లాల్లోని నష్టపోయిన రైతులు పలువురు ఫిర్యాదు చేయడంతో వివిధ పోలీస్ స్టేషన్లలో నకిలీ మిరప విత్తనాల డీలర్లపై పోలీసులు కేసులు నమోదు చేశారు. నకిలీ విత్తనాలు కావడంతో మిరప మొక్కలు ఏపుగా ఎదిగినా పూత లేకపోవడంతో రైతుల పరిస్థితి అయోమయంగా తయారైంది. వ్యాపారుల మాటలు నమ్మి మిర్చి విత్తనాలు కొనుగోలు చేస్తే తమను నిలువునా ముంచారని వీరి బారిన పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు న్యాయం చేయాలని పంటను నష్టపోన రైతులు ఆందోళన చేస్తున్నారు. మార్కెట్‌లో విక్రయించే మిర్చి విత్తనాలు అసలువా, నకిలీవా అని తెలియక, దుకాణదారుల మాటలు నమ్మి పలువురు రైతులు విత్తనాలను కొనుగోలు చేశారు. తీరా అవి నకిలీవిగా తేలడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ తదితర జిల్లాలో నకిలీ మిర్చి విత్తనాలు నిండా ముంచడంతో పలువురు రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రధానంగా నకిలీ విత్తనాలతో ఖమ్మం జిల్లా రైతులు తీవ్ర నష్టాన్ని చవి చూశారు. వ్యవసాయ శాఖ అధికారులకు నకిలీ విత్తనాల సమాచారం ఇచ్చినా వారు పట్టించుకోలేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ప్రతీ ఏటా నకిలీ విత్తనాలు జోరుగా చెలామణీ అవుతున్నాయని తెలిసినా వ్యవసాయ శాఖ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ఖరీఫ్ సీజనులోనూ తీవ్రంగా నష్టపోయినట్లు పలువురు చెబుతున్నారు. ఖమ్మం జిల్లా కామేడిపల్లి మండలానికి చెందిన రైతులు ఒక ఆగ్రో ఏజెన్సీలో జీకేహెచ్ పీహెచ్-178, జీకే దివ్య ఎఫ్-1 హైబ్రీడ్ మిరప విత్తనాలను కొనుగోలు చేశారు. దాదాపు 100 ఎకరాలకు పైగా ఈ విత్తనాలను వేశారు. విత్తనాలు నారు దశలో బాగానే ఉన్నా ఎదుగుదల విషయంలో మాత్రం ఆశించిన విధంగా లేదని రైతులు గగ్గోలు పెడుతున్నారు. విత్తనాలు వేసి నెలల తరబడి కావస్తున్నా ఇప్పటి వరకూ పూత రాలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఖమ్మం జిల్లాలోని కొణిజర్ల, బోనకల్, తల్లాడ మండలాల్లో ఇప్పటి వరకూ 500 ఎకరాల్లో నకిలీ విత్తనాలతో సాగు చేసిన రైతులు ఎకరానికి 60 వేల రూపాయల చొప్పున నష్టపోయారు. ఎన్నో ఆశలతో పంట సాగు చేసిన రైతులు చేసేది లేక మిరప పంటను తొలగిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ సీజనులో 30 వేల హెక్టార్లలో మిర్చి పంట సాగు చేశారు. గత ఏడాది క్వింటాల్ మిర్చి 13 వేల రూపాయల మేర ధరలు ఆశాజనకంగా ఉండడంతో 2017 ఖరీఫ్ సీజనులో ఈ సాగుపైనే రైతులు దృష్టిసారించారు. ఖమ్మం, కొత్తగూడెం, వైరా, ఇల్లెందు, పాల్వంచ పట్టణాల్లో ఎరువులు, విత్తనాల దుకాణాల్లో మిర్చి విత్తనాలను కొనుగోలు చేశారు. కొందరు రైతులు విత్తన కంపెనీలకు చెందిన ఏజెంట్ల మాటలు విని వాటిని కొనుగోలు చేశారు. మరి కొందరు రైతులు నర్సరీల నుంచి మిరప నారు తెచ్చి నాటారు. మొక్కలు ఏపుగా పెరిగినా, ఇప్పటి వరకూ పూత లేకపోవడంతో నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి మోసపోయామని రైతులు గుర్తించారు. పంట ఉన్నా కాపు కాసే అవకాశం లేదని నిర్ధారించుకున్న రైతులు వాటిని పీకివేస్తున్నారు. బోనకల్ మండలంలోని పలు గ్రామాల్లో ఈ ఏడాది రైతులు సీఎస్ 333 మిర్చి రకాన్ని దాదాపు 200 ఎకరాల్లో సాగు చేశారు. పంటలోని ఆకులు ముడతబారి, కాయ ముడుచుకొని పోవడంతోపాటు, తోటలకు పూర్తిస్థాయిలో వైరస్ సోకింది. కేవలం సీఎస్ 333 రకం మిర్చి సాగు చేసిన తోటలకు మాత్రమే ఈ వైరస్ సోకడంతో విత్తనంలో లోపం కారణంగానే ఇది వచ్చిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా తల్లాడ మండలంలో గ్రీన్‌వెరా కంపెనీ విత్తనాలు కొనుగోలు చేసి మోసపోయామని రైతులు చెబుతున్నారు. కొణిజర్ల మండలానికి చెందిన పలువురు రైతులు ఒక కంపెనీ మిర్చి విత్తనాలను వైరాలోని డీలర్ వద్ద కొనుగోలు చేశారు. ఎకరానికి 50 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని, రాకపోతే తమదే బాధ్యతని సదరు డీలర్ చెప్పడంతో రైతులు వాటిని కొనుగోలు చేశారు. దీంతో వీటిని సుమారు 250 ఎకరాల్లో నాటారు. ఎదుగుదల బాగానే ఉందని, పూత, కాయ దశకు వచ్చేటప్పటికి వైరస్ సోకి పంట పూర్తిగా ముడుచుకొని పోయి కాయలు గిడసబారి పోతున్నాయని పలువురు రైతులు చెబుతున్నారు. ఈవిధంగా దాదాపు 75 శాతం మొక్కలు ముడతవచ్చి పంట దెబ్బతిందని వాపోతున్నారు. ఈ పరిస్థితుల్లో దాదాపు 100 ఎకరాల్లో మిర్చి తోటలను రైతులు తొలగించారు.

అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. గుంటూరు, ప్రకాశం తదితర జిల్లాల్లో నకిలీ మిరప విత్తనాలు కారణంగా దాదాపు 2,300 ఎకరాల్లో పంట నష్టపోయినట్లు రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తోంది. కిలోకు 60 వేల రూపాయల నుండి 1.05 లక్షల రూపాయల వరకూ ఖర్చు చేసి విత్తనాలు కొనుగోలు చేస్తే నకిలీలతో నష్టపోయినట్లు పలువురు రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు. గుంటూరు జిల్లా సత్తెనపల్లి, పెదకూరపాడు, తాడికొండ నియోజకవర్గాల్లో నకిలీ విత్తనాలతో రైతులు భారీగ నష్టాలకు గురయ్యారు. మొలకలు వచ్చి నారు దశలో బాగా ఉండడంతో వాటిని పొలాల్లో నాటారు. మొక్కలు పెరిగినా పూత మాత్రం రాకపోవడంతో తాము కొనుగోలు చేసిన విత్తనాలు నకిలీ, నాసిరకమైనవిగా గుర్తించారు. దీంతో మిర్చి తోటలు పెట్టిన పెట్టుబడి అంతా వృధా అయ్యి ఆమేరకు నష్టపోవాల్సి వచ్చిందని వాపోతున్నారు. జిల్లాలోని పలు గ్రామాల్లో వ్మిన జీవా కంపెనీకి చెందిన మిర్చి రకం విత్తనం ఎదుగుదలలో తేడా గమనించి నకిలీ విత్తనాలుగా గుర్తించిన రైతులు విత్తన దుకాణాల వద్ద ఆందోళన చేపట్టారు. పలు గ్రామాల రైతులు రెండు నెలల క్రితం జీవా కంపెనీకి చెందిన జెసీహెచ్ 802 మిరప విత్తనాలను ఒక పెస్టిసైడ్స్ దుకాణంలో కొనుగోలు చేశారు. కౌలు తీసుకుని అప్పులు చేసి మిరప సాగు చేస్తే తీరా చెట్టుపెరిగి కాపునకు వచ్చేసరికి అవి నకిలీవని తెలుసుకున్న రైతులు పెంచుకున్న మిరప మొక్కలను వారే తీసేశారు. మరో గ్రామానికి చెందిన 15 మంది రైతులు 25 ఎకరాల్లో జీవా కంపెనీకి చెందిన జేసీహెచ్ 802, హైబ్రీడ్ మిరప విత్తనాలను వేసి సాగు చేశారు. దుకాణం నుంచి తెచ్చిన ఈ విత్తనాలను నారుమళ్లు కట్టి అవి ఎదిగిన తరువాత చేలల్లో నాటారు. సుమారు రెండు నెలల పాటు కంటికి రెప్పలా కాపాడుకుంటూ వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి ఎరువులు, పురుగుమందులు వాటి తోటలను పెంచారు. అయితే కాపు లేకపోవడంతో తాము మోసపోయినట్లు తెలుసుకుని రైతులు ఆందోళన చెందుతున్నారు. మిరప మొక్కలు నాటినప్పటి నుండి పూతరాకపోవడం, కాయలు పైకిలేవడం, కాసిన కాపు రాలిపోవడం, పూత కూడా నిలబడకపోవడంతో గగ్గోలు పెడుతున్నారు. తమకు ఎకరానికి దాదాపు 30 నుండి 40 వేల రూపాయల వరకూ మిరప తోటలకు ఖర్చు చేసినట్లు రైతులు కన్నీళ్ల పర్యాంతమవుతున్నారు.

ఆరోగ్యసూచీలో కేరళ టాప్!



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: నీతిఆయోగ్ రూపొందించిన ఆరోగ్యసూచీ నివేదికల్లో కేరళ రాష్ట్రం అగ్రస్థానంలోనిలిస్తే అతిపెద్ద రాష్ట్రం అయిన ఉత్తర ప్రదేశ్ అథమస్థానంలో నిలిచింది. ఇటీవలి కాలంలో కొంత మెరుగుదల నమోదుచేసినా ఆరోగ్య సూచీపరంగా చివరిస్థానాల్లోనే నిలిచింది. పెద్ద రాష్ట్రాలపరంగా కేరళ తర్వాత పంజాబ్, తమిళనాడు, గుజరాత్‌రాష్ట్రాలునిలిచాయి. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, బీహార్, ఒడిశా రాష్ట్రాలు ఆరోగ్య సూచీ పరంగా పనితీరు అంతంతమాత్రంగానే ఉందని తేలింది. ఆరోగ్యకర రాష్ట్రాలు, ప్రగతి భారత్ పరంగా నీతి ఆయోగ్ విడుదలచేసినివేదికను చూస్తే జార్ఖండ్, జమ్ముకాశ్మీర్, ఉత్తరప్రదేశ్‌రాష్ట్రాలు శిశు మరణాలరేటు, ఐదేళ్లలోపు పసికందుల మరణాలు, సార్వత్రిక వ్యాధినిరోధక కార్యక్రమం, ఆసుపత్రుల్లో ప్రసవాలపరంగా కొంతమేర కృషి జరిగిందని వెల్లడించింది. అలాగే హెచ్ఐవి, యాంటీ రిట్రోవైరల్ థెరపీలో కూడా గరిష్టంగా చికిత్లను అందించినట్లు తెలుస్తోంది. తూర్పువైపు ఉన్న రాష్ట్రాల్లో జార్ఖండ్, ఛత్తీస్‌ఘర్‌లు మంచి పనితీరు చూపిస్తున్నాయని, ఈరాష్ట్రాలు నాలుగైదు స్థానాల్లో నిలిచినట్లు విప్లవాత్మక సంస్కరణలు తెచ్చా యని నీతి ఆయోగ్ సిఇఒ వెల్లడించారు. చిన్న రాష్ట్రాల పరంగా మిజోరం మొదటిస్థానంలో ఉంటే మణిపూర్ మొత్తం పనితీరు సంతృప్తికరంగా ఉందని అంచనా. ఇతరత్రా గోవా కూడా ఏడాది మొత్తం మీద సంతృప్తికర పనితీరును చూపించిందని చెపుతున్నారు. కేంద్రపాలితప్రాంతాలపరంగా లక్షద్వీప్ మొంచి పనితీరుచూపించింది. ఆరోగ్యరంగంలో కేరళ అన్ని విభాగాల్లోను టాప్‌స్థాయిలోనిలిచింది. కొన్ని రాష్ట్రాల్లో వైద్యశాఖలో ఉన్న ఖాళీలు కీలక సిబ్బంది లేకపోవడం, జిల్లాస్థాయిలో గుండెజబ్బుల యూనిట్లు లేకపోవడం, ప్రజారోగ్య పరిస్థితులు మెరుగుపడకపోవడం వల్ల కూడా వెనకబడ్డాయని అంచనా. అదనంగా అన్ని పెద్ద రాష్ట్రాలు కూడా జననాలనుంచే లింగనిష్పత్తిని మెరుగుపరచాల్సిన ఆవశ్యకతను నివేదిక సూచించింది. ఆరోగయశాఖ కార్యదర్శిప్రీతిసుడాన్ మాట్లాడుతూ తమ మంత్రిత్వశాఖ త్వరలోనే ఆరోగ్యసూచీలో ఉన్నతస్థాయి రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు ప్రకటిస్తామని వెల్లడించారు. ప్రపంచ ఆ్యంకు ఇండియాడైరెక్టర్ జునైద్ అమ్మద్ మాట్లాడుతూ ప్రపంచంలో భారత్‌దేశం ఒక్కటే ఇలాంటి ఆరోగ్యసూచీలను అభివృద్ధిచేసిందని, వీటినిప్రపంచ వ్యాప్తంగా అమలుచేసేందుకు నమూనాగా ఉపకరిస్తుందని అన్నారు.

https://play.google.com/store/apps/details?id=com.newseveryday&hl=en

https://play.google.com/store/apps/details?id=com.newseveryday&hl=en

స్వామి అమ్మవార్ల దివ్యతేజస్సు-బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

వెండిపల్లకిలో ప్రభాతవార్త-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో శివరాత్రి తిరునాళ్ల ప్రారంభమైంది. శుక్రవారం పట్టణంలో పంచమూర్తుల ప్రదర్శన జరిగింది. భోళాశంకరుడు సోమాస్కందమూర్తిగా పట్టణ వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. సోమాస్కందమూర్తి ఓ వెండి పల్లకిలో,దేవేరి జ్ఞానప్రసూనాంబ అమ్మవారు మరో వెండి పల్లకిలో ఈ ఏడాది శివరాత్రి బ్రహ్మోత్సవాలు మొదటి దర్శనం ఇవ్వగా ఎలుకవాహనంపై వినాయకుడు,నెమలి వాహనంపై వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యంస్వామి, వెనుక చండీకేశ్వరుడు, భక్తకన్నప్పలు దర్శనమిచ్చారు. ఉత్సవం ముందు సంప్రదాయ, సాంస్కృతిని అద్దం పట్టే విధంగా ఏర్పాట్లు, మేళ తాళాలు,మంగళవాయిద్యాలు వెనుక వేదపండితుల వేదఘోషతో ఉత్సవం ఆద్యంతం ఆకర్షణీయంగా సాగింది.ఈ ఉత్సవం చుట్టుపక్కల జనానికి పండగ వాతావరణంను మరిపించింది. ఈ ప్రాంతాల్లో శివరాత్రి అంటే 'తిరునాళ్ళ' అని నేటికీ చుట్టుపక్కల గ్రామాల్లో ప్రజలు వ్యాఖ్యానించటం ప్రత్యేకం.ఇక ఉత్సవాల్లో ప్రతి రోజూ ఉదయం సాయంత్రం జరిగే ఉత్సవాలను పట్టణంలోని ప్రజలు తండోపతండాలుగా వచ్చి దర్శనం చేసుకుటారు. భక్తులు స్వామి అమ్మవార్లను రెండు వేళల్లో దర్శించుకునే భాగ్యం ఒక్క మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లోనే సాధ్యమౌతుంది. దాంతో సంబరపడతారు. ఉత్సవాల్లో ప్రతిరోజూ పంచమూర్తుల ప్రదర్శనలుంటాయి.ఇదో ప్రత్యేకాకర్షణగా కనబడుతోంది.ఉత్సవాల సందర్భంగా పగలు ఒక వాహనంపై రాత్రి వెండి వాహనాలపై ఊరేగించటం మరో ఆనవాయితి. ఇక సాధారణంగా ఉత్సవాల్లో స్వామి అమ్మవార్లను నాలుగుమాడా వీధుల్లో మాత్రం ఊరేగించటం జరుగుతోంది. కాని శివరాత్రి బ్రహ్మోత్సవాలంటే పంచమూర్తుల్లో ఓ ఆకర్షణ కాగా 13రోజుల పాటు స్వామి అమ్మవార్లు సినిమా వీధి, బాబూ అగ్రహారాల్లో ఊరేగించటం మరో శేషం. ఇక్కడ నారదపుష్కరిణి ఉంది. దీని చుట్టూ స్వామి అమ్మవార్లు ప్రదక్షిణగా సాగుతారు.రెండువేళల్లో స్వామి అమ్మవార్లను దర్శించుకోవటం పూర్వ జన్మ సుకృతం అని పట్టణ ప్రజలు భావిస్తారు.అలాగే దేవస్థానం కూడా ఈ ఉత్సవాలను ఎంతో పకడ్బందీగా నిర్వహిస్తారు. పగలు సాదసీదాగా దర్శనమిచ్చే స్వామి అమ్మవార్లు రాత్రి వేళ ఉత్సవాల్లో ఎంతో చక్కగా ముస్తాబు చేసి పుర ప్రదర్శనం జరిపారు.ఇలాంటి సంప్రదాయం మరే ఆలయంలోనూ ఉండదంటే అతిశయోక్తి కాదేమో!



శుక్రవారం శ్రీకాళహస్తీలో వెండిపల్లకిల్లో భోళాశంకరుని రాజసం-అమ్మవారి దివ్యదర్శనం

బ్రహ్మాండం పంచమూర్తుల దర్శనం:

ఈ ఏడాది ఉత్సవాల్ని సకాలంలో సమయపాలనతో తీసుకురావాలని ఆలయ కార్యనిర్వహణాధికారి డి.భ్రమరాంబ తన సిబ్బందికి ఆదేశాలు జారి చేశారు. దాంతో ఉదయం ఉత్సవం పదిగంటలకు ప్రారంభమౌతుంది. శుక్రవారం ఉదయం పదిగంటలకు పంచమూర్తుల దర్శనం లభించింది. ముందు జెండా వెళుతుండగా మధ్యలో చెన్నై నుంచి తెప్పించిన ప్రత్యేక గొడుగులు ఆకర్షణీయంగా మారాయి. వెండిపల్లకిలోని స్వామి అమ్మవార్లను బోయిలు మోసుకురాదా ఇతర దేవతలు వాహనాలపై ఊరేగింపుగా దర్శనమిచ్చారు.బ్యాండుమేళాలు మంగళవాయిద్యాలు, కోలాటాలు, భజనలు ఉత్సవాలకు ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయి.



శుక్రవారం తిరుమలలో వెంకన్న సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నవీన్‌రావు

తెలుగుప్రజలకు శుభాలు కలగాలి

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నవీన్‌రావు

తిరుమల,ఫిబ్రవరి 9 ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆశీస్సులతో తెలుగుప్రజలకు మంచిజరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు రాష్ట్రహైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.నవీన్‌రావు తెలిపారు. శ్రీవారి దర్శనార్థం శుక్రవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు విచ్చేశారు. ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో ఆయన స్వామివారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు, ఆలయ డిప్యూటీ ఇవో పి.హరీంద్రనాథ్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి శేషవస్త్రాన్ని,నూతనసంవత్సరం క్యాలండర్ను,డైరీను బహుకరించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి నవీన్‌రావు వెంట డిప్యూటీ ఇవో బాలాజీ, ఓఎస్‌డి లక్ష్మీనారాయణయాదవ్ వున్నారు.

ప్రారంభమైన గుణదలమాత మహోత్సవాలు

అ' ఎగ్రహ పరిపూర్ణురాలా! నీకు శుభము..

బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు

విజయవాడ, ఫిబ్రవరి9 ప్రభాతవార్త: భారతదేశంలోనే ప్రసిద్ది చెందిన మూడు క్రైస్తవుల పుణ్యక్షేత్రాలలో ఒకటిగా విరాజిల్లుతున్న గుణదలమాత పుణ్యక్షేత్రం మహోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 7గంటలకు బిషప్ గ్రాసి హైస్కూల్ గ్రౌండ్‌లో నూతనంగా నిర్మించిన విశాలమైన ఆధునిక ఆధ్యాత్మిక కళావేదికపై విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు, వికార్ జనరల్ ఫాదర్ యం గాబ్రియేలు, మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, గుణదలమాత పుణ్యక్షేత్రం రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజు తదితర గురువులు జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా మూడురోజుల తిరునాళ్ళను ప్రారంభించారు. ఈ సందర్భంగా బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు భక్తులకు ప్రారంభోత్సవ సందేశమిస్తూ అనుగ్రహ పరిపూర్ణురాలా! నీకు శుభము కలుగును గాక! గాబ్రియేలు దేవదూత మరియమాత వద్దకు వచ్చి ఇట్లనెను...నీవు భయపడకు కన్య మరియ అలాగే నీవు దేవుని అనుగ్రహం వలన గర్భం దాల్చెదవు..లోక రక్షకుడికి జన్మనిచ్చెదవు. అయనే ప్రభువు!



గుణదలమాత మహోత్సవాలను ప్రారంభిస్తున్న బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు.

దేవదూత మరియమాతతో అన్న మాటలను గుర్తు చేశారు. దేవుని రక్షణ ప్రణాళికను కొనసాగించడానికి మరియమాత ప్రభువును ఈ లోకానికి పంపించిందని అన్నారు. మరియమాతకు శ్రీసభలో ఒక ప్రత్యేక స్థానం ఇవ్వబడిందని తెలిపారు. 1958లో ఫ్రాన్సు దేశంలోని లూర్దునగర్‌లో బెర్నదత్ అనే బాలికకు దర్శనమిచ్చిందని చెప్పారు. అద్భుతాల నిలయంగా గుణదలమాత పుణ్యక్షేత్రం విరాజిల్లుతోందని అన్నారు. మోన్సిగ్నోర్ మువ్వల ప్రసాద్ మాట్లాడుతూ గుణదలమాత పుణ్యక్షేత్రం ఒక క్రైస్తవ పుణ్యక్షేత్రం అయినప్పటికి మరియమాతను దర్శించుకునేందుకు కేవలం క్రైస్తవులేకాక, హిందూ, ముస్లిం సోదరులు కూడా ఇక్కడకు వచ్చి దీవెనలు పొందుతారని చెప్పారు. ఈ పుణ్యక్షేత్రం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. మరియమాత విశిష్టతను గుర్తించి ప్రపంచ ఆరోగ్య సంస్థ ఫిబ్రవరి 11వ తేదీ ఆరోగ్య దినోత్సవంగా నిర్వహించడం ఆమె గొప్పతనాన్ని తెలియజేస్తుందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్నారు, బిడ్డలులేని మహిళలు గుణదలమాతను దర్శించుకుంటే మేలులు పొందుకుంటారని తెలిపారు. అనంతరం బిషప్ గ్రాసి హైస్కూల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక కళావేదికపై సిల్వర్ జూబిలేరియన్ గురువులు ఫాదర్ గొర్రెముచ్చు జ్వాన్నెస్, ఫాదర్ నక్కా దేవిద్‌రాజు, ఫాదర్ ఇంజిపోల్, ఫాదర్ అంతయ్యలతో కలిసి బిషప్ జోసఫ్ రాజారావు, పుణ్యక్షేత్రం రెక్టర్ యేలేటి విలియం జయరాజు, వికార్ జనరల్ గాబ్రియేలు, ఎస్ఎస్‌సి డైరెక్టర్ పసలత తోమస్, డిజియం ఫాదర్ మైఖేల్, ప్రొక్యూటర్ ఫాదర్ వల్లె జోసెఫ్, ఎడ్యుకేషన్ డస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కొండ్రు సింహరాయలు, డయాసిస్‌కు చెందిన సుమారు 80మంది కతోలిక గురువులు గుణదలమాత ఉత్సవాల ప్రారంభోత్సవ సమిష్టి దివ్యపూజాబలి సమర్పించారు. ఈ సందర్భంగా గురుపట్ట కతోలిక క్రైస్తవులకు బిషప్ జోసఫ్ రాజారావు సిల్వర్ జూబిలేరియన్ గురువులను ఘనంగా సత్కరించారు. సాయంత్రం లూర్దుమాత స్వరూపాన్ని గుణదల పురవీధుల్లో భక్తులు ఊరేగించారు.

కేంద్రానికి మంచిమనస్సుఇవ్వమని ప్రార్థించా

ఎపి విప్ మల్లిఖార్జున రెడ్డి

తిరుమల,ఫిబ్రవరి 9 ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి కరుణాకటాక్షాలతో కేంద్రప్రభుత్వానికి మంచి మనస్సుఇవ్వాలని, రాష్ట్రానికి నిధులు మంజూరుచేయాలని దేవదే వుడుని ప్రార్థించినట్లు ఏపి విప్ మేడ మల్లిఖార్జునరెడ్డి తెలిపారు. తెలుగుప్రజలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. శ్రీవారి దర్శనార్థం శుక్రవారం ఉదయం విప్ మేడ మల్లిఖార్జునరెడ్డి ఆలయం వద్దకు చేరుకున్నారు. సన్నిధి లోకి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు స్వామివారికి వేదాశీర్వచనంచేశారు. తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు, ఆలయ డిప్యూటీ ఇవో పి.హరీంద్రనాథ్, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి శేషవస్త్రాన్ని బహుకరించి చిత్రపటాన్ని అందించారు.

ఎంపిలకు మద్దతుగా తిరుపతిలో టిఎన్ఎస్ఎఫ్ నిరసన

తిరుపతి,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: నాడు పార్లమెంట్‌లో విభజనచట్టంలో పొందుపరిచిన హామీలను అమలుచేయడానికి కేంద్రప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందని టిఎన్ఎస్ఎఫ్ జాతీయనేత రవినాయుడు విమర్శించారు. అమరావతి రాజధాని భవనం శంకుస్థాపనకు వచ్చిన ప్రధాని మోడీ ఒక కుండలో గంగానదినీరు, మరోకుండలో మట్టి తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసంచేయలేరని అన్నారు. హామీలను నెరవేర్చకుండా మోసంచేస్తే మీ మట్టి మళ్లీ తీసుకెళ్ళిపోండని ఎద్దేవాచేశారు.

ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయంపై టిడిపి ఎంపిలు చేస్తున్న ఆందోళనకు మద్ధతుగా శుక్రవారం తిరుపతిలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు నీరుమట్టికుండలతో చెవిలో పూలుపెట్టుకుని వినూత్నంగా నిరసన తెలిపారు.ఎంపిలకు మద్ధతుగా ప్లకార్డులు పట్టుకుని నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ జాతీయనేత ఎ.రవినాయుడు మాట్లాడుతూ విభజనచట్టంలో పేర్కొన్న 19హామీలను అమలు చేయడానికి నిధులు ఇవ్వాలని రవినాయుడు డిమాండ్ చేశారు. కేంద్ర విద్యాసంస్థలకు ఇచ్చిన నిధులు ప్రహరీగోడలకు కూడా సరిసోవని అన్నారు. తిరుపతి ఎస్వీయూ వేదికగా ప్రధాని మోడీ ఇచ్చిన హామీని అమలుచేయాలని అన్నారు.



శుక్రవారం తిరుమలలో ఎంపిలకు మద్ధతుగా ర్యాలి నిర్వహిస్తున్నా టిఎన్ఎస్ఎఫ్

ఎపి సమస్యలపై జైట్లీతో మాట్లాడా

ఎందుకిలా ప్రవర్తిన్నారో అర్థం కావడం లేదు!

బిజెపి సీనియర్ నేత ఎల్.కె. అద్వానీ

హైదరాబాద్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: ఏపి సమస్యలపై అర్థికమంత్రి అరుణ్‌జైట్లీతో కూడా మాట్లాడానని. ఎందుకు ఇలా ప్రవర్తిస్తున్నారో అర్థం కావడం లేద ని బిజెపి సీనియర్ నేత ఎల్.కే. అద్వానీ వాఖ్యానించారు. ఏపికి కేంద్రం న్యాయం చేయాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే ఒకరినొకరు గౌరవించుకోవాలని..సభా మర్యాదలు పాటిస్తూ నిరసన వ్యక్తం చేయాలని టిడిపిఎంపీలకు ఆయన సూచించారు. 2018 కేంద్ర బడ్జెట్‌లో ఏపికి అన్యాయం జరిగిందని టిడిపి ఎంపీలు గత రెండురోజులుగా పార్లమెంటులో ఆందోళన చేస్తున్న విషయ తెలిసిందే. కేంద్రం నుంచి సానుకూలమైన నిర్ణయం రాకపోయినా..లోక్‌సభలో వివిధ పార్టీల మద్దతును సాధించడంలో టిడిపి ఎంపీలు విజయం సాధించారు. ఈ నేపథ్యంలో బిజెపి కురువృద్ధుడు ఎల్‌కే అద్వానీ టిడిపి ఎంపీలకు పార్లమెటులో శుక్రవారం సూచనలు చేశారు. లోక్‌సభలో అద్వానీతో టిడిపి ఎంపీలు మాట్లాడారు. వారితో ఆయన 10 నిమిషాల పాటు చర్చించారు. ఏపి వ్యవహారంపై అరుణ్‌జైట్లీనూ తాను మాట్లాడానని, ఈవిషయంపై టిడిపి ఎంపీల వద్ద ఆయన అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం.

కాగా ఇప్పటికే ఏపికి బడ్జెట్‌లో జరిగిన అన్యాయంపై ఎన్టీయేలోని భాగస్వామ్య పక్షాలు మద్దతు తెలుపుతున్నాయి. ఆకాళీదల్, శివసేన, తృణామూల్ కాంగ్రెస్ పార్టీకి ఏపికి జరుగుతున్న అన్యాయంపై కేంద్రాన్ని ప్రశ్నిస్తున్నాయి. మరోవైపు టిఆర్ఎస్ ఎంపీలు కవిత, జితేందర్‌రెడ్డి టిడిపి ఎంపీలు చేస్తున్న ఆందోళనకు మద్దతు తెలిపారు. ఏపి ఎంపీల నిరసనలకు మద్దతిస్తున్నట్లు కవిత ప్రకటించారు. సుమారు 10 నిమిషాల పాటు కవిత ఏపి సమ్యల గురించి మాట్లాడారు. చివరగా జై ఆంధ్రా అంటూ కవిత తన ప్రసంగాన్ని కవిత ముగించారు. బుధవారం టిఆర్ఎస్ ఎంపీ జితేందర్‌రెడ్డి కూడా ఏపి ఎంపీలకు మద్దతిచ్చారు.

నారాయణ రెడ్డి దీక్ష భగ్నానికి పోలీసుల విఫల యత్నం

దీక్ష శిబిరం నుండి ఆసుపత్రికి బలవంతంగా తరలింపు

ఫ్యూయిడ్స్ ఎక్కించుకోవడానికి న్యాయవాది నిరాకరణ

అనంతపురం, ప్రభాతవార్త: రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు కోసం నగరంలో సీనియర్ న్యాయవాది నారాయణరెడ్డి చేపట్టిన అమరణ నిరాహార దీక్షకు ప్రజల నుండి పెద్ద ఎత్తున మద్దతు వస్తుండడంతో దీక్ష భగ్నం చేయాలని పోలీసులను ప్రభుత్వం ఆదేశించింది. అర్ధరాత్రి దీక్షశిబిరం వద్దకు చేరుకొన్న పోలీసులు న్యాయవాది నారాయణరెడ్డిని బలవంతంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. అనంతరం న్యాయవాదులను బయటకు పంపి, దీక్ష శిబిరాన్ని మూడవ నగర పోలీసు స్టేషన్‌కు తరలించారు. అయితే దీక్షను ఆసుపత్రిలో కొనసాగిస్తానని ప్రకటించడం, బలవంతంగా ఫ్యూయిడ్స్ ఎక్కిస్తే ఆత్మహత్యకు సిద్దమని ప్రకటించడంతో పోలీసులు దీక్ష భగ్నానికి చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. న్యాయవాది అమరణ నిరాహార దీక్ష, సీమలో హైకోర్టు ఏర్పాటు కోసం న్యాయవాది చేస్తున్న ఆమరణ దీక్షకు మద్దతుగా పెద్ద ఎత్తున న్యాయవాదులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో న్యాయవాదులతో పాటు పలు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఆమరణ దీక్ష చేస్తున్న నారాయణరెడ్డిని హిందూపురం వైకాపా హిందూపురం అధ్యక్షులు శంకర్ నారాయణ, సిపిఐ నాయకురాలు శంకుతలమ్మ పరామర్శించారు. ఈ సందర్భంగా న్యాయవాద ప్రముఖులు రామ్‌కుమార్, గురుప్రసాద్‌లు మాట్లాడుతూ సీమలో హైకోర్టు ఏర్పాటుకు ప్రాణ త్యాగానికైన సీమ న్యాయవాదులు సిద్దంగా ఉన్నారనే విషయాన్ని గుర్తించుకోవాలని పాలకులను కోరారు. ఉదయం జరిగిన మానవహారంలో సిపిఎం నాయకులు గోపాల్, చంద్రాయుడులు మాట్లాడుతూ నారాయణరెడ్డి దీక్షను అర్ధరాత్రి భగ్నం చేయడం పిరికిపంద చర్యగా ఆయన అభివర్ణించారు. ఆదివారం నగర ప్రజలు, వ్యాపార వర్గాల వారు సంపూర్ణ మద్దతు తెలపడంతోనే, ప్రభుత్వం ఈ విధంగా ప్రవర్తించినట్లు వారు అనుమానాన్ని వ్యక్తం చేశారు.విభజన హామీ నెరవేర్చకపోతే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం జరుగుతుందని వారు హెచ్చరించారు.

హైకోర్టు భవనాలను పరిశీలించనున్న న్యాయమూర్తులు

విజయవాడ సిటీ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: రాజధాని అమరావతిలో తాత్కాలికంగా ఏర్పాటు చేయబోయే హైకోర్టు భవనాలను పరిశీలించడానికి ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తుల బృందం విజయవాడకు చేరుకున్నారు. శుక్రవారం గన్నవరం విమానాశ్రయానికి వచ్చిన న్యాయమూర్తులు వి రామ సుబ్రహ్మణ్యం, సి ప్రవీణ్‌కుమార్, ఎవి శేషసాయి, టి సునీల్ చౌదరి, పి సత్యనారాయణ మూర్తి లకు జిల్లా న్యాయమూర్తులు వై లక్ష్మణరావు, ఎవి రవీంద్రబాబు, బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సోము కృష్ణమూర్తి, జనరల్ సెక్రటరీ కందుల శ్రీనివాసరావు, న్యాయవాదులు నరహరిశెట్టి శ్రీహరి, ఆర్‌డిఓ సిహెచ్ రంగయ్య, తహసీల్దార్ ఎం మాధురి, పలువురు న్యాయమూర్తులు, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం న్యాయమూర్తుల బృందం గన్నవరం లోని వెటర్నరీ యూనివర్శిటీ భవనాన్ని పరిశీలించారు. శనివారం మరి కొన్ని భవనాలను పరిశీలిస్తారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ డీన్ డా జి శ్రీనివాసరావు, ఆర్‌అండ్‌బి ఛీఫ్ ఇంజనీర్ పి శ్రీమన్నారాయణ, ఇఇ ఎఎల్ మాధవస్వరూప్, పాల్గొన్నారు.



విజయవాడకు వచ్చిన హైకోర్టు న్యాయమూర్తుల బృందం

అంగరంగవైభవంగా శ్రీకాళహస్తి ధ్వజారోహణం

ప్రభాతవార్త-శ్రీకాళహస్తి: చిత్తూరుజిల్లా శ్రీకాళహస్తిలోని శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో శుక్రవారం స్వామి ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది స్వామి ధ్వజారోహణం శుక్రవారం రావటంతో ప్రత్యేకత చోటు చేసుకుంది. ప్రతి ఏటా నిర్వహించే బ్రహ్మోత్సవాలు 13రోజుల పాటు జరుగుతాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం పట్టణంలో పంచమూర్తుల ఉత్సవం సాగింది. ఈ ఉత్సవంలో భోళాశంకరుడు శ్రీకాళహస్తీశ్వరుడు సోమాస్కందమూర్తిగా (గంగాదేవి సమేతుడై) దేవేరి పార్వతి దేవి జ్ఞానప్రసూనాంబ అమ్మవారుగా పురప్రదర్శన జరిపిన తరువాత ఆలయంలో స్వామి వారి గర్భగుడి ఎదురుగా పంచమూర్తుల్ని నాలుగుదిక్కుల్లో ప్రతిష్టించారు. వెండిపల్లకిలో భోళాశంకరుని, దేవేరి జ్ఞానప్రసూనాంబ అమ్మవారిని పడమటి ఉత్తరాభిముఖులై ప్రతిష్టించగా ఎదురుగా ధ్వజస్థంభం తూర్పు అభిముఖంగా దర్శనమిచ్చింది. అలాగే ఉత్తరాభిముఖంగా వల్లదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామిని దక్షిణాభిముఖంగా వినాయకుని ప్రతిష్టించారు. వేదపండితులు వేదమంత్రాల్ని పఠిస్తుండగా ఆలయ ఉపప్రధానాచార్యులు ఎస్ఎంకె సంబంధంగురుకుల్, కరుణాకర్ గురుకుల్,స్వామి గురుకుల్ శాస్త్రోక్తంగా హోమాలు,కలశాల్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు.అనంతరం ధ్వజస్థంభంపై భక్తులు సమర్పించిన చీరల్ని ఆర్చకులు వేదపండితులకు ఆలయ మర్యాదలతో 16మూరల పంచెలను అందించారు. ధ్వజారోహణకు పట్టణానికి చెందిన మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు.ఏర్పాట్లను ఇఇ వెంకటనారాయణ పర్యవేక్షణలో టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుదర్శనం, ఉత్సవాల ఇన్‌చార్జి లోకేష్‌రెడ్డి, ఎఇఒలు చిట్టెమ్మ, శ్రీణివాసులురెడ్డిలు పర్యవేక్షించారు.



శ్రీకాళహస్తీశ్వరుని ధ్వజారోహణ దృశ్యం

ధ్వజస్థంభం ప్రత్యేక ఆకర్షణ:

శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో నిర్వహించే ఉత్సవాలు స్వామివారి ధ్వజారోహణం, మహాశివరాత్రి పర్వదినాన దర్శనం, లింగోద్భవ అభిషేకం.ఈ ఏడాది ఆలయంలో బంగారు తాపటాలు ప్రత్యేకాకర్షణగా మారింది.

రాజకీయాలకోసం ప్రజల్ని తప్పుదోవ పట్టించవద్దు: ఎమ్మెల్యే అకుల

రాజమహేంద్రవరం ఫిబ్రవరి 9 ప్రభాతవార్త : విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వం అంద్రప్రదేశ్ అభివృద్ధికి అనేక నిదులిచ్చిందని అ అంశాలను వదిలేసి రాజకీయాలకోసం ప్రజలను తప్పుదోవ పట్టించటం సరికాదని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే అకుల సత్యన్నారాయణ అన్నారు. శుక్రవారం అయన తన కార్యాలయంలో విలేఖర్లతో మాట్లా డుతూ విభజన తరువాత మన రాష్ట్రాన్ని కేంద్రం ప్రత్యేక ద ృష్టితో చూస్తూందని విభజన చట్టం అమలు చేయటంతో పాటు చట్టంలో లేనివి కూడా చేసేందుకు క ృషి చేస్తూందని బడ్జెట్‌లో కేటాయింపులు పేర్కోనకపోయినా పోలవరం ప్రాజెక్టుకు తాజాగా రూ 400కోట్లు విడుదల చేసిందని అన్నారు. ప్రత్యేకహక్షదాతో అన్నీ వస్తాయనటం సరికాదని, కేవలం ఒక్క రాత్రిలో అన ఈన జరిగిపోవని దశల వారీగా పద్దతి ప్రకారం జరుగుతాయని అన్నారు. హోదా వల్ల కోందరి స్వప్రయోజనాలు, జేబులు నింపడానికి తప్ప యువతకు ప్రయోజనం ఉండదని అన్నారు. ప్రజలకు అభివృద్ధి ముఖ్యం కానీ హోదా కాదని అన్నారు. కేంద్రం రాట్రస్ట ప్రజల మనోబావాలకు అనుగుణంగా పి చేస్తూందని రాష్ట్రానికి ఏమీ చెయ్యటంలేదండటూ మోడీపై తెలుగుదేశం పార్టీ ఎంపీ గల్లా జయదేవ్ వ్యాక్యలు సరైనవి కాదని, ఇప్పటివరకూ అందించిన సహకారం పై లెక్కలు తెలుసుకుని మాట్లాడితే బాగుంటూందని అన్నారు. రాష్ట్రానికి అతి పెద్ద వ్యాపార సంస్థలు వచ్చాయని వాటిలో కియో మోటార్స్ ప్రత్యేక హోదాతో రాలేదని స్పష్టంచేసారు. సమర్థపాలన, రాజకీయ అనుభవం, మానవ వనరులు, అనుభవం కలిగిన నాయకత్వం వల్లనే అబి వృద్ధి జరుగుతూందని అన్నారు. అంద్రప్రదేశ్ ప్రజలు అమాయకులు కాదని వారికి అన్నీ తెలుసునని ప్రజలను అయోమయానికి గురి చేసి రాజలకీయ లబ్ధి కోసం తప్పుదోవ పట్టించటం సరైనది కాదని అన్నారు.



లేకర్లతో మాట్లాడుతూన్న రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే అకుల సత్యన్నారాయణ

ఏడుకొండల్లో పెరిగి భక్తులు

తిరుమల,ఫిబ్రవరి 9ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవారి దర్శనార్థం వారాంతపుసెలవులు రావడంతో శుక్రవారం సాయంత్రానికి తిరుమలలో భక్తులు బాగా పెరిగారు. సాయంత్రానికి భక్తుల సంఖ్య మోస్తరుగా వుండటంతో వైకుంఠం-2లో కేవలం 26కంపార్టుమెంట్లలో భక్తులువుండి సర్వదర్శనం కు ఏడు గంటలు కేటాయిస్తున్నారు. సాయంత్రం 6గంటలవరకు సుమారు 37,191వేలమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.కాగాటిటిడి ట్రస్టులకు 1.75 కోట్లరూపాయలు విరాళాలందాయి.



విభజించిన పార్టీతో కలిసి నిరసన సరికాదు

ఎమ్మెల్సీ సోము వీర్రాజు

రాజమహేంద్రవరం ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: విభజన అనంతరం అంద్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అందించిన సహకారంపై పవన్‌కళ్యాణ్, ఉండవల్లి, జేపిల జేఏసీ అవగాహన కలిగి ఉండాలని బీజేపి జాతీయ కార్యవర్గ సభ్యులు, శాసన మండలి సభ్యులు ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. శుక్రవారం రాజమహేంద్రవరం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం ఏర్పడిన అశాంతికి ముగింపు పలకాలని బడ్జెట్‌లో అన్యాయం జరిగిందంటూ విబజన చేసిన కాంగ్రెష్ పార్టీ తెలుగుదేశం పార్టీ కలిసి ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నాయని ఇరువురూ కలిసి నిరసన తెలపటంపై వారు పునరాలోచించుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ అనేది ఒక ప్రాంతానికి పరిమితంగా ఉండదని అది దేశ సమగ్రతకు సంబందించిన విషయమని అన్నారు. ఏపికి ప్రాదాన్యత కల్పించారని అన్నారు.

మామూళ్లు ఇచ్చిన వారికి కావాల్సిన పోస్టింగులు

చక్రం తిప్పుతున్న జిల్లా అధికారి

అనంతపురం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి: జిల్లా వ్యవసాయ శాఖలో డిప్యూటేషన్ల పేరుతో ఆశాఖ జిల్లా అధికారి భారీ ఎత్తున మామూళ్లు వసూళ్లు చేస్తూ చక్రం తిప్పుతున్నట్లు ఆరోపణలు వున్నాయి. ప్రతి పోస్టుకు వేలకు వేల రూపాయలు వసూలు చేయడంతో పాటు సిబ్బందిని మానసిక క్షోభకు గురి చేస్తున్నట్లు తెలుస్తోంది. రాజకీయ ముసుగులో డిప్యూటేషన్ల పర్వాన్ని ఆజిల్లా అధికారి ఏడాది కాలంగా అడ్డూ అదుపూ లేకుండా కొనసాగిస్తూనే వున్నారు. పథకం ప్రకారమే డబ్బుల వసూళ్లే లక్ష్యంగా డిప్యూటేషన్లు చేస్తూ పేరుకు మాత్రం ఆయా నియోజకవర్గాలకు చెందిన శాసనసభ్యులు, ఇతర ముఖ్య నేతలతో సిఫార్సు లేఖలు తీసుకురమ్మని పురమాయిస్తుంటారని బలంగా ఆరోపణలు వున్నాయి. కొద్ది శాతం రాజకీయంగా బదిలీలు వున్నాయని భావించినా మెజార్టీ డిప్యూటేషన్లు ఆజిల్లా అధికారి కనుసన్నల్లోనే మామూళ్ల పిండడమే లక్ష్యంగా వసూలు చేసినట్లు ఆరోపణలు వున్నాయి. ప్రధానంగా మండల వ్యవసాయాధికారులను, డివిజన్ వ్యవసాయ అధికారులను ఒకచోట నుండి మరోచోటికి డిప్యూటేషన్లు వేసే సమయంలో మొదట జిల్లా కార్యాలయం లేదా లూప్ లైన్‌కు బదిలీ చేసి ఆతర్వాత డిప్యూటేషన్లు ఇస్తూ వచ్చినట్లు తెలియవచ్చింది. ఏడాది కాలంగా జిల్లాలో దాదాపు 25 మంది ఏఓలను, 8 మంది ఏడిఏలను డిప్యూటేషన్లుగా నియమించినట్లు తెలియవచ్చింది. 20 వేల నుండి 50వేల దాక ఆపోస్టు ప్రాధాన్యతను బట్టి, స్థలాన్ని బట్టి డిప్యూటేషన్లకు డబ్బులు తీసుకున్నట్లు ఆరోపణలు వున్నాయి. వ్యవసాయ శాఖ కార్యాలయంలో మరో అధికారి కూడా ఈఅక్రమ దందాకు సహకరించినట్లు బలంగా ఆరోపణలు వున్నాయి. వివరాల్లోకి వెళితే తాడిపత్రి ఏడిఏగా పనిచేసే ఓ అధికారిని మొదట అనంతపురం రైతు శిక్షణా కేంద్రానికి బదిలీ చేశారు. ఆతర్వాత సంబంధిత ఏడిఏతో సర్దుబాటు జరిగాక తిరిగి వెంటనే ధర్మవరం ఏడిఏగా డిప్యూటేషన్‌పై నియమించినట్లు ఆరోపణలు వున్నాయి. ఒక అధికారిని ఆపోస్టులో ఇన్ చార్జ్ ఏడిఏ నియమించేందుకు అవకాశం వున్నా నార్పల ఏఓకు తాడిపత్రి ఏడిఏగా అదనపు బాధ్యతలను అప్పగిస్తూ వ్యవసాయ శాఖలో జిల్లా అధికారి నిర్ణయం తీసుకున్నారు.

నకిలీనోట్ల ముఠా అరెస్ట్

విజయవాడ క్రైం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: నకిలీనోట్లను మార్చడానికి ప్రయత్నిస్తున్నారన్న సమాచారం మేరకు బస్టాండ్లో పల్లె రాఘవరెడ్డి, బండిరాజు, అడబాల ఆంజనేయ మూర్తి అనే నిందితులను అరెస్టు చేసినట్లు ఏసిపి శ్రీనివాసరావు వెల్లడించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిందితులు విలేకరుల సమావేశంలో ఆయన నిందితుల వివరాలను వెల్లడించారు. కర్నూలు జిల్లా డోన్ మండలానికి చెందిన పల్లె రాఘవరెడ్డి అలియాస్ రఘునాథ్‌రెడ్డి (50) వ్యవసాయం చేస్తూ నష్టాలు రావటంతో బండిరాజు, అడబాల ఆంజనేయ మూర్తిలతో కలిసి నకిలీ నోట్ల మార్పిడి చేయటానికి పూనుకున్నాడు. ఈ క్రమంలో తణుకుకు వెళ్ళి అక్కడ నకిలీ నోట్లను తెచ్చి విజయవాడ బస్టాండ్‌లో మార్చటానికి యత్నించాడు. ఈ సమాచారం అందిన కృష్ణలంక సిఐ చంద్రశేఖర్ సిబ్బందితో మెరుపుదాడులు చేసి నిందితులను పట్టుకున్నాడు. నిందితుల వద్ద రు.12,03,500 నకిలీ, రు.53,500ల అసలు కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు పరారీలో వున్నాడు.

https://play.google.com/store/apps/details?id=com.newseveryday&hl=en

తరతరాలు వెంటాడే రసాయనాల హాని

హానికరమైన క్రిమిసంహారక మందుల వినియోగంపై పంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అందించిన నివేదిక దాదాపు 20 క్రిమిసంహారక మందులను పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం నిషేధిం చడానికి దారి తీసింది. నిషేధించిన ఈ మందులు పక్షులకు, చేపలకు విషతుల్యంగా పరిణమించడమే కాక నీటిని, నేలను కలుషితం చేస్తున్నాయి. నిషే ధిత మందుల జాబితాలో ప్రాణాంతక రసాయనం ఎండోసల్ఫాన్ ఉంది. కేరళలోని కసరగోడ్ జిల్లాలో ప్రాణాంతక సమస్యలకు కారణం కావడంతో ఎండోసల్ఫాన్‌ను ప్రపంచ దేశాలన్నీ నిషేధించాయి. తరువాతి ఉత్తర్వులు 2011 లో వెలువడిన వరకు సుప్రీం కోర్టు రసాయనాన్ని నిషేధించినప్పటికీ దేశమంతటా ఇది విపరీతంగా వాడుకలో ఉంటోం ది. ఈహానికర రసాయనం ప్రభావం తరతరాల వరకు పని చేస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నా రు. జీడి మొక్కలపై 20 ఏళ్ల పాటు నిరాఘాటంగా ఎండోసల్ఫాన్ క్రిమిసంహారక మందును వినియోగించడంతో జనం ఇంకా ఈ రసాయన దుష్ఫలితాలు అనుభవిస్తున్నారు. నిరంతరం దీన్ని వినియోగించడంతో ఆహారంలోను, నీటిలోనూ ఇది ప్రవేశించి క్యాన్సర్, మూత్రపిండాల జబ్బులు ,తదితర అనర్థాలను తెచ్చి పెట్టింది. క్రిమిసంహారక మందుల వాడకం తరువాత ఎదురయ్యే దుష్పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. కీటకాల సంతతి నాశనాన్ని మన కళ్ల ముందే చూస్తాం. దీనికి కారణం నిషిద్ధ క్రిమిసంహారక మందుల వినియోగమేనని శాస్త్రవేత్త డాక్టర్ ఎమిలీ మేధ్యూ చెప్పారు. హానికరమైన రసాయనాలను చాలా వరకు నిషేధించినప్పటికీ అవి మారె ్కట్‌లో విచ్చల విడిగా అమ్ముడు పోతున్నాయి. వీటిపై నియంత్రణ లేదు. రైతులు సరైన అవగాహన లేక వీటిని తనిఖీ చేసుకోవడం లేదు. దేశంలో క్రిమిసంహారక మందుల వినియోగంలో నాలుగో వంతు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోనే ఉంటోంది. క్రిమిసంహారక మందుల విక్రయ డీలర్లు సుమారు 1400 మంది వరకు ఈ రెండు రాష్ట్రాల్లో ఉన్నారు. ఈ ప్రమాదాన్ని నివారించడానికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించినా పెద్దగా అభివృద్ధి అంటూ కనిపించ లేదు. రసాయనాలను చాలా తక్కువగా వినియోగించేలా పర్యవేక్షించే సమగ్ర క్రిమిసంహారక యాజమాన్య వ్యవస్థను అమలులోకి తేవడానికి ప్రయత్నిస్తున్నామని వ్యవసాయ మంత్రిత్వ శాఖ కార్యదర్శి సి.పార్థసారథి చెప్పారు. ప్రయోగశాలల్లో పరాన్న జీవుల సంఖ్యను బాగా పెంచి పంట తెగుళ్లకు ఆహారంగా విడిచిపెడతామని తరువాత పొలాల్లో వాటిని విడుదల చేస్తామని చెప్పారు. ఈ పరాన్న జీవుల జీవితకాలం చాలా స్వల్పం కాబట్టి వీటి వల్ల పర్యావరణానికి ఎలాంటి ప్రమాదం వాటిల్లదని తెలిపారు. పంట తెగుళ్లపైన, క్రిమిసంహారకమందుల పైన కొన్నేళ్లుగా విస్తృతంగా పరిశోధనలు సాగుతున్నాయి. తెగుళ్ల ఎక్కువగా ఉన్నట్టు వ్యవసాయ నమూనాలు చూపిస్తున్నాయి. ఏ విషపదార్థమయినా నేలను పాడు చేస్తుంది. అవశేషాన్ని మిగుల్చుతుంది. అది మానవుల్లోకి, జంతువుల్లోకి ప్రవేశిస్తుంది. ఫలితంగా వ్యవసాయ ఉత్పత్తి దెబ్బ తింటుంది. ఈ ప్రమాదంపై రైతులకు అవగాహన కల్పించడం అవసరం, క్రిమిసంహారకాల వల్ల భూగర్భజలాలు కలుషితం అవుతాయి. క్రిమిసంహారక మందుల డీలర్లను రైతులు నేరుగా కలిసి డిస్కౌంట్ రేటుపై మందులను కొనుగోలు చేస్తుంటారు. అలాంటప్పుడు ప్రభుత్వం జోక ్యం చేసుకోవడం కష్టమౌతుంది. కంపెనీల ద్వారా తాము డీలర్లను నేరుగా కలుస్తామని మార్కెట్లో ధరలకు వ్యతిరేకంగా డీలరు తమకు ఉచితంగానే మందులు ఇస్తాడని మెదక్‌కు చెందిన 40 ఏళ్ల రైతు చెప్పాడు. అ మందులను వినియోగిస్తే వ్యవసాయ దిగుబడుల్లో రెట్టింపు కనిపిస్తుందని తెలిపాడు. పంటలకు తెగుళ్లు సోకడం, కుళ్లిపోవడం తక్కువగా జరగడం మాములే అని అన్నాడు. ఏదేమైనా అధికారులు మమ్మల్ని కలుసుకున్నారు. సేంద్రియ వ్యవసాయ క్షేత్రాలు ఏర్పాటయ్యాయి. అయితే దిగుబడి మాత్రం కాస్త కొద్దిగా తగ్గింది. ఇది స్థిర దిగుబడిగా అధికారులు నమ్మకంగా చెప్పారని ఆ రైతు పేర్కొన్నాడు. తెలంగాణలో 5000 ఎకరాలకు సంబంధించి 2000 రైతులు ఉన్నారు. వీరిలో మూడింట నాలుగు వంతుల మంది ఇంకా క్రిమిసంహారక మందులనే వాడుతున్నారు. జిల్లా అధికారులు క్రిమిసంహారక మందులను పంచడానికి వీలుగా ప్యాడ్స్ అందాయి. రసాయ నాలను విపరీతంగా వాడితే దిగుబడి బాగా వస్తుందన్న హామీ లేదు. కేవలం 2 శాతం వరకే లక్ష్యం సాధించడమవుతుంది. రసాయనాలు చల్లిన మొక్క ఎక్కడైతే ఉందో అక్కడ నేల, నీరు, భూసారం అన్నీ దెబ్బతింటాయి. తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాది క్లోర్ పైరిపోస్‌ను సమీక్షిస్తుంది. నరాలకు సంబంధించిన వ్యాధులు దీనివల్ల రాడానికి అవకాశం ఉంది.



2011 లో వెలువడిన ఉత్తర్వుల మేరకు ఉత్తర్వులుసుప్రీం కోర్టు రసాయనాన్ని నిషేధించినప్పటికీ దేశమంతటా ఇది విపరీతంగా వాడుకలో ఉంటోంది. ఈహానికర రసాయనం ప్రభావం తరతరాల వరకు పని చేస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

-వార్త రీసెర్చ్ డెస్క్

మిస్టరీగా మారిన చిన్నారి హత్యకేసు



శుక్రవారం చిలుకానగర్‌లో సంఘటనా స్థలంలో మొండెం కోసం గాలిస్తున్న క్లూస్ టీం బృందం, ఇతర పోలీసు అధికారులు

ఉప్పల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: చిలుకానగర్‌లో మూడు నెలల చిన్నారి తల నరికి ఒక ఇంటి భవనంపై పడేసిన హత్య కేసు రాచకొండ పోలీసులకు సవాల్‌గా మారింది. ఈ కేసులో ఇప్పటి వరకు పలువురు నిందితులను పట్టుకుని విచారించినా ఇప్పటి వరకు మొండెం లభించకపోవడంతో పోలీసులు తర్జన, భర్జన పడుతున్నారు. చిన్నారిని హత్య చేసి క్షుద్ర పూజలు నిర్వహించినట్లు పోలీసులు ప్రాథమిక ఆధారాలు లభించడంతో ఆ కోణంలోనే పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. శుక్రవారం మల్కాజిగిరి డిసిపి ఉమామహేశ్వరశర్మ, ఎస్ఓటి అడిషనల్ డిసిపి సయ్యద్ రఫీక్ ఆధ్వర్యంలో పది మంది సభ్యులతో కూడిన క్లూస్ టీం సభ్యుల బృందం పలు ఇళ్లలో గాలింపు చేపట్టారు. అయితే చిన్నారి హత్య కేసులో రోజు రోజుకు అనేక మలుపులు తిరుగుతూ ఇప్పటి వరకు నిందితులు ఎవరనే విషయంపై పోలీసులు నిర్ధారణకు రాలేకపోతున్నారు. మొదట చిన్నారిని కొందరు కావాలనే ఇతర జిల్లా నుంచి పెంచుకుంటామని తెచ్చి క్షుద్ర పూజలు నిర్వహించి హత్య చేసినట్లు పోలీసులు ధృవీకరించారు. చంద్రగ్రహణం సందర్భంగా గత నెల 31న అర్ధ రాత్రి చిన్నారి గొంతు కోసి హత్య చేసి అనంతరం తలను తెచ్చి చిలుకానగర్‌లో వేసినట్లు పోలీసులు అప్పట్లో వెల్లడించారు. గాంధీ ఆసుపత్రి వైద్యులు అందించిన నివేదికలో సైతం చిన్నారిని కత్తితో తల కోసినట్లు ధృవీకరించారు. అయితే చిలుకానగర్‌లో చిన్నారి తల లభ్యమైన ఇంటి యజమాని క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్న కేరుకొండ రాజశేఖర్ కుటుంబ సభ్యులతోపాటు, పక్క ఇంటిలో ఉంటున్న నరహరితో పాటు ఇప్పటి వరకు సుమారు 71 మందిని పోలీసులు అదుపులో విచారించి వదిలిపెట్టారు. అయితే దీనిపై ఇప్పటికే పలు మార్లు విచారించిన పోలీసులు రాజశేఖర్ కుటుంబ సభ్యులతోపాటు, సంఘటన జరిగిన ప్రాంతంలో ఉన్న ఇళ్లలోని యజమానులను, అద్దెకు ఉండే వారిని సైతం విచారించారు. సంఘటన జరిగిన సమీపంలో ఉంటున్న వారే ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటారని పోలీసులు పేర్కొంటున్నారు. కేరుకొండ రాజశేఖర్ మొదట దీనిపై పోలీసులు సమాచారం అందించిన పోలీసులు దీనిపై స్పష్టత ఇవ్వడం లేదు. ఇప్పటికే రాజశేఖర్‌తోపాటు, ఆయన కుటుంబ సభ్యులను కూడా విచారించారు. అయితే సంఘటన జరిగిన రోజు ఏమి జరిగిందనే విషయంపై కుటుంబ సభ్యులు చెప్పిన విషయాలను పొంతన కుదరడం లేదని పోలీసులు పేర్కొంటున్నారు. రాజశేఖర్ కారులో సైతం క్షుద్ర పూజలకు సంబంధించిన కొన్ని ఆధారాలు లభించినట్లు సమాచారం. అయితే చిన్నారి తల లభ్యమైన ఇంటి పక్కనే ఉంటున్న నరహరి కుమారుడి ఆరోగ్యం కూడా బాగ లేకపోవడంతో మొదట ఆయనపైనే అనుమానాలు వ్యక్తం అయ్యాయి. అయితే ఇప్పటి వరకు రెండు కుటుంబాలను చెందిన వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేయడంతో కేసు ఒక కొలిక్కి వచ్చినట్లు తెలిసింది.

అయితే చిన్నారిని నరబలి ఇచ్చి హత్య చేసినట్లు పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం. అయితే నిందితుల వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని, కొందరిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నామని డిసిపి ఉమామహేశ్వరశర్మ పేర్కొంటున్నారు. ఇప్పటికే నిందితులు నేరాన్ని అంగీకరించారని, తిరిగి తాము చేయలేదని మొండికి వేయడంతో పోలీసులు ఏమి చేయాలో తెలియక తర్జన, భర్జన పడుతున్నారు. అయితే చిన్నారి మొండెం లభించకపోవడంతో ఏమి చేయాలో తెలియక పోలీసులు తలలు పట్టుకుంటున్నారు.

క్లూస్ టీంతో సోదాలు

తలను పక్కనే ఉన్న ఒక కంపెనీ స్థలంలో వేసినట్లు నిందితులు చెప్పడంతో గత రెండు రోజులుగా పోలీసులు మూతపడిన కంపెనీ స్థలంలో సోదాలు నిర్వహిస్తున్నారు.

డిఎన్ఏ పరీక్షలకు చిన్నారి తల చిలుకానగర్‌లో హత్యకు గురైన తలను పోలీసులు డిఎన్ఏ పరీక్షల కోసం పంపించారు. ఇప్పటికే పోలీసులు అదుపులోకి తీసుకున్న పలువురి రక్త నమూనాలతోపాటు, చిన్నారి తల, వెంట్రుకలు డిఎన్ఏ పరీక్షల కోసం పోలీసులు పంపించారు. కొద్ది రోజుల క్రితం పాత బస్తీలో జరిగిన ఒక చిన్నారి మిస్సింగ్ కేసుకు ఈ సంఘటనకు ఏమైనా సంబంధం ఉందా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. డిఎన్ఏ పరీక్షల రిపోర్టు వచ్చిన తర్వాత ఒక నిర్ధారణకు వచ్చే అవకాశం ఉందని పోలీసులు పేర్కొంటున్నారు.

ఏది ఏమైనా చిన్నారి హత్య కేసు రాచకొండ పోలీసులకు సవాల్‌గా మారింది. మూఢ నమ్మకాలపై విశ్వాసం ఉన్న వారే ఇటువంటి ఘాతుకానికి పాల్పడి ఉంటారని పోలీసులు పేర్కొంటున్నారు. చిన్నారిని కరీంనగర్ నుంచి తెచ్చినట్లు ధృవీకరణ కావడంతో మొండెం ఎక్కడ వేశారనే విషయం స్పష్టం కావడం లేదు. దీనిపై ఇప్పటికే నిందితులు హత్య చేసినట్లు అంగీకరించారని, అయితే మొండెం లభించకపోవడంతో ఇంకా విచారణ సాగిస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనా నగరంలో క్షుద్ర పూజల పేరుతో ఒక చిన్నారిని హత్య చేయడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. కేసు మిస్టరీ త్వరలో వీడనున్నట్లు పోలీసులు పేర్కొంటున్నారు.



శుక్రవారం తహశీల్దారు కార్యాలయం ముందు పురుగుల మందు డబ్బాలు పట్టుకొని ధర్నా చేస్తున్న బాధితులు

మా భూములు మాకే కావాలి

బద్దిపడగ గ్రామ భూ బాధితులు

నంగునూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: గూడు లేని నిరుపేదలు ఇండ్లు కట్టుకోవడానికి 1984లో స్వర్గీయ ప్రధాని ఇందిరా గాంధీ హయాంలో ఇచ్చిన ఇండ్ల స్థలాలను లాక్కుంటే చూస్తూ ఊరుకోమని మా భూములు మాకే కావాలని డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పేరిట భూములను లాక్కుంటే పురుగుల మందు తాగి చస్తామని సిద్దిపేట జిల్లా నంగునూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం బద్దిపడగ భూ బాధితులు పురుగుల మందు డబ్బాలతో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అప్పటి ప్రభుత్వం పేదలమైన మాకు ఇండ్లు నిర్మించుకోవడానికి ఇచ్చిన భూములను టీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పేరిట లాక్కోవడం సరైంది కాదన్నారు. మా కుటుంబంలో ఇద్దరు ముగ్గురు పెళ్ళయిన పిల్లలు ఒకే ఇంట్లో సంసారాలు చేస్తున్నామని, ఆ స్థలంలో ఇండ్లు నిర్మించుకుంటే రెవెన్యూ అధికారుల ద్వారా, పోలీసుల ద్వారా బెదిరింపులకు గురి చేస్తున్నారన్నా రు. మా ఇండ్ల స్థలాలను లాక్కోవాలని చూస్తే ఊరుకోమన్నారు. ఈ స్థలాల్లో ఎలాంటి నిర్మాణా లు చేపట్టినా కేసులు పెట్టి జైళ్లో పెడతామని అధికారులతో బెదిరిస్తున్నారని ఆవేదన చెందారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి తీరుతామని గ్రామ ప్రజాప్రతినిధులు తీవ్రమైన ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. ఆందోళనకు అధికారులే బెదిరింపులకు గురి చేస్తే తాము ఎవరికి చెప్పుకోవాలని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమ భూముల్లో డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మించొద్దని, ఒక వేళ నిర్మాణ పనులు చేపడితే పురుగుల మందు తాగి చస్తామని బోరున విలపించారు. వీరి ఆందోళనకు మద్దతుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, నంగునూరు సర్పంచ్ దేవుల పల్లి యాదగిరి, నాయకులు గ్రామస్తులు తదితరులు సంఘీభావం తెలిపారు. భూబాధితులు యాదయ్య నర్సవ్వ, తప్పిటరాజు, లక్ష్మి, తారవ్వ, బాలవ్వ, రేణుక, భారతవ్వ, మల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ పాఠశాలలో విద్యార్థులకు సదుపాయాలు ఏర్పాటు చేస్తాం

యాంకర్ ప్రదీప్ వినతిపై స్పందించిన కెటిఆర్

హైదరాబాద్,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: యాంకర్ ప్రదీప్ తెలంగాణ మంత్రి కెటిఆర్‌కి ట్వీట్ చేసి రంగారెడ్డి జిల్లా ఘట్‌కేసర్ మండలం చర్లపల్లిలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దుస్థితిపై వివరించిన సంగతి తెలిసిందే. ఆపాఠాశాల్లో బాత్రూమ్ లేదని, మంచినీటి సదుపాయం కూడ లేదని ఆయన చేసిన వినతికి కెటిఆర్ సమాదానం ఇచ్చారు. ఆపాఠశాల విద్యార్థుల సమస్యలను తప్పకుండా తీర్చుతామని ట్విట్‌చేసి హామీ ఇచ్చారు. మేడ్చల్ కలెక్టర్ ఈవిషయంపై వెంటనే స్పందించాలని, సమస్యను పరిష్కరించి ఆవిషయాన్ని మళ్లీ తనకు తెలియజేయాలని ఆదేశించారు.

మేధో సంపత్తి హక్కులపై 44వ స్థానానికి చేరుకున్న భారత్

జిఐపిసి ర్యాంకింగ్‌లో వెల్లడి

హైదరాబాద్,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: మేధో సంపత్తి హక్కులపై భారత్ 44వ స్థానానికి చేరుకుంది. అమెరికా చాంబర్ ఆఫ్ కామర్స్ గ్లోబల్ ఇన్నోవేషన్ పాలసీ సెంటర్ (జీఐపీసీ) విడుదల చేసిన ఆరవ వార్షిక ఇండెక్స్ ఫలితాలను విడుదల చేసింది. ప్రపంచంలోని 50 దేశాల ఆర్థిక వ్యవస్థల్లో నెలకొన్న మేధో సంపత్తి హక్కులపై జీఐపీసీ విశ్లేషించింది. 40 ఉమ్మడి సూచీ ఆధారంగా ఐపీ ఇండెక్స్ రూపొందించింది. పేటెంట్, ట్రేడ్‌మార్క్, కాపీరైట్, వ్యాపార రహస్యాల సంరక్షణ తదితర అంశాల ఆధారంగా ఈ ఐపీ ఇండెక్స్ సూచీ నిర్ధారించింది. గత ఏడాదితో పోలిస్తే 45 దేశాల్లో భారత్ 43వ ర్యాంక్ నుంచి ఒక స్థానం పైకి ఎగబాకింది. దీని ప్రకారం భారత్ తన స్థానాన్ని ఒక మెట్టు పెంచుకుంది. జీఐపీసీ ఉపాధ్యక్షుడు పాట్రిక్ కిల్‌బ్రిడే ఈ సందర్భంగా మాట్లాడుతూ తొలిసారి భారతదేశం ఆర్థిక వ్యవస్థల్లో పది శాతం దిగువన గల రికార్డును బద్దలు కొట్టింది. దేశం మరింత ముందడుగు వేసేందుకు మార్గం సుగమం అవుతుందని అని పేర్కొన్నారు. సాంకేతిక అంశాలలో పేటెంట్ సాధించే సామర్థ్యం మరింత పెంచుకున్నది. పలు అంశాలు ఈ మార్గంలో భారత్ మరింత మెరుగైన స్థానం పొందే వీలు కల్పించింది. విదేశీ పెట్టుబడిదారులను ఆకర్షించడంతో పాటు మెరుగైన ఆవిష్కరణలు పొందే దిశగా, దేశీయ ఆవిష్కరణలకు ప్రోత్సాహం వంటి అంశాలు భారత్ స్థానం మెరుగుదలకు ప్రోత్సాహకరంగా నిలిచాయి. ఉద్యోగాల కల్పన, ఆర్థిక ప్రగతి, వినూత్న ఆవిష్కరణలు తదితర అంశాలతో కూడిన మార్గదర్శకాల ఆధారంగా 2018 ఇండెక్స్ రూపుదిద్దుకున్నది. ఈ జాబితాలో అల్జీరియా, అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, బ్రూనై, కెనడా, చిలీ, చైనా, కొలంబియా, కోస్టారికా, ఈక్వెడార్, ఇండోనేషియా, ఐర్లాండ్, ఇటలీ, జపాన్, జోర్డాన్, కెన్యా, మలేషియా, మెక్సికో, మొరాకో, నెథర్లాండ్స్, న్యూజిలాండ్, నైజీరియా, పాకిస్థాన్, పెరూ, ఫిలిప్పీన్స్, పోలండ్, రష్యా, సౌదీ అరేబియా, సింగపూర్, దక్షిణాఫ్రికా, స్పెయిన్, స్వీడన్, స్విట్జర్లాండ్, తైవాన్, థాయిలాండ్, టర్కీ, ఉక్రెయిన్, యుఏఈ, వెనిజుల, వియత్నాం దేశాలను ఈ జాబితాలో చోటు దక్కింది.

నెల్లూరు జిల్లాలో పక్కదారి పట్టిన ప్రజాపంపిణీ వ్యవస్థ

నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: నెల్లూరు జిల్లాలో ప్రజాపంపిణీ వ్యవస్థ పక్కాగా పక్కదారి పట్టింది. పేదలకు పట్టెడు అన్నం పెట్టాలన్న సదుద్దేశ్యంతో ప్రభుత్వం రూ. 1కి కిలో బియ్యం అందజేస్తుండగా పెద్దలకు అది చేరుతున్న నేపథ్యంలో కార్డుదారులకు ఖచ్చితంగా సబ్సిడీ సరకులు అందజేయాలని సాంకేతికతను ఉపయోగించుకొని ఈ-పాస్ ప్రక్రియ ద్వారా వాటిని అందజేసే పద్ధతి ప్రారంభించగా అదే సాంకేతికతను వాడుకుంటూ జిల్లాలో బియ్యం బొక్కేస్తున్న ఘటనలు వెలుగులోకి రావడం జరిగింది. వేలిముద్రలు, కనుబొమ్మలు పడని కార్డుహోల్డర్లకు ఆయా గ్రామాల రెవెన్యూ అధికారుల అథెంటికేషన్‌తో సరకులు అందజేస్తుండగా పౌరసరఫరాలశాఖలో కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు, డీలర్లు కుమ్మక్కై సాక్షాత్తూ జాయింట్ కలెక్టర్, జిల్లా పౌరసరఫరాలశాఖాధికారుల పాస్‌వర్డును ట్యాంపరింగ్ చేసి నెలనెలా అటువంటి వారికి అంద జేయాల్సిన బియ్యాన్ని బొక్కేయడం జరుగుతోంది. ఇందుకు సంబంధించి స్పష్టమైన ఫిర్యాదులు అందుకున్న కలెక్టర్, జేసీలు దీనిపై సమగ్ర విచారణ జరపాలంటూ పోలీస్‌శాఖను ఆదేశించడం, సీసీఎస్ పోలీసులు పక్కాగా విచారణ జరిపి బి య్యం స్కామ్‌కు పాల్పడుతున్న రేషన్‌షాపు డీల ర్లను, కంప్యూటర్ ఆపరేటర్లను అరెస్ట్ చేయడం జరిగింది. రూ. 10లక్షల రూపాయల విలువైన బియ్యం బొక్కేసిన ఈ రేషన్‌షాపు డీలర్లను తొల గిస్తూ ఆదేశాలు జారీచేసిన జిల్లా అధికారులు వీరి స్థానంలో కొత్తగా డీలర్లను నియమించేందుకు నోటిఫికేషన్ కూడా జారీచేశారు. ఇదిలా వుండగా పోలీస్ అధికారులు తమ విచారణలో వెల్లడైన వివ రాల మేరకు ముందుగా కంప్యూటర్ ఆపరేటర్లను వారు అందించిన సమాచారం మేరకు 38 మంది రేషన్‌షాపు డీలర్లనఅదుపులోకి తీసుకోవడం జరిగింది.


24 నుంచి అడవులలో నీటి వసతిపై సర్వే

కొత్తగా జిల్లాకొకటి చొప్పున పట్టణ ప్రాంత అటవీ పార్కులు

హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలోని అటవీ సంపదను, భూమిని కాపాడాలనీ, అందుకోసం అటవీ శాఖ సన్నద్ధమవుతోంది. అటవీ భూముల పరిరక్షణలో భాగంగా అన్ని రిజర్వ్ అటవీ భూముల చుట్టూ కందకాల తవ్వే ప్రక్రియను వేగవంతం చేయనుంది. అలాగే, ఈనెల 24 నుంచి రాష్ట్రంలోని అటవీ ప్రాంతాలలో నీటి లభ్యతపై సర్వే చేపట్టనుంది. ఈమేరకు శుక్రవారం అటవీ శాఖ పీసీసీఎఫ్ పీకే ఝా పలు అంశాలపై అటవీ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గత నెలలో పులుల జనగణనలో పాల్గొన్న వాలంటీర్ల సహకారం తీసుకుంటామనీ, అదే సమయంలో నీటి వసతి దగ్గర జంతువుల కోసం వేటగాళ్ల ఏర్పాటు చేసే ఉచ్చులను కూడా గుర్తించి వెంటనే వాటిని తొలగించే చర్యలు చేపట్టాలన్నారు. వేసవిలో జంతువులకు నీటి కొరత లేకుండా చేసేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందన్నారు. ఫిబ్రవరి, మార్చి నెలల్లో అటవీ ప్రాంతాలలో ఎక్కువగా అగ్ని ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందనీ, గుర్తించిన 430 ప్రాంతాలలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. ఇక పట్టణ ప్రాంతాలకు సమీపంలో ఉన్న అటవీ ప్రాంతాలను మరింతగా అభివృద్ధి చేయాలని సీఎం కేసీఆర్ ఆదేశించినందున ప్రతీ జిల్లాలో కొత్తగా ఒక ఫారెస్ట్ అర్బన్ పార్క్‌ను అభివృద్ధి చేయాలనీ, వాటిలో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల వద్ద రోడ్లకు ఇరువైపులా చక్కని మొక్కలతో ఎవెన్యూ ప్లాంటేషన్‌ను కనీసం 5 కి.మీ.ల నుంచి 20 కి.మీ.ల దాకా చేయాలని ఆదేశించారు.

వచ్చే హరి తహారం కోసం నర్సరీలను సిద్ధం చేయాలనీ, ప్రజ లు కోరుకున్న కనీస ఎత్తు ఉన్న మొక్కలను సర ఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ, సాగునీటి ప్రాజెక్టులు, రోడ్ల నిర్మాణాలకు అవసరమైన అటవీ అనుమతులు, తాజా పరిస్థితిపై సమావేశంలో సమీక్షించారు. సులభతర వాణిజ్య విధానంలో మంచి రేటింగ్ సాధించే దిశగా అటవీ శాఖకు వచ్చే పిటిషన్లను వీలైనంత త్వరగా పరిష్కరించాలని కోరారు. సమావేశంలో పీసీసీఎఫ్లఉ రఘువీర్, పృథ్వీరాజ్, అదనపు అటవ సంరక్షణ అధకారులు మునీంద్ర, లోకేష్ జైస్వాల్, డోబ్రియాల్, సునీల్ కుమార్, శోభ, తిరుపతయ్య పాల్గొన్నారు.

కెటిఆర్ సవాల్‌ను ఉత్తమ్ స్వీకరించలేదు :మంత్రి తలసాని



హైదరాబాద్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: టిఆర్ఎస్ ప్రభుత్వం రాకుంటే రాజకీయ సన్యాసం తీసుకుంటానని కేటిఆర్ సవాల్ చేశారని కానీ..ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ స్వీకరించలేదని మంత్రి తలసాని శ్రీనవాస్ యాదవ్ పేర్కొనారు. శుక్రవారం తెలంగాణభవన్‌లో మీడియాతో ఆయన మాట్లా డుతూ సోనియా విధిలేక తెలంగాణను ఇచ్చిందన్నారు. ప్రజలు మీకు ఎందుకు పట్టం కట్టలేదు సిగ్గుపడండినా ఆయన ఎద్దేవా చేశారు. తమది నామినేటెడ్ ప్రభుత్వం కాదన్నారు. కళ్యాణలక్ష్మి, పెన్షన్లు, 24 గంటల కరెంటు రావట్లేదా చెప్పండని ఆయన కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. మిషన్ కాకతీయ, భగీరథ పనులు జరగటం లేదా? అని నిలదీశారు. అడ్వాన్స్ పేమెంట్స్ ఇవ్వటం తప ్ప..ఒక్క ప్రాజెక్టును కాంగ్రెస్ తీసుకరాలేదని తలసాని దుయ్యబట్టారు. మొక్కలు నాటే కార్యక్రమం..గొర్రెల పంపిణీ, చేపల పంపిణీ, చేనేతలకు సాయం, డబుల్ బెడ్‌రూమ్స్, కాంగ్రెస్ వారు చేశారా? అని శ్రీనివాస్ యాదవ్ అడిగారు. బిసి, ఎస్సీ, ఎస్టీల గురించి ఎప్పుడైనా ఆలోచన చేశారా? అని ప్రశ్నించారు. ఉద్యోగుల భర్తీ జరుగుతోందని..కాంట్రాక్టు ఉద్యోగుల వేతనాలు పెంచారని ఆయన గుర్తుచేశారు. గడ్డాలు, మీసా లు పెంచితే సీట్లు గెలుస్తారా అని ఎద్దేవా చేశారు. 70 సీట్లు దేవుడు ఎరుగు..7 సీట్లు గెలవండని శ్రీనివాస్ యాదవ్ సవాల్ చేశారు. దేశంలో ఎక్కడా లేని కార్యక్రమాలు రాష్ట్రంలో అమలు అవుతు న్నాయన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా వ్యవహారించాలన్నారు. నల్గొం డలో ఎవరో చనిపోతే దాన్ని రాజకీయం చేస్తున్నా రని తలసాని దయ్యబట్టారు.

పొత్తు పెట్టుకోకుండా బిజెపి పార్టీ వారు ఎప్పుడైనా 10 సీట్లు గెలిచారా? అని శ్రీనివాస్ యాదవ్ సూటిగా ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న సీట్లు కూడా ఎలా గెలుస్తారో చూస్తామన్నారు. గ్రేటర్ ఎన్నికల్లో ఒక్క సీటు గెలవని బిజెపి మాకు ప్రత్యామ్నాయమా? అని ఆయన ఎద్దేవా చేశారు.

వాణిజ్యాభివృద్ధిలో వినూత్న ప్రక్రియలను ప్రోత్సహిస్తున్న తెలంగాణ

ఎస్‌బిఐ జిఎం ప్రబోధ్ పారిఖ్

నాంపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: ఎగుమతి వ్యాపారం సులభమైన వాణిజ్యం కాదని, ఇందులో ఎన్నో ఒడిదుడుకులు, పలురకాల ఇబ్బందులు ఉంటాయని, వాటిని అన్నివిధాలా ఎదుర్కోవడానికి సిద్ధమైనవారే ఎగుమతుల రంగంలో ముందుకు వెళ్లడం మంచిదని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ ప్రబోధ్ పారిఖ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం, వినూత్నమైన ఆలోచనలకు తోడ్పాటునిస్తూ ఔతాహికులైన వ్యాపారులకు, పారిశ్రామికవేత్తలకు సహకారమంది స్తోందని, తద్వారా తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామిక, ఆర్థికాభివృద్ధి వేగంగా జరుగుతోందని ఆయన చెప్పారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల పారిశ్రామిక, ఆర్థిక మరియు వాణిజ్య మండళుల సమాఖ్య ఎఫ్టాప్సీ, కేంద్ర ప్రభుత్వ ఎక్స్‌పోర్టు క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్, ఎగ్జిమ్ బ్యాంక్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో రెడ్‌హిల్స్ ఎఫ్టాప్సీలోని ఫెడరేషన్ హౌజ్‌లో 'ఎగుమతులవ్యాపారం వాణిజ్య ప్రక్రియ, డాక్యుమెంటేషన్' సర్టిఫికెట్ కోర్సు శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ప్రబోధ్ పారిఖ్ ఈ శిక్షణా శిబిరాన్ని ప్రారంభించి కేంద్ర ప్రభుత్వ ఎక్స్‌పోర్టు క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్, ఎగ్జిమ్ బ్యాంక్ లిమిటెడ్, సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రల శాఖలు ఎగుమతులు, దిగుమతుల వ్యాపారంలో వ్యాపారా లకు పూర్తి తోడ్పాటును అందిస్తున్నాయని, ఎగుమ తిరంగంలో ఉన్న అనేక క్లిష్ట సమస్యల నుండి బయటపడడానికి ఇవి తమవంతు సహకారాన్ని అందిస్తాయని తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్లోబల్ ట్రేడ్ డిపార్టుమెంట్, గ్లోబల్ లింక్ సర్వీసులను కూడా అందిస్తుందని, హైదరాబాదులో వినియోగదారులకు మద్దతునివ్వడానికి ఎస్‌బిఐ విదేశీ శాఖలను కూడా కలిగివుందని ఆయన పేర్కొన్నారు. సహకారం కోరేవారు తమ బ్యాంకును గానీ, ఎఫ్టాప్సీ కార్యాలయాన్ని కానీ సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్టాప్సీ సీనియర్ ఉపాధ్యక్షుడు అరుణ్ లుహారుకా, అంతర్జాతీయ వాణిజ్య సంబంధాల కమిటీ ఛైర్మన్ అనిల్ అగర్వాల్, అంతర్జాతీయ వాణిజ్య నిర్వహణ సలహాదారు సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేద మహిళల ఆరోగ్యం బాధ్యత ప్రభుత్వాలదే

బహుజన జాగృతి సంఘం

హైదరాబాద్,ఫిబ్రవరి 9ప్రభాతవార్త : పేద మహిళల ఆరోగ్యంపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత తీసుకోవాలని,వారి ధరించే దుస్తులపై వేసిన జీఎస్టీ 12శాతం పన్నులను వెనక్కితీసుకోవాలని తెలంగాణ బహుజన జాగృతి సంఘం అధ్యక్షులు గుండ్రాటి శారదగౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ దేశంలో అధిక శాతం మహిళలు పురుషునితో సమానంగా ఉద్యోగాలు చేస్తూ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటున్నారని, అయిన పేద కుటుంబాల్లో వారు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నా రని, అమ్మా యిలపై వివక్షత కొనసాగుతుందని ఉన్న చదువులు చదవలేక వెనకబడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసర్చ్ 2016లో చేసిన పరిశోదన ప్రకారం దేశం లో 84శాతం మంది అమ్మాయిలు, 92శాతం తల్లు లూ ఇప్పటికివరకు వారు ధరించే లోదుస్తుల సక్రమంగా ధరించకపోవడంతో అనేక చర్మవ్యాధుల భారినపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు సర్వేకల్ క్యాన్సర్‌కు గురైతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇటీవల పెంచిన జీఎస్టీ నిలోని దుస్తులపై విధించిన పన్నులకు మినహా యింపు ఇవ్వాలని కోరారు.

17న హాజారేకు మద్దతుగా సందేశ సభ

పంజాగుట్ట, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త: అవినీతిపై యుద్ధం చేసేందుకు అన్నాహజారే మరోమారు సిద్ధమవుతున్నారు. మార్చి 23న భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని ఢిల్లీలో ఆమరణ నిరాహారణ దీక్ష చేయనున్నారు. అన్నాహజారే దీక్షకు మద్దతుగా దేశంలోని పలు రాష్ట్రాల్లో సంఘీబావ సభలు, చర్చావేదికలు నిర్వహించడం జరుగుతుందని ఇండియా ఎగెనెస్ట్ కరప్షన్ వాలెంటర్స్ అసోసియే షన్ పేర్కొంది. అసోసియేషన్, సోషల్ పోస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 17న లెబెట్రీలోని ఎవీ కాలేజీలో 10వేల మందితో సందేశ సభ నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు ఎర్రబెల్లి రజనీకాంత్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో కార్యక్రమ పోస్టర్‌ను పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి, రైతు సమస్యలు, ఎలక్ట్రోల్ రీఫామ్స్ ప్రధాన డిమాండ్లతో అన్నా హజారే దీక్ష చేయనున్నారని, అది ప్రజల్లోకి నగరంలో సందేశ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ప్రదానంగా పార్టీ గుర్తును తొలగించి అభ్యర్థుల పోటోతో బ్యాలెట్ పేపర్‌ను ముద్రించాలని దీని ద్వారా అభ్యర్థి గుణగణాలు ఓటర్‌కు తెలిసే అవకాశం ఉంటుందన్నారు. బూత్ లెవెల్ కౌంటింగ్‌ను తొలగించి, నియోజ కవర్గం వారీగా ఓట్లు లెక్కించాలని, బూత్‌స్థాయిలో లెక్కించడం వల్ల సదరు అభ్యర్థికి ఏ బూత్‌లో ఎక్కువ ఓట్లు రాలేవో ఆ బూత్ అభివృద్ధిని నిర్లక్ష్యం చేసే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు.

కేంద్రంతో తాడోపేడో..



శుక్రవారం పార్లమెంట్ భవన్ ఎదుట నిరసన తెలుపుతున్న ఎపి టిడిపి ఎంపిలు

ఆV.ోళనకు మద్దతు ప్రకటించిన రాహుల్‌గాంధీ

నిరసనలను సమర్థించిన బిజెపి అగ్రనేత అద్వానీ

వెనక్కి తగ్గని టిడిపి ఎంపీలు

ఎంపి శివప్రసాద్ వేషధారణతో బిత్తరపోయిన స్పీకర్

వెల్‌లోకి దూసుకెళ్లిన టిడిపి ఎంపీలు

ఎపి భవన్‌లో కాంగ్రెస్ ఆందోళన

అమరావతి,ఫిబ్రవరి9,ప్రభాతవార్త ప్రధానప్రతినిధి:విభజన హామీలను,ప్రత్యేక నిధులను సాధించడానికి టిడిపి ఎంపీలు,వైఎస్సార్సీ ఎంపీలు చేపట్టిన ఆందోళనలో భాగంగా ఐదవరోజు తెదేపా ఎంపీలు ఉభయసభల్లో చేపట్టిన నిరసనలతో దద్దరిల్లి కేంద్రంతో తాడోపేడో తెల్చుకునే దిశగా ఎంపీల వ్యవహారశైలి కన్పించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా ఎంపీలకు సూచిస్తూ కేంద్రనేతకు తలొగ్గరాదని ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రయోజనాలు ముఖ్యమని ఇదే తరహానే కేంద్రంపై పోరాడాలని సూచించారని తెలిసింది.ఎంపీల ఆందోళన సమంజసమేనని తాను సంపూర్ణమద్దతుగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ప్రకటించారు.గురువారం సోనియా గాంధీ తెదేపా ఎంపీలతో మాట్లాడడం ఏకంగా రాహుల్ మద్దతు ప్రకటన బిజేపి నేతలకు మింగుడుపడడంలేదు.అలాగే బిజేపీ సీనియర్ నేత ఎల్. కె.అద్వానీ ఎంపీల ఆందోళనను సమర్థిస్తూ ఆందోళన న్యాయ బద్ధమేనని తాను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి అరుణ్‌జైట్లీతో న్యాయం చేయాలని సూచించానని అంటూ తెదేపా ఎంపీలతో చర్చిం చారు.ఈ వ్యవహారాలను గమనిస్తున్న కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్,అరుణ్‌జైట్లీ తెదేపా ఎంపీలతో మాట్లాడానికి రాయభారం పంపగా వారు బేఖాతరు చేసినట్లు తెలిసింది.ఇదిలా ఉండగా లోక్ సభ ప్రారంభమైన 5నిమిషాలల్లో తెదేపా ఎంపీ డాక్టర్ శివప్రసాద్ విచిత్రవేషదారణ అయిన మళయాళి మాంత్రికుడి తరహాలో పాము,పెద్దఎత్తున తలకు వెంట్రుకలు వేసుకొని సభలో అడుగు పెట్టారు.ఆయన వేషాన్ని చూసిన స్పీకర్ సుమిత్రా మహాజన్ బిత్తరపోయి,సభలో ఏం జరుగుతుందోనని సభను మధ్యాహ్నం 12 గంటలవరకు వాయిదా వేశారు.అప్పటికే తెదేపా ఎంపీలు వెల్‌లోనికి వెళ్ళి ప్లకార్డులతో నినాదాలు చేశారు.రాజ్యసభలో కూడా ఎంపీలు పోడియం వద్దకు వెళ్ళి రాజ్యసభ చైర్మన్ ఎం.వెంకయ్య నాయుడు వద్ద పెద్దఎత్తున నిరసనలు తెలియజేయడంతో వెం కయ్య పలుమార్లు సభను వాయిదా వేశారు. ఇక రాజ్యసభలో వైసీపీ ఎంపి వి.విజయసాయిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంలో భాగ స్వామ్యమైన టిడిపి మంత్రులు రాజీనామా చేసి ప్రసంగించాలని, రాజ్యాంగాన్ని ఉల్లంఘించారని ఎన్డీఎ కొనసాగుతూ తెదేపా డ్రామా లాడుతున్నారని ఆయన ఆరోపించారు. వైసీపీ ఎంపీలు ఉభయ సభల్లో ప్లకార్డులతో ఆందోళన చేపట్టారు.ఇక ఏపి భవన్‌లో కాం గ్రెస్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి,ఎంపీలు డాక్టర్ కె.వి.పి.రామచంద్రరావు,టి.సుబ్బిరామిరెడ్డి,కేంద్ర మాజీమంత్రి జెడీ శీలం ప్లకార్డులతో నిరసనలను వ్యక్తంచేశారు.అయితే జెడీ శీలం వైసీపీపై సంచలనాత్మకంగా 2014ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీతో వైసీపీ చర్చలు జరిపారని ఆరోపించారు.ఇక వైసీపీ ఎంపి,ప్రస్తుతం తెదేపాలో కొనసాగుతున్న కొత్తపల్లి గీతా పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లాడుతూ తెదేపా,వైసీపీలపై ఘాటుగా విమ ర్శిం చారు.కేంద్రం జిడిపి ఎక్కువని రాష్ట్ర జిడిపిలో చాలా వెను కబడి ఉన్నారని,వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రత్యేక హోదా అంటూ బిజేపిని వదిలి తెదేపాపై ఆరోపణలు చేయడం ఎంటని సూటిగా ప్రశ్నించారు.ఇక ఉభయ సభలో ఆంధ్రాఎంపీలు నిరసనగా ప్రత్యేకించి తెదేపా ఎంపీలకు మద్దతు పెరుగుతోంది.ఉభయసభల్లో వివిధ పార్టీల మద్దతు పెరుగుతోంది.పలుమార్లు సభలు వాయిగా పడినా నిరసనలు హోరెత్తాయి. ముఖ్యంగా గురువారం ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ ప్రసంగంపై తెదేపా మంత్రి వై.సుజనాచౌదరి తీవ్ర అభ్యంతర వ్యక్తంచేస్తూ నిధుల గురించి కేటాయింపులు విభజన చట్టం అమలుపై అసహ నంతో అగ్రహించడం,ప్రతిగా జైట్లీ అగ్రహిం చినట్లు తెలిసింది.ఆపార్టీ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు అమిత్‌షా సుజనాతో ఏదో చెప్పబోతే మాకు రావాల్సిన నిధులను విడుదల చేయించి మాట్లాడమని పేర్కొన్నట్లు తెలిసింది.తెదేపా ఎంపీలు గత ఐదురోజులుగా మొక్కవోని నిరసనలు హోరెత్తిస్తున్నారు.ఎంపీ డాక్టర్ శివప్రసాద్ రోజు వినూత్న ప్రదర్శనలతో సభలో తనవేషధారణితో అందరి న్న ఆకట్టుకు న్నారు.ఎంపీల నిరసన మద్దతు పెరుగుతున్నా ప్రధానమంత్రి నరేంద్రమోదీ లోలోపన సమా లోచన చేస్తున్నా బయటకు గంభీరంగా కన్పి స్తున్నారు.ప్రధానిపై సాక్షాత్ వేంకటేశ్వరస్వామిపై ప్రమాణం చేసి ప్రత్యేకహోదా అని చివరికి ప్రత్యే కప్యాకేజీ అని పోలవరం,అమరావతి నిర్మా ణాలకు,పెట్రో కారిడార్‌లకు, రైల్వేజోన్, కేంద్ర సంస్థలపై నోరుమెదిపి ప్రత్యేకప్యాకేజిపై నిధుల ఇవ్వకుండా తీరా బడ్జెట్ సమావేశాల్లో డిపిఆర్‌లు అడగడం ఏంటని ప్రశ్నించారు.ఇక వైసీపీ ఎం పీలు ప్రత్యేకహోదాపై నిరసనలు తెలియజేస్తూ తెదేపాపై విమర్శలకు దిగడంతో వైసీపీ నిరస నలపై రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకునే పరిస్థితుల్లో లేరు.ఇక జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ నిన్న మొన్నటివరకు నోరుమెదపకుండా రాష్ట్రప్రజల ఆందోళనలను గమనించి నిద్రలో నుంచి మేల్కొని ప్రత్యేకహోదా సాధన కోసం జేఏసీ ఏర్పాటుపై పవన్‌కల్యాణ్ పోరాటంపై ప్రజల్లో ఆశలు సన్నగిల్లుతున్నాయి.దేశవ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన అకాలీదళ్,తృణమూల్ కాంగ్రెస్, శివసేన, తెలంగాణా పార్టీలు సైతం ఇప్పటికే తెదేపా ఎంపీలకు మద్దతు చెప్పడం బిజేపీతో మిత్రపక్షం నుంచి వైదొలగితే మరికొన్ని పార్టీలు సైతం తెదేపాతో జతకడతామని ప్రకటించారు.శుక్రవారం రాహుల్‌గాంధీ,ఎల్.కె.అద్వాని సమర్థించడంపై బిజెపి అగ్రనేతలు నివ్వెరపోయి బిజేపీ పార్లమెం టరీ సమావేశాన్ని ఏర్పాటుచేసుకొని పలు కీలక నిర్ణయాలు తీసుకొన్నట్లు తెలిసింది.అయితే రాష్ట్రంలోని బిజెపి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కేంద్ర బడ్జెట్‌పై ప్రశంసలు కురిపిస్తూ తెలుగుదేశం పార్టీపై శుక్రవారం సెటైర్లు వేశారు. తెదేపా రాష్ట్రనేతలు సైతం కేంద్రంపై దుమ్మెత్తి పోస్తూ రాష్ట్రబిజేపి నేతల ఆరోపణలపై పద్దె ఎత్తున ఆరోపణలు చేశారు. ఇక ఉభయసభలు వాయిదా పడడం మార్చి 5నుంచి బడ్జెట్ సమా వేశాలపై ప్రకటన చేయడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రోపో,మాపో భవి ష్యత్ ప్రణాళికను రూపొందించి కేంద్రంతో తెగ దెంపులకే మొగ్గుచూపుతున్నట్లు తెలిసింది.



మంత్రి నారా లోకేష్‌తో డెస్క్ ఎరా కంపెనీ సిఇఓ శషాంక్ దీక్షిత్, కోఫౌండర్ సోమేష్ మిశ్రాలు

ఎపికి డెస్క్ ఎరా కంపెనీ

మంత్రి లోకేష్‌తో కంపెనీ సిఇఓల భేటీ

అమరావతి (విజయవాడ సిటి), ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: రాష్ట్రానికి మరో ప్రముఖ కంపెనీ డెస్క్ ఎరా రాబోతోంది. శుక్రవారం ఐటి, పంచాయితీరాజ్ శాఖల మంత్రి నారా లోకేష్‌ను ఆయన కార్యాలయంలో కంపెనీ సిఇఓలు శషాంక్ దీక్షిత్, కో ఫౌండర్ సోమేష్ మిశ్రాలు కలిసి రాష్ట్రంలో కంపెనీ స్థాపనకు హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో పబ్లిక్, ప్రైవేట్ క్లౌడ్, మల్టీ టెనన్సీ, వెబ్ సర్వీసెస్, ఇంటిగ్రేషన్ రంగాల్లో పేరెన్నికన్న తమ సంస్థ కార్యకలా పాలు ప్రారంభించడానికి సిద్దంగా వున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఏపిలో ఐటి అభివృద్ధికి అమల్లోకి తెచ్చిన పాలసీలు, కల్పిస్తున్న రాయితీలను తెలిపారు. డిటిపి పాలసీ ద్వారా రెంటల్ సబ్సిడీ ఇస్తున్నా మన్నారు. ఆఫీస్ స్పేస్ ఇబ్బంది అధిగమించడా నికి ప్లగ్ అండ్ ప్లే విధానంలో ఆఫీస్ స్పేస్ కల్పి స్తున్నామని తెలిపారు. విశాఖపట్నంలో జరగ బోయే సిఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ 2018లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకో బోతున్నట్లు కంపెనీ సిఇఓ శషాంక్ దీక్షిత్ తెలిపారు.

ప్రత్యేక విమానంలో ఢిల్లీకి కెసిఆర్

కంటి ఆపరేషన్ కోసమేనా?

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి

హైదరాబాద్,ఫిబ్రవరి9: టిఆర్ఎస్ అధినేత, సిఎం కె. చంద్రశేఖరరావు శుక్రవారంనాడు సాయంత్రం అత్య వసరంగా ఢిల్లీకి వెళ్లారు. బేగంపేట నుంచి ప్రత్యేక విమానంలో కుటుంబ సభ్యులతో కలిసి ఢిల్లీ వెళ్లారు. ఆయన కంటి ఆపరేషన్ చేయించుకునే అవకాశం ఉందని అంటున్నారు. ఇదే సమయంలో కొంత కాలంగా ఆయన పంటి నొప్పితో బాధపడు తున్నారు. మార్చి 11న కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలకు రైతులకు అందజేస్తున్న నేపథ్యంలో ఆ కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించాలని సిఎం కెసిఆర్ భావిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీని పిలిచే అవకాశం ఉందని అంటున్నారు. అదీగాక, ప్రస్తుతం రెండు నెలల పాటు హైదరా బాద్‌లో వివిధ అంతర్జాతీయ సదస్సులు జరుగు తున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోడీని లేది ఇతర కేంద్ర పెద్దలను పిలిచే అవకాశం ఉందంటు న్నారు. ప్రస్తుతం పరిశ్రమలు,ఐటీ మంత్రి కె.తారక రామారావు,ఎంపీ కవిత ఢిల్లీలోనే ఉన్నారు.

రాష్ట్రపతిని కలిసిన మంత్రి కెటిఆర్

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను రాష్ట్ర మంత్రి కెటిఆర్ ఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో జరిగే వరల్డ్ ఐటీ కాంగ్రెస్ సదస్సు ముగింపు కార్యక్రమానికి రావాలని రాష్ట్రపతిని ఆహ్వానించారు. ఈనెల 19 నుంచి 21 వరకు వరల్డ్ ఐటీ కాంగ్రెస్ సదస్సు హైదరాబాద్‌లో జరగనుంది. నాస్కామ్ ఆధ్వర్యంలో జరిగే ఈ ఐటీ సదస్సుకు ప్రపంచ వ్యాప్తంగా 150 మంది పారిశ్రామికవేత్తలు హాజరు కానున్నారు. ఈ సదస్సులో మొత్తం 50 సెషన్లు ఉంటాయి. 30 దేశాల నుంచి ఆహ్వానితులు ఈ సదస్సుకు హాజరవుతారు. ఈ సదస్సును వీడియో లింక్ ద్వారా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రారం భించనున్నారు. ఈ సదస్సుకు శ్రీలంక ప్రధాని విక్రమసింఘే హాజరుకానున్నారు.

సిపిఐ జాతీయ ప్రధానకార్యదర్శి సురవరంతో విహెచ్ భేటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: సిపిఐ జాతీయ ప్రధానకార్యదర్శి సురవరంతో కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు భేటీ అయ్యారు. శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి, డాక్టర్ కె.నారాయణలను కలిసి రాజ కీయాలపై చర్చించారు. దేశంలో మోడీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కెసిఆర్‌ల నియంతృత్వ పోకడలు ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలోని అన్ని వర్గాలను అణచివేస్తోందని, గిరిజనులు, దళితులపై దాడులకు పాల్పడుతోందని, నిరసనలు తెలుపుకోవడానికి ధర్నాచౌక్‌ను తొలగించారని పూర్తి నియంతృత్వంగా కొనసాగుతోందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో అన్ని రాజకీయా పక్షాలు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని విహెచ్ వారిని కోరారు. దీనిపై సురవరం విహెచ్‌ను ఏకీభవిస్తూనే కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ఐక్యత సాధించాలని సూచించారు. ఇప్పటికే గద్దర్, కోదండరామ్‌లను కలిసిన విహెచ్ శుక్రవారం సిపిఐ జాతీయ నేత సురవరం సుధాకర్‌రెడ్డి, నారాయణలను కలుసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. శనివారం లోక్‌సత్తా నేత జయప్రకాశ్ నారాయణ్‌ను కలువనున్నట్లు విహెచ్ తెలిపారు. తెలంగాణలో అధికార పార్టీ వ్యతిరేక వర్గాలను ఐక్యం చేసేందుకు తన ప్రయత్నమని విహెచ్ వెల్లడించారు.

కేసులకు భయపడే,బడ్జెట్‌లో అన్యాయం జరిగినా నోరు విప్పడం లేదు: కాంగ్రెస్‌నేత రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: కేంద్రం ప్రకటించిన బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని, అయిన్పటికీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎందుకు నోరు విప్పడం లేదని కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం రేవంత్‌రెడ్డి కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని పర్యటించారు. మండలంలోని అడవి లింగాలలో దర్గాను దర్శించుకున్న రేవంత్‌రెడ్డి అనంతరం మీడియాతో మాట్లాడుతూ కెసిఆర్‌పై సహార కుంభకోణం, ఇఎస్‌ఐ కేసులు సిబిఐ వద్ద ఉన్నాయని ఈ కేసులకు భయపడే కెసిఆర్ ప్రధాని మోడీని ప్రశ్నించలేక పోతున్నాడని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. తాము విసురుతున్న సవాల్‌ను టిఆర్ఎస్ స్వీకరించగలదా అని రేవంత్ ప్రశ్నించారు. 2019లో కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి వస్తుందని, కెటిఆర్ దేశం విడిచి పారిపోకుండా తన పాస్‌పోర్టును డిజిపిపి అప్పగించాలని ఎద్దేవా చేశారు.

ఐదంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ -అందరికీ అవస్థ

మార్పుకావాలనేది సర్వత్రా ఆకాంక్ష



నెల్లూరు(ఆత్మకూరు),ఫి బ్రవరి9,ప్రభాతవార్త: పంచా యతీరాజ్ స్థానికసంస్థల ఐదంచెల వ్యవస్థ అందరికీ అవస్థగా ఉంటుందని, మార్పుకోరినా జరగనందున మళ్ళీ అదే వ్యవస్థలో ఇబ్బంది కరంగా ఉందని పలువురు స్థానిక ప్రజా ప్రతి నిధులు, ప్రజలు అభిప్రాయపడుతున్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు తరుముకు వస్తున్నాయంటూ ఈవ్యవస్థ గురించి సర్వత్రా చర్చించుకుంటు న్నారు. ఈవ్యవస్థ ద్వారా ఎన్నికల సమయంలో పార్టీలకు ఇబ్బంది, ప్రతి నిధులు గెలిచాక ఆయారామ్‌గయారామ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాల్సి రావడం, వారిని కాపాడుకు నేందుకు శిబిరాలు, పర్యటనలు చేయడం, ఎంపిపి ఎన్నిక జరిగాక ఎంపిటిసి సభ్యులు కేవలం సమావేశాలకే పరిమితం కావడం, మండల స్థాయిలో అందరు ఓటర్లచే నేరుగా ఎన్నుకోబడే జెడ్పిటిసి మెంబర్లకు తగిన ప్రాధాన్యత, ప్రాతినిధ్యం లేకపోతుండడం తదితర సవాలక్ష సమస్యలున్నాయని అధికశాతం మంది అభిప్రాయపడుతున్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా పంచాయతీరాజ్ వ్యవస్థలో మార్పుకు ప్రభుత్వం యోచించగా ఆ మార్పునే సర్వత్రా కోరుకున్నారు. కొనసాగుతున్న ఐదంచెల వ్యవస్థ ఏమాత్రం ఫలితం ఇవ్వడంలేదని, మూడంచెల వ్యవస్థ కావాలనేవారు అధికంగా కన్పించారు. ఐదంచెల వ్యవస్థలో జెడ్పిటిసి, ఎంపిటిసి మెంబర్లుగా వ్యయప్రయాసలతో విజయం సాధించిన ప్రజాప్రతినిధులకు ఎలాంటి హక్కులు,విధులు ప్రత్యేకంగా లేకపోగా రాజకీయపునరావాస వ్యవస్థగానే అందరూ భావించారు. మండల స్థాయిలో జిల్లాప్రాదేశిక సభ్యులుగా, రెండు,మూడు పంచాయతీల స్థాయిలో మండల ప్రాదేశిక సభ్యులుగా పార్టీ టిక్కెట్లు పొంది వ్యయప్రయాసలతో విజయం సాధించడం తప్ప వారికి ప్రత్యేక కుర్చీలు కానీ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రత్యేకంగా నిధులు కానీ లేకపోగా ఎన్నుకున్న ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు నేరుగా అవకాశాలు లేవని ఆవేదన చెందుతుండే వారు. జిల్లాపరిషత్,మండలపరిషత్ చైర్మెన్లు, ఉపా ధ్యక్షుల ఎన్నికల సమయంలో ప్రత్యేక శిబిరాలకు మాత్రం వారు పనికొచ్చేవారని, ఆసమయంలో వారికి ఎంతో విలువ ఉండేదని, అనంతరం వారికి కనీస ప్రాధాన్యత కూడా లేదని అనేకమంది జెడ్పిటిసి, ఎంపిటిసి సభ్యులు తరచూ అసంతృప్తి వ్యక్తం చేస్తుండేవారు. 2006లో ఎన్నికైన జెడ్పిటిసి, ఎంపిటిసి సభ్యులకు మాత్రం నూతనంగా అమలు లోకి వచ్చిన శాసనమండలి సభ్యుల ఎన్నిక సంద ర్భంగా అత్యంత ప్రాధ్యాత లభించింది. 2014ఏప్రిల్‌లో జరిగిన ఎన్నికల్లో గెలిచిన జెడ్పిటిసి, ఎంపిటిసి సభ్యులకు కూడా శాసనమండలి ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం లభించింది. అంతకుముందు ఆ పరిస్థితి కూడా లేకపోవడం గమనార్హం. గతంలో రాష్ట్రంలో సర్పంచ్‌లు, సమితి అధ్యక్షులు, జిల్లాపరిషత్ చైర్మెన్లను ఎన్నుకునే వ్యవస్థ ఉంటుండేది. అప్పట్లో నెల్లూరు జిల్లాలో ఉదయగిరి, వింజమూరు,ఆత్మకూరు,బుచ్చిరెడ్డిపాళెం,కోవూరు, కావలి,అల్లూరు, ఇందుకూరుపేట, వెంకటాచలం, గూడూరు, నాయుడుపేట, సూళ్ళూరుపేట, వెంకటగిరి, పొదలకూరు, రాపూరు పంచాయతీ సమితిలుగా ఉండేవి. గ్రామీణ స్థాయిలో పంచాయతీలు, అనంతరం పంచయతీసమితిలు, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్‌లుండేవి. 1987లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు పాలనను ప్రజలకు చేరువ చేయాలన్న లక్ష్యంతో నూతనంగా మాండలిక విధానం అమలులోకి తెచ్చారు. ఆమేరకు జిల్లాలో 46 రెవిన్యూ,పంచాయతీ మండలాలు ఏర్పాటయ్యాయి. తహశిల్దారు స్థానంలో ఎమ్మా ర్వోలు, బిడివోల స్థానంలో ఎండి వోలు ఉండేలా నిర్ణయమైంది. 3నెలల పాటు మండలపరిషత్‌లకు ప్రత్యేకాధికారులను నియమిం చారు. అనంతరం మండల పరిషత్‌లకు ఎన్నికలను నేరుగా నిర్వహించారు. మండలాధ్యక్షు లను ఆ మండలంలోని ఓటర్లందరూ నేరుగా ఎన్నుకునేలా నిర్ణయించి నిర్వహించారు. అన్ని మండలాలకు అప్పట్లో నేరుగా ఎన్నికలు జరగ్గ అధ్యక్షుల పదవీకాలం ముగియడంతో ఏడాదిపాటు ప్రత్యేకాధికారుల పాలన సాగించారు. అనంతరం కేంద్రస్థాయిలో తీసుకున్న నిర్ణయం మేరకు ఐదంచెల పంచాయతీ వ్యవస్థను రూపొందించారు. మండలంలో జనాభాను బట్టి ఎంపిటిసి సభ్యులను ఎన్నుకునేలా, ఆసభ్యులే వారిలో ఒకరిని మండ లాధ్యక్షుడిని ఎన్నుకునేలా, ప్రతి మండలానికి ఒక జెడ్పిటిసి సభ్యుడిని ప్రజలు ఎన్నుకుంటే వారిలో ఒకరిని జెడ్పి చైర్మెన్‌గా ఎన్నుకునేలా నిర్ణయించారు. ఆమేరకు 1995లో ఎన్నికలు నిర్వహించారు. ఆత్మకూరు మండలంలో 15 ఎంపిటిసి స్థానాలు ఏర్పాటు చేశారు. మళ్ళీ 2001లో అదేమాదిరి ఐదంచెల వ్యవస్థతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించారు. 2006లో కూడా ఈ విధానాన్నే కొనసాగించి ఎన్నికలు నిర్వహించారు. 2011 లోస్థానిక సంస్థల ప్రతి నిధుల పదవీకాలం ముగియగా జిలా,డివిజన్ స్థాయి అధికారులను మండలాలకు, మండలస్థాయి అధికారులను పంచాయతీలకు ప్రత్యేకాధికారులుగా ప్రభుత్వం నియమించింది. ఎన్నికల జరపాలని జూన్‌లో రిజర్వేషన్లను ఖరారు చేయగా కోర్టు స్టేతో ఈకార్యక్రమం నిలిచిపోయింది. ఐదంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను మార్పు చేసి గతంలోలాగే మూడంచెల వ్యవస్థను పునరుద్ధరించాలని ప్రభుత్వం యోచించి కేంద్ర ప్రభుత్వానికి లేఖ కూడా రాయడంతో అధికశాతం మంది ఆవ్యవస్థ పట్ల ఆకాంక్ష చూపారు. ఈవిధానంతో అవిశ్వాస బెడద తప్పుతుందని, నేరుగా ప్రజలచే ఎన్నుకోబడ్డ ప్రతినిధులకు ప్రభుత్వం నిధుల కేటాయింపులో ప్రాధాన్యత ఇస్తుందని భావించారు. స్థానిక ప్రజాప్రతినిధులకు సరైన గుర్తింపు, ప్రాధాన్యత, విలువ ఉంటుందని కూడా అధికశాతం మంది భావించారు.కానీ 2014లో మళ్ళీ ఐదంచెలుగానే వ్యవస్థను కొనసాగిస్తూ ఎన్ని కలు నిర్వహించారు. ఆత్మకూరును నెల్లూరుపాళెం, పేరారెడ్డిపల్లి పంచాయతీలతో కలిపి మున్సిపాలిటీ చేయడంతో మండలంలోమిగతా 21పంచా యతీలకుగాను 9ఎంపిటిసి స్థానాలుగా నిర్ణయించి ఎన్నికలు జరిపారు. మొత్తంమీద ఐదంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ పట్ల మాత్రం సర్వత్రా విముఖత వ్యక్త చేస్తుండడం గమనార్హం. రానున్న ఎన్నికలనాటికైనా మారితే బాగుండునని కూడా ఆకాంక్షిస్తున్నారు.

ఇండోనేసియాకు వ్యవసాయ వర్సిటీ విసి

హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: ఇండోనేషియా, ఫిలిప్పైన్స్ పర్యటనకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ వి.ప్రవీణ్‌రావు వెళ్లనున్నారు. ఈనెల 27వ తేదీ నుండి మార్చి 5వ తేదీ వరకూ ఇండోనేషియా,ఫిలిప్పైన్స్‌లో అంతర్జాతీయ హైబ్రీడ్ రైస్ సింపోజియం-2017 జరుగుతోంది. ఈ సింపోజియంలో వైస్ ఛాన్సలర్ పాల్గొనున్నారు. ఇందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అను మతించింది. ఈమేరకు వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సి.పార్థసారధి శుక్రవారం వీటికి సంబంధించిన ఉత్తర్వులను జారీ చేశారు.

కెసి బేసిన్‌లో గ్యాస్ లీకులు

ప్రభుత్వ రంగ సంస్థ నిర్వహణ అస్తవ్యస్తం

వేలకోట్లు కమీషన్లుగా మింగుతున్న అధికారులు

ప్రభాతవార్త / అశ్వారావుపేట

కెజిబేసిన్ గ్యాస్ నిక్షేపాలకు పుట్టిల్లనే విషయం మనందరికీ తెలిసిందే. కుడివైపున కృష్ణనది, ఎడమ పక్కన గోదావరి, ఈ మధ్యనున్న దాదాపు 3000 కిలోమీటర్ల పరిధిలోని భూభాగంలో అపారమైన గ్యాస్ నిక్షేపాలను మూడుదశాబ్దాల క్రితమే కనుగొని, గడచిన రెండు దశాబ్దాలకు పైగా ఇక్కడ ఓ ప్రభుత్వ రంగ సంస్థతో పాటుగా, మరికొన్ని ప్రైవేటు కంపెనీలు కూడా తవ్వకాలు జరుపుతూ, గ్యాస్‌ని డ్రాచేసి లక్షలకోట్ల వ్యాపారం సాగిస్తున్న విషయం ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇటు కైకలూరు మొదలుకుని, తూర్పుగోదావరి జిల్లా కోనసీమ ప్రాంతమైన అమలాపురం, కేసనపల్లి, కరవాక, కాకినాడ, తదితర ప్రాంతాలతో పాటుగా సముద్రంలో కూడా (ఆఫ్‌షోర్) భారీఎత్తున డ్రిల్లింగ్ జరుగు తున్నది. లక్షలకిలోల గ్యాస్‌ని నిర్విరామంగా భూమిలోనుంచి తీసి, జాతీయ అంతర్జాతీయ అవ సరాలకు ఈ అమూల్యమైన సంపదను వినియోగిస్తు న్నారు. ఐతే ఈరంగంలో మూడు పబ్లిక్‌సెక్టార్ విభా గాలు సాగిస్తున్న అవినీతిని మాత్రం కేంద్ర ప్రభుత్వం అదుపుచేయలేకపోగా, రోజురోజుకూ అందులోని కొందరు ఉన్నతాధికారుల అవినీతి పేట్రేగిపోతున్నట్లు అత్యంత విశ్వసనీయంగా తెలుస్తున్నది. ఓ పక్క ఇదే కెజి బేసిన్‌లో ఓ బడా కార్పొరేట్ కంపెనీ తన సామ్రా జ్యాన్ని విస్తరించుకుని, వ్యక్తిగత వ్యాపారాభివృద్ధిని పెంచుకుటుండగా, మన ప్రభుత్వ రంగ సంస్థలు మాత్రం అక్రమాలతోను అస్తవ్యస్త పాలనతోను, ఆయిల్ అండ్‌గ్యాస్ రంగాన్ని పరోక్షంగా అదే కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాలకు తాకట్టు పెడుతున్నాయనే ఆరోపణలున్నాయి. ఈ అవినీతి భాగోతానికి సంబంధించి ప్రభాతవార్తకు అందిన అత్యంత విశ్వసనీయ సమాచారం ఈవిధంగా ఉన్నది.

డ్రిల్లింగ్ ట్రేడింగ్ అంతా అవినీతి మయం: పైన పేర్కొన్న మూడు ప్రభుత్వ రంగ కంపెనీల్లో ఓ విభాగం డ్రిల్లింగ్(ప్రొడక్షన్) బాధ్యతను నిర్వహిస్తున్నది. ఈ డ్రిల్లింగ్‌కు సంబంధించే అనేక అవినీతి ఆరోపణలుండగా, వాటిని కాసేపు పక్కనపెడితే, భూమిలోనుంచి డ్రా చేసిన గ్యాస్ నిక్షేపంతో ఈ సెక్టార్‌కు చెందిన కొందరు ఉన్నతాధికారులు తమ ప్రయోజనాలకోసం అంతులేని అక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తున్నది. బావిలోనుంచి గ్యాస్ బయటకు వచ్చిందోలేదో ఆ సంపదను ఈ తిమింగలాలు దారుణంగా మింగేస్తున్నట్లు ఆరోపణలు తీవ్రస్థాయిలో వెల్లువెత్తుతున్నాయి. అదేలా అంటే.., వెల్‌నుంచి గ్యాస్ రాగానే దాన్ని ఈ పబ్లిక్‌సెక్టార్ కంపెనీ, ఆ బావులకు అతిసమీపంలో ఉండే గ్యాస్‌కలెక్షన్ స్టేషన్స్ (జిసిఎస్) కి రవాణాచేసి అక్కడ స్టోర్ చేసుకుని ఆతరువాత దాన్ని మరో రెండు పబ్లిక్‌సెక్టార్ కంపెనీల వారు ట్రేడింగ్ చేసుకుంటారు. సులువుగా అర్థమయ్యేలా చెప్పాలంటే, గ్యాస్ బావినుంచి జిసిఎస్‌కు చేర్చడానికి ఒక రకమైన అవినీతి సాగుతుంటే, అక్కడినుంచి ట్రేడింగ్‌లో మరోరకమైన కుంభకోణం జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ముందుగా బావినుంచి స్టాక్‌పాయింట్‌కి చేర్చేదశలోని అవినీతిని పరిశీలిద్దాం. డ్రిల్లింగ్ సైట్ నుంచి సమీపంలో ఉంటే గ్యాస్ కలెక్షన్ స్టేషన్లుకు చేర్చడానికి కూడా అండర్‌గ్రౌండ్ పైపులైన్లను ఈ డ్రిల్లింగ్ విభాగమే నిర్మించుకుంటున్నది. అడవిపాలెం, పొన్నమంద, కేసనపల్లి, తాటిపాక, పాసర్లపూడి, ఒడలరేవు, కాకినాడ, కరవాక, మరికొన్ని ప్రాంతాల చుట్టుపక్కల దాదాపు 2000కిలోమీటర్ల పరిధిలో ఈ విభాగం పైపులైన్లను వేసింది. వీటిద్వారా కేవలం బావులనుంచి డ్రాచేసుకునే గ్యాస్ నిక్షేపాన్ని, స్టాకుపాయింట్‌కి చేర్చ డానికి మాత్రమే ఈ లైన్లు పనిచేస్తున్నాయి. పట్ట ణాలు, నగరాలు, రైతుల పొలాల గుండా ఈ నిర్మా ణాలున్నాయి. కాగా ఈ నిర్మాణాల్లో సదరు పబ్లిక్‌రంగ సంస్థ అధికారుల అవినీతి కారణంగా ఈ అండర్‌గ్రౌండ్ పైపులైన్ల నిర్మాణం చాలా బలహీనంగా ఉన్నట్లు ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రతీరోజూ ఏదోచోట లీకులు సంభవించడం, వాటికి రోజూ లక్షలు తగలేని ప్రైవేటు నిపుణులకు ఫీజులు చెల్లించి, సరిచేసుకోవడం పరిపాటి అయినట్లు బహిర్గతమవుతున్నది. ఎప్పుడో ఓసారి భారీ విస్ఫోటనాలు దురదృష్టవశాత్తూ సంభవిస్తే తప్ప, మిగిలిన లీకులను వేటినీ బయటకు రానీయడంలేదు. మూడేళ్ళక్రితం అడవిపాలెం వద్ద సంభవించిన పేలుడుధాటికి భూమిలోని పైపులు బయటకు వచ్చి మెలితిరిగిపోయిన ఒక ఉదాహరణకు ఈ వార్తతో పాటుగా ఫైల్‌ఫోటోని అందించడం జరిగింది.



అడవిపాలెం వద్ద గతంలో సంభవించిన గ్యాస్ లీకు దృశ్యం (ఫైల్)

నాసిరకం నిర్మాణాలు: నిరంతరం శక్తివంతమైన గ్యాస్‌ని సరఫరాచేసే అండర్‌గ్రౌండ్ పైపులైన్ల నిర్మాణంలో చాలా జాగ్రత్తలు పాటించాల్సి ఉండగా, ఈ పబ్లిక్‌రంగ సంస్థ వారు పాటిస్తున్న నాణ్యతాప్రమాణాలు చాలా నాసిరకంగా ఉన్నాయి. అవేమంటే కిలోమీటర్‌కి 82 జాయింట్ వెల్డింగ్‌లుండాలి. కానీ 4 నుంచి 8కిలోల వత్తిడితో ప్రయాణించే గ్యాస్ ప్రెషర్‌ని తట్టుకోవాల్సిన ఈలైన్లలో కేవలం ప్రతీ వంద జాయింట్‌కు కేవలం 20 జాయింట్ల వద్ద మాత్రమే ర్యాండమ్‌గా జాయింట్ వెల్డింగ్స్‌కి ఎక్స్‌రే పరీక్షలు చేయాలని నిబంధనలు పెట్టుకున్నారు. అంటే మిగిలిన జాయింట్లు ఏమైపోయినా ఫర్వాలేదన్నమాట. అంటే లోప్రెషర్ కారణంగా ఈ జాయింట్ల పరీక్షలను కుదించామని వారికి వారు సమర్థించుకుంటున్నారు. ఒకవేళ వారి వాదనే నిజమనుకున్నాకూడా, ఈ కాస్తలోనూ అక్రమాలున్నట్లు చెబుతున్నారు. ఎక్స్‌రే ప్లాంట్ నేరుగా సైట్‌కి వెళ్ళి జాయింట్లను పరీక్షించాలి. అలా కాకుండా జాయింట్స్ శాంపిల్స్‌ని రేడియోగ్రఫీ ఏజన్సీ కార్యాలయాలకు తీసుకువెళ్ళి అక్కడే ఎక్స్‌రే తీసేసి మొక్కుబడి పరీక్షలు జరుపుతున్నట్లు ఆరోపణలున్నాయి. పైగా ఈ ఎక్స్‌రే ఫిల్మ్‌లను పరీక్షించే సంబంధిత అధికారులకు కూడా అసలు ఈ రంగంలో ఏమాత్రం అనుభవం లేదని, అసలు వారికి ఆ సాంకేతిక పరిజ్ఞానం కూడా అంతగా లేకపోయినా, ఓకె చెప్పేసి, నివేదికలిచ్చేస్తున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఈ కారణంగా ఈ లైన్లు చాలా బలహీనంగా ఉన్నట్లు తెలుస్తున్నది. సంస్థ ఉన్నతాధికారులు కాంట్రాక్టర్ల వద్ద వందలకోట్ల ముడుపులు తీసుకుంటూ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నట్లు అవినీతి ఆరోపణలు మిన్నంటుతున్నాయి.

https://play.google.com/store/apps/details?id=com.newseveryday&hl=en

కోహ్లీసేన ప్రతీకారం తీర్చుకుంటుందా?

నయా చరిత్రకు అడుగుదూరంలో భారత్

నేడు భారత్-దక్షిణాఫ్రికా నాలుగో వన్డే...

కోహ్లీ ముంగిట మరో రికార్డు...



పోతుగంటి వెంకట/ రమణ స్పోర్ట్స్ ప్రతినిధి: దక్షిణాఫ్రికా గడ్డపై టెస్టు సిరీస్‌ని చేజార్చుకున్న భారత జట్టు వన్డే సిరీస్‌లో వరుస విజయాలతో దూసుకెళ్తోంది. సఫారీలపై వరుసగా మూడు వన్డేల్లో విజయ భేరి మోగించిన కోహ్లీసేన నాలుగో మ్యాచ్‌పై కన్నేసింది. కీలక పోరులో గెలిచి చరిత్ర సృష్టించాలని ఉవ్విళూరుతోంది. దక్షిణాఫ్రికాలో ఇప్పటి వరకు భారత్ ఒక్క ద్వైపాక్షిక సిరీస్‌లోనూ రెండు మ్యాచ్‌లు మించి గెలిచింది లేదు. ఇప్పుడు ఆ సదవాకాశం టీమిండియా ముందు నిలిచింది. ఆతిథ్య జట్టులో అనుభవజ్ఞులు గాయాలపాలై దూరమైన వేళ కోహ్లీసేనకు ఈ విజయం నల్లేరుపై నడకే... ప్రస్తుతం జరుగుతున్న ఆరు వన్డేల సిరీస్‌లో భారత్ తన సత్తా ఏంటో చూపించింది. క్రికెట్‌లో ఉన్న అన్ని రికార్డులను విరాట్ కోహ్లీ బద్దలు కొడుతూ పోతున్నాడు. ప్రస్తుతం సఫారీ పర్యటనలో ఉన్న కోహ్లీసేన చరిత్ర సృష్టించేందుకు అడుగుదూరంలో నిలిచింది. ఎందుకంటే సఫారీ గడ్డపై టీమిండియా ఇప్పటివరకు టెస్టు సిరీస్‌తో పాటు వన్డే సిరీస్‌ను గెలవలేదు. ఆరు వన్డేల సిరీస్‌లో భాగంగా ఇప్పటివరకు జరిగిన మూడు వన్డేల్లో కోహ్లీసేన వరుసగా మూడు వన్డేల్లో విజయం సాధించి సిరీస్‌లో 3-0 ఆధిక్యంలో నిలిచింది. సిరీస్‌లో భాగంగా ఇరు జట్ల మధ్య జోహెన్స్‌బర్గ్ వేదికగా నాలుగో వన్డే శనివారం జరగనుంది. ఈ వన్డేలో కోహ్లీసేన విజయం సాధిస్తే సఫారీ గడ్డపై భారత జట్టు నయా చరిత్రను లిఖిస్తుంది.

కోహ్లీ ముంగిట మరో రికార్డు....

ఈ సిరీస్‌లో ఇప్పటివరకు జరిగిన మూడు వన్డేల్లో విరాట్ కోహ్లీ 318 పరుగులతో భారత్ తరుపున టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఇక మణికట్టు స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, యజువేంద్ర చాహల్‌లు 21 వికెట్లు తీశారు. ఆరు వన్డేల సిరీస్‌లో భాగంగా దర్బన్‌లో జరిగిన తొలి వన్డేలో టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ 112 పరుగులు చేయగా, ఆ తర్వాత సెంచూరియన్‌లో జరిగిన రెండో వన్డేలో 46 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఇక కేప్ టౌన్ వేదికగా జరిగిన మూడో వన్డేలో 160 పరుగులతో నాటౌట్‌గా నిలవడంతో పాటు జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ....దక్షిణాఫ్రికా స్టార్ బ్యాట్స్‌మెన్ ఎబి డివిలియర్స్ రికార్డుని అధిగమించేందుకు గాను కేవలం 41 పరుగుల దూరంలో ఆగిపోయాడు. భారత్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరిగిన ద్వైపాక్షిక సిరీస్‌లో అత్యదిక పరుగులు చేసిన ఆటగాడిగా డివిలియర్స్ (358) ఉన్నాడు. 2015లో సఫారీలు భారత పర్యటనకు వచ్చిన సమయంలో డివిలియర్స్ ఈ రికార్డుని నమోదు చేశాడు. అంతేకాదు ఈ సిరీస్‌ను సఫారీలు 3-2తేడాతో కైవసం చేసుకున్నారు. స్వదేశంలో భారత్‌ను ఓడించడం సఫారీలకు అదే మొదటిసారి. ముంబై వేదికగా జరిగిన ఐదో వన్డేలో దక్షిణాఫ్రికా 214 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా ఆటగాళ్లు డీకాక్ (109), డుపెసిస్ (133), ఎబి డివిలియర్స్ (119) సెంచరీలు నమోదు చేయడంతో సఫారీలు నిర్ణీత ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 438 పరుగులు చేశారు. అనంతరం భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా 224 పరుగులకే కుప్పకూలింది. దక్షిణాఫ్రికాపై అప్పటి ప్రతీకారాన్ని తీర్చుకునేందుకు కోహ్లీ నేతృత్వంలోని టీమిండియాకు ఇదే చక్కటి అవకాశం. డివిలియర్స్ రికార్డుని బద్దలు కొట్టడంతో పాటు సఫారీ గడ్డపై గత 25 ఏళ్లలో ఏ భారత కెప్టెన్ సాధించనటువంటి రికార్డు కోహ్లీ సొంతమవుతుంది. సఫారీ గడ్డపై వన్డే సిరీస్ గెలిచిన జట్టుగా కోహ్లీసేన చరిత్ర సృష్టిస్తుంది.

ద్వైపాక్షిక సిరీస్‌లో టీమిండియా చరిత్ర ఇదీ...

దక్షిణాఫ్రికాతో జరిగిన ఏ ద్వైపాక్షిక సిరీస్‌లోనూ భారత జట్టు ఇప్పటి వరకు రెండు వన్డేల కంటే ఎక్కువ గెలవలేదు. 1992-93లో భారత్-దక్షిణాఫ్రికాల మధ్య ఐదు వన్డేల సిరీస్ జరగగా టీమిండియా రెండు వన్డేలు మాత్రమే గెలిచింది, 2010-11లో పర్యటించిన భారత జట్టు ద్వైపాక్షిక సిరీసుల్లో రెండు మ్యాచ్‌లు గెలిచింది. రెండో పర్యటనలో 2-1తో ఆధిక్యంలో ఉన్న టీమిండియా వరుసగా మూడు మ్యాచ్‌లు ఓడి చివరికి 3-2తో సిరీస్ చేజార్చుకుంది. మరోసారి 5-2తో వెనుకబడ్డారు. అయితే ప్రస్తుతం ఆతిథ్య జట్టు ఉన్న పరిస్థితుల్లో భారత్ సిరీస్ గెలవడం పెద్ద కష్టమేమీ కాదు.

మణికట్టు ద్వయం దెబ్బకు విలవిల....

అనుభవజ్ఞులు లేని దక్షిణాఫ్రికాను భారత మణికట్టు స్పిన్ ద్వయం యజువేంద్ర చాహల్, కుల్‌దీప్ యాదవ్ చావుదెబ్బ కొడుతున్నారు. మిస్టరీ బంతులతో ఇబ్బంది పెడుతున్నారు. వీరిద్దరూ తొలి రెండు మ్యాచుల్లో 21 వికెట్లు తీశారు. అటువైపు తాత్కాలిక సారథి అయిడెన్ మార్క్రమ్ జట్టును నడిపించడంలో విఫలం అయ్యాడు. జెపి డుమిని మాత్రమే కాస్త రాణిస్తున్నాడు. డేవిడ్ మిల్లర్ స్పిన్ ఆడటంతో ఇబ్బంది పడుతున్నాడు. ఆమ్లా సైతం తన స్థాయికి తగిన ఆటను ఇంకా ప్రదర్శించలేదు. అయితే స్టార్ బ్యాట్స్‌మెన్ ఎబి డివిలియర్స్ తిరిగి జట్టులోకి అడుగుపెడుతున్నాడు. చివరి టెస్టులో కోహ్లీ ఇచ్చిన క్యాచ్‌ను అందుకునే క్రమంలో గాయపడిన డివిలియర్స తొలి మూడు వన్డేలకు దూరమైన సంగతి తెలిసిందే. ఎబి బాటలోనే డుప్లెసిస్, డీకాక్ కూడా దూరం కావడంతో సఫారీ జట్టు బలహీనమైంది. సిరీస్‌ను కాపాడుకోవాలంటే...మిగతా మ్యాచ్‌లన్నీ తప్పక నెగ్గాల్సిన పరిస్థితి తలెత్తింది. ఈ పరిస్థితుల్ల డివిలియర్స్ తిరిగి జట్టులోకి అడుగుపెడుతుండటం సఫారీ జట్టుకు ఊరట ఇవ్వనుంది. ఏబి, డుప్లెసిస్ గైర్హాజరీలో స్పిన్ ద్వయం యజువేంద్ర చాహల్, కుల్దీప్ యాదవ్‌లను ఎదుర్కోవడంలో సౌతాఫ్రికా బ్యాట్స్‌మెన్ తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. మూడు మ్యాచుల్లో ఈ స్పిన్నర్లిద్దరే 21 వికెట్లు పడగొట్టడంతో ఏం చేయాలో తోచని స్థితిలో సఫారీ బ్యాట్స్‌మెన్ ఉన్నారు. ఇలాంటితరుణంలోఎబితిరిగిఎంట్రీ ఇవ్వడం ఆత్మ విశ్వాసంనింపుతుందనిడుమిని అభిప్రాయపడ్డారు.

ప్రతీకారం దిశగా కోహ్లీసేన....

మరోవైపు కోహ్లీసేన ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా ఉంది. మూడో మ్యాచ్ గెలిచి సిరీస్ విజయానికి మరింత దగ్గరవ్వాలని పట్టుదలతో ఉంది. రోహిత్‌ను మినహాయిస్తే ధావన్, కోహ్లీ,రహానె ఫామ్ కనబరిచారు. మిడిలార్డర్‌లో ధోని, కేదార్ జాదవ్ ఉండనే ఉన్నారు. ఇక పేసర్లకు తోడు మణికట్టు స్పిన్ ద్వయం వికెట్లను తీస్తూ మ్యాచ్‌లను నిలబెడుతోంది. జట్టు ఎంపిక పరంగానూ కోహ్లీకి ఇబ్బంది లేదు. పాత జట్టుతోనే బరిలోకి దిగొచ్చు. ప్రస్తుతం 3-0తో ఆధిక్యంలో ఉన్న టీమిండియా నిలకడగా ఆడితే దక్షిణాఫ్రికాలో సిరీస్ గెలిచి చరిత్ర సృష్టించవచ్చు.

జట్లు: విరాట్ కోహ్లీ (సారథి), శిఖర్ ధావన్, రోహిత్ శర్మ, అజింక్యా రహానె, శ్రేయస్ అయ్యర్, మనీశ్ పాండే, దినేశ్ కార్తీక్, కేదార్ జాదవ్, ఎంఎస్ ధోని, హార్థిక్ పాండ్యా, యజువేంద్ర చాహల్, కుల్‌దీప్ యాదవ్, అక్షర్ పటేల్, భువనేశ్వర్ కుమార్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమీ, శార్థూల్ ఠాకూర్.

దక్షిణాఫ్రికా : అయిడెన్ మార్క్రమ్ (సారథి), ఎబి డివిలియర్స్,హాషీమ్ ఆమ్లా, జెపి డుమిని, ఇమ్రాన్ తాహిర్, డేవిడ్ మిల్లర్, మోర్నీ మోర్కెల్, క్రిస్ మోరిస్, లుంగి ఎంగిడి, ఫెహ్లుకెవాయో, రబాడ, షంషి జొండొ, బెహార్డిన్, హెన్రిచ్ (వికెట్ కీపర్)

యాషెస్ సిరీస్‌లో స్పాట్ ఫిక్సింగ్ జరిగిందంటూ కలకలం



దుబాయి: ఐసిసి (అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్) యాషెస్ సిరీస్‌లో స్పాట్ ఫిక్సింగ్ జరిగిందంటూ సంచలన వ్యాఖ్యలు చేసిందని.. ఈ విషయాన్ని 'ది సన్' అనే అంతర్జాతీయ వార్త పత్రిక కథనం ద్వారా ప్రచురించింది. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య ప్రతిష్టాత్మకంగా జరిగే యాషెస్ సిరీస్‌పై ఐసిసి పలు అనుమానాలు వ్యక్తం చేసిందని అందులో పేర్కొంది. గత డిసెంబర్‌లో పెర్త్‌లో జరిగిన మూడో టెస్టులో ఆటగాళ్లు స్పాట్ ఫిక్సింగ్‌కు పాల్పడినట్లు సంచలన ఆరోపణలు చేసింది. సెషన్‌కు రూ.60లక్షలు, రెండు సెషన్లకు రూ.1.20కోట్లు బుకీలు బేరాలు ఆడినట్లు తెలిపింది. దీనిపై అన్ని ఆధారాలు ఐసిసి వద్ద ఉన్నాయని సదరు పత్రి 'ది సన్' వెల్లడించింది. అంతేకాదు దీనిపై ఐసిసి రహస్య విచారణకు సైతం ఆదేశించినట్లు పేర్కొంది. భారత్‌కు చెందిన బుకీ మ్యాచ్ ఫిక్సింగ్ చేయడానికి ప్రయత్నించారని ఆరోపించింది. ఇక బుకీ తెలిపిన వివరాల ప్రకారం గతంలో భారత్‌లో జరిగిన ఐపిఎల్ మ్యాచ్‌లను, ఆస్ట్రేలియా జరిగే బిగ్ బాష్ టీ20 లీగుల్లోనూ ఫిక్సింగ్ చేసినట్లు ది సన్ ప్రచురించింది. సదరు పత్రిక జరిపిన స్టింగ్ ఆపరేషన్‌లో మా ్యచ్ బుకీ ద్వారా విషయం తెలిసినట్లు పేర్కొంది. ఒక ప్రపంచ కప్ గెలుపులో కీలక పాత్ర పోషించిన ఆల్‌రౌండర్‌తో పాటు, పలు అవినీతి నిరోధక శాఖలతో కలిసి మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడినట్లు మరో బుకీ తెలిపాడని ప్రకటించింది. ఆస్ట్రేలియా జట్టులో 'ది సైలెంట్ మ్యాన్'గా పేరొందిన ఆటగాడు ఈ ఫిక్సింగ్ చేసినట్లు తమ స్టింగ్ ఆపరేషన్‌లో వెల్లడైందని 'ది సన్' ఆరోపించింది. అయితే మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణల ప్రచురణలపై ఐసిసి స్పందించింది. విచారణలో ఇరు జట్ల ఆటగాళ్లు, స్టాఫ్ ఎటువంటి అక్రమాలకు, అవతవకలకు పాల్పడలేదని తెలిపింది. ఐసిసి అవినీతి నిరోధక శాఖ జనరల్ మేనేజర్ అలెక్స్ మెర్షల్ వివరణ ఇచ్చాడు. యాషెస్ ఫిక్సింగ్‌పై వచ్చిన ఆరోపణలపై విస్తృత స్థాయిలో విచారణ జరిపామని తెలియజేశారు. ఫిక్సింగ్‌కు సంబంధించి ఎటువంటి ఆధారాలు లభించలేదన్నారు. ఆటగాళ్లు, జట్టు సభ్యులు, కోచ్, సహాయకులు ఇలా ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా విచారించామని, ఏ ఒక్కరు బుకీలతో ఫిక్సింగ్స్‌కు పాల్పడినట్లు నిరూపితం కాలేదని మెర్షల్ పేర్కొన్నారు.

ఆస్ట్రేలియా జట్టులోకే తొలి ప్రాధాన్యత



సిడ్నీ: కాసులు కురిపించే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) టోర్నీ కంటే ఆస్ట్రేలియా క్రికెట్ జట్టులో చోటు దక్కించుకోవడమే ముఖ్యమంటున్నాడు ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ కేన్ రిచర్డ్సన్. ఇందులో భాగంగానే ఐపిఎల్ 11వ సీజన్ కోసం నిర్వహించిన వేలంలో తన పేరుని చేర్చలేదని చెప్పాడు. ఆస్ట్రేలియా క్రికెట్ వెబ్‌సైట్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో రిచర్డ్సన్ మాట్లాడుతూ ఈ ఏడాది ఐపిఎల్ వేలంలోకి రాకపోవడానికి ప్రధానంగా రెండు కారణాలున్నాయి. ఒకటి పెళ్లి. రెండోది ఆసీస్ టెస్టు జట్టులో స్థానం దక్కించుకోవడం. నా వయసు 26 ఏళ్లు. ఈ ఏడాది ఏప్రిల్‌లో పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాను. ఆ తర్వాత టెస్టు జట్టులో చోటు కోసం షెఫీల్డ్ షీల్డ్ టోర్నీలో ఆడాలనుకుంటున్నానని అన్నాడు. షెఫీల్డ్ టోర్నీలో ప్రతిభ ఆధారంగానే ఆస్ట్రేలియా జట్టులో చోటు దక్కించుకోవచ్చు. అందుకే ఈ ఏడాది ఐపిఎల్ కోసం నిర్వహించిన ఆటగాళ్ల వేలంలో నా పేరు చేర్చలేదు. ఇచ్చే ఏడాది ఐపిఎల్ ఆడేందుకు ప్రయత్నిస్తానని రిచర్డ్సన్ తెలిపాడు. ఆస్ట్రేలియా తరుపున రిచర్డ్సన్ 15 వన్డేలు, 5 టీ20లు మాత్రమే ఆడాడు. కాగా, 2013 ఐపిఎల్ సీజన్‌లో పూణె వారియర్స్ వేలంలో రూ.4.5కోట్లకు రిచర్డ్సన్‌ను కొనుగోలు చేసింది. అనంతరం రాజస్థాన్ రాయల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుకు రిచర్డ్సన్ ప్రాతినిధ్యం వహించాడు. ఐపిఎల్‌లో మొత్తం 14 మ్యాచ్‌లాడిన రిచర్డ్సన్ 24.61 సగటుతో 18 వికెట్లు తీశాడు. 2016 ఐపిఎల్ సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు తరుపున సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై తన చివరి ఐపిఎల్ మ్యాచ్‌ని ఆడాడు. ఐపిఎల్‌లో ఆడకూడదని తీసుకున్న నిర్ణయం ఎంతో కఠిన నిర్ణయం. ఇలా ఎవరూ చేయరు. యంగ్ క్రికెటర్లు చాలా మంది ఐపిఎల్‌లో ఆడాలని తహతహలాడుతుంటారు. ఆ అనుభవాన్ని నేను పొందానని రిచర్డ్సన్ తెలిపాడు.

200వికెట్లలో ప్రతి వికెట్ ప్రత్యేకమే: గోస్వామి

కింబర్లే: తాను తీసిన 200 వికెట్లలో ప్రతి వికెట్ ప్రత్యేకమైనదేనని భారత మహిళా క్రికెటర్ జులెన్ గోస్వామి అభిప్రాయపడ్డారు. గత బుధవారం దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో వన్డేలో ఆ జట్టు ఓపెనర్ లూరే వికెట్ తీయడంతో వన్డే క్రికెట్‌లో 200 వికెట్లు పడగొట్టిన తొలి మహిళా క్రికెటర్‌గా జులన్ గోస్వామి రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జులన్ మాట్లాడుతూ...ఇప్పటివరకు నేను తీసిన ప్రతి వికెట్ నాకు గుర్తుంది. నా తొలి వికెట్ 2002లో ఇంగ్లాండ్‌పై సాధించా. చెన్నైలో జరిగిన మ్యాచ్‌లో కారోలిన్ అట్కిన్స్ గాల్లోకి లేపిన బంతిని మిథాలీరాజ్ క్యాచ్ పట్టింది. ఇప్పటివరకు నేను సాధించిన ప్రతి వికెట్ నాకు ప్రత్యేకం. నిజానికి ఈఘనత సాధించడానికి నాకెక్కువ సమయం పట్టలేదు. అంతకుముందు అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా రికార్డు నమోదు చేయడానికి మూడు వికెట్ల దూరంలో నిలిచి చాలా సమయం తీసుకున్నానని జులన్ తెలిపారు.

జాతీయ స్కూల్‌గేమ్స్‌రగ్బీ పోటీలలో అండర్ 19 బాలుర విజేత బీహార్



రగ్బీ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులతో శాట్స్ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి

ఫతేమైదాన్,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: జాతీయ సూ ్కల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఎల్బీస్టేడియంలో నిర్వహించిన 63వ ఎస్‌జిఎఫ్ఐ బాలబాలికల రగ్బీ జాతీయ ఛాంపియన్‌షిప్ 2018 ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమానికి తెలంగాణ రా ష్ట్ర స్పోర్ట్ ్స అథారిటీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలుగా నిలిచినా జట్లకు పతకాలు,ట్రోఫీలు అందజేశారు. ఈ నెల ఫిబ్రవరి 7 నుంచి 9 వరకు జరిగిన ఈ ఛాంపియన్‌షిప్‌లో 14 రాష్ట్రాల అస్సాం, ఒడిస్సా జమ్మూకాశ్వర్,ఢిల్లీ, పంజాబ్, బిహార్, గుజరాత్, రాజస్తాన్, సిబిఎస్‌సి, వద్యా భారతి చతీషుగడ్, తమిళనాడు. అంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి అండర్ 17, 19 విభాగాల్లో సుమారు 600 మంది బాలబాలికలు, 100 మంది అఫిసియాల్ అధికారులు ఈ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్నారు. రగ్బీ విజేతల వివరాలు : అండర్ 19 బాలుర విభాగంలో బిహార్ జట్టు 17-14 స్కోర్‌తో ఒడిస్సాపై గెలుపొందగా,ఒడిస్సా జట్టు రన్నరఫ్‌గా నిలిచింది. చతీషుగడ్ జట్టు 10-5తో ఢిల్లీ జట్టును ఓడించింది తృతీయ స్థానాన్ని సాధించింది. అండర్ 19 బాలికల విభాగంలో ఒడిసా ్స31-05 సో ్కర్‌తో బిహార్ జట్టుపై గెలుపొంది విజేతగా నిలువగా, బిహార్ జట్టు రన్నరఫ్‌గా నిలిచింది. తమిళాడు 10-05 సో ్కర్‌తో సిబిఎస్ఇ జట్టును ఓడించి తృతీయ స్థానాన్ని సాధించింది. ఈ సందర్భంగా శాట్స్‌చైర్మన్ మాట్లాడుతూ యూరఫ్, అమెరికా దేశాల్లో రగ్బీ క్రీడ ఏ విధంగా అభివృద్ధి చెందిందో తెలంగాణ రాష్ట్రంలో అలాగే అభివృద్ధి చెందుతుంది. కనుక ఎస్‌జిఎఫ్ఐ ఈ క్రీడ పట్ల శ్రద్ధ వహించి ఈ క్రీడలను తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామీణ పాఠశాలల్లో కూడా ఆడించాలని శాట్స్‌చైర్మన్ కోరారు. తెలంగాణ రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ వారు ఏప్రిల్,మే నెలలో ఆసియా రగ్బీ చాంపియన్‌ను హైదరాబాద్‌లో నిర్వహిస్తామని, అందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహాయ సహకారాలు కావాలని శాట్స్‌చైర్మన్‌ను ఈ సందర్భంగా కోరారు. అందుకు శాట్స్‌చైర్మన్ ఆసియా రగ్బీ ఛాంపియన్‌షిప్ తెలంగాణ రా ష్ట్రంలో నిర్వహించడానికి తెలంగాణ క్రీడాప్రాధికార సంస్థ నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా శాట్స్‌చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.

ఇంద్రానూయికి ఐసిసి అరుదైన గౌరవం



దుబాయి: ప్రపంచంలో అత్యంత శక్తివంత మహిళల్లో ఒకరిగా పేరొందిన ఇంద్రనూయి చరిత్ర సృష్టించారు. ప్రస్తుతం పెప్సికో సంస్థకు ఛైర్మన్, సిఈఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆమె అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసిసి)లో మరో కీలక పదవిని చేపట్టనున్నారు. ఈ మేరకు ఐసిసి అధికారిక ప్రకటన చేసింది. ఐసిసి బోర్డులో ఆమెను తొలి స్వతంత్ర్య మహిళా డైరెక్టర్‌గా నియమిస్తున్నట్లు ఐసిసి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఆమె జూన్‌లో ఐసిసి స్వతంత్ర్య ఛైర్మన్ బాధ్యతలు స్వీకరించనున్నట్లు అందులో పేర్కొంది. ఆమె నియామకాన్ని బోర్డు సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదం లభించినట్లు ఐసిసి వెల్లడించింది. పాలనను మెరుగుపరిచి లక్ష్యంతో బోర్డులోకి కొత్తగా ఒక స్వతంత్ర్య డైరెక్టర్‌ను తీసుకోవాలని అది కూడా మహిళా అయి ఉండాలని 2017జూన్‌లో నిర్వహించిన ఐసిసి మండలి సమావేశంలో పాలకవర్గం కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ నిర్ణయంలో భాగంగా ఆమెను స్వతంత్ర్య మహిళా డైరెక్టర్‌గా నియమించింది. ఫార్చ్యూన్ మ్యాగజైన్ ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన వందమంది మహిళా వ్యాపారవేత్తల జాబితాలో వరుసగా ఇంద్రనూయి చోటు దక్కించుకుంటున్న సంగతి తెలిసిందే. పెప్సికో సీఈఓగా ఇంద్రనూయి బాధ్యతలు చేపట్టిన తర్వాత సంస్థను కొత్తపుంతలు తొక్కించారు. ప్రస్తుతం ఈ సంస్థ నుంచి మొత్తం 22 రకాలకు చెందిన ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్‌లోకి విడుదలవుతున్నాయి. పెప్సికో సంస్థ ఆదాయం ఏడాదికి గాను ఒక బిలియన్ డాలర్లుగా ఉంది. ఈసందర్భంగా ఐసిసి ఛైర్మన్ శశాంక్ మనోహార్ మాట్లాడుతూ ఇంద్ర నూయి ఐసిసిలోకి వస్తున్నందుకు సంతోషంగా ఉంది. పరిపాలనలో మహిళా డైరెక్టర్‌ను భాగస్వామ్యం చేయబోతున్నాం. ఇదొక కీలక నిర్ణయం. ప్రపంచ వ్యాపార రంగంలో ఆమెకున్న అపార అనుభవం తమకు ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.

నేషనల్ స్కూల్ గేమ్స్‌లో విష్ణువర్ధన్ జంటకు స్వర్ణం

హైదరాబాద్: ఖేలో ఇండియా నేషనల్ స్కూల్ గేమ్స్‌లో తెలంగాణ క్రీడాకారులు ఆకట్టుకున్నారు. న్యూఢిల్లీలో జరిగిన ఈ టోర్నీ బ్యాడ్మింటన్ ఈవెంట్‌లో స్వర్ణాన్ని కైవసం చేసుకున్నారు. టోర్నీ చివరిరోజు జరిగిన బ్యాడ్మింటన్ బాలుర డబుల్స్‌లో రాష్ట్రానికి చెందిన విష్ణువర్ధన్-నవనీత్ జంట విజేతగా నిలిచింది. ఫైనల్లో విష్ణువర్ధన్-నవనీత్ (తెలంగాణ) జంట 23-21, 21-16తో అడ్వీస్-అరవింద్ (కేరళ) జోడీపై గెలుపొందింది. సింగిల్స్ విభాగంలో తెలంగాణకే చెందిన సాయిచంద్ కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. కాంస్య పతక పోరులో సాయిచంద్ 21-13, 21-17తో రోహన్ (మహారాష్ట్ర)పై విజయం సాధించాడు. మరోవైపు అథ్లెటిక్స్‌లోనూ తెలంగాణకు పతకం లభించింది. 400మీ.పరుగులతో శ్రీకాంత్ ద్వితీయ స్థానంలో నిలిచి రజతాన్ని సొంతం చేసుకున్నాడు. ఈ టోర్నీలో తెలంగాణకు మొత్తం 5 పతకాలు లభించాయి. ఈసందర్భంగా జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన బ్యాడ్మింటన్ క్రీడాకారులను శాట్స్ ఛైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర్ రెడ్డి, ఎండి ఎ.దినకర్ బాబు అభినందించారు.



శుక్రవారం దక్షిణకొరియాలో ఒలింపిక్స్ వేడుకలు ప్రారంభ దృశ్యం

అట్టహాసంగా వింటర్ ఒలింపిక్స్ ప్రారంభ వేడుకలు

ప్యాంగ్ చాంగ్ (దక్షిణ కొరియా): ఎముకలు కొరికే చలిలో దక్షిణ కొరియాలోని ప్యాంగ్ చాంగ్‌లో శీతాకాల ఒలింపిక్స్ ప్రారంభమయ్యాయి. ప్యాంగ్‌చాంగ్ ఒలింపిక్ స్టేడియంలో కళాకారులు ప్రత్యేక ప్రదర్శనలు, బాణసంచా వెలుగుల మధ్య వింటర్ ఒలింపిక్స్ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్‌జే యిన్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యాడు. మొత్తం 92 దేశాల నుంచి జట్లు ఈ ఒలింపిక్స్‌లో పోటీపడుతున్నాయి. ప్రతి దేశానికి చెందిన జట్టు ఆటగాళ్లు వేడుకల్లో పాల్గొన్నారు. తమ జాతీయ పతకాన్ని చేత పట్టుకుని రెట్టించిన ఉత్సాహంతో క్రీడాకారులు స్టేడియంలో సందడి చేశారు. స్కీయింగ్, స్కేటింగ్, లుజ్, ఐస్ హాకీ సహా 15 క్రీడల్లో 102 ఈవెంట్లలో నిర్వాహకులు పోటీలు నిర్వహించనున్నారు. భారత్ నుంచి ఇద్దరు క్రీడాకారులు శివ్‌కేశవన్, జగదీష్ మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈనెల 25వరకు వింటర్ ఒలింపిక్స్ జరగనున్నాయి.

క్రీడారంగం బలోపేతానికి కృషి

సిద్దిపేట మినీ స్టేడియంలో అంతర్జాతీయ, జాతీయ స్థాయి మ్యాచ్‌లు నిర్వహించేలా చర్యలు

టీ 20 క్రికెట్ మ్యాచ్ ప్రారంభంలో మంత్రి హారీష్‌రావు



శుక్రవారం సిద్దిపేటలో క్రికెట్ లీగ్ మ్యాచ్‌లను ప్రారంభిస్తున్న మంత్రి హారీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : అంతర్జాతీయ గుర్తింపు వచ్చే విధంగా సిద్దిపేట మినీ స్టేడియానిి మరింత అభివృద్ధి చేస్తానని రాష్ట్ర భారీనీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హారీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో బీసీసీఐ అమోదంతో హెచ్‌సీఎ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగే తెలంగాణ టీ 20 క్రికెట్ లీగ్ మ్యాచ్‌లను శుక్రవారం టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సిద్దిపేట మినీ స్టేడియంలో అంతర్జాతీయ, జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను గుర్తించేందుకు సర్కారు క్రీడలను ఎంతగానో ప్రోత్సహిస్తుందన్నారు. సిఎం కెసిఆర్ క్రీడారంగాన్ని బలోపేతం చేయడానికి మైదానాల అభివృద్ధికి తగు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. త్వరలోనే సిద్దిపేట మినీ స్టేడియంలో డే అండ్ నైట్ మ్యాచ్‌లు ఆడేలా 15 రోజుల్లో ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని క్రీడల్లో సిదిపేట క్రీడాకారులు నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. క్రికెట్‌తో పాటు అథ్లెటిక్ లాంటి క్రీడల్లో సైతం రాణించాలన్నారు. అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో సిద్దిపేట క్రీడాకారులు రాణించాలన్న ఉద్దేశ్యంతో సిద్దిపేటలో మినీ స్టేడియాన్ని అభివృది చేయడం జరుగుతుందన్నారు. త్వరలోనే సిద్దిపేటను క్రీడా హబ్‌గా తీర్చిదిద్దుతానని తెలిపారు. సిద్దిపేటలో తెలంగాణ టీ 20 లీగ్ మ్యాచ్‌లు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, హెచ్‌సిఎ అధ్యక్షులు గుడిసెల వివేక్, వినోద్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ కడవెర్గు రాజనర్సు, మెదక్ ఉమ్మడి జిల్లాల జట్టు నిర్వహకులు జగన్‌మోహన్‌రావు, వైస్ చైర్మన్ అత్తర్‌పటేల్, కౌన్సిలర్లు బర్ల మల్లికార్జున్, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, గ్యాదరి రవీందర్, జావెద్, కెమ్మసారం ప్రవీణ్‌కుమార్, చిప్ప ప్రభాకర్, పట్టణ టిఆర్‌ఎస్ అధ్యక్షుడు నయ్యర్‌పటేల్, సిద్దిపేట క్రికెట్ అసోసియేషన్ నాయకులు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి రోజు ఖమ్మంపై మెదక్ గెలుపు

సిద్దిపేట పట్టణంలోని మినీ స్టేడియంలో మూడు రోజుల పాలు నిర్వహించే తెలంగాణ టీ 20 క్రికెట్ లీగ్ మ్యాచ్‌లో మెదక్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల జట్లుతలపడ్డాయి. టాస్‌గెలిచినమెదక్ ఉమ్మడి జిల్లాల జట్టు బౌలింగ్ ఎంచుకోగా ఖమ్మం జట్టు బ్యాటింగ్ చేసింది. ఖమ్మం జట్టు 20 ఓవర్లకు గానూ 8 వికెట్ల నష్టానికి 115 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన మెదక్ ఉమ్మడి జిల్లా జట్టు 20 ఓవర్లకు గానూ 11.5 ఓవర్లలోనే 116 పరుగులుసాధించి 9 వికెట్ల తేడాతో ఖమ్మం జట్టు పై విజ యం సాధించింది. అనంతరం మంత్రి హరీష్ రావు, హెచ్‌సిఎ అధ్యక్షుడు వివేక్, వినోద్ చేతుల మీదుగా మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌ను అందించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.

https://play.google.com/store/apps/details?id=com.newseveryday&hl=en